ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
28-6-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 148 పేజీలు: 16 వెల: 8.00

ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లో ఖలిస్థానీ ఉగ్రవాదుల ముప్పు 2లో
మార్కెట్‌లోకి జొన్నగిరి బంగారం 5లో


# వెలిగొండ ఇక నీటి కుండ

## నాలుగు జిల్లాల తలరాత మార్చే ప్రాజెక్టు

### 2027కు పూర్తి, 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు

### హార్టికల్చరల్ హబ్‌గా మార్కాపురం

### నిర్వాసితులతో ముఖాముఖిలో సిఎం చంద్రబాబు


శనివారం గంటవానిపల్లెలో వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు చెక్కును అందజేస్తున్న సిఎం చంద్రబాబు

**మార్కాపురం, జూన్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:** కరువు కాటకాలతో తల్లడిల్లి పోయే మార్కాపురం ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే ఆలోచన దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ రామారావు ఆలోచన చేశారని, ఆ మహనీయుడి ఆలోచన కార్యరూపం దాల్చి వెలుగొండ జలాలతో దశాబ్దాల కల సహకారం కానుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు స్పష్టం చేశారు. మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల మండలం గంటవానిపల్లె సమీపం లోని వెలిగొండ ప్రాజెక్టు టన్నల్ వద్ద శనివారం ఉదయం జరిగిన నిర్వాసితుల ముఖాముఖిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడారు. నాలుగు జిల్లాల తలరాతలు మార్చే వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం ఓ చరిత్రగా చంద్రబాబు అభివర్ణించారు. గత పాలకుల నిరక్ష్యం వల్లే ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యమైందని, 2027 నాటికి వెలుగొండ ప్రాజెక్టు పనులన్నీ పూర్తి చేసి నాలుగు జిల్లాల్లోని 4. 47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మందికి తాగునీరు అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక.. పెద్ద ఎత్తున వెలిగొండ పనులు చేపట్టమన్నారు. వైకాపా ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేసామంటూ అంకితం చేసి తీవ్ర మోసం చేసిందన్నారు. మోసం చేయడంలో గొడ్డలి పార్టీ దిట్టని. కళ్లార్పకుండా అబద్ధాలాడి తేరుకునేలోపే మోసం చేసేస్తారన్నారు.
మోసాలు ఎలా చేస్తారో.. ప్రజలను ఏ విధంగా ఏమారుస్తారోననే విషయంపై అవగాహన కల్పించేం దుకు గొడ్డలిపార్టీ చర్యలను వివరిస్తూ మ్యూజియం పెట్టాలన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు గత ప్రభుత్వం కేవలం రూ.980కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిందని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 6736 కోట్లు ఖర్చు చేయడం జరిగింద >>2


శనివారం సీషెల్స్‌లో తాబేలుకు ఆకులు తినిపిస్తున్న ప్రధాని మోడీ

## అసాధారణ 'విఐపి'ని పరామర్శించిన ప్రధాని మోడీ

### సీషెల్స్‌లో 194 యేళ్ల 'జొనాథన్' అనే తాబేలును సందర్శించిన ప్రధాని

### జాతీయ వేడుకలకు హాజరు

**విక్టోరియా, జూన్ 27:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన సెషెల్స్ పర్యటనలో ఒక ప్రత్యేక అతిథిని కలిశారు. ప్రపంచంలోనే అత్యంత పెద్ద వయసు భూచర జీవిగా గిన్నిస్ రికార్డుల్లోకెక్కిన జోనాథన్ అనే తాబేలును ఆయన సందర్శించారు.సీషెల్స్ జాతీయ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మోడీ, ఈ >>2

# మా బలం కులం కాదు.. జనం




- కుల రాజకీయాలకు జనసేన పూర్తిగా దూరం
- పార్టీ కోసం పనిచేసేవారికే ప్రోత్సాహం
- పార్టీలో 18 వేల మంది సాధక్‌లు: డి. సిఎం పవన్

**విజయవాడ, జూన్ 27,ప్రభాతవార్తప్రతినిధి:** కుల రాజకీయం కేవలం ఒక పొలిటికల్ విక్టరీ ఇస్తుందేమో కానీ... అది సమాజానికి మేలు చేసే సామాజిక విజయం ఎప్పటికీ కాలేదని జనసేన అధినేత, ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.ఇటు వంటి చెత్త రాజకీయాలకు జనసైనికులు దూరంగా ఉండాలన్నారు.పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసే వారికి మరిన్ని పదవులు దక్కుతాయని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలను గుర్తించి వారి ఎదుగుదలకు సహాయం చేస్తామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. మంగళగిరిలో నిర్వహించిన జనసేన నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ కార్యాచరణ సమావేశానికి హాజరైన జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జనసైనికులకు పలు సూచనలు చేశారు. జనసేవ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ సభ్యుల ఎంపిక గురించి మాట్లాడారు. క్షేత్రస్థాయిలో పనిచేసే వారి వివరాలు, సమాచారాన్ని ఎప్పటికప్పుడు పారదర్శకంగా సేకరించడమే కమిటీల బాధ్యత అని పవన్ అన్నారు. కమిటీల ఎంపికపై కొందరు విమర్శలు చేస్తున్నారని, అది సరికాదని తెలిపారు.
ఎన్నేళ్లుగా కష్టపడుతు న్నారనే దాన్ని బేరీజు వేసుకునే ఎంపిక జరిగిందన్నారు. కమిటీలో ఉన్నవారికి త్వరలోనే విధివిధా నాలు అందిస్తామన్నారు. క్షేత్రస్థాయిలో సేకరించిన సమాచా రాన్ని తన దృష్టికి తేవాలన్నారు. ఎన్నో ఏళ్లుగా కష్టపడుతున్న వారిని గుర్తిం చాలని, అటువంటి కార్యకర్తలను నాయకత్వం గుర్తించకపోతే ఎలా? అని పవన్ హితవు పలికారు. కార్యకర్త ఎదిగేందుకు మనమంతా సాయంచేయాలని, నిజమైన కార్యకర్తలపై ప్రేమ, అభిమానం చూపించాలన్నారు. పార్టీ కోసం నిస్వార్థంగా శ్రమించే వారికి గుర్తింపు ఇస్తామన్నారు. పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసే వారికి మరిన్ని పదవులు వస్తాయని స్పష్టం చేశారు. జనసేన పార్టీలో 18 వేలమంది సాధక్‌లు ఉన్నా రన్నారు. ఏ ఉద్యమమైనా కొత్త తరానికి విస్తరించాలని, లేకుంటే ఎదుగుదల ఉండదని పవన్‌తెలిపారు. తానుచెప్పి నట్లు ముందుకెళ్తే జనసేనకు కోటిమంది సభ్యులు ఉండేవారని, పార్టీ మహావృక్షంగా ఎదిగితే ఆ కొమ్మలపై మీరు కూర్చోవచ్చని పవన్ కల్యాణ్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నన్ను అర్థం చేసుకునే వాళ్లు నా చుట్టూ ఒక పది మంది ఉండి ఉంటే, ఈపాటికి జనసేన సభ్యత్వాలు తక్కువలో తక్కువ కోటికి చేరేవి. చిన్నపాటి ఈదురుగాలికి చెదిరిపోయే బలహీనమైన సమూహాలు జనసేన పార్టీకి అవసరం లేదు. జనసేన సిద్ధాంతాలను బలంగా నమ్మిన 18 వేల మంది సాధకులు మనకు ఉన్నారు. వీరిలో ఉన్న అసలైన శక్తిని, నిబద్ధతను పార్టీ కోసం పూర్తిగా వినియోగించుకోవాలి. అందుకే ఈ బాధ్యతను వేరెవరికో వదలకుండా, నేనే స్వయంగా తీసుకున్నాను. గత 12 ఏళ్లుగా మీరంతా పార్టీ కోసం కష్టపడుతున్నా ఎలాంటి గుర్తింపుకు నోచుకోలేదు. అందుకే మీ అందరికీ సరైన గుర్తింపు ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ 700 మందిని కమిటీల్లో స్థానం కల్పించాం. ఇది >>2

# ఎయిర్‌పోర్టుల్లో ఇక బార్‌లు

### ఎక్సైజ్‌శాఖ గ్రీన్ సిగ్నల్

**విజయవాడ, జూన్27, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని ఎయిర్‌పోర్టుల్లో బార్ లైసెన్స్‌లకు ఎక్సైజ్ శాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. తిరుపతి ఎయిర్‌పోర్టు మినహా అన్ని ఎయిర్‌పోర్టులకు బార్ లైసెన్స్‌లు వర్తించనున్నాయి. ఎయిర్‌పోర్టు ఆపరేటర్ సిఫారసు ఉంటేనే బార్ లైసెన్స్ మంజూరు అవుతుంది. బార్ లైసెన్స్ దరఖాస్తుకు 5 లక్షల రూపాయల నాన్ రిఫండబుల్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ప్రయాణికుల రద్దీ 20 లక్షలకుపైగా ఉన్న ఎయిర్‌పోర్టులకు వార్షిక రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ 25 లక్షలు రూపాయలు ఉండనుంది. ప్రయాణికుల రద్దీ 20 లక్షలలోపు ఉన్న ఎయిర్ పోర్టులకు వార్షిక రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ 15 లక్షలు రూపాయలు ఉంటుంది. ఆ ట్యాక్స్‌ను ఒకేసారి లేదా 6 సమాన వాయిదాల్లో చెల్లించే అవకాశం ఉండనుంది. ఎయిర్‌పోర్టు బార్లను 24 గంటల పాటు నిర్వహించుకునేందుకు అనుమతి ఉంటుంది. భద్రత, ఎయిర్‌పోర్టు ఆపరేషనల్ నిబంధనలకులోబడి 24X7 సేవలు ఉండనున్నాయి. బార్ లైసెన్స్ నిబంధనల్లో సవరణలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# మిషన్ వాత్సల్య

### నిరాదరణకు గురైన చిన్నారులకు 4 వేల సాయం

**విజయవాడ,జూన్ 27,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో తల్లిదండ్రులు లేని పిల్లలు, ఆదరణ లేని చిన్నారులకు ఉపకరించే మిషన్ వాత్సల్యను ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ పథకం కింద అర్హులైన పిల్లలకు ప్రతి నెలా రూ.4,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తారు. ఈ మొత్తం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో ఆరు నెలలకు ఒకసారి జమ చేస్తారు. మిషన్ వాత్సల్య పథకం ద్వారా సంవత్సరానికి రూ.48,000 వరకు అనాధ పిల్లలకు మద్దతు లభిస్తుంది.ఈ సాయం పిల్లలు 18 యేళ్లు వచ్చే వరకు కొనసాగుతుంది. ముఖ్యంగా తల్లిదండ్రులు ఇద్దరూ లేని అనాథపిల్లలు, ఒక తల్లి లేదా తండ్రి మాత్రమే ఉన్నవారు, ప్రాణాంతక వ్యాధులతో బాధపడే తల్లిదండ్రుల పిల్లలు, యాసిడ్ అటాక్ బాధితులు, విడాకులు తీసుకున్న దంపతుల పిల్లలు, వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల్లో తల్లిదండ్రుల్ని కోల్పోయిన చిన్నారులు ఈ పథకానికి అర్హులు. దరఖాస్తు చేసుకోవాలంటే కొన్ని ముఖ్యమైన పత్రాలు అవసరం. పిల్లల బర్త్ సర్టిఫికెట్, ఆదాయ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ, తల్లిదండ్రులు లేదా సంరక్షకుల >>2

# ప్రముఖ సినీ దర్శకుడు భాగ్యరాజ్ కన్నుమూత



### బహుభాషా నటుడు, రచయితగా గుర్తింపు

### నివాళులర్పించిన తమిళ సిఎం విజయ్, సినీ పరిశ్రమ ప్రముఖులు

**చెన్నై,జూన్ 27:** భారతీయ సినీ పరిశ్రమలో అద్భుతమైన కథా రచయితగా, తమిళ సినీ రంగంలో దిగ్గజ దర్శకుడు, నటుడిగా గుర్తింపు పొందిన కె. భాగ్యరాజ్ శనివారం చెన్నైలో కన్నుమూశారు. 73 ఏళ్ల భాగ్యరాజ్‌కు తెల్లవారుజామున ఛాతినొప్పి రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. భాగ్యరాజ్‌కు భార్య పూర్ణిమ భాగ్యరాజ్, కుమారుడు శాంతను భాగ్యరాజ్, కుమార్తె శరణ్య భాగ్యరాజ్ ఉన్నారు. ఆయన ఆకస్మిక మరణవార్తతో తమిళ సినీ పరిశ్రమ తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది.మరో విషాదకర విషయం ఏమిటంటే భాగ్యరాజ్ గురువు, ప్రముఖ దర్శకుడు భారతీరాజా మరణించి కేవలం 17 రోజులకే ఆయన కూడా కన్నుమూయడం సినీ వర్గాలను మరింత కలచివేసింది. దేశవ్యాప్తంగా పలువురు సినీనటులు, దర్శకులు, నిర్మాతలు, >>2

# వైసిపి కుట్రలు ఇక సాగవు

### విపక్షం ద్వంద్వ వైఖరే అమరావతి రైతుల ఆగ్రహానికి కారణం: మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ, జూన్ 27, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి విషయంలో రాష్ట్ర ప్రజలను, రైతులను మోసం చేసిన వైసీపీ నాయకులు ఇప్పుడు మళ్లీ రైతుల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శించారు. అమరావతి రాజధానిని ఐదేళ్ల పాటు నిర్వీర్యం చేసి, వేలాది మంది రైతుల జీవితాలతో చెలగాటమాడిన వారే ఇప్పుడు అమరావతి రైతు పరిరక్షణ పేరుతో కొత్త నాటకాలు ఆడటం సిగ్గుచేటు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. అందుకే వైసీపీ నాయకులు ఎక్కడికి వెళ్లినా తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్నారు అని అన్నారు. రాజకీయాల కోసం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ, ప్రజల సహనాన్ని పరీక్షిస్తే ప్రజల నుంచి తీవ్ర ప్రతిస్పందనే వస్తుంది. ప్రజలను రెచ్చగొట్టి ఆ తర్వాత బాధితులమని నటించడం వైసీపీకి అలవాటైపోయింది. అమరావతి రైతుల నిరసనలను అణచివేసేందుకు వైసీపీ పాలనలో ఎలాంటి దౌర్జన్యాలు జరిగాయో రాష్ట్ర ప్రజలకు ఇంకా గుర్తున్నాయని, ఇప్పుడు అదే రైతుల పేరుతో రాజకీయ పర్యటనలు చేయడం పూర్తిగా అవకాశవాద రాజకీయమని విమర్శించారు. గొడ్డలి పార్టీ నాయకుల పర్యటన సందర్భంగా శాంతిభద్రతలను కాపాడేందుకు విధుల్లో ఉన్న పోలీసులపైనే దాడి చేయడం అత్యంత బాధ్యతారాహిత్యమని మంత్రి మండిపడ్డారు. ఈ ఘటనలో పలు వురు పోలీసులు గాయపడటం అత్యంత విచారకరమని, ప్రజాస్వామ్యంలో పోలీసులపై దాడులకు ఎలాంటి సమర్థన ఉండదని స్పష్టం చేశారు. ప్రజలను రెచ్చగొట్టడం... ఉద్రిక్తతలు సృష్టించడం... తర్వాత నాటకాలు ఆడటం గొడ్డలి పార్టీ రాజకీయాలుగా మారాయి. అమరావతి రైతుల మనోభావాలను గౌరవించాల్సిందే తప్ప, వారిని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం మానుకోవాలి అని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు. ప్రజలనురెచ్చగొట్టడం... ఉద్రిక్తతలు సృష్టించడం... తర్వాత నాటకాలు ఆడటం గొడ్డలిపార్టీ రాజకీయాలుగా మారాయి. అలాంటి చౌకబారు రాజకీయాలను ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇక ఏమాత్రం నమ్మరు. అమరావతి రైతుల మనోభావాలను గౌరవించాల్సిందే తప్ప, వారిని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం మానుకోవాలి అని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు.


శనివారం మర్రిపాడులో రోడ్డుపై ధర్నా చేస్తున్న పొగాకు రైతులను అడ్డుకొంటున్న పోలీసులు

# రోడ్డెక్కిన పొగాకు రైతులు

### గిట్టుబాటు ధర ఇవ్వాలని డిమాండ్

### మర్రిపాడులో ట్రాక్టర్ల ర్యాలీ ఉద్రిక్తం

### రైతులు, పోలీసుల మధ్య తోపులాట

**మర్రిపాడు (నెల్లూరు), జూన్ 27, ప్రభాతవార్త :** ఎట్టకేలకు ప్రస్తుత యేడాది గిట్టుబాటు ధరకోసం పొగాకు రైతులు రోడ్డు ఎక్కడం తప్పలేదు. ఈసందర్భంగా శనివారం మర్రిపాడు మండల కేంద్రంలో నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారిపై పొగాకు రైతులు చేపట్టిన నిరసన ఉద్రిక్తంగా మారింది. గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన ట్రాక్టర్ ర్యాలీని పోలీసులు అనుమతి లేదని అడ్డుకోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తు సమాచారం మేరకు భారీగా పోలీసు బలగాలను మోహరించిన పోలీసులు ట్రాక్టర్లను ముందుకు వెళ్లకుండా నిలిపివేశారు. దీంతో ఆగ్రహించిన రైతులు జాతీయ రహదారిపై బైఠాయించి రాకపోకలను పూర్తిగా అడ్డుకున్నారు. పొగాకు రైతు >>2

# కృష్ణ లంకల్లో పర్యాటక కేంద్రాలు

### తొలిదశలో ఉద్దండరాయునిపాలెంలో ఏర్పాటు

**విజయవాడ, జూన్ 27, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధానిలో పర్యాటకులను ఆకర్షించే దిశలో ప్రభుత్వం కీలక కార్యచరణ చేపట్టింది.టూరిస్టుల ఆకర్షణకు వీలుగా కృష్ణానది లంకల్లో పర్యాటక కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. దీనికోసం ప్రకాశం బ్యారేజీ నుండి వైకుంఠపురం వరకూ ఏడు లంకలను గుర్తించారు. వీటిల్లో తొలిదశలో ఉద్దండరాయునిపాలెం వద్ద సుమారు 500 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న లంకను రివర్ ఫ్రంట్ ఏర్పాటు కోసం ఎంపిక చేశారు. అమరావతికి ఆనుకుని కృష్ణాతీరం వెంబడి 27 కిలోమీటర్ల దూరం ఉండే ఈ ప్రాజెక్టులో కిలోమీటరు దూరం అమరావతి మెరీనా కూడా పైలట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేస్తారు. ఇదే ప్రాంతంలో జెయింట్ వీల్‌ను కూడా ఏర్పాటు చేస్తారు. ఈ ప్రాజెక్టులన్నీ కూడా పిపిపి పద్ధతిలోనే చేపట్టనున్నారు. పర్యాటకం కోసం గుర్తించిన లంకలూ 20 చదరపు కిలోమీటర్ల (5000 >>2


శనివారం లంగర్ ఖానాను ప్రారంభించి భక్తులకు భోజనం వడ్డిస్తున్న మంత్రి నారాయణ

# వైభవంగా రొట్టెల పండుగ

### తొలిరోజు దర్గాను సందర్శించిన భక్తులు 3 లక్షలపైనే

### నేడు 7 లక్షల మంది వచ్చే అవకాశం

### భక్తుల రద్దీకి తగినట్లు భారీ ఏర్పాట్లు: మంత్రి నారాయణ

**నెల్లూరు, జూన్ 27, ప్రభాతవార్త - కలెక్టరేట్:** రొట్టెల పండుగ రెండో రోజు సందర్భంగా బారాషహీద్ దర్గాలో చేపట్టిన ఏర్పాట్లను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ శనివారం పరిశీలించారు. పోలీస్ కమాండ్ కంట్రోల్ నుంచి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, జిల్లా ఎస్పీ అజిత, మేయర్ సుజాత, మున్సిపల్ కమిషనర్ నందన్ తదితరులతో కలిసి భక్తుల భద్రత, నిఘా కోసం ఏర్పాటు చేసిననాలుగు అత్యాధునిక డ్రోన్లను మంత్రిప్రారంభించారు. అనంతరం లంగర్ ఖానాను ప్రారంభించి భక్తులకు భోజనం వడ్డించారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ రొట్టెల పండుగ తొలిరోజు దాదాపు 3 లక్షల మంది భక్తులు దర్గాను సందర్శించగా, రెండో రోజు 4 నుంచి 5 లక్షల మంది వరకు, ప్రధాన ఘట్టం జరిగే ఆదివారం 6 నుంచి 7 లక్షల మంది వరకు భక్తులు వచ్చేఅవకాశం ఉందన్నారు. >>2

# నేడు రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో

**విజయవాడ,జూన్ 27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 28 ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం జరగనుంది. ఈ మేరకు 49.20 లక్షల మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉండవల్లి క్యాంప్ ఆఫీసులో ఈ కార్యక్రమాన్ని సిఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు.
విశాఖలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పోలియో చుక్కలు వేయనున్నారు. అయిదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఆరోగ్యశాఖ విజ్ఞప్తి చేసింది.

28-06pg2fVS.qxd 1/1/02 7:47 AM Page 1



# వెలిగొండ ఇక నీటి కుండ



నిర్మాణం పనులు చురుకుగా సాగుతున్న వెలిగొండ ప్రాజెక్టు

>> న్నారు. కూటమి ప్రభుత్వం నిర్వాసితులకే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కింద ఇవ్వాల్సిన రూ. 905 కోట్ల గానూ తొలి విడతలు 2,357 మంది నిర్వాసితులకు రూ.300 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, సోమవారం వారి ఖాతాలో నిధులు జమ కానున్నా యన్నారు.ప్రాజెక్టు నిర్మాణ పనులకు మరో రూ. 3 వేల కోట్లకు పైగా ఖర్చు చేయనున్నామన్నారు. నిర్వాసితులకు గత ప్రభుత్వం పరిహారం ఇవ్వలేదని కనీసం సొరంగాల్లో తవ్విన మట్టిని కూడా తీయకుండా.ఫీడర్ కెనాల్ పనులను పూర్తి చేయకుండా, ఇరుక్కుపోయిన టన్నెల్ బోరింగ్ యంత్రాన్ని తీయకుండానే జాతికి అంకితం అని మోసం చేసిందన్నారు. 2014-19 మధ్య కాలంలోనే సొరంగాల పనులు చాలా వరకు పూర్తి చేశాం. వెలుగొండ ప్రాజెక్టు కోసం పూర్వీకుల మంచి సంక్రమించిన పొలాలను, ఇళ్లను వదిలి వెళ్ళిపోతున్న నిర్వాసితుల త్యాగాలను మరువలేమన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పరిధిలో 7,225 మంది నిర్వాసితులు ఉన్నారని ప్రతి ఒక్కరి వెనుకా ఓ విషాద గాధ ఉంటుందన్నారు. నిర్వాసితుల గోడు వెళ్లబోసుకోవాలని వస్తే కేసులు పెట్టి వైకాప ప్రభుత్వం వేధించిందని నిర్వాసితులు ముఖ్యమంత్రులు దృష్టికి తీసుకువెళ్లారు. మాది ప్రజా ప్రజా ప్రభుత్వమని, ఏ ఒక్కరూ నష్టపోకుండా 2027 నాటికి వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి నాలుగు జిల్లాల ప్రజల తలరాతలు మార్చేస్తా మన్నారు. హైదరాబాద్ నగరంలో తెచ్చిన ప్రాజెక్టుల వల్ల నిర్వాసితులు కోట్లాది రూపాయలు గడించారని, అభివృద్ధి చేస్తేనే ఆదాయం వస్తుందనీ. వెలిగొండ ప్రాజెక్టు వల్ల నాలుగు జిల్లాల పరిధిలో భూముల ధరలు పెరగనున్నాయన్నారు. గత ప్రభుత్వం పెట్టిన రూ.140 కోట్ల పెండింగ్ బిల్లులను కూడా చెల్లించామని, కరవు జిల్లా పరిస్థితులను అర్థం చేసుకునే కలెక్టర్ మార్కాపురానికి నియమించామన్నారు. మార్కాపురాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. ఆర్టికల్చర్ పంటల ద్వారా రైతుల ఆదాయం మరింత పెరిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పూర్వోదయ ప్రాజెక్టులో మార్కాపురం జిల్లాను కూడా చేర్చామని అగ్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా రైతులకు ఆదాయం పెరుగుతుందన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తామని, రామాయపట్నం పోర్టు కూడా మార్కాపురానికి సమీపంలో ఉండడం వల్ల ఎగుమతులకు అనుకూలంగా ఉంటుందన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా నిధులు జమ చేశాం. మైక్రో ఇరిగేషన్ ద్వారా 90 శాతం సబ్సిడీపై పరికరాలు పంపిణీ చేస్తూ మరింత ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. హంద్రీనీవా ద్వారా కుప్పం చివరి భూముల వరకు నీళ్లిచ్చామని, పోలవరం ప్రాజెక్టులో డయా ఫ్రం వాల్ పడ గొట్టేలా చేసింది గత ప్రభుత్వమేనన్నారు.

ప్రభుత్వాన్ని నమ్మి అమరావతికి రైతులు భూములిస్తే.దాన్ని నిర్వీర్యం చేసి రాజధాని లేని రాష్ట్రంగా మూడు ముక్కలాట ఆడారని విమర్శించారు. అమరావతిని రాజధానిగా కేంద్రం చట్టం చేస్తే..మావిగన్ కొత్త నాటకానికి తెర తీశారన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామ నాయుడు, గొట్టిపాటి రవికుమార్, డోలా భాల వీరాంజనేయులు, జిల్లా కలెక్టర్ విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి,మార్కాపురం కనిగిరి ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి,ఉగ్ర నరసింహారెడ్డి,ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, 20 సూత్రాల పథకం అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏలూరి డాక్టర్ రామచంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి కందుల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

28-06-2026, ఆదివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
నిజ జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, ఆరుద్ర కార్తె
చతుర్దశి రా.3.06
జ్యేష్ఠ రా.1.08
వర్జ్యం : లేదు
దు.సా.4.54-సా.5.46
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** సహోదర, సహోదరీ వర్గం వారికి విశేషంగా సహాయ సహకారాలు అందించవలసి వస్తుంది. వస్త్రలాభం.

**వృషభం:** భూముల విషయంలో ఏర్పడిన వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. ఆరోగ్యం విషయంలో మెలకువ అవసరం.

**మిథునం:** యోగాసనాలు, మెడిటేషన్ వంటి వాటిపై మక్కువ పెరుగుతుంది. తలనొప్పి ఇబ్బంది పెట్టవచ్చు.

**కర్కాటకం:** జాయింట్ ఖాతాలను, ఆర్థిక వినియోగ విషయములో శ్రద్ధ వహించండి. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**సింహం:** కీలక విషయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కన్య :** భవిష్యత్తును బంగారు బాటగా మలచుకొనే ప్రణాళిక రూపొందించు కుంటారు. శుభవార్తలు అందుకుంటారు.

**తుల:** అప్పులు ఇవ్వడం, అప్పులు తీసుకోవడం రెండూ లభించవు. వృత్తిలో స్వల్పమందగమనం ఏర్పడుతుంది.

**వృశ్చికం:** విదేశీ పర్యటన అవకాశాలు ఉంటాయి. స్త్రీలతో విభేదాలు రాకుండా జాగ్రత్త వహించండి.బంధువుల కలయిక.

**ధనుస్సు:** క్రీడారంగం యందు ఆసక్తి కలిగి ఉంటారు. దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**మకరం:** పూర్వం మీరు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవలసి రావడం, ఆర్థికంగా వెనుకబాటుకు కారణం అవుతాయి.

**కుంభం:** సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. సభ్యుల ఉన్నతికి అవిశ్రాంత కృషి చేస్తారు.

**మీనం:** ముఖ్యమైన పత్రాలపై సంతకాలు చేయునప్పుడు బాగా పరిశీలించి సంతకాలు చేయడం చెప్పదగినది. వస్త్రలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



శనివారం భాగ్యరాజ్ కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న తమిళ సీఎం విజయ్

# భాగ్యరాజ్ కన్నుమూత

>> అభిమానులు భాగ్యరాజ్ మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. తెలుగు హీరో వెంకటేష్ స్పందిస్తూ భాగ్యరాజ్ కథలు భాషలకు అతీతంగా కోట్లాది ప్రేక్షకుల హృదయాలను తాకాయని అన్నారు. సుందరకాండ, అబ్బాయిగారు వంటి చిత్రాల్లో నటించే అవకాశం తనకు దక్కడం అదృష్టమని పేర్కొన్నారు. భారతీయ సినిమా గొప్ప దర్శకుడిని కోల్పోయిందని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.తమిళ దర్శకుడు ఎం. రాజేష్ కూడా భాగ్యరాజ్‌కు నివాళులర్పించారు. ఆయన కథనం, హాస్యం, స్క్రీన్‌ప్లే తరతరాల రచయితలు, దర్శకులకు స్ఫూర్తిగా నిలిచాయని కొనియాడారు.1953 జనవరి 7న తమిళనాడులో జన్మించిన కె. భాగ్యరాజ్ 75కు పైగా చిత్రాల్లో నటించి, దర్శకత్వం వహించారు. సామాజిక అంశాలను హాస్యంతో మేళవించి ప్రేక్షకులను అలరించడం ఆయన ప్రత్యేకత.అందా 7 నాట్కల్, ముందానై ముడిచ్చు, తూరల్ నిన్ను పోచ్చు, డార్లింగ్ డార్లింగ్ డార్లింగ్, ఇదు నమ్మ ఆళు, ఇంద్రు పోయ్ నాళై వా, మౌన గీతంగళ్, రుద్ర వంటి చిత్రాలు ఘన విజయాలు సాధించాయి. వీటిలో అనేక సినిమాలు తెలుగు, హిందీ, కన్నడ, ఒరియా భాషల్లో రీమేక్ లేదా డబ్బింగ్ అయ్యాయి. నటుడిగానే కాకుండా ప్రతిభావంతమైన రచయితగాకూడా భాగ్యరాజ్ ప్రత్యేక గుర్తింపుపొందారు. కమల్‌హాసన్ నటించిన ఒరు ఖైదియిన్ డైరీ చిత్రానికి కథఅందించారు. అదేకథఆధారంగా హిందీలో తెరకెక్కిన ఆఖ్రీరాస్తా చిత్రానికి భాగ్యరాజ్ స్వయంగా దర్శకత్వం వహించారు. ఆయన మరణంతో భారతీయ సినీ పరిశ్రమ ఓ విశిష్ట సినీ మేధావిని కోల్పోయింది.

# కార్యకర్తలకు గుర్తింపునిచ్చే పార్టీ తెలుగుదేశం

**- మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

**విజయనగరం, జూన్ 27 ప్రభాతవార్త:** పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపునిచ్చేది తెలుగు దేశం పార్టీ అని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం విజయనగరం బంగ్లాలో పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున అధ్యక్షతన జరిగిన పార్లమెంటరీ నాయకుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఇతర నాయకులు నివాళులర్పించారు. ఎంపిక కాబడిన 42 మంది సభ్యులతో పార్టీ నియమ, నిబంధనలను ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకుల, కార్యకర్తల అభిప్రాయాలు సేకరించటం కోసం వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఆలోచనతో బుధవారాలలో బూత్ లెవెల్, మండల స్థాయి, నియోజకవర్గస్థాయి, జిల్లాస్థాయిలలో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పార్టీ విధివిధానాలను విస్తృతపరచడం కోసం ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుత తరుణంలో సర్ ప్రక్రియలో ఎక్కువ ఓట్లు ఉన్న బూత్‌లో ప్రక్రియ వేగవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్‌ను కలవటం జరుగుతుందన్నారు. ఓటు హక్కు వినియోగం కోసం ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేయించుకోవాలని, ఎక్కువ ఓట్లు కలిగిన బూత్‌లలో రోజుకు 50 ఓట్లు మాత్రమే నమోదు ప్రక్రియ జరుగుతుందని దీనిపై బిఎల్ఏలు దృష్టి సారించాలన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు అభివృద్ధి సైతం పరుగులు పెట్టిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. సోషల్ మీడియాలో తమ పార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసం ఆర్భాటం తప్ప అధికారంలో ఉన్నప్పుడు గాని, ఇప్పుడు గాని వైకాపా ప్రజల సమస్యను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఐటీడీపీ సభ్యులతో పాటు తెలుగుదేశం పార్టీ యువకులు సోషల్ మీడియా వేదికగా విస్తృత పరచాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హైదరాబాదులో హైటెక్ సిటీ ప్రారంభించడంతో నేడు ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ఐటి ఉద్యోగస్తులుగా స్థిరపడ్డారన్నారు.

# కృష్ణ లంకల్లో పర్యాటక కేంద్రాలు

>> ఎకరాల) విస్తీర్ణంలో ఉన్నట్లు పేర్కొన్నారు. అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్(ఎజిఐసిఎల్) ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టులు చేపట్టనున్నారు. దీనికోసం డిపిఆర్ తయారు చేసేందుకు టెండర్లను ఆహ్వానించింది. ఉద్దండరాయునిపాలెం వద్ద ఏర్పాటు చేసే పైలట్ ప్రాజెక్టును 2028లో జరిగే కృష్ణా పుష్కరాల నాటికి పూర్తి చేసేలా చూడాలని ప్రతిపాదనలు రూపొందించారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటులో భాగంగా కృష్ణానదికి వరదలు వచ్చినా తట్టుకుని నిలబడేలా, పర్యావరణానికి హాని లేని విధంగా మొక్కలు ఏర్పాటు చేయనున్నారు. అలాగే లంకల మధ్యలో బోటింగు సదుపాయం కల్పించనున్నారు. ఇవన్నీ కూడా పూర్తిగా పబ్లిక్ ప్రైవేటు పార్టనర్‌షిప్ పద్ధతిలో ఏర్పాటు చేయనున్నారు. ఇందులో విలాసవంతమైన పర్యాటక సర్క్యూట్లు, థీమ్ పార్కులు, ఓపెన్ ఎయిర్ థియేటర్లు, సాంస్కృతిక ప్రదర్శన వేదికలు నిర్మించనున్నారు. వీటితోపాటు ఘాట్‌లు, పబ్లిక్ ప్లాజాలు, పార్కులు, ఓపెన్ స్పేస్‌లు, సైక్లింగ్, వాకింగ్ ట్రాక్‌లు, గుర్రపు స్వారీలను అభివృద్ధి చేయాలని టెండర్లో పేర్కొన్నారు.

# వైభవంగా రొట్టెల పండుగ

>> ఈరోజు అర్ధరాత్రి గంధ మహోత్సవం, రేపు రొట్టెల పండుగ ప్రధాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నాలుగు అత్యాధునిక డ్రోన్లను వినియోగంలోకి తీసుకువచ్చామని, రాత్రి వేళల్లో కూడా స్పష్టమైన దృశ్యాలను అందించే ఈ డ్రోన్ల ద్వారా ఏరియల్ సర్వైలెన్స్ నిర్వహిస్తున్నామని చెప్పారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సీసీటీవీ కెమెరాల ద్వారా దర్గా పరిసరాలు, ఘాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. భక్తులందరూ సంతృప్తి చెందేలా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రొట్టెల పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించిన తర్వాత గతంలో రూ.20 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తుచేసిన మంత్రి, ఈసారి ప్రభుత్వం మరో రూ.5 కోట్లు కేటాయించిందన్నారు. మున్సిపల్ కార్పొరేషన్, వక్ఫ్ బోర్డు నిధులతో కలిపి రూ.10 కోట్ల వ్యయంతో భారీ ప్రార్థనా మందిరం నిర్మిస్తున్నామని, వచ్చే రొట్టెల పండుగ నాటికి అది అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అలాగే కసుమూరు దర్గా సహా ఇతర ఆధ్యాత్మిక కేంద్రాలను అనుసంధానిస్తూ ప్రత్యేక టూరిజం సర్క్యూట్ ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా జరుగుతున్న రొట్టెల పండుగలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేశామని తెలిపారు. చైన్ స్నాచింగ్, పిక్‌పాకెటింగ్, మిస్సింగ్ కేసులు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని చెప్పారు. 12 నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లలకు ఆర్ఎఫ్ఐడి సమాచార ట్యాగ్‌లు అందజేస్తున్నామని, వాటిలో తల్లిదండ్రుల వివరాలు నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈ సాంకేతికత ద్వారా శనివారం మధ్యాహ్నం వరకు తప్పిపోయిన సుమారు 45 మంది పిల్లలను గుర్తించి సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించినట్లు వెల్లడించారు. దర్గా పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, త్రాగునీరు, అన్నదానం, వైద్య సేవలు సహా అన్ని వసతులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. భక్తులు వాహనాల్లో ఓవర్‌లోడ్ ప్రయాణాలుచేయకుండా, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ అధికారులకు సహకరించాలనికోరారు. ఈ నెల 30వతేదీ వరకు రొట్టెలపండుగ కొనసాగనున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు అబ్దుల్ అజీజ్ స్పష్టం చేశారు.

# ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లో ఖలిస్థానీ ఉగ్రదాడుల ముప్పు

**న్యూఢిల్లీ,జూన్ 27:** దేశానికి ఇప్పుడు మరో ఉగ్ర ముప్పు తయారైంది. ఖలిస్తాని ఉగ్ర సంస్థలు దేశానికి ప్రమాదకరంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లలో ఖలిస్తాని ఉగ్రసంస్థలు దాడులు చేసే అవకాశం ఉందని కేంద్ర ఇంటెలిజెన్స్ విభాగం హెచ్చరించింది. రాబోయే రోజుల్లో ఢిల్లీ, ఉత్తరాఖండ్ లలోని దేవాలయాలు, ప్రజలు ఎక్కువగా ఉండే రద్దీ ప్రదేశాల్లో దాడులు జరిగే అవకాశం ఉందని నిఘా విభాగం తెలిపింది. ప్రధానంగా ఇక్కడి దేవాలయాలు, మత పరమైన ప్రదేశాలు, చారిత్రక ప్రదేశాలు, ప్రభుత్వ సంస్థలు, రైల్వే స్టేషన్లు, పోలీస్ స్టేషన్లను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిగే అవకాశం ఉన్నట్లు నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నాయి. ఈ హెచ్చరికలో నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. అలర్ట్ కొనసాగిస్తున్నారు. ఒక అనుమానాస్పద ఈ మెయిల్‌ను అధికారులు అందుకున్నారు. అందులో ఈ టార్గెట్ల గురించి ప్రస్తావించారు.

# మిషన్ వాత్సల్య

>> ఆధార్ కార్డు, రేషన్ కార్డు కాపీలు, బ్యాంక్ పాస్‌బుక్ వంటివి సమర్పించాలి. ఈ డాక్యుమెంట్లన్నీ గెజిటెడ్ అధికారి సంతకంతో ధృవీకరించాలి. స్థానిక అంగన్‌వాడీ వర్కర్, సూపర్‌వైజర్, సీడీపీవో లేదా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారులను సంప్రదిస్తే పూర్తి వివరాలు, అప్లికేషన్ ఫారం లభిస్తాయి.ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల్లో చదువుతున్న పిల్లలకు ఎంపికలో ప్రాధాన్యత ఇస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ.72,000 మించకూడదు. పట్టణాల్లో రూ.96,000 లోపు ఉండాలి. 2026 మార్చి 31 నాటికి వయసు 18 యేళ్లలోపు ఉండాలి. ఈ పథకంలో కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం వాటా వేస్తాయి.

# రోడ్డెక్కిన పొగాకు రైతులు

>> లకు న్యాయం చేయాలి, గిట్టుబాటు ధర వెంటనే ప్రకటించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జాతీయ రహదారిపై ధర్నాతో కొంతసేపు వాహనాల రాకపోకలు పూర్తిగా స్థంభించాయి. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రైతు నాయకులతో చర్చించి నిరసన విరమించాలని కోరారు. అయితే ట్రాక్టర్ ర్యాలీకి అనుమతి నిరాకరించడంపై రైతులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో పోలీసులకు, రైతులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అనంతరం రైతు సంఘం నాయకులను పోలీసులు అడ్డుకొని నిరసన విరమించాలని ఒత్తిడి తీసుకురావడంతో ఆగ్రహించిన రైతులు జాతీయ రహదారిపైనే పడుకొని వినూత్నంగా నిరసన తెలిపారు. దీంతో మద్రిపాడు మండల కేంద్రంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రైతుల ఆందోళనతో కొంతసేపు హైవేపై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి రాష్ట్ర నాయకులు చంద్ర రాజగోపాల్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య , జిల్లా అధ్యక్షుడు పూడిపర్తి జనార్ధన్, రమేష్, వైఎస్ఆర్‌సిపి రైతు సంఘం జిల్లా నాయకులు గంగవరపు శ్రీనివాసులునాయుడు, ఉదయగిరి రైతుసంఘం కార్యదర్శి కాకు వెంకటయ్య,చంద్ర నారాయణస్వామి, గంగినేని రవీంద్రబాబు, బొర్రా సుబ్బారెడ్డి, మాగంటి శ్రీనివాసులురెడ్డి, ఓబులురెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, గంఇనేని తిరుపతి, బోయపాటి నాగేశ్వరరావు, సుధాకర్, రంతుల్లా తదితర రైతు నాయకులు , పొగాకు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 'విఐపి'ని పరామర్శించిన ప్రధాని

>> సందర్భంగా అక్కడి జాతీయ బొటానికల్ గార్డెన్స్‌ను సందర్శించి ఈ అరుదైన జీవిని చూశారు. అంతేకాకుండా ఆ తాబేలుకు పచ్చటి మొక్కను కూడా తినిపించారు. సుమారు 194 ఏళ్ల వయసున్న జోనాథన్, 1832లో జన్మించినట్లు అంచనా. ప్రస్తుతం వయసు రీత్యా కంటిచూపు మందగించడం, వాసన శక్తి తగ్గడం వంటి సమస్యలు ఉన్నప్పటికీ, అది ఆరోగ్యంగానే ఉంది. ఈ అల్డాబ్రా జాతికి చెందిన భారీ తాబేలు సెషెల్స్‌లో పర్యాటకులకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ పర్యావరణ పరిరక్షణకు చిహ్నంగా బొటానికల్ గార్డెన్స్‌లో ఒక మొక్కను నాటారు. భారత్, సీషెల్స్ మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 50 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో ఈ పర్యటనకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది. సముద్ర భద్రత, బ్లూ ఎకానమీ, వాతావరణ మార్పుల నిరోధం వంటి కీలక అంశాల్లో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం. దౌత్యపరమైన పర్యటనలో ఇలాంటి ఆసక్తికరమైన సంఘటన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ తాబేలును మోడీ వీక్షించిన ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# అమరావతిలో అవినీతి బహిర్గతమవుతుందనే దాడులు

**వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి**

**అనంతపురం, జూన్ 27 ప్రభాతవార్త బ్యూరో :** రాజధాని పేరుతో అమరావతిలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని వైఎస్ఆర్‌సీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. రాజధానికి భూములు ఇవ్వనిరైతులపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు దిగుతోందని, చివరకు రైతుల భూముల్లోకి నీళ్లు వదులుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు, రైతు పరిరక్షణ కమిటీ నేతలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బృందం వెళితే ఉండవల్లిలో టిడిపి మూకలు దాడులకు పాల్పడ్డాయని తెలిపారు. ఇటీవల రాజధాని ప్రాంతంలోని రైతులు వైఎస్ జగన్‌ను కలిసి తమ సమస్యలు తెలియజేసి న్యాయసాయం చేయాలని కోరితే రైతు పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

రైతుల ఆహ్వానం మేరకు పొలాలను పరిశీలించేందుకు వెళితే టిడిపీ గూండాలు రాళ్లు, కర్రలతో దాడులుచేయడం ఏంటని ప్రశ్నించారు. రైతుల హక్కుల కోసం పోరాడుతున్న వారిపై పోలీసుల సమక్షంలోనే దాడులు చేయడం దుర్మార్గమని తెలిపారు.రాజధానిపేరుతో భూములు తీసుకున్న రైతులకు న్యాయం చేయాలన్నారు.

అమరావతిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు బాహ్య ప్రపంచానికి తెలియకుండా చేయడమే లక్ష్యంగా టిడిపిమూకలు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఇదంతా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ డైరెక్షన్‌లోనే జరుగుతోందని విమర్శించారు.

**Ref B1/120/2026 dt.23.06.2026**

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు.
రాజమహేంద్రవరం

ఫారం నెం: VI (ఎ)

(2013, భూసేకరణ, పునరావాసం, పునః స్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం నందలి సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ (19) సబ్ రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ షెడ్యూల్ లో చూపబడిన పోలవరం జిల్లా, రాజవొమ్మంగి మండలం, జడ్డంగి గ్రామము నందలి భూమి ప్రజాహిత కార్యాలకు అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు [illegible] చింతూరు, ఆర్‌అండ్‌ఆర్ అధికారి చింతూరు యూనిట్, చింతూరు, పోలవరం జిల్లా వారు భావించినందున 2013, భూసేకరణ, పునరావాసం, పునః స్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం నందలి 11వ విభాగపు 1వ ఉప విభాగములోని నిబంధనలననుసరించి ఈ విషయం గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియజేయడం కొరకు ఇందు మూలముగా నోటీసు జారీచేయబడినది.

పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి పర్యావరణ ప్రభావం మదింపు (ఇఐఎ) క్లియరెన్స్ భారత ప్రభుత్వం వారి అటవీ మరియు పర్యావరణ మంత్రిత్వ శాఖ వారి లేఖ నెం. జె-12011/74/2005-1ఎ1, తేది.25.10.2005 ప్రకారం జారీ చేయబడినది.

చట్టంలోని విభాగం 43 (1) క్రింద ప్రభావిత కుటుంబాలకు పునరావాసం మరియు పునస్థాపన కొరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ ది. 10.05.2020వ తేదీన జారీ చేసిన జి. ఓ.యం.యస్. నెం.42 ప్రకారం ప్రాజెక్టు నిర్వాహకులు నియమించబడినారు.

ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు చట్టంలోని విభాగము 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించేందుకు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, చింతూరు యూనిట్ -II , చింతూరు వారికి, వారి సిబ్బందికి ఇందుమూలముగా అధికారము యిచ్చియున్నారు.

పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం/ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, చింతూరు యూనిట్ -II , చింతూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ఈ ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/కొనుగోలు (క్రయ, విక్రయాలు) లేదా ఏ విధమైన లావాదేవీలు జరపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలోని సెక్షన్ -15 ననుసరించి భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు /ఆక్షేపణలు ఉన్నయెడల సంబంధించిన వ్యక్తి-వ్యక్తులు ఈ ప్రకటనను ప్రచురించబడిన తేదీ నుండి 60(అరువది) దినములలోగా కలెక్టరు/ప్రత్యేక కలెక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి ఎదుట అర్జీలు దాఖలు చేసుకొనవచ్చును.

షెడ్యూలు

| జిల్లా: పోలవరం జిల్లా | | | మండలం: రాజవొమ్మంగి | | గ్రామం :జడ్డంగి | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| క్రమ సంఖ్య | సర్వే నెంబరు | భూసేకరణ క్రింది విస్తీర్ణం (యం,సెంట్లు) | భూమి తరగతి | సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా | పరిహద్దులు: తూర్పు | పడమర | ఉత్తరము | దక్షిణం | చెట్లు, కట్టడములు ఇతరముల వివరములు |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1 | 51-4 | 0.50 | జిడి | కొంగర కృష్ణకుమారి | 50 | 84 | 52 | 49 | వరి పంట |
| 2 | 58-1A1 | 1.11 | జిడి | కొంగర వరలక్ష్మి | 57 | 102 | 1 | 56 | జీడి చెట్లు |
| 3 | 58-1A3 | 1.72 | జిడి | కొంగర కృష్ణవేణి | 57 | 102 | 1 | 56 | జీడి చెట్లు |
| 4 | 58-1B | 0.81 | జిడి | కొంగర వరలక్ష్మి | 59 | 102 | 1 | 56 | జీడి చెట్లు |
| 5 | 58-1C | 1.67 | జిడి | కొంగర మురళీకృష్ణ | 60 | 102 | 1 | 56 | జీడి చెట్లు |
| 6 | 59-3G | 4.29 | జిడి | కొంగర వెంకటేశ్వర రావు | 61 | 56, 58, 102 | 60 | 52 | పొగాకు |
| 7 | 181A | 2.63 | జిడి | అల్లం వీరబాబు | 167 | 180 | 182 | 167 | జీడి చెట్లు |
| 8 | 181A2 | 1.20 | జిడి | అల్లం రామలక్ష్మి | 167 | 180 | 182 | 167 | జీడి చెట్లు |
| 9 | 209-2 | 1.00 | జిడి | సుమర్ల వెంకటేశ్వర్లు | 210 | 254 | 203 | 209/1 | ఖాళీ భూమి |
| 10 | 212-1C | 1.33 | జిడి | ఏనుగుల చిన్నయ్య దొర | 212-1b | 212-2 | 188 | 213 | ఖాళీ భూమి |
| 11 | 212-2 | 0.69 | జిడి | ఏనుగుల చిన్నయ్య దొర | 212-1c | 211 | 211 | 211 | ఖాళీ భూమి |
| 12 | 224-3B | 0.66 | జిడి | పాముల కాసులు | 224/2 | 223225 | 214 | 224/2 | ఖాళీ భూమి |
| 13 | 390 | 1.10 | డి.పట్టా | లోత సూర్యకాంతం | 441 | 478 | 389 | 106 | జీడి చెట్లు |
| 14 | 459-2 | 2.00 | డి.పట్టా | ఎడల సోమలమ్మ | 1 | 1 | 1 | 459/1 | వరి పంట |
| 15 | 534-1 | 1.00 | డి.పట్టా | రావుల నరసింహమూర్తి | 532 | 181 | 534-2,183 | 533 | జీడి చెట్లు |
| మొత్తం విస్తీర్ణం | | 21.51 | | | | | | | |

Place: చింతూరు యూనిట్ - 2
Date : 23-06-2026

కె.శ్రీనివాసరావు
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు,
చింతూరు యూనిట్ - 2, చింతూరు.

వి.అభిషేక్ ఐ.ఎ.ఎస్
స్పెషల్ కలెక్టర్ (భూ.సే) (ఎఫ్.ఎ.సి),
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు,
రాజమహేంద్రవరం

# మా బలం కులం కాదు.. జనం

>> కేవలం సమాచార సేకరణ కమిటీ మాత్రమే. క్షేత్రస్థాయి నుండి సరైన సమాచారాన్ని సేకరించడం మాత్రమే మీ బాధ్యత. మీ నియోజకవర్గాలు, పార్లమెంట్ల పరిధిలో ఎవరు నిజాయితీగా పని చేస్తున్నారు, ఎవరు చేయడం లేదనే విషయాన్ని పరిశీలకులకు స్పష్టంగా తెలియజేయాలి. మిమ్మల్ని నేను చాలా నమ్మి ఈ స్థానాల్లో పెట్టాను. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పనిచేయాలి. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మొత్తం 28 మంది సభ్యులతో కూడిన ఒక బలమైన బృందం పని చేస్తుంది. ఇందులో ప్రతి నియోజకవర్గానికి ఒక పరిశీలకుడు, ముగ్గురు సీనియర్ నాయకులు ఉంటారు. వీరందరితో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడానికి 21 మంది సాథక్స్ ఉంటారు.కమిటీ సభ్యులైన 28 మందికి పూర్తి సహకారం అందించేందుకు నా ఆఫీస్ తరఫున ఒక ఐదుగురు సభ్యుల సపోర్ట్ టీమ్‌ను పంపుతున్నాను. క్షేత్రస్థాయి నుండి మీరిచ్చే విలువైన సమాచారం ఎక్కడా మిస్ కాకుండా చూడటమే ఈ టీమ్ ముఖ్య బాధ్యత. ఈ కమిటీ ప్రధాన బాధ్యత పార్టీ నాయకులను ఎంపిక చేయడం, పదవులు ఇవ్వడం కాదు. క్షేత్రస్థాయిలో ఎవరున్నారు, ఎలా పని చేస్తున్నారు అనే సమాచారాన్ని సేకరించడం మాత్రమే.కమిటీలో ఉన్నవారు మాకు తెలియదు, మీకు నచ్చిన వారితోనే కమిటీలు వేశారా? అని కొందరు ప్రశ్నించారు. నేనుస్పష్టంగా చెబుతున్నాను... నా సొంత ఇష్టాయిష్టాల ప్రకారమో, నాకు నచ్చిన వారికో ఇక్కడ చోటు ఇవ్వలేదు. ఈ కమిటీ సభ్యుల ఎంపిక కోసం నేను ఒక ప్రత్యేకమైన ఫార్మాట్ తీసుకున్నాను. పార్టీలో ఎన్ని సంవత్సరాలుగా పని చేస్తున్నారు? పార్టీ కోసం ఎంత పోరాటం చేశారు? అనే అంశాలను పూర్తిగా బేరీజు వేసుకుని, పరిశీలించిన తర్వాతే వీరిని ఎంపిక చేశాం. సమాచార సేకరణ కోసం నేను మీకు ఒక ప్రత్యేకమైన ప్రొఫార్మా పంపుతాను. సదరు వ్యక్తి ఎన్ని ఏళ్లుగా పార్టీ కోసం పని చేశారు? పార్టీ తరఫున జరిగిన పోరాటాల్లో పాల్గొన్నారా? క్షేత్రస్థాయిలో వారి సమర్థత ఏంటి? వంటి అంశాలు అందులో పొందుపరుస్తాం. ఈ ప్రొఫార్మానే జనసేన పార్టీ నిర్మాణానికి ఒక రూల్ బుక్. దానికి అనుగుణంగానే సమాచారం సేకరించడం మీ బాధ్యత. మీరందించే ఆ స్పష్టమైన సమాచారం ఆధారంగా... పార్టీ ముఖ్యనాయకులతో, మీతో కలిసి కూర్చుని చర్చిస్తాను. ఆ చర్చల తర్వాతే, ఎవరికి ఏ బాధ్యతలు ఇవ్వాలనే దానిపై నేను తుది నిర్ణయం తీసుకుంటానని పవన్ పేర్కొన్నారు.

**బిసిలకు ఒకరు అధికారం ఇచ్చేదేంటి, కలిసి ఉంటే వాళ్లే ఇతరులకు ఇవ్వొచ్చు**

రాష్ట్ర జనభా 50 శాతం ఉన్న బీసీలకు ఒకరు అధికారం ఇచ్చేదేంటి, కలిసి ఉంటే వాళ్లే ఇతరులకు ఇవ్వొచ్చు అని పవన్ అన్నారు. కులం అనే భావన ఎప్పుడూ ఇంటిగడప లోపలే ఆగాలని, గడప దాటాక మన సంస్కృతి, భాష, ధర్మం పాటించాలని సూచించారు. కృష్ణలంకలో చనిపోయిన రౌడీకి కులం అంటగట్టడమేంటని ప్రశ్నించారు. సాయికృష్ణ తల్లి బాధను అర్థం చేసుకోగలనన్నారు. తనను తిట్టేవాళ్లలో ఎక్కువమంది కాపు నాయకులే ఉన్నారని, ఎవరి భుజంపై తుపాకీ పెట్టి కాలుస్తున్నారో అందరూ చూస్తున్నారని వివరించారు. ఇష్టం వచ్చినట్లు తిట్టి, నేరాలు చేసి, కులం వెనుక దాక్కోవద్దని హెచ్చరించారు.

**అభివృద్ధి చేయకుండా ఓట్లు రావు**

సంక్షేమంపైనే ఆధారపడితే ఓట్లు రావని అభివృద్ధి కూడా చేయాలని సూచించారు. అందుకే వైఎస్సార్సీ బటన్ నొక్కినా ఓట్లు రాలేదని పవన్ ఎద్దేవా చేశారు. ప్రభుత్వ ఆస్పత్రులు సరిగా పనిచేయకే ప్రజలు ప్రైవేటుకు వెళ్తున్నారని, అందుకే ప్రభుత్వ వ్యవస్థలను బలోపేతం చేయాలని పదేపదే చెబుతున్నానన్నారు. కేంద్రం జల్‌జీవన్ మిషన్ నిధులిచ్చినా పనులు చేయాల్సింది రాష్ట్రాలేనని గుర్తు చేశారు.

AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

# AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు)

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001 (CIN: L36911RJ1996PLC011381)

## అనుబంధం-IV (8 (1) నిబంధన చూడండి) స్వాధీనతా ప్రకటన

"ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్"తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకందారు "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడిన సెక్షన్ 13 (12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పేర్కొన్న తేదీకి రుణగ్రహీతలు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు:-

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారు పేరు/రుణ ఖాతా నం. | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24660000642579, వాసుపిల్లి గుర్రయ్య (రుణగ్రహీత), వాసుపిల్లి సింహాద్రి (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 5,80,526/- రూ. ఐదు లక్షల ఎనభై వేల ఐదు వందల ఇరవై ఆరు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 22-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
కాకినాడ నగరం, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కాకినాడ SRO, కాకినాడ అర్బన్ మండలం (గతంలో తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా) లోని దుమ్ములపేట ప్రాంతంలో ఉన్న స్థలం మరియు దానిపై గల RCC పైకప్పు కలిగిన ఇల్లు. దీని వివరాలు: రెవెన్యూ వార్డు నం. 11, బ్లాక్ నం. 16, టౌన్ సర్వే నం. 1980, ఇంటి నం. L6-16-40/2A, అసెస్‌మెంట్ నం. 1060104966. విస్తీర్ణం: 48.65 చదరపు గజాలు లేదా 40.67 చదరపు మీటర్ల స్థలం మరియు దానిపై గల RCC పైకప్పు కలిగిన ఇల్లు సాధారణ దారులు, నీటి మార్గాలు మరియు అన్ని రకాల అనుభవ హక్కులతో సహా. సరిహద్దులు: **తూర్పున 17.7 అడుగుల రోడ్డు; పడమరన 17.7 అడుగులు యెరిపిల్లి సత్యమ్మ ఆస్తి; ఉత్తరాన 24.11 అడుగులు గద్దెపల్లి సత్యవేణి ఆస్తి; దక్షిణాన 24.11 అడుగులు పెద్ద దాసు ఆస్తి.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24660002119460, కొల్ల వెంకటేశ్వరరావు (రుణగ్రహీత), కొల్ల సత్యనారాయణ (సహ-రుణగ్రహీత), కొల్ల సూర్యవతి (సహ-రుణగ్రహీత) | 12-ఫిబ్రవరి-26 రూ. 5,35,851/- ఐదు లక్షల ముప్పై ఐదు వేల ఎనిమిది వందల యాభై ఒక రూపాయలు మాత్రమే 11-ఫిబ్రవరి-2026 నాటికి | 22-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట SRO పరిధిలోని పనసపాడు గ్రామ పంచాయతీకి చెందిన గొంచల గ్రామంలో, సర్వే నంబర్ 179లో ఉన్న 149.3 చదరపు గజాల లేదా 124.83 చదరపు మీటర్ల) స్థలం మరియు దానిపై ఉన్న RCC మేడ (D.No. 1-199, అసెస్‌మెంట్ నం. 198). దీనికి సంబంధించిన సాధారణ దారులు, నీటి మార్గాలు మరియు అన్ని రకాల అనుభోగ హక్కులు మొదలైనవి ఇందులో అంతర్భాగం. సరిహద్దులు: **తూర్పున - 38.9 అడుగులు నొక్కు చక్రం గారి ఇల్లు, పడమరన - 38.9 అడుగులు పాఠశాల, ఉత్తరాన - 34.8 అడుగులు నొక్కు జీవరత్నం గారి ఇల్లు, దక్షిణాన - 34.8 అడుగులు రాజ వీధి.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 22660000644609 & 23660000785801; గానె లోవశేఖర్ (రుణగ్రహీత), గానె సూరిబాబు (సహ-రుణగ్రహీత), గానె కామేశ్వరి (సహ-రుణగ్రహీత), గానె సుబ్బరాజు (సహ-రుణగ్రహీత) | 12-ఫిబ్రవరి-2026 రూ. 10,45,599/- పది లక్షల నలభై-ఐదు వేల ఐదు వందల తొంబై-తొమ్మిది రూపాయలు మాత్రమే 11-ఫిబ్రవరి-26 నాటికి | 22-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
తూర్పు గోదావరి జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం గ్రామం, పెద్దాపురం SRO పరిధిలోని వార్డు నం. 6, బొమ్మల గుడి వీధిలో ఉన్న ఆస్తి. ఇది రెండు అంశాలు కలిగిన మొత్తం 146.61 చదరపు గజాల (లేదా 122.58 చదరపు మీటర్ల) స్థలం; ఇందులో డాబా ఇల్లు, డాబా మరుగుదొడ్డి మరియు స్నానపు గది ఉన్నాయి. దీనికి సంబంధించిన వివరాలు: డోర్ నం. 8-2-15/4, అసెస్‌మెంట్ నం. 1062009104, ప్రస్తుత సర్వీస్ నం. 3580, T.S. నం. 2-5-239 & 2-5-240. సరిహద్దులు: **తూర్పున: 1) గానె సత్తిబాబుకు చెందిన 25 అడుగుల ఇల్లు, 2) గానె వెంకన్నకు చెందిన కొంత భాగం ఇల్లు ఉన్న 39 అడుగుల స్థలం ఐటమ్ 1లో; పడమరన: 1) ఐటమ్ 2లోని 24 అడుగుల స్థలం/ఇల్లు, 2) గానె రామకృష్ణకు చెందిన 38 అడుగుల స్థలం; ఉత్తరాన: 1) 13 అడుగుల ఉమ్మడి దారి, 2) 26 అడుగుల ఉమ్మడి దారి; దక్షిణాన: 1) గానె వెంకన్నకు చెందిన 13 అడుగుల స్థలం, 2) 26 అడుగుల రాజవీధి.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23630000062192, సంబత్తుల వీరమణి (రుణగ్రహీత), సంబత్తుల సహదేవుడు (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 6,23,708/- ఆరు లక్షల ఇరవై మూడు వేల ఏడు వందల ఎనిమిది రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 22-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ** కైకవోలు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, కాకినాడ SRO, పెదపూడి మండలం (గతంలో తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా) పరిధిలోని సర్వే నంబర్ 68/4లో సమీప ఇంటి నంబర్ 1-212, ఇంటి నంబర్ 1-163 (పన్ను రసీదు ప్రకారం) కలిగిన ఇంటితో పాటు 145.42 చదరపు గజాలు లేదా 121.58 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలం. సరిహద్దులు: పైన పేర్కొన్న సరిహద్దుల మధ్య, సాధారణ దారులు, నీటి పారుదల మార్గాలు మరియు అన్ని రకాల అనుభవ హక్కులతో కూడిన 145.42 చదరపు గజాలు లేదా 121.58 చదరపు మీటర్ల ఖాళీ స్థలం. **తూర్పున: 33 అడుగుల రోడ్డు; పడమరన: 33 అడుగుల స్థలం సంబతుల గంగయ్యకు చెందినది; ఉత్తరాన: 39.08 అడుగుల స్థలం కందికట్ల నాగరాజు మరియు ఇతరులకు చెందినది; దక్షిణాన: 39.08 అడుగుల స్థలం సంబతుల** చంద్రరావుకు చెందినది.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24660001636834, మురారి చెల్లారావు (రుణగ్రహీత), మురారి సుభాషిని (సహ-రుణగ్రహీత), | 31-అక్టోబర్-25 రూ. 7,68,382/- (ఏడు లక్షల అరవై ఎనిమిది వేల మూడు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే 31-అక్టోబర్-25 నాటికి | 23-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
సర్వే నంబం 159 లో ఇంటి నంబర్ 3-116, అసెస్‌మెంట్ నంబర్ 377 కలిగిన RCC మేడ (టెర్రస్ హౌస్)తో పాటు 224 చదరపు గజాల లేదా 187.29 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలం. పెదరాయవరం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, రంగంపేట మండలం, పెద్దాపురం SRO ప్రస్తుతం కాకినాడ జిల్లా, గతంలో తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఉన్న ఆస్తి వివరాలు: పైన పేర్కొన్న సరిహద్దుల మధ్య, 224 చదరపు గజాల (లేదా 187.29 చదరపు మీటర్ల) స్థలంతో పాటు RCC మేడ (టెర్రస్ హౌస్) మరియు సాధారణ దారి, నీటి పారుదల మార్గాలు, అలాగే అన్ని రకాల అనుభోగ హక్కులు మొదలైన వాటితో కూడిన ఆస్తి. సరిహద్దులు - **తూర్పు: 63 అడుగులు బచ్చల ప్రభాకర రావు గారి ఇల్లు, పడమర: 63 అడుగులు CC రోడ్డు, ఉత్తరం: 32 అడుగులు CC రోడ్డు, దక్షిణం: 32 అడుగులు గోర్లి దుర్గా రావు గారి ఇల్లు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23630000094751, వాసిపల్లి మణి (రుణగ్రహీత), వాసిపల్లి సతీష్ (సహ-రుణగ్రహీత), | 05-జనవరి-26 రూ. 6,68,778/- (రూ. ఆరు లక్షల అరవై ఎనిమిది వేల ఏడు వందల డెబ్బై ఎనిమిది మాత్రమే 03-జనవరి-26 నాటికి | 23-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
విశాఖపట్నం జిల్లా ప్రస్తుతం అనకాపల్లి జిల్లా, ఎస్. రాయవరం మండలం, నక్కపల్లి SRO పరిధిలోని కొత్తరేవుపాలవరం గ్రామ పంచాయతీ, గుడివాడ రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 325లో, అసెస్‌మెంట్ నంబర్ 756 కలిగిన RCC మేడ గల ఇల్లు మరియు దానితో పాటు 112.62 చదరపు గజాల (లేదా 94.15 చదరపు మీటర్ల) ఖాళీ స్థలం. సాధారణ దారులు, నీటి ప్రవాహ మార్గాలు మరియు అన్ని రకాల అనుభోగ హక్కులతో కూడిన ఈ ఆస్తి సరిహద్దులు: **తూర్పున - మైలపల్లి నాగమ్మకు చెందిన 36.6 అడుగుల ఇల్లు; పడమరన - 40 అడుగుల పొడవు, 8 అడుగుల వెడల్పు గల దారి; ఉత్తరాన - చింతకాయల బంగారమ్మకు చెందిన 31 అడుగుల ఇంటి స్థలం; దక్షిణాన - ఈ పత్రం రాసిచ్చిన వారికి చెందిన 22 అడుగుల స్థలం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660001180922, గెద్దం మరియమ్మ (రుణగ్రహీత), గెద్దం నాగేశ్వరరావు (సహ-రుణగ్రహీత), | 03-అక్టోబర్-25 రూ. 6,27,791/- రూ. ఆరు లక్షల ఇరవై ఏడు వేల ఏడు వందల తొంబై ఒకటి మాత్రమే 26-సెప్టెంబర్-25 నాటికి | 23-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
136.66 చదరపు గజాల విస్తీర్ణం... అనకాపల్లి జిల్లా, కోటవురట్ల SRO పరిధిలోని నాతవరం మండలం, గన్నవరం గ్రామ పంచాయతీ, యరకథూపతి అగ్రహారం గ్రామంలోని సర్వే నంబర్ 15లో ఉన్న, డోర్ నంబర్ 3-95 (అసెస్మెంట్ నంబర్ 495) కలిగిన RCC మేడ (ఇల్లు) మరియు దానికి సంబంధించిన 136.66 చదరపు గజాలు లేదా 114.26 చదరపు మీటర్ల స్థలం. దీనికి సాధారణ దారి, నీటి పారుదల మార్గాలు మరియు అన్ని రకాల అనుభవ హక్కులు వర్తిస్తాయి. సరిహద్దులు: **తూర్పున - ఉల్లంపర్తి పాపకు చెందిన 41 అడుగుల ఇల్లు; పడమరన - 41 అడుగుల పంచాయతీ CC రోడ్డు; ఉత్తరాన - తొమ్మంద్రి పాములుకు చెందిన 30 అడుగుల స్థలం; దక్షిణాన - 30 అడుగుల పంచాయతీ CC రోడ్డు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660001989270, సుంకర రాంబాబు (రుణగ్రహీత), సుంకర నాగ వరలక్ష్మి (సహ-రుణగ్రహీత) | 12-ఫిబ్రవరి-26 రూ. 7,39,405/- ఏడు లక్షల ముప్పై తొమ్మిది వేల నాలుగు వందల ఐదు రూపాయలు మాత్రమే 11-ఫిబ్రవరి-26 నాటికి | 23-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
వంద్లమూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ సామర్లకోట SRO, పెద్దాపురం మండలం, గతంలో తూర్పు గోదావరి జిల్లా, (ప్రస్తుతం కాకినాడ జిల్లా) పరిధిలోని సర్వే నంబర్ 22/1లో ఉన్న 161 చదరపు గజాల స్థలం మరియు దానిపై ఉన్న RCC పైకప్పు గల ఇల్లు D.No. 4-54/1. సాధారణ దారులు, నీటి మార్గాలు మరియు అన్ని రకాల అనుభవ హక్కులతో కూడిన ఈ ఆస్తి సరిహద్దులు: **తూర్పున - 95 అడుగుల స్థలం 2వ వాటాదారు సుంకర శ్రీనివాస రావు అలియాస్ శ్రీనుబాబుకు చెందినది, పడమరన - 95 అడుగుల స్థలం బిక్కిన పెదకాపుకు చెందినది, ఉత్తరాన - 15 అడుగుల రాజవీధి, దక్షిణాన - 15 అడుగుల గోడ, గోలి జానకి రావుకు చెందినది.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24660001458728, రొంపల సత్యనారాయణ (రుణగ్రహీత), రొంపల ఎర్రయ్యమ్మ (సహ-రుణగ్రహీత) | 16-మార్చి-26 రూ. 7,29,287/- ఏడు లక్షల ఇరవై తొమ్మిది వేల రెండు వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 23-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
కొప్పాక అగ్రహారం గ్రామ పంచాయతీ మరియు గ్రామం, కోటనందూరు మండలం, తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని సర్వే నంబర్ 4/3లో ఉన్న ఇల్లు మరియు స్థలం H.No. 2-37. స్థలం విస్తీర్ణం 140.42 చదరపు గజాలు, ఇంటి నిర్మాణ విస్తీర్ణం 442 చదరపు అడుగులు. ఈ ఆస్తి తూర్పు గోదావరి రిజిస్ట్రేషన్ జిల్లా మరియు తుని రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా పరిధిలో ఉంది. సరిహద్దులు: **తూర్పున - ఎస్. మునేలయ్య ఇల్లు, పడమరన - రాజు గారి స్థలం, ఉత్తరాన - సి.సి. రోడ్డు. దక్షిణాన కె. సూరిబాబు గారి ఇల్లు**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23630000003464, బీరోలి మౌలాలి (రుణగ్రహీత), బీరోలి గౌసియా (సహ-రుణగ్రహీత) | 16-మార్చి-26 రూ. 6,22,861/- రూపాయలు ఆరు లక్షల ఇరవై రెండు వేల ఎనిమిది వందల అరవై ఒకటి మాత్రమే 12-మార్చి-26 నాటికి | 23-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
సర్వే నంబర్ 215, ఇంటి నంబర్ 2-26, బోయలకుంట్ల గ్రామ పంచాయతీ & గ్రామం, సిర్వెళ్ల మండలం, నంద్యాల జిల్లా సిర్వెళ్ల సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో ఉన్న భూమి వివరాలు: విస్తీర్ణం 113.4 చదరపు గజాలు సర్వే నంబర్ 215, ఇంటి నంబర్ 2-26; నిర్మాణ విస్తీర్ణం గ్రౌండ్ ఫ్లోర్: 900 చదరపు అడుగులు; కొలతలు: తూర్పు-పడమర 29 అడుగులు, ఉత్తర-దక్షిణం 35.2 అడుగులు; మొత్తం విస్తీర్ణం 113.4 చదరపు గజాలు. సరిహద్దులు: **తూర్పున - ముల్లా రఫీ గారి బేస్‌మట్టం, పడమరన - షేక్ నూర్ బాషా గారి బేస్‌మట్టం, ఉత్తరాన - రోడ్డు, దక్షిణాన - చక్రరాజువేముల మక్బూల్ గారి స్థలం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24660000206931, కె. గీత (రుణగ్రహీత), కుంపటి రాము (సహ-రుణగ్రహీత) | 16-మార్చి-26 రూ. 8,24,993/- రూ. ఎనిమిది లక్షల ఇరవై నాలుగు వేల తొమ్మిది వందల తొంబై మూడు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 23-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
తుమచెర్ల గ్రామ పొలం మరియు గ్రామ పంచాయతీ పరిధిలోని ఇంటి నంబర్ 4-19 గల ఆస్తి కంగనపల్లి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా. దీని వివరాలు: ప్రభుత్వ మెట్ట భూమి, సర్వే నంబర్ 325, విస్తీర్ణం ఎకరం 0.05.18, H.S 0.008, ఇంటి నంబర్ 4-19, అసెస్మెంట్ నంబర్ 319. కొలతలు: తూర్పు నుండి పడమరకు 49 అడుగులు లేదా 14.94 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణానికి 46 అడుగులు లేదా 14.03 మీటర్లు. మొత్తం విస్తీర్ణం 250.44 చదరపు గజాలు. ఇంటి కొలతలు: తూర్పు నుండి పడమరకు 21 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణానికి 23 అడుగులు, మొత్తం విస్తీర్ణం 483 చదరపు అడుగులు. మొత్తం భూమి విస్తీర్ణం ఎక. 0.05.18 సెంట్లు లేదా 250.44 చదరపు గజాలు. సరిహద్దులు - **తూర్పు: రాస్తా (దారి), పడమర: వెన్నపూస చంద్రశేఖర్ రెడ్డి గారి ఖాళీ స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: గంగిరెడ్డి గారి రాంభూపాల్** రెడ్డి గారి ఇల్లు

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24630000047059, బోడపాటి మన్నయ్య (రుణగ్రహీత), బోడపాటి పుష్ప (సహ-రుణగ్రహీత) | 04-డిసెంబర్-25 రూ. 7,59,686/- ఏడు లక్షల యాభై తొమ్మిది వేల ఆరు వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే 02-డిసెంబర్-25 నాటికి | 23-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
అనకాపల్లి జిల్లా, నక్కపల్లి SRO, పాయకరావుపేట మండలం, సత్యవరం గ్రామం మరియు గ్రామ పంచాయతీ పరిధిలోని LP నం. 2210, సర్వే నం. 56/1లో ఉన్న 96.69 చదరపు గజాల (లేదా 80.84 చదరపు మీటర్ల) ఖాళీ స్థలం మరియు దానిపై ఉన్న RCC స్లాబ్ ఇల్లు ఇ.నం. 3-42-1, అసెస్‌మెంట్ నం. 760. ఉమ్మడి దారులు, నీటి పారుదల మార్గాలు మరియు అనుబంధ హక్కులతో కూడిన ఈ ఆస్తి సరిహద్దులు: **తూర్పున - 29.06 అడుగులు యెనుగుపల్లి శ్రీరాములు ఇల్లు), పడమరన - 29.06 అడుగులు ముకురుపు పాపారావు ఇల్లు, ఉత్తరాన - 29.06 అడుగులు CC రోడ్డు, దక్షిణాన - 29.06 అడుగులు అల్లు తుక్కియ్య ఇల్లు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24660001389757, ముదుమేఖల సుబ్బరాయుడు (రుణగ్రహీత), ముదుమేకల పద్మావతి (సహ-రుణగ్రహీత) | 16-మార్చి-26 రూ. 4,35,059/- నాలుగు లక్షల ముప్పై ఐదు వేల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 24-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
నంద్యాల జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ మరియు ఆళ్లగడ్డ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, రుద్రవరం మండలం, టి. లింగందిన్నె గ్రామ పరిధిలో ఉన్న ఆస్తి ఇంటి నం. 2-98. వివరాలు: సర్వే నం. 151/1 పైకి 243.33 చదరపు గజాల విస్తీర్ణం. కొలతలు: తూర్పు-పడమర 36 1/2 అడుగులు, ఉత్తర-దక్షిణం 60 అడుగులు. సరిహద్దులు: **తూర్పున - రాస్తా, పడమరన - రాజయ్య గారి స్థలం, ఉత్తరాన - నంద్యాల రామచంద్ర రెడ్డి గారి స్థలం, దక్షిణాన - నా మిగిలిన స్థలం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660000471702, ముదుమేఖల సుబ్బరాయుడు (రుణగ్రహీత), ముదుమేఖల పద్మావతి (సహ-రుణగ్రహీత) | 16-మార్చి-26 రూ. 7,52,369/- ఏడు లక్షల యాభై రెండు వేల మూడు వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 24-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఆస్తి: ఇంటి నం. 2/98, సర్వే నం. 151/1, టి. లింగందిన్నె గ్రామ పంచాయతీ & గ్రామం, రుద్రవరం మండలం, నంద్యాల జిల్లా, ఆళ్లగడ్డ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా. విస్తీర్ణం: 243.33 చదరపు గజాలు. నిర్మిత ప్రాంతం 1000 చదరపు అడుగులు. సరిహద్దులు: **తూర్పు-పడమర వైపు 36 1/2 అడుగులు, ఉత్తర-దక్షిణం వైపు 60 అడుగులు, మొత్తం విస్తీర్ణం 243.33 చదరపు గజాలు. తూర్పున - రాస్తా, పడమరన - రాజయ్య గారి స్థలం, ఉత్తరాన - నంద్యాల రామచంద్ర రెడ్డి గారి స్థలం, దక్షిణాన - నా మిగిలిన స్థలం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24660000036000, మనపోగు చంద్రన్న (రుణగ్రహీత), మనపోగు లక్ష్మీదేవి (సహ-రుణగ్రహీత), | 15-జూలై-25 రూ. 6,70,838/- ఆరు లక్షల డెబ్బై వేల ఎనిమిది వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే 15-జూలై-25 నాటికి | 24-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
నమోదిత బహుమతి పత్రం - Gift Deed, డాక్యుమెంట్ నం. 15408/2023, తేదీ: 12-12-2023 (ప్రకారం) కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా - కల్లూరు సబ్-రిజిస్ట్రేషన్ పరిధి, కర్నూలు జిల్లా, ఇంటి నం. 2-206, వార్డు నం. 2, విస్తీర్ణం 69.44 చదరపు గజాలు. సర్వే నం. 355 పైక్, ఉలిందకొండ, కల్లూరు మండలం, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 518218. మొత్తం విస్తీర్ణం 69.44 చదరపు గజాలు, నిర్మాణ విస్తీర్ణం 200 చదరపు అడుగులు. సరిహద్దులు మరియు కొలతలు ఇంటి ఆస్తి - గ్రౌండ్ ఫ్లోర్: **తూర్పు వైపు: 12.5 అడుగులు, పడమర వైపు: 12.5 అడుగులు, ఉత్తర వైపు: 50 అడుగులు, దక్షిణ వైపు: 50 అడుగులు. తూర్పున:** సందు/దారి, పడమరన: చిన్న నాగరాజు గారి ఇల్లు, ఉత్తరాన: రోడ్డు, దక్షిణాన: సుంకన్న గారి స్థలం.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660001098306, షేక్ అహ్మద్ రసూల్ (రుణగ్రహీత), షేక్ షబానా (సహ-రుణగ్రహీత), | 11-ఫిబ్రవరి-26 రూ. 6,41,912/- ఆరు లక్షల నలభై ఒక్క వేల తొమ్మిది వందల పన్నెండు మాత్రమే 10-ఫిబ్రవరి-26 నాటికి | 24-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఇంటి ఆస్తి (గ్రౌండ్ ఫ్లోర్), సర్వే నం. 355, అసెస్‌మెంట్ నం. 1481, పత్రం ప్రకారం ఇల్లు నం. 8-79, ఉలిందకొండ గ్రామం, కల్లూరు మండలం, కర్నూలు జిల్లా ఆం.ప్ర-518218, కల్లూరు సబ్-రిజిస్ట్రేషన్ మరియు కర్నూలు రిజిస్ట్రేషన్ పరిధి. మొత్తం విస్తీర్ణం 121.50 చదరపు గజాలు నిర్మాణ విస్తీర్ణం 515 చదరపు అడుగులు. కొలతలు: తూర్పు వైపు 13.5 అడుగులు, పడమర వైపు 13.5 అడుగులు, ఉత్తర వైపు 40.5 అడుగులు, దక్షిణ వైపు 40.5 అడుగులు. సరిహద్దులు - **తూర్పు: తెలుగు సరస్వతి ప్లాట్, పడమర: తెలుగు అయ్యన్న ప్లాట్, ఉత్తరం: రస్తా, దక్షిణం: యు. లక్ష్మన్న మరియు ఇతరుల భూమి.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660001098116, శ్రీరామ కృష్ణవేణి (రుణగ్రహీత), శ్రీరామ సంజీవ (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 8,77,677/- ఎనిమిది లక్షల డెబ్బై ఏడు వేల ఆరు వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 24-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఇంటి ఆస్తి (గ్రౌండ్ ఫ్లోర్, ఇంటి నం: 3-211, అసెస్మెంట్ నం: 996, సర్వే నం: 455, వామసముద్రం గ్రామం, తడకనపల్లి గ్రామ పంచాయతీ, కల్లూరు మండలం, కర్నూలు జిల్లా, AP-518218. కల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో ఉంది. వివరాలు: మొత్తం విస్తీర్ణం 146.66 చదరపు గజాలు మరియు నిర్మాణ విస్తీర్ణం 609 చదరపు అడుగులు. కొలతలు (గ్రౌండ్ ఫ్లోర్): తూర్పు వైపు 33.00 అడుగులు, పడమర వైపు 33.00 అడుగులు, ఉత్తర వైపు 40.00 అడుగులు, దక్షిణ వైపు 40.00 అడుగులు. సరిహద్దులు - **తూర్పు: బోయ చిన్న నారాయణ స్థలం, పడమర: జగ్గుల రాజ్ ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: జంగం మహేశ్వరయ్య ఇల్లు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 25660000068937, మాదిగ మౌలాలి (రుణగ్రహీత), మాదిగ పద్మావతి (సహ-రుణగ్రహీత) | 08-డిసెంబర్-25 రూ. 7,16,737/- ఏడు లక్షల పదహారు వేల ఏడు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే 06-డిసెంబర్-25 నాటికి | 24-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
స్థిరాస్తి డాక్యుమెంట్ వివరాలతో కూడినది నం. 35429/2024, తేదీ 21-12-2024, ఇంటి ఆస్తి గ్రౌండ్ ఫ్లోర్, ఇంటి నం. 3-95-3, సర్వే నం. 251 పైకి, అసెస్‌మెంట్ నం. 390, దిన్నెదేవరపాడు గ్రామం, కర్నూలు మండలం, కర్నూలు జిల్లా - 518001. కొలతలు: తూర్పు-పడమర 36.8 అడుగులు మరియు ఉత్తర-దక్షిణం 22.3 అడుగులు, మొత్తం విస్తీర్ణం 820.64 చదరపు అడుగులు లేదా 91.18 చదరపు గజాలు అందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలతో సహా. సరిహద్దులు: **తూర్పున - మదమ్మ ఇల్లు, పడమరన - రోడ్డు, ఉత్తరాన - రంగన్న ఇల్లు, దక్షిణాన - రాజా గోపాల్ స్థలం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 22660000701682, బట్టల శివశంకర్ (రుణగ్రహీత), బట్టల వరలక్ష్మి (సహ-రుణగ్రహీత), | 28-ఫిబ్రవరి-25 రూ. 4,76,960/- నాలుగు లక్షల డెబ్బై ఆరు వేల తొమ్మిది వందల అరవై రూపాయలు మాత్రమే 24-ఫిబ్రవరి-25 నాటికి | 24-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఇంటి స్థలం/ఆస్తి, ఇంటి నం. 3-6 పాత డోర్ నం. 2/67, అసెస్‌మెంట్ నం. 183, 3వ వార్డు, కక్కలపల్లె గ్రామ పంచాయతీ, కక్కలపల్లె గ్రామం, అనంతపురం మండలం & జిల్లా, అనంతపురం రూరల్ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో ఉంది. వివరాలు: ఇంటి నం. 3-6, పాత డోర్ నం. 2/67, అసెస్‌మెంట్ నం. 183, సర్వే నం. 274/1 పైకి, విస్తీర్ణం 32.66 చదరపు గజాలు లేదా 27.30 చదరపు మీటర్లు. కొలతలు: తూర్పు-పడమర వైపున 14 అడుగులు లేదా 4.26 మీటర్లు; ఉత్తర-దక్షిణం వైపున 21 అడుగులు లేదా 6.39 మీటర్లు; మొత్తం వైశాల్యం 32.66 చదరపు గజాలు. 27.30 చదరపు మీటర్లు. **తూర్పున: హరిజన పక్కీరప్ప ఇల్లు, పడమరన: సురుగంటి రాముడు ఇల్లు, ఉత్తరాన: రోడ్డు, దక్షిణాన: ఎర్రం అంజనేయులు ఇల్లు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24660001231735, దుదేకుల రఫీ (రుణగ్రహీత), దుదేకుల భాను బీ (సహ-రుణగ్రహీత), | 21-జనవరి-26 రూ. 5,74,820/- రూపాయలు ఐదు లక్షల డెబ్బై నాలుగు వేల ఎనిమిది వందల ఇరవై మాత్రమే 21-జనవరి-26 నాటికి | 24-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు అనంతపురం రూరల్ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని బుక్కరాయసముద్రం మండలం, గోవిందంపల్లి గ్రామ పొలం మరియు గ్రామ పంచాయతీలో ఉన్న ఆస్తి వివరాలు: ఆస్తి స్వభావం - ప్రభుత్వ మెట్ట భూమి, సర్వే నం. 313/1 మరియు 313/2; విస్తీర్ణం 0.01.38 ఎకరాలు (Paiki), ఇంటి స్థలం (H.S) 0.006, ప్లాట్ నం. 88, డోర్ నం. 2-88, అసెస్మెంట్ నం. 389. కొలతలు: తూర్పు-పడమర 15 అడుగులు లేదా 4.57 మీటర్లు, ఉత్తర-దక్షిణ 40 అడుగులు లేదా 12.19 మీటర్లు. మొత్తం విస్తీర్ణం 0.01.38 ఎకరాలు లేదా 66.66 చదరపు గజాలు. సరిహద్దులు: **తూర్పున - వెంకట స్వామి ఇల్లు, పడమరన - నాగేంద్ర ఇల్లు, ఉత్తరాన - షాదుసా ఇల్లు, దక్షిణాన - రాస్తా.**


| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారు పేరు/రుణ ఖాతా నం. | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|


| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 23660000982480, గుడ్ల సామ్రాట్ (రుణగ్రహీత), గుడ్ల బాలకుమారి (సహ-రుణగ్రహీత), | 17-అక్టోబర్-25 రూ. 8,97,555/- ఎనిమిది లక్షల తొంబై ఏడు వేల ఐదు వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే 17-అక్టోబర్-25 నాటికి | 23-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ** తేదీ 20-03-2023 నాటి నమోదిత సెటిల్‌మెంట్ డీడ్ (పత్రం సంఖ్య 1294/2023) ప్రకారం, షెడ్యూల్ ఆస్తి అనేది ఖాళీ స్థలం. దీని విస్తీర్ణం 101.06 చదరపు గజాలు లేదా 84.50 చదరపు మీటర్లు. ఇది శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల మండలం, పొందూరు సబ్-డివిజన్, షేర్ మహమ్మద్‌పురం గ్రామ పంచాయతీ పరిధిలోని షేర్ మహమ్మద్‌పురం రెవెన్యూ గ్రామానికి చెందిన లింగాలపేట గ్రామంలో (లింగాలపేట హ్యామ్లెట్), సర్వే నంబర్ 274 (గ్రామకంఠం)లో భాగమై ఉంది. ఈ ఖాళీ స్థలం కొలతలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: తూర్పు-పడమర దిశలో ఉత్తర వైపున 21.9 అడుగులు, తూర్పు-పడమర దిశలో దక్షిణ వైపున 16 అడుగులు (సగటున 18.95 అడుగులు లేదా 5.77 మీటర్లు); ఉత్తర-దక్షిణ దిశలో 48 అడుగులు లేదా 15.18 మీటర్లు. సరిహద్దులు: **తూర్పున పంచాయతీ సి.సి. రోడ్డు, పడమరన షేక్ చాంద్ బీబీ గారి స్లాబ్ ఇల్లు, ఉత్తరాన పంచాయతీ రోడ్డు, దక్షిణాన కూన గణపతి గారి స్లాబ్ ఇల్లు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 23630000092254, శ్రీమతి కర్రి గంగమ్మ - దివంగత శ్రీ కర్రి లక్ష్మణ రావు గారి భార్య మరియు చట్టపరమైన వారసురాలు (రుణగ్రహీత), కర్రి సాయి - దివంగత శ్రీ కర్రి లక్ష్మణ రావు గారి కుమారుడు మరియు చట్టపరమైన వారసుడు (సహ-రుణగ్రహీత), | 10-ఫిబ్రవరి-26 రూ. 9,59,421/- తొమ్మిది లక్షల యాభై తొమ్మిది వేల నాలుగు వందల ఇరవై ఒక్క రూపాయి మాత్రమే 09-ఫిబ్రవరి-26 నాటికి | 23-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ:-** నమోదిత సెటిల్మెంట్ డీడ్ పత్రం నం. 4912/2023, తేదీ 05-10-2023 ప్రకారం, శ్రీకాకుళం జిల్లా, పొందూరు సబ్-డివిజన్, జి.సిగడం మండలం, పాలఖండ్యం గ్రామ పంచాయతీ, జగన్నాథపురం రెవెన్యూ గ్రామంలోని సర్వే నం. 171-1లో ఉన్న 64.44 చదరపు గజాలు (లేదా 53.88 చదరపు మీటర్లు) విస్తీర్ణం గల ఖాళీ స్థలం. దీని సరిహద్దులు: **తూర్పున - దొప్ప సింహాద్రి గారి స్లాబ్ ఇల్లు, పడమరన - దొప్ప పైడమ్మ గారి స్లాబ్ ఇల్లు, ఉత్తరాన - దొప్ప అప్పల నాయుడు గారి ఖాళీ స్థలం, దక్షిణాన - పంచాయతీ సి.సి. రోడ్డు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) (రుణ ఖాతా నం.) 24660001767486, గోక వెంకటరమణ (రుణగ్రహీత), గోక పైడితల్లి (సహ-రుణగ్రహీత), | 05-జనవరి-26 నాటికి రూ. 6,91,661/- ఆరు లక్షల తొంబై ఒక్క వేల ఆరు వందల అరవై ఒక్క రూపాయి మాత్రమే 01-జనవరి-26 నాటికి | 23-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీకాకుళం జిల్లా, పొందూరు సబ్-డివిజన్, జి.సిగడం మండలం, చెట్టుపోదిలం గ్రామ పంచాయతీ, చెట్టుపోదిలం రెవెన్యూ గ్రామంలోని గ్రామ కంఠం సర్వే నం. 82లో ఉన్న ఖాళీ స్థలం, దీని కొలతలు: తూర్పు-పడమర దిశలో 20 అడుగులు లేదా 6.1 మీటర్లు, ఉత్తర-దక్షిణ దిశలో 32 అడుగులు లేదా 9.76 మీటర్లు; మొత్తం విస్తీర్ణం 71.111 చదరపు గజాలు. ...గజాలు లేదా 59.458 చదరపు మీటర్లు, దీని సరిహద్దులు: తూర్పున గోక చిన్న అప్పమ్మ గారి స్లాబ్ ఇల్లు, పడమరన ఇతరుల ఖాళీ స్థలం, ఉత్తరాన సి.సి. రోడ్డు, దక్షిణాన సి.సి. రోడ్డు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 23630000017358, బంకపల్లి పెద్దిరాజు (రుణగ్రహీత), బంకపల్లి సోమేశ్వరరావు (సహ-రుణగ్రహీత), బంకపల్లి ప్రసాద్ (సహ-రుణగ్రహీత), బంకపల్లి అసిరమ్మ (సహ-రుణగ్రహీత) | 18-ఆగస్టు-25 రూ. 9,83,171/- రూ. తొమ్మిది లక్షల ఎనభై మూడు వేల నూట డెబ్బై ఒకటి మాత్రమే 16-ఆగస్టు-25 నాటికి | 23-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ** తాకట్టుదారు ఈ స్థిరాస్తికి సంపూర్ణ యజమాని మరియు దీనిపై పూర్తి హక్కులు కలిగి ఉన్నారు. చీపురుపల్లి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో 27-01-2023న నమోదైన సెటిల్మెంట్ డీడ్ డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ నం. 254/2023 ప్రకారం, విజయనగరం జిల్లా, చీపురుపల్లి మండలం, గొల్లలపాలెం రెవెన్యూ గ్రామం మరియు పంచాయతీ పరిధిలోని సర్వే నం. 77-1లో 221.85 చదరపు గజాల (186.35 చదరపు మీటర్లు) విస్తీర్ణం కలిగిన స్థలం (ఇకపై 'సదరు ఆస్తి'గా పేర్కొనబడుతుంది) తాకట్టు పెట్టబడింది. దీని సరిహద్దులు: తూర్పున బంకాపల్లి సూరప్పుడు గారి ఖాళీ స్థలం, పడమరన చందక చిన్నయ్య గారి ఖాళీ స్థలం, ఉత్తరాన దువ్వ రమణ గారి ఖాళీ స్థలం, దక్షిణాన మట్టి రోడ్డు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 24630000039094, చుక్క రాధాకృష్ణ (రుణగ్రహీత), చుక్క లక్ష్మి (సహ-రుణగ్రహీత), చుక్క వెంకటి (సహ-రుణగ్రహీత) | 16-మార్చి-26 రూ. 9,92,409/- తొమ్మిది లక్షల తొంబై రెండు వేల నాలుగు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 23-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ** రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం. 1241/2023 ఈ నివాసయోగ్యమైన ఖాళీ స్థలం విజయనగరం జిల్లా, తెర్లం సబ్ డివిజన్, తెర్లం మండలం, రంగప్పవలస గ్రామ పంచాయతీ, రంగప్పవలస గ్రామం, ఎస్.సి. వీధిలో ఉన్న గ్రామ కంఠం సర్వే నెం. 38 భాగంలో ఉంది; కొలతలు: తూర్పు-పడమర - 26 అడుగులు లేదా 7.93 మీటర్లు; ఉత్తర-దక్షిణంగా 36 అడుగులు లేదా 10.98 మీటర్ల పొడవున, 104 చదరపు గజాలు లేదా 86.95 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న స్థలానికి ఈ క్రింది సరిహద్దులు ఉన్నాయి: తూర్పు: చుక్క సూర్యనారాయణ యొక్క ఖాళీ స్థలం, పడమర: చుక్క నరసింహులు యొక్క ఖాళీ స్థలం, ఉత్తరం: నీటి కాలువ మరియు సి.సి. రోడ్డు, దక్షిణం: యజమాని యొక్క ఖాళీ స్థలం.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 24660001189414, మేక శ్రీను బాబు (రుణగ్రహీత), మేక దుర్గ (సహ-రుణగ్రహీత), | 12-ఫిబ్రవరి-26 రూ. 4,81,944/- నాలుగు లక్షల ఎనభై ఒక్క వేల తొమ్మిది వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే 11-ఫిబ్రవరి-26 నాటికి | 23-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
స్థిరాస్తి: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం సబ్-రిజిస్ట్రీ పరిధి, ఉప్పలగుప్తం మండలం, వనపల్లిపాలెం గ్రామ పంచాయతీ, ఉప్పలగుప్తం గ్రామం, R.S. నం. 602/1లో ఉన్న 121 చదరపు గజాల విస్తీర్ణంలో RCC భవనం D.No. 2-117. కొలతలు: తూర్పు-పడమర 47-0 అడుగులు మరియు ఉత్తర-దక్షిణం 23-3 అడుగులు; మొత్తం 409.0 చదరపు అడుగుల విస్తీర్ణం అందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో నిర్మించబోయే నిర్మాణాలతో సహా. సరిహద్దులు: **తూర్పున - డి. వెంకటేశ్వరరావు భవనం, పడమరన - దొనిపాటి శ్రీనివాసరావు రేకుల షెడ్డు, ఉత్తరాన - రోడ్డు, దక్షిణాన - పంచాయతీ చెరువు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 23630000082953, మేక మధుబాబు (రుణగ్రహీత), మేక అనంతలక్ష్మి (సహ-రుణగ్రహీత), మేక సత్యనారాయణ (సహ-రుణగ్రహీత) | 11-ఫిబ్రవరి-26 రూ. 9,90,989/- తొమ్మిది లక్షల తొంబై వేల తొమ్మిది వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే 10-ఫిబ్రవరి-26 నాటికి | 23-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా గతంలో తూర్పు గోదావరి జిల్లా, సబ్-రిజిస్ట్రీ, అల్లవరం మండలం, దేవగుప్తం గ్రామ పంచాయతీ ప్రాంతం, దేవగుప్తం రెవెన్యూ గ్రామం, జిరాయితీ మెట్ట భూమి, R.S. నం. 575/1, విస్తీర్ణం 0.05 ఎకరాలు అంటే 242 చదరపు గజాల స్థలం. ప్రస్తుత ఇంటి నం. 5-42, పాత ఇంటి నం. 5-63 (పత్రం మొగల్తూరు SROలో నమోదు చేయబడింది కానీ ఆస్తి అల్లవరం SRO పరిధిలోకి వస్తుంది); అన్ని అనుబంధ హక్కులతో సహా సరిహద్దులు: **తూర్పున - రోడ్డు, పడమరన - ముత్తబత్తుల కృష్ణమూర్తి గారి స్థలం, ఉత్తరాన - క్లయింట్ (హక్కుదారు) స్థలం, దక్షిణాన - ఉమ్మడి దారి.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 24660002394400, బల్ల జగదీష్ కుమార్ (రుణగ్రహీత), బల్ల సతీష్ కుమార్ (సహ-రుణగ్రహీత), బల్ల లక్ష్మి (సహ-రుణగ్రహీత) | 16-మార్చి-26 రూ. 7,87,440/- (ఏడు లక్షల ఎనభై ఏడు వేల నాలుగు వందల నలభై రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 23-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, అల్లవరం మండలం, దేవగుప్తం గ్రామ పంచాయతీ, దేవగుప్తం గ్రామం, గ్రామకంఠం RS నం. 415-7లో 0.02 1/2 సెంట్ల విస్తీర్ణం (121 చదరపు గజాలకు సమానం) గల స్థలం మరియు దానిపై ఉన్న RCC భవనం ఇంటి నం. 3-35; అన్ని అనుబంధ హక్కులతో సహా సరిహద్దులు: **తూర్పున - దారి, పడమరన - కల్వకొలను తారకరామారావు గారి భూమి, ఉత్తరాన - 4 అడుగుల వెడల్పు గల ఉమ్మడి దారి, దక్షిణాన - బల్ల వీరరేష్ కుమార్ గారి భవనం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) (రుణ ఖాతా నం.) 24660002505734, నంబుల వీర వెంకట నాగ పుష్ప రావు (రుణగ్రహీత), నంబుల సునీత (సహ-రుణగ్రహీత), | 12-ఫిబ్రవరి-26 రూ. 6,83,018/- ఆరు లక్షల ఎనభై మూడు వేల పద్దెనిమిది రూపాయలు మాత్రమే 11-ఫిబ్రవరి-26 నాటికి | 23-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
స్థిరాస్తి వివరాలు: 0-02 సెంట్ల విస్తీర్ణం అంటే 96.8 చదరపు గజాలు పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, మొగల్తూరు SRO పరిధిలోని మోడి గ్రామ పంచాయతీ, ముత్యాలపల్లి రెవెన్యూ గ్రామం, R.S.No. 160/7లో D.No. 2-44 కలిగి ఉన్న స్థలం మరియు అందులోని RCC భవనం (మొత్తం విస్తీర్ణం 96.8 చదరపు గజాలు, ప్రస్తుత మరియు భవిష్యత్తు నిర్మాణాలతో సహా). సరిహద్దులు: **తూర్పున - కొండేటి సత్యనారాయణ స్థలం 5 అడుగుల వెడల్పు గల ఉమ్మడి దారి, పడమరన - పులపర్తి తాతాజీ స్థలం, ఉత్తరాన - సిమెంట్ రోడ్డు మరియు నంబుల వీర వెంకట నాగ పుష్పారావు స్థలం, దక్షిణాన - పులపర్తి తాతాజీ స్థలం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 22630000038960; చెల్ల దిలీప్ కుమార్ (రుణగ్రహీత), చెల్ల గ్రాను (సహ-రుణగ్రహీత), చాట్ల మరియమ్మ (సహ-రుణగ్రహీత). | 11-ఫిబ్రవరి-26 రూ. 7,35,622/- రూ. ఏడు లక్షల ముప్పై ఐదు వేల ఆరు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే 10-ఫిబ్రవరి-26 నాటికి | 23-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
పశ్చిమ గోదావరి జిల్లా, వీరవాసరం మండలం, వీరవాసరం SRO పరిధిలోని కొనితివాడ గ్రామ పంచాయతీ, కొంతివాడ గ్రామం, R.S.No. 214లో D.No. 5-11 కలిగి ఉన్న 97 చదరపు గజాలు లేదా 42 చదరపు మీటర్ల స్థలం మరియు అందులోని మంగళూరు పెంకుటి ఇల్లు. సరిహద్దులు: **తూర్పున - దారి మరియు కొడమంచిలి పుల్లయ్య స్థలం (29'00"), పడమరన - పంచాయతీ రోడ్డు (25'00"), ఉత్తరాన - కండెల్లి ఆనందరావు స్థలం (33'06"), దక్షిణాన - బాదంపూడి రత్నమ్మ స్థలం (31'00").**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 23660000278985, చించిలాపు మోహన్ కుమార్ (రుణగ్రహీత), చించిలాపు సత్యవతి (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 8,24,464/- రూ. ఎనిమిది లక్షల ఇరవై నాలుగు వేల నాలుగు వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 23-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఆస్తి వివరాలు: 72.6 చదరపు గజాలు (లేదా 60.70 చదరపు మీటర్లు) విస్తీర్ణం కలిగిన స్థలం మరియు అందులోని R.C.C. భవనం D.No. 15-3-6/151A మరియు D.No. 15-3-6/B33, R.S.No. 613/2, పాలవర్తి వారి వీధి, నరసాపురం, నరసాపురం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. సరిహద్దులు: **తూర్పున: సజ్జ మారమ్మ భవనం, పడమరన: మున్సిపల్ సిమెంట్ రోడ్డు, ఉత్తరాన: పొగిరి నారాయణమ్మ భవనం, దక్షిణాన: అల్లాబని సత్యనారాయణ ఇల్లు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 24660002118782, కుడుపూడి దుర్గా శ్యామలరావు (రుణగ్రహీత), కుడుపూడి నాగ దుర్గ (సహ-రుణగ్రహీత), | 12-ఫిబ్రవరి-26 రూ. 10,36,601/- రూ. పది లక్షల ముప్పై ఆరు వేల ఆరు వందల ఒక రూపాయి మాత్రమే) - 11-ఫిబ్రవరి-26 నాటికి | 23-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
స్థిరాస్తి: D.No. 6-248, R.S.No. 81-21, మొత్తం 241.77 చదరపు గజాల విస్తీర్ణం, అంబాజీపేట సబ్-రిజిస్ట్రీ పరిధి, బందారులంక గ్రామం, అమలాపురం మండలం. సరిహద్దులు: మొత్తం విస్తీర్ణం 241.77 చదరపు గజాలు. అందులో ఉన్న ప్రస్తుత మరియు భవిష్యత్తు నిర్మాణాలతో కూడిన స్థలం - **తూర్పున: దొమ్మేటి బుల్లియ్య గారి స్థలం 45-04, పడమరన: పంచాయతీ రోడ్డు 45-04, ఉత్తరాన: దంగేటి సింహాచలం గారి RCC భవనం 48, దక్షిణాన: ముషిని శ్రీరాములు గారి RCC భవనం 48.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 24630000058598, కొల్లాటి కనకరాజు (రుణగ్రహీత), కొల్లాటి కాంచన (సహ-రుణగ్రహీత), | 05-జనవరి-26 నాటికి రూ. 10,20,165/- రూ. పది లక్షల ఇరవై వేల నూట అరవై ఐదు రూపాయలు మాత్రమే 01-జనవరి-26 నాటికి | 23-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ** అసలు రిజిస్టర్డ్ దాఖలు దస్తావేజు (డాక్యుమెంట్ నం. 4458/2024 - సెటిల్మెంట్ డీడ్) ప్రకారం: పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, మొగల్తూరు గ్రామ పంచాయతీ, మొగల్తూరు గ్రామం, మొగల్తూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని R.S. నం. 381/19లో ఉన్న ఎక.0-04 సెంట్లు లేదా 193.6 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం మరియు దానిపై ఉన్న RCC భవనం (D.నం. ...). 16-62, దీనిని ఇకపై "సదరు ఆస్తి"గా పేర్కొంటారు మరియు ఇది కింద వ్రాయబడిన మొదటి షెడ్యూల్‌లో మరింత వివరంగా వివరించబడింది. ఇందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలతో సహా మొత్తం విస్తీర్ణం 1140 చదరపు అడుగులు. **తూర్పున: రోడ్డు, పడమరన: మోకా పరశురాముడికి చెందిన ఇల్లు మరియు స్థలం, ఉత్తరాన: దస్తావేజుదారుల మిగిలిన స్థలం, దక్షిణాన: రోడ్డు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 24630000057290, ఈడ శ్రీనివాసరావు (రుణగ్రహీత), ఈడ రెబెక్కా (సహ-రుణగ్రహీత), | 12-ఫిబ్రవరి-26 నాటికి రూ. 6,74,688/- రూపాయలు ఆరు లక్షల డెబ్బై నాలుగు వేల ఆరు వందల ఎనభై ఎనిమిది మాత్రమే 11-ఫిబ్రవరి-26 నాటికి | 23-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ** (అసలు రిజిస్టర్డ్ దాఖలు దస్తావేజు/డాక్యుమెంట్ నం. 4497/2024 ప్రకారం) డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, మలికిపురం మండలం (మలికిపురం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి), శంకరగుప్తం గ్రామ పంచాయతీ, శంకరగుప్తం గ్రామంలోని R.S. నం. 453/4లో 0-02 సెంట్లు లేదా 96.8 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన స్థలం మరియు అందులోని R.C.C భవనం (ఇంటి నం. 4-384 సమీపంలో). (దీనిని ఇకపై "సదరు ఆస్తి"గా పేర్కొంటారు మరియు ఇది కింద వ్రాయబడిన మొదటి షెడ్యూల్‌లో మరింత వివరంగా వివరించబడింది). అయితే ఈ దస్తావేజు మొగల్తూరులో రిజిస్టర్ చేయబడింది. తూర్పు నుండి పడమరకు మరియు ఉత్తరం నుండి దక్షిణానికి మొత్తం 510 చదరపు అడుగుల విస్తీర్ణం (అందులోని ప్రస్తుత మరియు భవిష్యత్తు నిర్మాణాలతో సహా). **తూర్పున: రోడ్డు, పడమరన: రాపాక శ్రీనుకు చెందిన స్థలం, ఉత్తరాన: తాడి శ్రీనుకు చెందిన ఇల్లు మరియు స్థలం, దక్షిణాన: తాడి రామారావుకు చెందిన ఇల్లు మరియు స్థలం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 22660000886212, వీరి హరి (రుణగ్రహీత), వీరి ఆదిలక్ష్మి (సహ-రుణగ్రహీత), వీరి వెంకటేశ్వరరావు (సహ-రుణగ్రహీత) | 12-ఫిబ్రవరి-26 రూ. 8,08,449/- ఎనిమిది లక్షల ఎనిమిది వేల నాలుగు వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే 11-ఫిబ్రవరి-2026 నాటికి | 24-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
అమలాపురం రూరల్ మండలం, అమలాపురం రెవెన్యూ గ్రామం, కామనగరువు గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 907/10లో ఉన్న మొత్తం 0.52 ఎకరాల (తడి మరియు తదుపరి మెట్టగా మార్చబడిన జిరాయితీ భూమిలో, D.No. 4-3 (ఇంటి పన్ను రికార్డుల ప్రకారం D.No. 4-5) కలిగిన RCC మేడ భవనం మరియు 115 చదరపు గజాల స్థలం. దీనికి సంబంధించిన సరిహద్దులు: **తూర్పున దారి పడమరన వీరి సత్యనారాయణ గారి స్థలం మరియు RCC భవనం; ఉత్తరాన సిమెంట్ రోడ్డు; దక్షిణాన వీరి చంద్రరావు గారి కుటుంబానికి చెందిన స్థలం మరియు పెంకుటిల్లు. ఈ ఆస్తి సాధారణ దారి మరియు అన్ని రకాల అనుభోగ హక్కులతో కూడి ఉంటుంది.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 23660002069654, రాళ్లపల్లి శివ ప్రసాద్ (రుణగ్రహీత), రాళ్లపల్లి గంగరాజు (సహ-రుణగ్రహీత), రాళ్లపల్లి లలితాంబ (సహ-రుణగ్రహీత) | 16-మార్చి-26 రూ. 7,61,353/- రూ. ఏడు లక్షల అరవై ఒక్క వేల మూడు వందల యాభై మూడు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 24-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
తూర్పు గోదావరి జిల్లా, శ్రీ రాజమహేంద్రవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, రెవెన్యూ వార్డు నం. 40లోని సర్వే నం. 363లో 63.77 చదరపు గజాల విస్తీర్ణం మరియు అందులో డోర్ నం. 89-10-11 గల 'పెటల్స్ హౌస్'. కొలతలు మరియు సరిహద్దుల వివరాలు: సరిహద్దుల మధ్య 63.77 చదరపు గజాలు లేదా 53.31 చదరపు మీటర్ల స్థలం మరియు అందులో డోర్ నం. 89-10-11 గల 'పెటల్స్ హౌస్' అసెస్మెంట్ నం. 1064037856; దీనితో పాటు తలుపులు, ద్వారబంధాలు, సీలింగ్, విద్యుత్ సదుపాయం, సాధారణ దారులు, నీటి వినియోగ మార్గాలు మరియు అన్ని సాధారణ అనుభవ హక్కులు కలిగి ఉంటుంది. **తూర్పున: 13.10 అడుగులు - బల్లా రమణయ్యకు చెందిన భవనం, పడమరన: 13.10 అడుగులు - కందివలస అప్పారావుకు చెందిన భవనం, ఉత్తరాన: 41.6 అడుగులు - ఆరే నరసయ్యకు చెందిన భవనం, దక్షిణాన: 41.6 అడుగులు - మున్సిపల్ రోడ్డు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 24660001736395, వంక వెంకట రమణ (రుణగ్రహీత), వంక కీర్తి ప్రియాంక (సహ-రుణగ్రహీత), | 11-ఫిబ్రవరి-26 రూ. 10,48,214/- రూ. పది లక్షల నలభై ఎనిమిది వేల రెండు వందల పద్నాలుగు మాత్రమే 10-ఫిబ్రవరి-26 నాటికి | 24-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
డోర్ నం. 6-63 కలిగిన స్థిరాస్తి R.S.No. 41/1, 145.333 చదరపు గజాల విస్తీర్ణం, రావులపాలెం సబ్-రిజిస్ట్రీ పరిధి, దేవరపల్లి గ్రామం, రావులపాలెం మండలం. సరిహద్దులు: మొత్తం 145.333 చదరపు గజాల స్థలం మరియు అందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో నిర్మించబడే నిర్మాణాలు - **తూర్పున: పంచాయతీ రోడ్డు 24.00, పడమరన: దాసరి సత్యనారాయణ గారి స్థలం 24.00, ఉత్తరాన: వంక నాగేశ్వరరావు గారి స్థలం 54.06, దక్షిణాన: వంక వెంకటేశ్వరరావు మరియు రామకృష్ణ గారి స్థలం 54.06.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 24660002672617, నేతల హర్ష కుమార్ (రుణగ్రహీత), సత్యాల అలేఖ్య (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 9,47,094/- రూపాయలు తొమ్మిది లక్షల నలభై ఏడు వేల తొంబై నాలుగు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 24-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
స్థిరాస్తి - ఇంటి నం. 1-27, R.S.No. 612-1, 152 చదరపు గజాల విస్తీర్ణం, కొత్తపేట సబ్-రిజిస్ట్రీ పరిధి, అవిడి గ్రామ పంచాయతీ ప్రాంతం, అవిడి గ్రామం, కొత్తపేట మండలం. సరిహద్దులు: మొత్తం 152 చదరపు గజాల స్థలం మరియు అందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో నిర్మించబడే నిర్మాణాలు - **తూర్పున: గిడ్ల కుమారి గారి R.C.C భవనం 36, పడమరన: పంచాయతీ రోడ్డు 36, ఉత్తరాన: కొంబత్తుల రామారావు గారి R.C.C భవనం 38, దక్షిణాన: నేతల జ్యోతి గారి R.C.C భవనం 38.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 24660002611554, మహాదేవ శ్రీనివాస రావు (రుణగ్రహీత), మహాదేవ మారమ్మ (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 5,12,615/- ఐదు లక్షల పన్నెండు వేల ఆరు వందల పదిహేను రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 24-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
గజపతినగరం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, గజపతినగరం మండలం, విజయనగరం జిల్లా, గజపతినగరం సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని సర్వే నం. 51/1 భాగం, డోర్ నం. 1-100, అసెస్‌మెంట్ నం. 139, వార్డు నం. 1, బ్లాక్ నం. 1లో ఉన్న ఖాళీ స్థలం మరియు RCC స్లాబ్ భవనం. దీని కొలతలు: తూర్పు-పడమర 13.6 అడుగులు, ఉత్తర-దక్షిణం 41 అడుగులు; మొత్తం విస్తీర్ణం 557.6 చదరపు అడుగులు 61.95 చదరపు గజాలు. సరిహద్దులు: **తూర్పున కె. గాంధీ ఇల్లు, పడమరన వై. రాము ఇల్లు, ఉత్తరాన 12 అడుగుల CC రోడ్డు, దక్షిణాన ఇతరుల ఖాళీ స్థలం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 25660000631358, గుంట కిరణ్ (రుణగ్రహీత), గుంట శ్యామలత (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 6,73,791/- ఆరు లక్షల డెబ్బై మూడు వేల ఏడు వందల తొంబై ఒక్క రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 24-జూన్ -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
గజపతినగరం SRO పరిధిలో నం. 489/2025 గల స్థిరాస్తి; ఇది విజయనగరం జిల్లా, దత్తిరాజేరు మండలం, మారడం గ్రామంలోని సర్వే నం. 64 గ్రామకంఠం, అసెస్‌మెంట్ నం. 23, డోర్ నం. 1-29, SC నం. 000156 వద్ద ఉంది. దీని కొలతలు: తూర్పు-పడమర 13 అడుగులు (3.965 మీటర్లు), ఉత్తర-దక్షిణం 60 అడుగులు (18.30 మీటర్లు); మొత్తం విస్తీర్ణం 86.66 చదరపు గజాలు (72.46 చదరపు మీటర్లు). సరిహద్దులు: **తూర్పున మలవరపు సూర్యనారాయణ ఖాళీ స్థలం, పడమరన ముగడ రామకృష్ణ RCC స్లాబ్ ఇల్లు, ఉత్తరాన గ్రామ పంచాయతీ CC రోడ్డు, దక్షిణాన గ్రామ పంచాయతీ CC రోడ్డు.**

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది"
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేదీ : 26.06.2026 స్థలం : ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి, AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

28-6Pg7exHMNWJQE.qxd:28-6Pg7exHMNWJQE.qxd 1/1/02 8:00 AM Page 1



# కొండపై భక్తుల ఆకలికేకలు

## తిరుమలలో కాటేజీల వద్ద పూర్తిగా నిండిన జనం మంచినీరు, అన్నప్రసాదాల కోసం పడిగాపులు



తిరుమలలో సి,డిటైప్ వద్ద ఖాళీస్థలాల్లో విశ్రాంతి తీసుకుంటున్న భక్తులు

**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ఆకలి అనేది తెలియకుండా భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందిస్తున్న టిటిడి అందుకు భిన్నంగా భక్తజనసంద్రంగా మారిన తిరుమలలో భక్తులకు అన్నప్రసాదాలు అందక ఆకలికేకలతో అలమటిస్తున్నారు. కనీసం తాగడానికి మంచినీళ్లు కూడా సరఫరా చేయడంలేదని వాపోతున్నారు. వెలుపల గోగర్భమ్ వరకు వ్యాపించిన క్యూలైన్లలోనే ఈ పరిస్థితి గాక కొండపై మొత్తం సి టైప్,డి టైప్ క్వార్టర్స్,ఉద్యావనాలు, ఖాళీస్థలాల్లో వేచివుంటున్న వేలాదిమంది భక్తుల దీనగాథ ఇదీ.

తిరుమలలో భక్తుల సౌకర్యార్థం తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనం, పిఎసి 4,పిఎసి 5లలో నిరంతరాయంగా అల్పాహారం, అన్నప్రసాదాలు పంపిణీ చేస్తారు. ఇక వెలుపల ఉన్న భక్తుల కోసం రాంభగీచా విశ్రాంతి గృహాల ప్రాంతం, సుదర్శన్ ,గోవర్దన్‌సత్రాలు, ఎఎన్‌సి కాటేజీలసమీపంలో ఫుడ్‌కౌంటర్లు నడుపుతూ కలిపిన సాంబారు అన్నం శ్రీవారి సేవకులు భక్తులకు అందిస్తున్నారు. ఇక్కడ భక్తులే స్వయంగా వెళ్ళి సాంబారు అన్నం అందుకుని తినాల్సి ఉంది. రోజువారీగా 2లక్షలమంది వరకు భక్తులు అన్నప్రసాదాలు స్వీకరిస్తుంటారు. అయితే గత వేసవిసెలవుల అనంతరం వారాంతం వరుసగా మూడురోజులు సెలవులు రావడంతో దేవదేవుడి దర్శనం కోసం భారీగా భక్తులు కొండకు తరలివస్తున్నారు. వీరిలో తమిళనాడు, కర్నాటక, తెలుగురాష్ట్రాల భక్తులు అధికశాతమంది ఉన్నారు.

శ్రీవారి దర్శనానం తరం,దర్శనానికి ముందు వెంగమాంబ అన్నప్రసాదం భవనంలోకి వెళ్ళినా, పిఎసి 4వెళ్ళినా భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తున్నారు. అయితే శనివారం అనూహ్యంగా నిండిన కొండపై భక్తులు ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ టోకెన్లు పొందిన వారితోబాటు ఎటువంటి టోకెన్లు లేని భక్తులు కూడా కొండంతా నిండిపోయారు. శనివారం టోకెన్లు పొందిన భక్తులకు ఆదివారం ఉదయం 11గంటల నుండి రాత్రివరకు దర్శనం సమయం కేటాయించారు. కొండపైకి తరలివచ్చిన భక్తులకు వసతి గదులు కూడా లభించకపోవడంతో ఎక్కడబడితే అక్కడ కాటేజీల మధ్య, విశ్రాంతి గృహాల వద్ద, ఖాళీస్థలాల్లో, పార్కుల్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. వీరికి కనీస సౌకర్యాలు మాత్రం అందడం గగనమే. వెలుపల క్యూలైన్లలో నిరీక్షిస్తున్న భక్తులకు కూడా సకాలంలో అన్నప్రసాదాలు అందడంలేదని పలువురు భక్తులు మీడియాతో వెల్లడించారు. అయితే శనివారం అనూహ్యంగా కొండంతా భక్తులు నిండిపోవడంతో వారికి అన్నప్రసాదాలు, తాగునీరు అందించలేని పరిస్థితిలో టిటిడి ఉంది. ఇలా ఎక్కడ బడితే అక్కడ విశ్రాంతి తీసుకుంటే అన్నప్రసాదాలు ఎలా పంపుతామనేది కొందరు వాదన. ఈ నేపథ్యంలో ఫుడ్‌కౌంటర్లు అందు బాటులో లేని ప్రాంతాల్లో శనివారం కొండంతా భక్తులు నిరీక్షిస్తున్నారు. పలు కాటేజీలు, విశ్రాంతి గృహాల ప్రాంతాల్లో ,ఖాళీస్థలాల్లో నిండిపో యారు. అయితే వీరికి తాగునీళ్ల, అన్నప్రసాదాలు అందించడం గగనంగా మారింది. రోజువారీగా 2లక్షలమంది నుండి 2.30లక్షల మంది వరకు భక్తులు అన్నప్రసాదాలు స్వీకరి స్తుండటం విశేషం.తిరుమలలో నిరంతరాయంగా ఉదయం 8.30గంటల నుండి రాత్రి 11గంటల వరకు వెంగమాంబ అన్నప్రసాద భవనంలో నాణ్యమైన అన్నంతోబాటు సాంబారు, రసం, మజ్జిగ, చక్కెరపొంగలి, తాళింపు(కర్రీ)ని, మసాలవడ రుచికరంగా వడ్డిస్తున్న విషయం తెలిసిందే.

దాతలు కూడా అన్నప్రసాదం ట్రస్ట్‌కు విరివిగా విరాళాలందిస్తున్నారు. ప్రస్తుతం 2,500 కోట్లరూపాయలపైగానే ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు నిధులు డిపాజిట్లురూపంలో ఉన్నాయి. దీనిద్వారా వచ్చే వడ్డీతోనే ప్రతిరోజూ భక్తులకు నాణ్యమైన రుచికరంగా, శుచిగా అన్నప్రసాదాలు అందిస్తున్నారు.

అయితే నిండిన కొండంతా భక్తులకు మాత్రం ఆకలి తీర్చడంలో టిటిడి అన్నప్రసాదం విభాగం ముందుచూపు లేకపోవడం విచారకరం. రోజువారీగా 14 టన్నుల బియ్యం, 8టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు. ఇప్పుడు వెలుపల ఖాళీస్థలాల్లో, కాటేజీల వద్ద నిరీక్షిస్తున్న భక్తులు పస్తులతో దేవుడి దర్శనానికి వేచివుండటం కొసమెరుపు.



శనివారం మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న టౌన్ ఎఎస్పి దీక్ష

# డ్రగ్స్ ముఠా అరెస్ట్

## 12 గ్రాముల ఎండిఎంఏ, 120 గ్రాముల గంజాయి స్వాధీనం

**నెల్లూరు క్రైమ్, జూన్ 27, ప్రభాతవార్త:** యువతను మత్తు బారిన పడేస్తున్న వారిపై ఉక్కుపాదం - జిల్లా ఎస్పీ డా. అజిత వెజెండ్ల జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాల నిర్మూలనకు జిల్లా ఎస్పీ డా. అజిత వెజెండ్ల ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ సిహెచ్ సౌజన్య సూచ నలతో టౌన్ ఏఎస్పీ దీక్ష పర్యవేక్షణలో వేదాయ పాలెం పోలీసులు విజయవంతమైన దాడి నిర్వ హించి ముగ్గురు డ్రగ్స్ విక్రేతలను అరెస్ట్ చేశారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను శని వారం సాయంత్రం తన కార్యాలయంలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో టౌన్ ఎఎస్పి దీక్ష వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు నెల్లూరు రూరల్ మండలం సత్యానా రాయణపురంలోని ఓ అద్దె ఇంటిపై వేదాయ పాలెం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, రెవెన్యూ అధికారులు, వీఆర్ఓల సమక్షంలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో ముగ్గురు నిందితులైన ఎద్దలపూడి హర్షవర్ధన్, మహమ్మద్ నహేధ, గన్నపనేని రూబీ రోహిత్ లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి సుమారు 12 గ్రాముల ఎండిఎంఏ, 120 గ్రాముల గంజాయి, గంజాయి వినియోగానికి ఉపయోగించే ప్లాస్టిక్ బాంగ్, ఓసీబీ రోలింగ్ పేపర్లు, డిజిటల్ వెయింగ్ మెషిన్, అలాగే నగదు లావాదేవీలకు ఉపయోగించిన మూడు స్మార్ట్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మాదక ద్రవ్యాల విలువ సుమారు రూ.25,200గా అంచనా వేశారు. ఈ మేరకు వేదాయపాలెం పోలీస్ స్టేషన్‌లో ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు : ఎస్పీ**

జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని, యువత భవిష్యత్తును నాశనం చేసే డ్రగ్స్ ముఠాలపై ఎలాంటి రాజీ లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కేసును ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన వేదాయపాలెం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసరావు, ఏఎస్ఐ మణి, హెడ్ కానిస్టేబుళ్లు సాగర్, ఆనంద్ ఇతర పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# అటవీ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యానికి పెద్దపీట

## ఏలూరు అటవీ అభివృద్ధి సంస్థ సర్వసభ్య సమావేశంలో కీలక నిర్ణయాలు




**ఏలూరు, జూన్ 27 ప్రభాతవార్త ప్రతినిధి:** అడవుల సంరక్షణ, అభివృద్ధిలో వన సంరక్షణ సమితుల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని ఏలూరు అటవీ అభివృద్ధి సంస్థ సర్వసభ్య సమావేశం నిర్ణయించింది. ఈ మేరకు శనివారం ఏలూరులోని జిల్లా అటవీ శాఖాధికారి కార్యాల యంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి రాజమహేంద్రవరం ప్రధాన అటవీ సంరక్షణ అధికారి జ్యోతి, జిల్లా అటవీ శాఖాధికారి, వివిధ వన సంరక్షణ సమితుల ప్రతినిధులు హాజ రయ్యారు. సమావేశంలో పునరుత్పత్తి పథకం కింద చేపడుతున్న పనులు, వెదురు, నీలగిరి, టేకు తోటల నరికివేత కార్యక్రమాలకు ఆమోదం తెలిపారు. వన సంరక్షణ సమితుల సభ్యులకు అందాల్సిన ఆదాయ వాటా పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించారు. అలాగే నరికివేత ఖర్చులు, పునరుత్పత్తి పనులు, సభ్యులకు చెల్లించాల్సిన వాటాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం విడుదల చేయాలని తీర్మానించారు. పర్యావరణ పర్యాటకం, నగర వనాలు, ప్రధాన అటవీ ప్రాంతాల అభివృద్ధి, అటవీ కార్యాలయాల్లో సమావేశ మందిరాల ఏర్పాటు వంటి అభివృద్ధి కార్యక్రమాలను కూడా ఎజెండాలో చేర్చారు. **ధవళేశ్వరంలో కలప, వెదురు అభివృద్ధి కేంద్రానికి ఆమోదం:** ఉప ముఖ్యమంత్రి ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న కలప, వెదురు ఆధారిత అభివృద్ధి కేంద్రాన్ని రాజమహేంద్రవరం ధవళేశ్వరంలోని ప్రభుత్వ కలప కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. దీని ద్వారా వెదురు, కలప ఆధారిత ఉత్పత్తుల తయారీతో పాటు స్థానిక గిరిజనులు, గ్రామీణ యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు.

**వెదురు ఆధారిత ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యం**

వెదురు నరికివేత పనుల్లో గ్రామస్థులు, వన సంరక్షణ సమితుల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రత్యేక ప్రయోగాత్మక ప్రాజెక్టు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. దీనివల్ల సభ్యులకు ఆర్థిక లబ్ధి చేకూరేలా అవగాహన కల్పించారు.

**రెండు నెలల్లో నరికివేతలకు అనుమతులు**

న్యాయస్థానాల్లో కేసులు ఉన్నాయనే కారణంతో పనులు నిలిపివేయబోమని అధికారులు స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న నూజివీడు, చాట్రాయి ప్రాంతాల ప్రతిపాదనలను పరిశీలించి, రాబోయే రెండు నెలల్లో అవసరమైన అనుమతులు పొంది నరికివేత పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**అడవుల రక్షణలో సమితుల బాధ్యత**

అడవులపై ఆక్రమణలు జరగకుండా కాపాడాల్సిన బాధ్యత పూర్తిగా వన సంరక్షణ సమితులదేనని అధికారులు స్పష్టం చేశారు. సమితులు క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ అటవీ భూముల పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు.

**రూ.40 కోట్ల ఆదాయ లక్ష్యం:** జిల్లాలో ప్రస్తుతం మొత్తం 97 ప్లాంటేషన్లు ఉండగా, వాటి ద్వారా సుమారు రూ.40 కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని సమావేశంలో వెల్లడించారు. ఇందులో వన సంరక్షణ సమితుల వాటా సుమారు రూ.20 కోట్ల వరకు ఉండవచ్చని తెలిపారు. ఈ నిధులను గ్రామాభివృద్ధి, సామాజిక అవసరాలు, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే శాశ్వత పనుల కోసం వినియోగించాలని జిల్లా అటవీ శాఖాధికారి సూచించారు. సమావేశంలో చర్చించిన అన్ని అంశాలకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.

# ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు వైసీపీకి లేదు

## పెద్దారెడ్డి నేర చరిత్రకు లెక్కేలేదు: జెసి ప్రభాకర్ రెడ్డి ఆరోపణ



శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జెసి ప్రభాకర్ రెడ్డి

**అనంతపురం క్రైమ్ జూన్ 27 ప్రభాతవార్త:** ప్రజా స్వామ్యం గురించి మాట్లాడే హక్కు వైసిపి నాయకులకు లేదని టిడిపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం అనంతపురంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మీడియా ముందు మాట్లాడారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి నేరచరిత్రకు లెక్కే లేదన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై దాడులు చేస్తే సహించమన్నారు. వైసిపి పార్టీ నేతలపై ఆయన విరుచుకుపడ్డారు. నిన్నటి పరిణామాలపై టీడీపీ సీనియర్ నేత, అనంతపురం మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గత వైసీపీ పాలనలో తాడిపత్రిలో ప్రతిపక్షాలు అడుగు బయటపెట్టలేని పరిస్థితి ఉండేదని, అప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడని వారు ఇప్పుడు నిరసనలు చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి హయాంలో తాడిపత్రి వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదని, ఇప్పుడు వారు చేస్తున్న ధర్నాలు కేవలం రాజకీయ నాటకాలని విమర్శించారు. ఎస్పీ కార్యాలయం ముందు మూడు గంటల పాటు వైసీపీ నేతలు నిరసన చేసినా ప్రభుత్వం అడ్డుకోలేదని, కానీ తమ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం లేదని ఆరోపించడం వారి ద్వంద్వ వైఖరిని తెలియజేస్తోందని జేసీ మండిపడ్డారు. తాడిపత్రిలో గంజాయి సంస్కృతికి వైసీపీయే కారణమని జెసి సంచలన ఆరోపణలు చేశారు. దీనికి సంబంధించి తన వద్ద ఆధారాలు ఉన్నాయని, మంగళవారం కోర్టు ముందు వాటిని సమర్పిస్తానని ఆయన ప్రకటించారు. చంద్రబాబు, లోకేష్ అనుమతితోనే ఈ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు జేసీ ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు.



# పుణ్యక్షేత్రంలో భక్తి శ్రద్ధలతో నగర సంకీర్తన

**తిరుపతి,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరంలో శనివారం తెల్లవారుజామున భక్తి పారవశ్యంలో మునిగిపోతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పిస్తున్నారు. భజన మండలి సభ్యులు శనివారం వేకువజామున నిర్వహించిన నగర సంకీర్తన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తులు సంప్రదాయ వస్త్రధారణలో, నుదుటిపై గోవింద నామాలతో గోవిందరాజస్వామి ఆలయం ఎదురుగా ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నుండి శ్రీహరి నామస్మరణల మధ్య మేళతాళాలు, మంగళ వాయిద్యాల నాదంతో నగర సంకీర్తన ఘనంగా ప్రారంభ మైంది."గోవింద.. గోవింద.." అంటూ మారుమోగే నామసంకీర్తనతో తిరుపతి వీధులన్నీ భక్తి భావంతో నిండిపోయాయి. ఈ కార్యక్రమంలో నగర సంకీర్తన మండలి సభ్యులు, ప్రముఖ ప్రవచనకర్త చంద్రమౌళి, మునినాథరెడ్డి, భాస్కరాచారి, జ్యోతి, వాసుదేవ రెడ్డి, గుండాల గోపీనాథ్‌రెడ్డి,, అన్నూరు మునిరత్నమాచారి, పురుషోత్తమ యాదవ్, రాజేంద్రన్, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి , అరుణమ్మ, జయమ్మ, విజయ కుమారి, అమరావతి, శ్రావణి, పావని, తదితరులు పాల్గొన్నారు.

# కొలంబియా నూతన అధ్యక్షుడికి ప్రధానమంత్రి మోడీ అభినందనలు

**న్యూఢిల్లీ, జూన్ 26:** కొలంబియా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అబెలార్డో డి లా ఎస్ప్రియెల్లాకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుభాకాంక్షలు తెలిపారు. భారత్‌కొలంబియా ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కలిసి పనిచేయాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కొలంబియా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన అబెలార్డో డి లా ఎస్ప్రియెల్లాకు హృదయపూర్వక అభినందనలు అంటూ ప్రధాని మోడీ ఎక్స్ వేదికగా సందేశం పోస్టు చేశారు. భారత్‌కు కొలంబియాతో సన్నిహిత స్నేహ సంబంధాలు ఉన్నాయని, అవి అన్ని రంగాల్లో మరింత విస్తరిస్తున్నాయని పేర్కొన్నారు. కొత్త అధ్యక్షుడిగా ఆయన పదవీకాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షిస్తూ, రానున్న రోజుల్లో రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కలిసి పనిచేస్తానని తెలిపారు. రెండో విడత జరిగిన అధ్యక్ష ఎన్నికల అనంతరం ఓట్ల లెక్కింపులో రైట్‌వింగ్ అభ్యర్థి అబెలార్డో డి లా ఎస్ప్రియెల్లా విజయం సాధించారు. కొలంబియా జాతీయ ఎన్నికల మండలి ఆయనను 2026-2030 కాలానికి అధ్యక్షుడిగా ప్రకటించింది. లెఫ్ట్‌వింగ్ కూటమి హిస్టారిక్ పాక్ట్ అభ్యర్థి ఇవాన్ సెపెడా తన ఓటమిని అంగీకరించారు. ప్రాథమిక ఫలితాల్లో అబెలార్డో సుమారు ఒక శాతం ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించినట్లు వెల్లడైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఎన్నికల ప్రచార సమయంలో అబెలార్డోకు బహిరంగ మద్దతు ప్రకటించారు. దేశ ఆర్థికాభివృద్ధి, ఉద్యోగాల కల్పన, నేరాలు, మాదకద్రవ్యాల నియంత్రణ, అక్రమ వలసల అరికట్టడంలో ఆయన సమర్థ నాయకత్వం చూపగలరని ట్రంప్ ప్రశంసించారు. ఆయనకు తన పూర్తి మద్దతు ఉంటుందని కూడా వెల్లడించారు.

# ప్రభుత్వపాఠశాలలపై పెరిగిన విశ్వాసం

## ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు నరహరి వరప్రసాద్



**విజయవాడ జూన్ 27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం లో విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్య తలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ విద్యారంగంలో స్పష్టమైన సానుకూల మార్పులు కనిపిస్తున్నా యని, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో విశ్వాసం గణనీయంగా పెరగడం అత్యంత శుభప రిణామమని ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు నరహరి వరప్రసాద్ పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరంలో లక్షకు పైగా విద్యార్థులు ప్రైవేట్ పాఠ శాలలను విడిచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం ఒక సాధారణ గణాంకం కాదని, ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో పెరిగిన నమ్మకానికి ఇది ప్రత్యక్ష నిదర్శ నమని ఆయన అన్నారు. ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లేందుకు తల్లిదండ్రులు పోటీ పడితే, నేడు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశం కోసం ఆసక్తి చూపుతున్న పరిస్థితి ఏర్పడడం విద్యారంగంలో వచ్చిన గొప్ప మార్పుగా ఆయన అభివర్ణించారు.

# చిన్నారిని చిదిమేసిన ట్రక్కు పట్టివేత

## సినీఫక్కీలో 60 కిలోమీటర్లు వెంబడించి పట్టుకున్న పోలీసులు

**రాయ్‌పూర్,జూన్ 27:** ఛత్తీస్‌గఢ్‌లో సినిమాను తలపించే ప్రమాదం సంభవించింది. మద్యం మత్తులో ఉన్న ఓ ట్రక్కు డ్రైవర్ 11 ఏళ్ల బాలికను ఢీకొట్టి చంపేశాడు. అనంతరం అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు దాదాపు 60 కిలోమీటర్ల దూరం వెంటాడి అతడిని అరెస్ట్ చేశారు. ఈ ఛేజింగ్ సుమారు రెండు గంటలపాటు కొనసాగింది. మోహ్లా మాన్‌పూర్‌అంబాగఢ్ చౌకీ జిల్లా అదనపు ఎస్పీ పీతాంబర్ పటేల్ తెలిపిన వివరాల ప్రకారం నిన్న రాజ్‌నంద్‌గావ్‌మాన్‌పూర్ రహదారిపై ఉన్న గుండర్‌దేహి గ్రామంలో ఈ దారుణం జరిగింది. వేగంగా వెళ్తున్న ఓ ట్రక్కు పూనమ్ (11) అనే బాలికను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాలిక అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. అయితే డ్రైవర్ ట్రక్కును ఆపకుండా పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు మోహ్లా వైపు వేగంగా పారిపోయాడు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. మోహ్లా పోలీస్ స్టేషన్ వెలుపల బ్యారికేడ్లు ఏర్పాటు చేసి ట్రక్కును ఆపేందుకు ప్రయత్నించారు. డ్రైవర్ అక్కడే ఆగి ఉన్న మరో ట్రక్కును వెనుక నుంచి ఢీకొట్టి, పోలీసు బ్యారికేడ్లను బద్దలు కొట్టుకుని ముందుకు దూసుకెళ్లాడు. దాంతో పోలీసులు మాన్‌పూర్‌లోని సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్ కార్యాలయం వద్ద మరోసారి బ్యారికేడ్లు ఏర్పాటు చేశారు. డ్రైవర్ వాటిని కూడా ఢీకొట్టి, బ్యారికేడ్లలోని కొన్ని భాగాలను ఈడ్చుకుంటూ పట్టణంలోకి ప్రవేశించాడు. ఈ సమయంలో పోలీసులు త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. దాదాపు 60 కిలోమీటర్ల ఉత్కంఠభరితమైన ఛేజింగ్ తర్వాత మహారాష్ట్ర సరిహద్దుకు కేవలం ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న కోర్కోట్టి గ్రామ సమీపంలో ట్రక్కు అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లి ఆగింది. ఈ ప్రమాదంలో గాయపడిన డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

అతడు మద్యం మత్తులో ఉన్నట్లు గుర్తించి, చికిత్స కోసం మాన్‌పూర్ ఆసుపత్రికి తరలించారు. మహారాష్ట్ర రిజిస్ట్రేషన్ ఉన్న ఆ ట్రక్కును స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రమాదంతో ఆగ్రహానికి గురైన గుండర్‌దేహి గ్రామస్థులు, బాలిక మృతదేహంతో రోడ్డుపై బైఠాయించి రెండు గంటలపాటు రాకపోకలను అడ్డుకున్నారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీనియర్ పోలీస్ అధికారులు హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. పోస్టుమార్టం అనంతరం బాలిక మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. కాగా, పోలీసుల ఛేజింగ్‌కు సంబంధించిన కొన్ని వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# కరెన్సీనోట్లు చెల్లవని చేస్తున్న ప్రచారం అవాస్తవం

## బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వివరణ

**ముంబయి,జూన్ 27:** మహాత్మా గాంధీ సిరీస్‌లోని 2005కు ముందు ముద్రించినరూ.10, రూ.20, రూ.50, రూ.100 నోట్లు జూన్ 30 తర్వాత చెల్లవంటూ ప్రచారం జరుగుతోంది. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వాటిని స్వీకరించదంటూ సోషల్ మీడియాలో ఓ మెసేజ్ వైరలవుతోంది. దీంతో పాత నోట్లు ఉన్నవారిలో ఆందోళన నెలకొంది.

ఈ ప్రచారంపై బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర అధికారికంగా స్పందించింది. తమ పేరుతో ప్రచారంలో ఉన్న సమాచారం పూర్తిగా అవాస్తవమని, అలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేసింది. ఈ మేరకు తన అధికారిక ఫేస్‌బుక్ ఖాతాలో వివరణ ఇచ్చింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కూడా 2005కు ముందు ముద్రించిన మహాత్మా గాంధీ సిరీస్ నోట్లు ఇప్పటికీ చట్టబద్ధమైన కరెన్సీయేనని గతంలోనే స్పష్టం చేసింది. 2015లో వాటి చలామణి తగ్గిందని, అవసరమైతే వాటిని కొత్త నోట్లతో మార్చుకోవచ్చని సూచించింది. కానీ ఆ నోట్లను రద్దు చేస్తున్నట్లు ఎప్పుడూ ప్రకటించలేదు. కొత్త నోట్లలో అధునాతన భద్రతా ఫీచర్లు ఉండటంతో నకిలీ నోట్లను అరికట్టడం సులభమవుతుందని మాత్రమే ఆర్‌బీఐ పేర్కొంది. పాత నోట్లు చెల్లవన్న ప్రచారానికి ఎలాంటి ఆధారాలు లేవని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మరోసారి స్పష్టం చేసింది. ప్రజలు సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మవద్దని సూచించింది. అధికారిక ప్రకటనలను మాత్రమే విశ్వసించాలని తెలిపింది.



పొగాకు వేలం కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజాబాబు

# పొగాకును కొనుగోలు చేయకుంటే కఠిన చర్యలు

## కలెక్టర్ పి.రాజాబాబు

**ఒంగోలు, ప్రభాతవార్త:** పొగాకు కొనుగోలు చేయ కుండా కంపెనీలు ఉద్దేశపూర్వకంగా తిరస్క రిస్తే(నోబిడ్) కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి.రాజబాబు హెచ్చరించారు. కొనుగోలు తీరుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దగ్గర ప్రత్యేకంగా సమావేశం జరిగిన తర్వాత కూడా కంపెనీల ధోరణిలో మార్పు రాదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి పొగాకు బేలును కొనుగోలు చేయాల్సిందేనని తేల్చి చెప్పారు. శనివారం ఆయన ఒంగోలు-1, ఒంగోలు-2 పొగాకు వేలం కేంద్రాలను తనిఖీ చేశారు. పొగాకు బోర్డు ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ బి.విశ్వశ్రీతో కలిసి వేలం జరుగుతున్న తీరును పరిశీలించారు. రైతులతోనూ, కొనుగోలుదారులతోనూ ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పొగాకు కంపెనీలు ఇష్టానుసారంగా తిరస్కరిస్తామంటే ఊరుకో బోమని హెచ్చరించారు. ఇక్కడ 140 మిలియన్ టన్నుల వరకు పండించినట్లు చెప్పారు. అధిక ఉత్పత్తిని సాకుగా చూపి కొనుగోలు చేయకుంటే సహించబోమని కంపెనీలకు తేల్చి చెప్పారు. రైతుల ప్రయోజనాలు కాపాడేందుకు ప్రభుత్వం, బోర్డు ముందుకు వచ్చిందని, కంపెనీలు కూడా తమ వంతు బాధ్యత నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు.

పొగాకు కొనుగోలు కోసం ఇప్పుడు ముందుకు వచ్చే కంపెనీలకే వచ్చే ఏడాది కూడా వేలంలో పాల్గొనే అవకావం కల్పిస్తామన్నారు. వచ్చే ఏడాది కేవలం 80 మిలియన్ టన్నుల ఉత్పత్తి వరకే అనుమతి ఉంటుందని, అంతకు మించి పండించవద్దని రైతులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తామని అన్నారు.

RC.No.2393/2022/G1 Dt.24.06.2026

కలెక్టర్ వారి కార్యాలయము, విజయనగరం

ఫారం నెం.VI (ఎ)

( 2013 వ సంవత్సరము 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం లో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 19, సబ్ రూల్ (1) ననుసరించి )

## ప్రాథమిక ప్రకటన

విజయనగరం జిల్లా శృంగవరపుకోట మండలం మల్లిపూడి గ్రామంలో ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు దాఖల భూములు ప్రజా ప్రయోజనముకై అనగా బాబు జగ్జీవన్ రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కాలువ నిర్మాణము కొరకు కావలయునని జిల్లా కలెక్టర్, విజయనగరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013 వ సంవత్సరము 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం లో సెక్షన్ 11(1) నిబంధనలననుసరించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఇందుమూలంగా నోటీసు జారీచేయబడినది.

2013,భూ సేకరణ పునరావాసం , పునఃస్థాపన లో నిష్పక్షిక నష్ట పరిహారం పొందే హక్కు పారదర్శకతచట్టం (2013 లో 30 వ చట్టం)లోని 10ఎ వ విభాగంలోని నిబంధనలుక్రింద 2013చట్టం నందు చాప్టర్-2 మరియు చాప్టర్-3 లను మెమో.నెం.Rev01/LANDSOSOUS(SIHS)1142/2021-LANDS-II (రెవిన్యూ శాఖ) తే.06.05.2022 ది ద్వారా మినహాయింపు ఇస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజ పత్రం నందు W.No.18 పార్ట్-II MISSELLNEOUS NOTIFISATION OF INTEREST TO PUBLIS తే.06.05.2022ది నందు ప్రచురించడం అయినది ఈ భూసేకరణ వలన నిర్వాసితులైన కుటుంబాలు ఏమియూ లేవు.

పైన పేర్కొనిన చట్టంలో సెక్షన్-12 క్రింద ఇవ్వబడిన అధికారములు వినియోగించి ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), తోటపల్లి యూనిట్ -3, పార్వతీపురం వారికి, వారి సిబ్బందికి మరియు పనివారలకు ఆ భూములు భూసేకరణకై పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు అధికారము ఇవ్వబడినది.

పై చట్టం లోని 11(4) ననుసరించి,ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేది నుండి కలెక్టర్/భూసేకరణ అధికారి వారి ముందుస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటన లో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/కొనుగోలు ( క్రయ విక్రయములు ) లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

పై చట్టం లోని సెక్షన్ 15 ననుసరించి భూసేకరణపై ఏమైన అభ్యంతరములు/ ఆక్షేపనులు వున్నయెడల సంబంధిచిన వ్యక్తి / వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేది నుండి 60 ( అరువది) దినములలోగా కలెక్టర్/భూసేకరణ అధికారి వారి ఎదుట అభ్యంతరములు దాఖలు చేసుకొనవచ్చును

అందువల్ల, పైన పేర్కొనబడిన ప్రాజెక్టు కోసం మల్లిపూడి గ్రామం శృంగవరపుకోట మండలం విజయనగరం జిల్లాలో దాదాపు 14.882 ఎకరాలు ప్రామాణిక కొలత గల భూమి సేకరణ కోసం ప్రతిపాదించడమయిందని ప్రకటించడమయింది. సవివర వివరణ ఈ క్రింది విధంగా ఉంది

## షెడ్యూలు

జిల్లా : విజయనగరం మండలం: శృంగవరపుకోట గ్రామం : మల్లిపూడి


| ప. సంఖ్య | ఎల్. పి. ఎం. నంబర్. | సర్వే మరియు సబ్ డివిజన్ నంబర్ నం. | భూ సేకరణ క్రింద ప్రాంతం ఎ.సెం. | వర్గీకరణ | భూమితో సంబంధం కలిగి ఉన్న వ్యక్తి పేరు మరియు చిరునామా | | సరి హద్దులు ఉత్తర | దక్షిణ | తూర్పు | పడమర | చెట్లు మరియు కట్టడములు వాటి వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 5 | 6 | 7 | | 8 | | | | 9 |
| 1 | 1919 | 143-4, 143-6 | 0.030 | రై పల్లం | ముదరపు సన్నిమ్మ భర్త జానకి రాములు | పట్టాదారు | 1918 | 1930 | 1916 | 1920 | |
| | | | | | ముదరపు సన్నిమ్మ భర్త జానకి రాములు | అనుభవదారు | | | | | |
| 2 | 1916 | 126-33A | 0.030 | రై పల్లం | జవ్వాది బాస్కరరావు తండ్రి బంగారయ్య | పట్టాదారు | 1917 | 1930 | 1913 | 1919 | కొబ్బరి -12, టేకు -12 |
| | | | | | జవ్వాది బాస్కరరావు తండ్రి బంగారయ్య | అనుభవదారు | | | | | |
| 3 | 1913 | 126-34 | 0.150 | రై పల్లం | ఉత్తి పులుసు శ్రీను తండ్రి ఉత్తి పులుసు సన్నిబాబు | పట్టాదారు | 1914 | 1931 | 1912 | 1916 | కొబ్బరి -1 |
| | | | | | ఉత్తి పులుసు శ్రీను తండ్రి ఉత్తి పులుసు సన్నిబాబు | అనుభవదారు | | | | | |
| 4 | 1910 | 126-35 | 0.070 | రై పల్లం | జవ్వాది కోటేశ్వరరావు తండ్రి వీరభద్రుడు | పట్టాదారు | 1909 | 2482 | 1907 | 1912 | కొబ్బరి -4,టేకు -1 |
| | | | | | జవ్వాది కోటేశ్వరరావు తండ్రి వీరభద్రుడు | అనుభవదారు | | | | | |
| 5 | 1912 | 126-35 | 0.070 | రై పల్లం | జవ్వాది రమణ తండ్రి లేటు వీరభద్రుడు | పట్టాదారు | 1911 | 2483 | 1910 | 1913 | |
| | | | | | జవ్వాది రమణ తండ్రి లేటు వీరభద్రుడు | అనుభవదారు | | | | | |
| 6 | 2194 | 143-1 | 0.020 | రై పల్లం | జవ్వాది కోటేశ్వర రావు | పట్టాదారు | 2193 | 2193 | 2193 | 2562 | టేకు -3 |
| | | | | | జవ్వాది కోటేశ్వర రావు | అనుభవదారు | | | | | |
| 7 | 1854 | 143-4 | 0.030 | రై పల్లం | ముదారపు నాగేశ్వరరావు, ముదరపు సన్నిమ్మ | పట్టాదారు | 2564 | 1871 | 1853 | 2564 | కొబ్బరి -3,టేకు -1 |
| | | | | | ముదారపు నాగేశ్వరరావు, ముదరపు సన్నిమ్మ | అనుభవదారు | | | | | |
| 8 | 1852 | 143-4,143-6 | 0.230 | రై పల్లం | ముదరపు సన్నిమ్మ భర్త జానకి రాములు | పట్టాదారు | 2560 | 1871 | 1851 | 1853 | |
| | | | | | ముదరపు సన్నిమ్మ భర్త జానకి రాములు | అనుభవదారు | | | | | |
| 9 | 1853 | 143-4 | 0.110 | రై పల్లం | ముదారపు నాగేశ్వర రావు తండ్రి బంగారయ్య | పట్టాదారు | 2193 | 1871 | 1852 | 1854 | |
| | | | | | ముదారపు నాగేశ్వర రావు తండ్రి బంగారయ్య | అనుభవదారు | | | | | |
| 10 | 2430 | 143-5 | 0.070 | రై పల్లం | జవ్వాది కోటేశ్వర రావు | పట్టాదారు | 1852 | 2431 | 1851 | 1871 | |
| | | | | | జవ్వాది కోటేశ్వర రావు | అనుభవదారు | | | | | |
| 11 | 2431 | 143-5 | 0.140 | రై పల్లం | జవ్వాది కోటేశ్వరరావు తండ్రి వీరభద్రుడు | పట్టాదారు | 2430 | 1881 | 1873 | 1871 | కొబ్బరి -3,తాటి -8 |
| | | | | | జవ్వాది కోటేశ్వరరావు తండ్రి వీరభద్రుడు | అనుభవదారు | | | | | |
| 12 | 1848 | 143-6 | 0.10. | రై పల్లం | ముదారపు నాగేశ్వర రావు తండ్రి బంగారయ్య | పట్టాదారు | 1847 | 1852 | 1849 | 2193 | |
| | | | | | ముదారపు నాగేశ్వర రావు తండ్రి బంగారయ్య | అనుభవదారు | | | | | |
| 13 | 1914 | 126-29 | 0.120 | రై పల్లం | కానాపతి అప్పన్న తండ్రి సింహాచలం | పట్టాదారు | 1890 | 1913 | 1911 | 1915 | చింత-1, కొబ్బరి -4, టేకు -6 |
| | | | | | కానాపతి అప్పన్న తండ్రి సింహాచలం | అనుభవదారు | | | | | |
| 14 | 1921 | 126-30 | 0.060 | రై పల్లం | జవ్వాది బంగారి తండ్రి వీరన్న, ఉత్తి పులుసు సన్నిబాబు, జవ్వాది అక్కుబాబు, వీరభద్రుడు, ఉత్తి పులుసు సన్యాసులు తండ్రిసన్నిబాబు | పట్టాదారు | 2576 | 1920 | 1918 | 2580 | |
| | | | | | జవ్వాది బంగారి తండ్రి వీరన్న, ఉత్తి పులుసు సన్నిబాబు, జవ్వాది అక్కుబాబు, వీరభద్రుడు, ఉత్తి పులుసు సన్యాసులు తండ్రిసన్నిబాబు | అనుభవదారు | | | | | |
| 15 | 1918 | 126-30 | 0.030 | రై పల్లం | నగిశెట్టి సన్నిబాబు తండ్రి లేటు అప్పన్న | పట్టాదారు | 2578 | 1919 | 1917 | 1921 | |
| | | | | | నగిశెట్టి సన్నిబాబు తండ్రి లేటు అప్పన్న | అనుభవదారు | | | | | |
| 16 | 1917 | 126-30 | 0.020 | రై పల్లం | జవ్వాది బంగారి తండ్రి వీరన్న, ఉత్తి పులుసు సన్నిబాబు, జవ్వాది అక్కుబాబు, వీరభద్రుడు, ఉత్తి పులుసు సన్యాసులు తండ్రిసన్నిబాబు | పట్టాదారు | 1890 | 1916 | 1915 | 1918 | |
| | | | | | జవ్వాది బంగారి తండ్రి వీరన్న, ఉత్తి పులుసు సన్నిబాబు, జవ్వాది అక్కుబాబు, వీరభద్రుడు, ఉత్తి పులుసు సన్యాసులు తండ్రిసన్నిబాబు | అనుభవదారు | | | | | |
| 17 | 1915 | 126-30 | 0.020 | రై పల్లం | జవ్వాది బంగారి తండ్రి వీరన్న, ఉత్తి పులుసు సన్నిబాబు, జవ్వాది అక్కుబాబు, వీరభద్రుడు, ఉత్తి పులుసు సన్యాసులు తండ్రిసన్నిబాబు | పట్టాదారు | 1890 | 1916 | 1914 | 1917 | పాకలు -3 |
| | | | | | జవ్వాది బంగారి తండ్రి వీరన్న, ఉత్తి పులుసు సన్నిబాబు, జవ్వాది అక్కుబాబు, వీరభద్రుడు, ఉత్తి పులుసు సన్యాసులు తండ్రిసన్నిబాబు | అనుభవదారు | | | | | |
| 18 | 1920 | 126-31 | 0.050 | రై పల్లం | జవ్వాది రవణ తండ్రి జగ్గారావు | పట్టాదారు | 1921 | 1929 | 1919 | 1927 | కొబ్బరి-3 |
| | | | | | జవ్వాది రవణ తండ్రి జగ్గారావు | అనుభవదారు | | | | | |
| 19 | 2437 | 129-21, 22 | 0.180 | రై పల్లం | ఉత్తి పులుసు శ్రీను తండ్రి ఉత్తి పులుసు సన్నిబాబు | పట్టాదారు | 2596 | 1981 | 2598 | 2436 | |
| | | | | | ఉత్తి పులుసు శ్రీను తండ్రి ఉత్తి పులుసు సన్నిబాబు | అనుభవదారు | | | | | |
| 20 | 1971 | 129-23 | 0.130 | రై పల్లం | యండపల్లి రమణ తండ్రి జగ్గారావు | పట్టాదారు | 1970 | 1972 | 1981 | 1969 | కొబ్బరి-4 |
| | | | | | యండపల్లి రమణ తండ్రి జగ్గారావు | అనుభవదారు | | | | | |
| 21 | 1981 | 129-23 | 0.170 | రై పల్లం | యండపల్లి రమణ తండ్రి జగ్గారావు | పట్టాదారు | 2436 | 1980 | 2641 | 1970 | |
| | | | | | యండపల్లి రమణ తండ్రి జగ్గారావు | అనుభవదారు | | | | | |
| 22 | 1980 | 129-24 | 0.160 | రై పల్లం | జవ్వాది అచ్చియ్యమ్మ తండ్రి సాంబమూర్తి | పట్టాదారు | 1981 | 1979 | 2440 | 1971 | |
| | | | | | జవ్వాది అచ్చియ్యమ్మ తండ్రి సాంబమూర్తి | అనుభవదారు | | | | | |
| 23 | 1892 | 128-1 | 0.320 | రై పల్లం | జవ్వాది బుచ్చియమ్మ తండ్రి లేటు వీరభద్రుడు | పట్టాదారు | 1884 | 1907 | 2496 | 1891 | తాటి-1 |
| | | | | | జవ్వాది బుచ్చియమ్మ తండ్రి లేటు వీరభద్రుడు | అనుభవదారు | | | | | |
| 24 | 1908 | 128-2-A | 0.050 | రై పల్లం | జవ్వాది బంగారయ్య తండ్రి పేరయ్య | పట్టాదారు | 1892 | 1907 | 1907 | 1909 | |
| | | | | | జవ్వాది బంగారయ్య తండ్రి పేరయ్య | అనుభవదారు | | | | | |
| 25 | 1907 | 128-3,128-5 | 0.430 | రై పల్లం | జవ్వాది అచ్చియ్యమ్మ తండ్రి సాంబమూర్తి | పట్టాదారు | 2497 | 2444, | 2596 | 1908, | |
| | | | | | జవ్వాది అచ్చియ్యమ్మ తండ్రి సాంబమూర్తి | అనుభవదారు | | | | | |
| 26 | 2444 | 128-4 | 0.080 | రై పల్లం | జవ్వాది ఆనంద్ తండ్రి తాతరావు | పట్టాదారు | 1907 | 1936, | 2445 | 2482 | టేకు-4 |
| | | | | | జవ్వాది ఆనంద్ తండ్రి తాతరావు | అనుభవదారు | | | | | |
| 27 | 2445 | 128-4 | 0.080 | రై పల్లం | జవ్వాది దేవి తండ్రి ఆనంద్ | పట్టాదారు | 1907 | 2436, | 1907 | 2444 | |
| | | | | | జవ్వాది దేవి తండ్రి ఆనంద్ | అనుభవదారు | | | | | |
| 28 | 2496 | 128-6 | 0.200 | రై పల్లం | నగిశెట్టి వెంకటగంగా తండ్రి సన్నిబాబు | పట్టాదారు | 1879, 1883 | 2497 | 1894 | 1892 | తాటి-8 |
| | | | | | నగిశెట్టి వెంకటగంగా తండ్రి సన్నిబాబు | అనుభవదారు | | | | | |
| 29 | 2497 | 128-6 | 0.160 | రై పల్లం | లగిశెట్టి సన్నిబాబు తండ్రి లేటు అప్పన్న | పట్టాదారు | 2496 | 1907 | 1895 | 1892 | |
| | | | | | లగిశెట్టి సన్నిబాబు తండ్రి లేటు అప్పన్న | అనుభవదారు | | | | | |
| 30 | 1871 | 126-19A | 0.420 | రై పల్లం | ఆవాల గాయిత్రి తండ్రి అప్పుడుదొర | పట్టాదారు | 1853, | 1882 | 2431 | 1855, | |
| | | | | | ఆవాల గాయిత్రి తండ్రి అప్పుడుదొర | అనుభవదారు | | | | | |
| 31 | 1870 | 126-19 | 0.110 | రై పల్లం | మంచిన బంగారుతల్లి తండ్రి లేటు వీరన్న | పట్టాదారు | 1871 | 1869 | 1871 | 1855 | |
| | | | | | మంచిన బంగారుతల్లి తండ్రి లేటు వీరన్న | అనుభవదారు | | | | | |
| 32 | 1869 | 126-20 | 0.110 | రై పల్లం | ముదారపు నాగేశ్వర రావు తండ్రి బంగారయ్య | పట్టాదారు | 1870 | 1868 | 1882 | 1867 | |
| | | | | | ముదారపు నాగేశ్వర రావు తండ్రి బంగారయ్య | అనుభవదారు | | | | | |
| 33 | 1868 | 126-20 | 0.130 | రై పల్లం | ముదరపు సన్నిమ్మ భర్త జానకి రాములు | పట్టాదారు | 1869 | 1885, | 1882 | 1867 | |
| | | | | | ముదరపు సన్నిమ్మ భర్త జానకి రాములు | అనుభవదారు | | | | | |
| 34 | 1886 | 126-22 | 0.130 | రై పల్లం | జవ్వాది రమణ తండ్రి లేటు వీరభద్రుడు | పట్టాదారు | 1867 | 1890 | 1885 | 1887 | |
| | | | | | జవ్వాది రమణ తండ్రి లేటు వీరభద్రుడు | అనుభవదారు | | | | | |
| 35 | 1890 | 126-22 | 0.150 | రై పల్లం | జవ్వాది కోటేశ్వరరావు తండ్రి వీరభద్రుడు | పట్టాదారు | 1886 | 1914 | 1891 | 1889 | |
| | | | | | జవ్వాది కోటేశ్వరరావు తండ్రి వీరభద్రుడు | అనుభవదారు | | | | | |
| 36 | 1885 | 126-23 | 0.120 | రై పల్లం | నగిశెట్టి అప్పన్నతండ్రి | పట్టాదారు | 1868 | 1891 | 1884 | 1886 | |
| | | | | | నగిశెట్టి అప్పన్నతండ్రి | అనుభవదారు | | | | | |
| 37 | 1884 | 126-24 | 0.250 | రై పల్లం | పుత్తిపులుసు సన్నిబాబు తండ్రి సన్యాసులు | పట్టాదారు | 1868 | 1891 | 1883 | 1885 | |
| | | | | | పుత్తిపులుసు సన్నిబాబు తండ్రి సన్యాసులు | అనుభవదారు | | | | | |
| 38 | 1891 | 126-26 | 0.220 | రై పల్లం | వెంపడాపు వెంకటస్వామి తండ్రి చిన్నయ్య | పట్టాదారు | 1884 | 1911 | 1892 | 1890 | |
| | | | | | వెంపడాపు వెంకటస్వామి తండ్రి చిన్నయ్య | అనుభవదారు | | | | | |
| 39 | 1909 | 126-27 | 0.050 | రై పల్లం | జవ్వాది బాస్కరరావు తండ్రి బంగారయ్య | పట్టాదారు | 1891 | 1910 | 1908 | 1911 | |
| | | | | | జవ్వాది బాస్కరరావు తండ్రి బంగారయ్య | అనుభవదారు | | | | | |
| 40 | 1911 | 126-28 | 0.090 | రై పల్లం | జవ్వాది రవణ తండ్రి జగ్గారావు | పట్టాదారు | 1891 | 1912 | 1909 | 1914 | చింత-1 |
| | | | | | జవ్వాది రవణ తండ్రి జగ్గారావు | అనుభవదారు | | | | | |
| 41 | 1970 | 129-19 | 0.130 | రై పల్లం | జవ్వాది అచ్చియ్యమ్మ భర్త సాంబమూర్తి | పట్టాదారు | 1936, 1935 | 1971 | 1981 | 1969 | |
| | | | | | జవ్వాది అచ్చియ్యమ్మ భర్త సాంబమూర్తి | అనుభవదారు | | | | | |
| 42 | 1935 | 129-20 | 0.150 | రై పల్లం | ఉత్తుపులుసు అప్పలనర్సమ్మ భర్త లేటు జగ్గారావు | పట్టాదారు | 2444 | 1970 | 2436 | 1936 | టేకు-15, కొబ్బరి-7 |
| | | | | | ఉత్తుపులుసు అప్పలనర్సమ్మ భర్త లేటు జగ్గారావు | అనుభవదారు | | | | | |
| 43 | 2436 | 934 (ఎల్.పి.ఎం. నెం) | 0.180 | రై పల్లం | లగిశెట్టి అప్పన్నదొర తండ్రి సన్నిబాబు | పట్టాదారు | 2445 | 1981 | 2437 | 1935 | |
| | | | | | లగిశెట్టి అప్పన్నదొర తండ్రి సన్నిబాబు | అనుభవదారు | | | | | |
| 44 | 1941 | 126-28 | 0.140 | రై పల్లం | జవ్వాది రవణ తండ్రి జగ్గారావు | పట్టాదారు | 1929 | 1946 | 1939 | 1942 | టేకు-4, కొబ్బరి-3 |
| | | | | | జవ్వాది రవణ తండ్రి జగ్గారావు | అనుభవదారు | | | | | |
| 45 | 1929 | 129-8 | 0.230 | రై పల్లం | జవ్వాది రవణ తండ్రి జగ్గారావు | పట్టాదారు | 1920 | 1941 | 1939, | 1928 | |
| | | | | | జవ్వాది రవణ తండ్రి జగ్గారావు | అనుభవదారు | | | | | |
| 46 | 1930 | 129-10,129-9 | 0.110 | రై పల్లం | జవ్వాది కోటేశ్వరరావు తండ్రి వీరబద్రుడు | పట్టాదారు | 1916, | 1939 | 1931 | 1929 | కొబ్బరి-12,టేకు -8 |
| | | | | | జవ్వాది కోటేశ్వరరావు తండ్రి వీరబద్రుడు | అనుభవదారు | | | | | |
| 47 | 1939 | 129-10 | 0.120 | రై పల్లం | జవ్వాది రమణ తండ్రి లేటు వీరభద్రుడు | పట్టాదారు | 1930 | 2442 | 1937 | 1929 | కొబ్బరి-12, టేకు-8 |
| | | | | | జవ్వాది రమణ తండ్రి లేటు వీరభద్రుడు | అనుభవదారు | | | | | |
| 48 | 1938 | 129-13 | 0.220 | రై పల్లం | యండపల్లి రమణ తండ్రి జగ్గారావు | పట్టాదారు | 1937 | 1963 | 1969 | 2442 | |
| | | | | | యండపల్లి రమణ తండ్రి జగ్గారావు | అనుభవదారు | | | | | |
| 49 | 1937 | 129-14 | 0.220 | రై పల్లం | జవ్వాది అచ్చియ్యమ్మ భర్త సాంబమూర్తి | పట్టాదారు | 1931 | 1938 | 1969 | 1939 | టేకు-3 |
| | | | | | జవ్వాది అచ్చియ్యమ్మ భర్త సాంబమూర్తి | అనుభవదారు | | | | | |
| 50 | 1931 | 129-15 | 0.140 | రై పల్లం | యండపల్లి రమణ తండ్రి జగ్గారావు | పట్టాదారు | 1913 | 1937 | 2483 | 1930 | |
| | | | | | యండపల్లి రమణ తండ్రి జగ్గారావు | అనుభవదారు | | | | | |
| 51 | 2482 | 129-16A | 0.070 | రై పల్లం | జవ్వాది అచ్చియ్యమ్మ భర్త సాంబమూర్తి | పట్టాదారు | 1910 | 1969 | 2444, 1907 | 2483 | టేకు-4, కొబ్బరి-2 |
| | | | | | జవ్వాది అచ్చియ్యమ్మ భర్త సాంబమూర్తి | అనుభవదారు | | | | | |
| 52 | 2483 | 129-16A | 0.070 | రై పల్లం | బదిరెడ్డ అచ్చియ్యమ్మ భర్త రామ్మూర్తి | పట్టాదారు | 1912 | 1969 | 2482 | 1931 | |
| | | | | | బదిరెడ్డ అచ్చియ్యమ్మ భర్త రామ్మూర్తి | అనుభవదారు | | | | | |
| 53 | 1969 | 129-17 | 0.360 | రై పల్లం | జవ్వాది బుచ్చియమ్మ భర్త లేటు వీరభద్రుడు | పట్టాదారు | 2483, 2482 | 1967, 1968 | 1970, 1971 | 1938 | |
| | | | | | జవ్వాది బుచ్చియమ్మ భర్త లేటు వీరభద్రుడు | అనుభవదారు | | | | | |
| 54 | 1936 | 129-18 | 0.170 | రై పల్లం | ఉత్తి పులుసు శ్రీను తండ్రి ఉత్తి పులుసు సన్నిబాబు | పట్టాదారు | 2444 | 1970 | 1935 | 1969 | |
| | | | | | ఉత్తి పులుసు శ్రీను తండ్రి ఉత్తి పులుసు సన్నిబాబు | అనుభవదారు | | | | | |
| 55 | 1943 | 129-3 | 0.020 | రై పల్లం | జవ్వాది రమణ తండ్రి లేటు వీరభద్రుడు | పట్టాదారు | 1942 | 1944 | 1941, | 1817 | |
| | | | | | జవ్వాది రమణ తండ్రి లేటు వీరభద్రుడు | అనుభవదారు | | | | | |
| 56 | 1944 | 129-4 | 0.030 | రై పల్లం | జవ్వాది రవణ తండ్రి జగ్గారావు | పట్టాదారు | 1943 | 1945 | 1946 | 1817 | |
| | | | | | జవ్వాది రవణ తండ్రి జగ్గారావు | అనుభవదారు | | | | | |
| 57 | 1945 | 29-5-A | 0.030 | రై పల్లం | జవ్వాది బంగారయ్య తండ్రి పేరయ్య | పట్టాదారు | 1944 | 1948 | 1946 | 1817 | |
| | | | | | జవ్వాది బంగారయ్య తండ్రి పేరయ్య | అనుభవదారు | | | | | |
| 58 | 1946 | 129-6 | 0.150 | రై పల్లం | జవ్వాది సన్యాసిరావు తండ్రి చిన బంగారయ్య | పట్టాదారు | 1941 | 1947 | 2442 | 1944, | టేకు-14, కొబ్బరి-7 |
| | | | | | జవ్వాది సన్యాసిరావు తండ్రి చిన బంగారయ్య | అనుభవదారు | | | | | |
| 59 | 1967 | 130-22 | 0.190 | రై పల్లం | జవ్వాది రవణ తండ్రి జగ్గారావు | పట్టాదారు | 1938, 1969 | 1966 | 1975 | 1965, 1964 | టేకు-10, కొబ్బరి-5 |
| | | | | | జవ్వాది రవణ తండ్రి జగ్గారావు | అనుభవదారు | | | | | |
| 60 | 1968 | 130-23 | 0.030 | రై పల్లం | జవ్వాది బాస్కరరావు తండ్రి బంగారయ్య | పట్టాదారు | 1969 | 1967 | 1972 | 1967 | |
| | | | | | జవ్వాది బాస్కరరావు తండ్రి బంగారయ్య | అనుభవదారు | | | | | |
| 61 | 1972 | 130-24 | 0.050 | రై పల్లం | లగిశెట్టి సర్వదేముడు తండ్రి సన్నిబాబు | పట్టాదారు | 1971 | 1973 | 2101 | 1968 | |
| | | | | | లగిశెట్టి సర్వదేముడు తండ్రి సన్నిబాబు | అనుభవదారు | | | | | |
| 62 | 1973 | 130-25 | 0.060 | రై పల్లం | జవ్వాది కోటేశ్వరరావు తండ్రి వీరబద్రుడు | పట్టాదారు | 1972 | 1975 | 1974 | 1967 | |
| | | | | | జవ్వాది కోటేశ్వరరావు తండ్రి వీరబద్రుడు | అనుభవదారు | | | | | |
| 63 | 1974 | 130-25 | 0.060 | రై పల్లం | జవ్వాది రమణ తండ్రి లేటు వీరభద్రుడు | పట్టాదారు | 1972 | 1975 | 2101 | 1973 | |
| | | | | | జవ్వాది రమణ తండ్రి లేటు వీరభద్రుడు | అనుభవదారు | | | | | |
| 64 | 1975 | 130-26 | 0.130 | రై పల్లం | లగిశెట్టి శివ తండ్రి సన్నిబాబు | పట్టాదారు | 1973, 1974 | 1976, 1977 | 2101 | 1967 | |
| | | | | | లగిశెట్టి శివ తండ్రి సన్నిబాబు | అనుభవదారు | | | | | |
| 65 | 1976 | 130-27 | 0.080 | రై పల్లం | లగిశెట్టి అప్పన్నదొర తండ్రి సన్నిబాబు | పట్టాదారు | 1975 | కృష్ణాపురం | 1977 | 1966 | |
| | | | | | లగిశెట్టి అప్పన్నదొర తండ్రి సన్నిబాబు | అనుభవదారు | | | | | |
| 66 | 1977 | 130-28 | 0.080 | రై పల్లం | మల్లిపూడి తండ్రి మల్లిపూడి | పట్టాదారు | 2101 | కృష్ణాపురం | కృష్ణాపురం | 1976 | |
| | | | | | మల్లిపూడి తండ్రి మల్లిపూడి | అనుభవదారు | | | | | |
| 67 | 2100 | 130-29 | 0.120 | రై పల్లం | మంచిన రాంబాబు తండ్రి మంచిన రాములు | పట్టాదారు | 1990 | కృష్ణాపురం | కృష్ణాపురం | 2102 | టేకు-2, తాటి-2 |
| | | | | | మంచిన రాంబాబు తండ్రి మంచిన రాములు | అనుభవదారు | | | | | |
| 68 | 2101 | 130-29 | 0.130 | రై పల్లం | మంచిన అప్పన్న తండ్రి మంచిన రాములు | పట్టాదారు | 1980 | 1977 | 2102 | 1974 | |
| | | | | | మంచిన అప్పన్న తండ్రి మంచిన రాములు | అనుభవదారు | | | | | |
| 69 | 2102 | 130-29 | 0.110 | రై పల్లం | మంచిన కృష్ణ తండ్రి మంచిన రాములు | పట్టాదారు | 1979 | కృష్ణాపురం | 2100 | 2101 | |
| | | | | | మంచిన కృష్ణ తండ్రి మంచిన రాములు | అనుభవదారు | | | | | |
| 70 | 1979 | 130-30 | 0.080 | రై పల్లం | లగిశెట్టి శివ తండ్రి సన్నిబాబు | పట్టాదారు | 1980 | 2100, | 1990 | 2101 | |
| | | | | | లగిశెట్టి శివ తండ్రి సన్నిబాబు | అనుభవదారు | | | | | |
| 71 | 1966 | 130-21 | 0.130 | రై పల్లం | జవ్వాది దేవి తండ్రి ఆనంద్ | పట్టాదారు | 1965, 1967 | కృష్ణాపురం | 1976 | 1959 | |
| | | | | | జవ్వాది దేవి తండ్రి ఆనంద్ | అనుభవదారు | | | | | |
| 72 | 2442 | 130-17 | 0.180 | రై పల్లం | జవ్వాది ఆనంద్ తండ్రి తాతరావు | పట్టాదారు | 1939 | 2443 | 1938 | 1946 | కొబ్బరి-4,టేకు-3 |
| | | | | | జవ్వాది ఆనంద్ తండ్రి తాతరావు | అనుభవదారు | | | | | |
| 73 | 2443 | 130-17 | 0.200 | రై పల్లం | జవ్వాది దేవి తండ్రి ఆనంద్ | పట్టాదారు | 2442 | 1961, | 1963 | 1947 | |
| | | | | | జవ్వాది దేవి తండ్రి ఆనంద్ | అనుభవదారు | | | | | |
| 74 | 1963 | 130-18 | 0.040 | రై పల్లం | జవ్వాది కోటేశ్వరరావు తండ్రి వీరబద్రుడు | పట్టాదారు | 1938 | 1964 | 1967 | 2443 | |
| | | | | | జవ్వాది కోటేశ్వరరావు తండ్రి వీరబద్రుడు | అనుభవదారు | | | | | |
| 75 | 1964 | 130-19 | 0.080 | రై పల్లం | జవ్వాది బాస్కరరావు తండ్రి బంగారయ్య | పట్టాదారు | 1963 | 1965 | 1967 | 2443, | టేకు-2, కొబ్బరి-8 |
| | | | | | జవ్వాది బాస్కరరావు తండ్రి బంగారయ్య | అనుభవదారు | | | | | |
| 76 | 1965 | 130-20 | 0.080 | రై పల్లం | జవ్వాది బంగారయ్య తండ్రి పేరయ్య | పట్టాదారు | 1964 | 1966 | 1967 | 1962, | |
| | | | | | జవ్వాది బంగారయ్య తండ్రి పేరయ్య | అనుభవదారు | | | | | |
| 77 | 1948 | 130-1 | 0.030 | రై పల్లం | జవ్వాది అచ్చియ్యమ్మ తండ్రి సాంబమూర్తి | పట్టాదారు | 1945 | 1949 | 1947 | 1817 | |
| | | | | | జవ్వాది అచ్చియ్యమ్మ తండ్రి సాంబమూర్తి | అనుభవదారు | | | | | |
| 78 | 1949 | 130-2 | 0.050 | రై పల్లం | యండపల్లి రమణ తండ్రి జగ్గారావు | పట్టాదారు | 1948 | 1950 | 1947 | 1817 | |
| | | | | | యండపల్లి రమణ తండ్రి జగ్గారావు | అనుభవదారు | | | | | |
| 79 | 1947 | 130-2 | 0.11 | రై పల్లం | యండపల్లి రమణ తండ్రి జగ్గారావు | పట్టాదారు | 1946 | 1951 | 2443 | 1948, | |
| | | | | | యండపల్లి రమణ తండ్రి జగ్గారావు | అనుభవదారు | | | | | |
| 80 | 1951 | 130-3 | 0.100 | రై పల్లం | జవ్వాది అచ్చియ్యమ్మ భర్త సాంబమూర్తి | పట్టాదారు | 1947 | 1952 | 2443 | 1950 | మామిడి--1, టేకు-11, కొబ్బరి-8 |
| | | | | | జవ్వాది అచ్చియ్యమ్మ భర్త సాంబమూర్తి | అనుభవదారు | | | | | |
| 81 | 1953 | 130-4 | 0.120 | రై పల్లం | జవ్వాది కోటేశ్వరరావు తండ్రి వీరబద్రుడు | పట్టాదారు | 1950 | 2484, | 1952 | 2438 | |
| | | | | | జవ్వాది కోటేశ్వరరావు తండ్రి వీరబద్రుడు | అనుభవదారు | | | | | |
| 82 | 1956 | 130-8 | 0.08 | రై పల్లం | యండపల్లి రమణ తండ్రి జగ్గారావు | పట్టాదారు | 2484, 2485 | కృష్ణాపురం | 1957 | 2439 | |
| | | | | | యండపల్లి రమణ తండ్రి జగ్గారావు | అనుభవదారు | | | | | |
| 83 | 2484 | 130-9 | 0.040 | రై పల్లం | యర్రాప్రగడ అరుణ భర్త అప్పన్నదొర | పట్టాదారు | 1953 | 2439 | 2485 | 2438 | |
| | | | | | యర్రాప్రగడ అరుణ భర్త అప్పన్నదొర | అనుభవదారు | | | | | |
| 84 | 2485 | 130-5 | 0.060 | రై పల్లం | జవ్వాది అచ్చియ్యమ్మ భర్త సాంబమూర్తి | పట్టాదారు | 1953 | 1956, | 1952 | 2484 | |
| | | | | | జవ్వాది అచ్చియ్యమ్మ భర్త సాంబమూర్తి | అనుభవదారు | | | | | |
| 85 | 1952 | 130-10, 130-11 | 0.08 | రై పల్లం | లగిశెట్టి సర్వదేముడు తండ్రి సన్నిబాబు | పట్టాదారు | 1951 | 1957 | 1961 | 1953, 2485 | |
| | | | | | లగిశెట్టి సర్వదేముడు తండ్రి సన్నిబాబు | అనుభవదారు | | | | | |
| 86 | 1957 | 130-12 | 0.110 | రై పల్లం | రొంగలి రామజోగి తండ్రి సింహాచలం | పట్టాదారు | 1952 | కృష్ణాపురం | 1958 | 1956 | కొబ్బరి-6, మామిడి-3, టేకు-5 , తాటి-7 |
| | | | | | రొంగలి రామజోగి తండ్రి సింహాచలం | అనుభవదారు | | | | | |
| 87 | 1958 | 130-13 | 0.050 | రై పల్లం | జవ్వాది బంగారయ్య తండ్రి సోములు | పట్టాదారు | 1960 | కృష్ణాపురం | 1959 | 1957 | |
| | | | | | జవ్వాది బంగారయ్య తండ్రి సోములు | అనుభవదారు | | | | | |
| 88 | 1959 | 130-14 | 0.040 | రై పల్లం | జవ్వాది సన్యాసిరావు తండ్రి చిన బంగారయ్య | పట్టాదారు | 1960 | కృష్ణాపురం | 1966 | 1958 | |
| | | | | | జవ్వాది సన్యాసిరావు తండ్రి చిన బంగారయ్య | అనుభవదారు | | | | | |
| 89 | 1960 | 130-15 | 0.110 | రై పల్లం | జవ్వాది రవణ తండ్రి జగ్గారావు | పట్టాదారు | 1961, 1962 | 1958, 1959 | 1965 | 1957, 1952 | కొబ్బరి -2 |
| | | | | | జవ్వాది రవణ తండ్రి జగ్గారావు | అనుభవదారు | | | | | |
| 90 | 1961 | 130-16 | 0.13 | రై పల్లం | పుత్తిపులుసు రాములు తండ్రి సన్ని | పట్టాదారు | 2443 | 1960 | 1962 | 1952 | టేకు-5 , కొబ్బరి -3 |
| | | | | | పుత్తిపులుసు రాములు తండ్రి సన్ని | అనుభవదారు | | | | | |
| 91 | 1962 | 130-16A | 0.050 | రై పల్లం | ఉత్తుపులుసు అప్పలనర్సమ్మ భర్త లేటు జగ్గారావు | పట్టాదారు | 2443 | 1960 | 1964, 1965 | 1961 | |
| | | | | | ఉత్తుపులుసు అప్పలనర్సమ్మ భర్త లేటు జగ్గారావు | అనుభవదారు | | | | | |
| 92 | 1847 | 143-7 | 0.170 | రై పల్లం | యండపల్లి పద్మ భర్త లేటు అచ్చిబాబు | పట్టాదారు | 2193 | 1848 | 1846 | 2193 | |
| | | | | | యండపల్లి పద్మ భర్త లేటు అచ్చిబాబు | అనుభవదారు | | | | | |
| 93 | 1845 | 143-10 | 0.050 | రై పల్లం | మల్లిపూడి | పట్టాదారు | కృష్ణాపురం | 1846 | కృష్ణాపురం | 2193 | తాటి-8, నంద నుయ్యి |
| | | | | | మల్లిపూడి | అనుభవదారు | | | | | |
| 94 | 1846 | 143-11 | 0.120 | రై పల్లం | ముదారపు నాగేశ్వర రావు తండ్రి బంగారయ్య | పట్టాదారు | 1845 | 1849 | కృష్ణాపురం | 1847 | తాటి-6 |
| | | | | | ముదారపు నాగేశ్వర రావు తండ్రి బంగారయ్య | అనుభవదారు | | | | | |
| 95 | 1849 | 143-12 | 0.100 | రై పల్లం | జవ్వాది కోటేశ్వరరావు తండ్రి వీరబద్రుడు | పట్టాదారు | 1846 | 1851, | కృష్ణాపురం | 1848, | తాటి-5 |
| | | | | | జవ్వాది కోటేశ్వరరావు తండ్రి వీరబద్రుడు | అనుభవదారు | | | | | |
| 96 | 1850 | 143-13 | 0.050 | రై పల్లం | జవ్వాది కోటేశ్వరరావు తండ్రి వీరబద్రుడు | పట్టాదారు | 1849 | 1873 | కృష్ణాపురం | 1851 | తాటి-2 |
| | | | | | జవ్వాది కోటేశ్వరరావు తండ్రి వీరబద్రుడు | అనుభవదారు | | | | | |
| 97 | 1851 | 143-13A | 0.070 | రై పల్లం | జవ్వాది బాస్కరరావు తండ్రి బంగారయ్య | పట్టాదారు | 1849 | 1873 | 1850 | 1852, | |
| | | | | | జవ్వాది బాస్కరరావు తండ్రి బంగారయ్య | అనుభవదారు | | | | | |
| 98 | 1873 | 143-14 | 0.120 | రై పల్లం | యండపల్లి రమణ | పట్టాదారు | 1851, 1850 | 1874 | కృష్ణాపురం | 2431 | తాటి-4 |
| | | | | | యండపల్లి రమణ | అనుభవదారు | | | | | |
| 99 | 1874 | 143-15 | 0.110 | రై పల్లం | యండపల్లి రాజేశ్వరి | పట్టాదారు | 1873 | 1875 | కృష్ణాపురం | 1881, | తాటి-4 |
| | | | | | యండపల్లి రాజేశ్వరి | అనుభవదారు | | | | | |
| 100 | 1881 | 143-17 | 0.190 | రై పల్లం | జవ్వాది రవణ తండ్రి జగ్గారావు | పట్టాదారు | 2431 | 1880, 1883 | 1875, 1877 | 1882 | తాటి-9 |
| | | | | | జవ్వాది రవణ తండ్రి జగ్గారావు | అనుభవదారు | | | | | |
| 101 | 1883 | 143-18 | 0.100 | రై పల్లం | ముసిరాన లక్ష్మి తండ్రి అప్పారావు | పట్టాదారు | 1882 | 1892, | 1880 | 1884 | |
| | | | | | ముసిరాన లక్ష్మి తండ్రి అప్పారావు | అనుభవదారు | | | | | |
| 102 | 1880 | 143-19 | 0.040 | రై పల్లం | యండపల్లి రాజేశ్వరి | పట్టాదారు | 1877 | 1879 | 1878 | 1883 | తాటి-5 |
| | | | | | యండపల్లి రాజేశ్వరి | అనుభవదారు | | | | | |
| 103 | 1875 | 143-20 | 0.100 | రై పల్లం | యండపల్లి అప్పన్నదొర | పట్టాదారు | 1874 | 1877 | కృష్ణాపురం | 1881 | తాటి-4 |
| | | | | | యండపల్లి అప్పన్నదొర | అనుభవదారు | | | | | |
| 104 | 1876 | 143-21 | 0.030 | రై పల్లం | యండపల్లి రమణ | పట్టాదారు | కృష్ణాపురం | కృష్ణాపురం | కృష్ణాపురం | 1877 | తాటి-10 |
| | | | | | యండపల్లి రమణ | అనుభవదారు | | | | | |
| 105 | 1877 | 143-22 | 0.070 | రై పల్లం | ముసిరాన పెద్దబంగారం తండ్రి లేటు సింహాచలం | పట్టాదారు | 1875 | 1878, | 1876 | 1881 | తాటి-4 |
| | | | | | ముసిరాన పెద్దబంగారం తండ్రి లేటు సింహాచలం | అనుభవదారు | | | | | |
| 106 | 1879 | 143-24 | 0.040 | రై పల్లం | యండబిల్లి సత్యం | పట్టాదారు | 1878, 1880 | 2496 | కృష్ణాపురం | 2496 | తాటి-8 |
| | | | | | యండబిల్లి సత్యం | అనుభవదారు | | | | | |
| 107 | 1833 | 124-2 | 0.16 | రై మెట్టు | ముదరాపు నాగే శ్వర రావు తండ్రి బంగారయ్య | పట్టాదారు | 2006 | 2193 | కృష్ణాపురం | 1834 | |
| | | | | | ముదరాపు నాగే శ్వర రావు తండ్రి బంగారయ్య | అనుభవదారు | | | | | |
| 108 | 1912 | 126-35 | 0.070 | రై పల్లం | జవ్వాది రమణ తండ్రి లేటు వీరభద్రుడు | పట్టాదారు | 1911 | 1931, | 1910 | 1913 | |
| | | | | | జవ్వాది రమణ తండ్రి లేటు వీరభద్రుడు | అనుభవదారు | | | | | |
| 109 | 2006 | 124-1 | 0.23 | రై మెట్టు | గండవరపు బోజేడు తండ్రి సోములయ్య | పట్టాదారు | 2554 | 1833 | కృష్ణాపురం | 2556 | |
| | | | | | గండవరపు బోజేడు తండ్రి సోములయ్య | అనుభవదారు | | | | | |
| 110 | 2554 | 1832 (ఎల్.పి.ఎం. నెం) | 0.055 | రై పల్లం | యండపల్లి బాస్కర్ తండ్రి సత్యం | పట్టాదారు | 2553 | 2006 | కృష్ణాపురం | 2553 | |
| | | | | | యండపల్లి భాస్కర్ తండ్రి సత్యం | అనుభవదారు | | | | | |
| 111 | 2556 | 123-22B, 23B | 0.031 | రై పల్లం | జర్తాడ వెంకటి తండ్రి లేటు అప్పన్న | పట్టాదారు | 2555 | 2558 | 2006 | 2555 | తాటి-6 |
| | | | | | జర్తాడ వెంకటి తండ్రి లేటు అప్పన్న | అనుభవదారు | | | | | |
| 112 | 2558 | 123-24 | 0.068 | రై పల్లం | గండవరపు పైడి రాజు తండ్రి ముత్యాలు | పట్టాదారు | 2556 | 2560 | 1833 | 2557 | |
| | | | | | గండవరపు పైడి రాజు తండ్రి ముత్యాలు | అనుభవదారు | | | | | |
| 113 | 2560 | 2193 (ఎల్.పి.ఎం. నెం) | 0.762 | రై మెట్టు | జవ్వాది కోటేశ్వరరావు తండ్రి వీరబద్రుడు | పట్టాదారు | 2558, 1833 | 1853, 1852 | 1845 | 2559, 2194 | |
| | | | | | జవ్వాది కోటేశ్వరరావు తండ్రి వీరబద్రుడు | అనుభవదారు | | | | | |
| 114 | 2562 | 2211 (ఎల్.పి.ఎం. నెం) | 0.027 | రై పల్లం | వాకాడ రామస్వామి తండ్రి సత్యం | పట్టాదారు | 2561 | 2564 | 2194, 2160 | 2561 | |
| | | | | | వాకాడ రామస్వామి తండ్రి సత్యం | అనుభవదారు | | | | | |
| 115 | 2564 | 126-17, 18 | 0.269 | రై పల్లం | ముదారపు నాగేశ్వర రావు తండ్రి బంగారయ్య | పట్టాదారు | 2562 | 2566 | 1871, | 2563 | |
| | | | | | ముదారపు నాగేశ్వర రావు తండ్రి బంగారయ్య | అనుభవదారు | | | | | |
| 116 | 2566 | 126-21 | 0.191 | రై పల్లం | లగుడు అప్పన్న తండ్రి సింహాద్రి | పట్టాదారు | 2564 | 1886 | 1869 | 2565 | |
| | | | | | లగుడు అప్పన్న తండ్రి సింహాద్రి | అనుభవదారు | | | | | |
| 117 | 2568 | 126-13 | 0.003 | రై పల్లం | ముదరపు సన్నిమ్మ భర్త జానకి రాములు | పట్టాదారు | 2567 | 2570 | 2566 | 2567 | |
| | | | | | ముదరపు సన్నిమ్మ భర్త జానకి రాములు | అనుభవదారు | | | | | |
| 118 | 2570 | 126-12 | 0.012 | రై పల్లం | ముదారపు రాము తండ్రి జోగులు | పట్టాదారు | 2568 | 2572 | 1886 | 2569 | |
| | | | | | ముదారపు రాము తండ్రి జోగులు | అనుభవదారు | | | | | |
| 119 | 2572 | 126-10, 6, 11 | 0.048 | రై పల్లం | ముదారపు నాగేశ్వర రావు తండ్రి బంగారయ్య | పట్టాదారు | 2570 | 2574 | 1886 | 2571 | |
| | | | | | ముదారపు నాగేశ్వర రావు తండ్రి బంగారయ్య | అనుభవదారు | | | | | |
| 120 | 2574 | 126-9 | 0.021 | రై పల్లం | ఉత్తి పులుసు శ్రీను తండ్రి ఉత్తి పులుసు సన్నిబాబు | పట్టాదారు | 2572 | 2576 | 1890 | 2573, | |
| | | | | | ఉత్తి పులుసు శ్రీను తండ్రి ఉత్తి పులుసు సన్నిబాబు | అనుభవదారు | | | | | |
| 121 | 2576 | 126-8 | 0.029 | రై పల్లం | ఎండపల్లి కొండోడు తండ్రి సత్యం | పట్టాదారు | 2574 | 1921 | 1890 | 2575 | |
| | | | | | ఎండపల్లి కొండోడు తండ్రి సత్యం | అనుభవదారు | | | | | |
| 122 | 2578 | 1922 (ఎల్.పి.ఎం. నెం) | 0.003 | రై పల్లం | జవ్వాది అప్పయ్యమ్మ, యండపల్లి అప్పయ్యమ్మ | పట్టాదారు | 2576 | 2580 | 1921 | 2577 | |
| | | | | | జవ్వాది అప్పయ్యమ్మ, యండపల్లి అప్పయ్యమ్మ | అనుభవదారు | | | | | |
| 123 | 2580 | 1926 (ఎల్.పి.ఎం. నెం) | 0.010 | రై పల్లం | జవ్వాది రవణ | పట్టాదారు | 2578 | 2582 | 1921 | 2579 | |
| | | | | | జవ్వాది రవణ | అనుభవదారు | | | | | |
| 124 | 2582 | 126-31 | 0.058 | రై పల్లం | జవ్వాది రవణ తండ్రి జగ్గారావు | పట్టాదారు | 2580 | 1928 | 1920 | 2581 | |
| | | | | | జవ్వాది రవణ తండ్రి జగ్గారావు | అనుభవదారు | | | | | |
| 125 | 2584 | 129-3 | 0.008 | రై పల్లం | జవ్వాది కోటేశ్వరరావు తండ్రి వీరబద్రుడు | పట్టాదారు | 2583 | 1943 | 1941 | 2583 | |
| | | | | | జవ్వాది కోటేశ్వరరావు తండ్రి వీరబద్రుడు | అనుభవదారు | | | | | |
| 126 | 2586 | 130-4 | 0.118 | రై పల్లం | జవ్వాది రమణ తండ్రి లేటు వీరభద్రుడు | పట్టాదారు | 1949 | 1953 | 1951 | 2585 | |
| | | | | | జవ్వాది రమణ తండ్రి లేటు వీరభద్రుడు | అనుభవదారు | | | | | |
| 127 | 2588 | 130-5 | 0.048 | రై పల్లం | లగిశెట్టి సన్నిబాబు తండ్రి లేటు అప్పన్న , | పట్టాదారు | 1953 | 2590 | 2484 | 2587 | |
| | | | | | లగిశెట్టి సన్నిబాబు తండ్రి లేటు అప్పన్న | అనుభవదారు | | | | | |
| 128 | 2590 | 130-6, 7 | 0.069 | రై పల్లం | నగిశెట్టి వెంకటగంగా భర్త సన్నిబాబు | పట్టాదారు | 2588 | కృష్ణాపురం | 1956 | 2589 | |
| | | | | | నగిశెట్టి వెంకటగంగా భర్త సన్నిబాబు | అనుభవదారు | | | | | |
| 129 | 2591 | 128-8 | 0.090 | రై పల్లం | జవ్వాది కోటేశ్వరరావు తండ్రి వీరబద్రుడు | పట్టాదారు | కృష్ణాపురం | 2593 | 2592 | 2496 | టేకు-4 కొబ్బరి-4, తాటి-1 |
| | | | | | జవ్వాది కోటేశ్వరరావు తండ్రి వీరబద్రుడు | అనుభవదారు | | | | | |
| 130 | 2593 | 128-9 | 0.051 | రై పల్లం | జవ్వాది అచ్చియ్యమ్మ భర్త సాంబమూర్తి | పట్టాదారు | 2591 | 2596 | 2594 | 2497 | టేకు-3,కొబ్బరి-3 |
| | | | | | జవ్వాది అచ్చియ్యమ్మ భర్త సాంబమూర్తి | అనుభవదారు | | | | | |
| 131 | 2596 | 128-18 | 0.280 | రై పల్లం | యండపల్లి రమణ తండ్రి జగ్గారావు | పట్టాదారు | 2593 | 2598 | 1903, | 1907 | |
| | | | | | యండపల్లి రమణ తండ్రి జగ్గారావు | అనుభవదారు | | | | | |
| 132 | 2598 | 128-23 | 0.043 | రై పల్లం | జవ్వాది కోటేశ్వరరావు తండ్రి వీరబద్రుడు | పట్టాదారు | 2596 | 2600 | 2599 | 2437 | |
| | | | | | జవ్వాది కోటేశ్వరరావు తండ్రి వీరబద్రుడు | అనుభవదారు | | | | | |
| 133 | 2600 | 2441 (ఎల్.పి.ఎం. నెం) | 0.056 | రై పల్లం | లగిశెట్టి శివ తండ్రి సన్నిబాబు | పట్టాదారు | 2598 | 2602 | 2601 | 1981 | |
| | | | | | లగిశెట్టి శివ తండ్రి సన్నిబాబు | అనుభవదారు | | | | | |
| 134 | 2602 | 2440 (ఎల్.పి.ఎం. నెం) | 0.050 | రై పల్లం | నగిశెట్టి వెంకటగంగా తండ్రి సన్నిబాబు | పట్టాదారు | 2600 | 2604 | 2603 | 1980 | |
| | | | | | నగిశెట్టి వెంకటగంగా తండ్రి సన్నిబాబు | అనుభవదారు | | | | | |
| 135 | 2604 | 130-31 | 0.077 | రై పల్లం | జవ్వాది రవణ తండ్రి జగ్గారావు | పట్టాదారు | 2602 | 2100 | 2605 | 1979 | మామిడి-1, కొబ్బరి-1 |
| | | | | | జవ్వాది రవణ తండ్రి జగ్గారావు | అనుభవదారు | | | | | |
| 136 | 2620 | 128-19 | 0.006 | రై పల్లం | ఉత్తి పులుసు శ్రీను తండ్రిఉత్తి పులుసు సన్నిబాబు | పట్టాదారు | 2596 | 2597 | 2621 | 2596 | |
| | | | | | ఉత్తి పులుసు శ్రీను తండ్రిఉత్తి పులుసు సన్నిబాబు | అనుభవదారు | | | | | |
| 137 | 2624 | 129-1, 129-2, 29-1, 29-1A | 0.059 | రై పల్లం | బదిరెడ్డ కన్నమ్మ తండ్రి సన్నిబాబు, యర్రాప్రగడ శంకరావు తండ్రి సత్యం, యండపల్లి నాగమణి తండ్రి లేటు వెంకట మూర్తి | పట్టాదారు | 2582 | 1929 | 1929 | 2622 | |
| | | | | | బదిరెడ్డ కన్నమ్మ తండ్రి సన్నిబాబు, యర్రాప్రగడ శంకరావు తండ్రి సత్యం, యండపల్లి నాగమణి తండ్రి లేటు వెంకట మూర్తి | అనుభవదారు | | | | | |
| మొత్తము : | | | 14.882 | | | | | | | | |

| ఏక్ ప్రాక్ట | |
|---|---|
| రై. పల్లం | 13.730 |
| రై. మెట్టు | 1.152 |
| మొత్తము : | 14.882 |

సం/- ఎస్.రామసుందర్ రెడ్డి, ఐ.ఏ.యస్,
జిల్లా కలెక్టర్, విజయనగరం.

28-6Pg6exHMNWJQE.qxd:28-6Pg6exHMNWJQE.qxd 1/1/02 7:53 AM Page 1





## జానపద కళలను పరిరక్షించడం మనందరి బాధ్యత

### జాతీయ సంగీత నృత్యపోటీల్లో వక్తలు

**తిరుపతి,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం తిరుపతి మహతి కళాక్షేత్రం వేదికగా జరుగు తున్న కృష్ణదేవరాయ కళా దర్బార్ - రాయలసీమ రంగస్థలం జాతీయస్థాయి జానపద సంగీత, నృత్య పోటీలు కళాభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు బీహార్, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి వచ్చిన కళా బృందాలు తమ అద్భుతమైన జానపద సంగీత, నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. బహుమతి ప్రదానోత్సవంలో మాజీ మంత్రి పరసా రత్నం, మాజీ ఎమ్మెల్యే మోహన్, తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయ చైర్మన్ మహేష్ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, టిఎన్‌పీయూసీ నగరఅధ్యక్షుడు కస్పా పద్మనాభం తదితరులు పాల్గొని విజేతలకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆధునిక వినోద మాధ్యమాల ప్రభావంతో కనుమరుగవుతున్న జానపద కళలను పరిరక్షించడం, ప్రోత్సహించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కళలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతి బింబమని, వాటిని భావితరాలకు అందించేందుకు ఇలాంటి జాతీయస్థాయి పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు.గత 35 సంవత్సరాలుగా తిరుపతిని వేదికగా చేసుకుని నిరంతరాయంగా జాతీయస్థాయి సంగీత, నృత్య, జానపద పోటీలను నిర్వహిస్తూ కళాకారులకు ప్రోత్సాహం అందిస్తున్న రాయలసీమ రంగస్థలం సేవలను వారు అభినందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న సంస్థ చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి, కార్యదర్శి రాజాతోపాటు నిర్వాహక బృందాన్ని ప్రత్యేకంగా

## ఉదయ్ కిరణ్‌కు లండన్‌లో అరుదైన గౌరవం

**తిరుపతి,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి ఎస్వీ విశ్వవిద్యాలయం యువ పరిశోధకుడు, సామాజిక అధ్యయనశీలి గొర్తి ఉదయ్ కిరణ్ కు లండన్‌లో అరుదైన గౌరవం దక్కింది. ఈ వేడుకలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (లండన్) సంస్థ సిఇఒ సంతోష్ శుక్లా, రాజేష్ శుక్ల, బ్రిటన్ పార్లమెంటు సభ్యులు గరేత్ బకాన్, వీరేంద్ర శర్మ, మిస్ ఇంగ్లాండ్ లిమిటెడ్ డైరెక్టర్ యాంజీ బిస్లె తదితరులు అవార్డును అందజేశారు. "గ్రామీణ యువతపై సోషల్ మీడియా ప్రభావం- ఒక అధ్యయనం" అనే అంశంపై ఆయన సమర్పించిన పరిశోధనా పత్రానికి అంతర్జాతీయ గుర్తింపు లభించింది. లండన్ నగరంలోని బ్రిటన్ పార్లమెంట్ సభా మందిరంలో ఉదయ్ కిరణ్ ను ఘనంగా సత్కరించారు. సామాజికవేత్త డాక్టర్



నల్లాని రాజేశ్వరి, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు గొర్తి వెంకటస్వామి కుమారుడు ఉదయ్ కిరణ్‌ను ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు.



తెలంగాణ రాష్ట్రదేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావుకు మెమొంటో అందిస్తున్న ఇఓ వెంకటేశులు

## దోష నివారణ పూజలు జరిపించుకున్న అధికారి

**శ్రీకాళహస్తి,జూన్ 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజల్ని తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు కుటుంబసభ్యులతో జరిపించుకున్నారు. ఆయన కుటుంబసభ్యులతో రాగా దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ బికె వెంకటేశులు, ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్,ప్రోటోకాల్ ఎఇఓ లోకేష్‌బాబు, ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు. కమిషనర్ రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవవాలని ఇఓ వెంకటేశును కోరగా ఆయన టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామికి ఆదేశించారు. సహస్రలింగేశ్వరాలయం వద్ద ప్రత్యేక పూజల టిక్కెట్టును కొనుగోలు చేసి వేదపండితుల ద్వారా పూజలు జరించారు. తరువాత వారికి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. పూజల అనంతరం వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. ఈ సందర్బంగా ఇఓ వెంకటేశులు ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి గురించి వివరించారు. ఆలయ నిర్వహణ చక్కగా ఉందంటూ కమిషనర్ హనుమంతరావు అభినందించారు. పూజా విధానాలు ఆలయంలో శానిటేషన్ చక్కగా ఉందని అభినందించారు. ఏర్పాట్లును ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, పర్యవేక్షకులు నాగభూషణయం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి ఎపిఆర్ఓ రవి తదితరులు పర్యవేక్షించారు.

## శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, పూజలు

**శ్రీకాళహస్తి,జూన్ 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం త్రయోదశి సందర్బంగా భక్తులతో కిటకిట లాడింది. ఈ శనివారం త్రయోదశికి ఎంతో ప్రాముఖ్యత ఉందని పండితులు ప్రకటించటంతో భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. దక్షిణ భారత దేశంలో విగ్రహ రూపంలో వెలసిన దివ్యక్షేత్రం దక్షిణ కైలాసం. ఇక్కడ శనిశ్వరస్వామికి బంగారు తాపడంతో ప్రత్యేకత చోటు చేసుకుంది. శనీశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు.దక్షిణ భారత దేశంలో ఎక్కడా లేని విధంగా శ్రీకాళహస్తీశ్వరాలయలో శనీశ్వరస్వామికి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఉన్నారు. ప్రతిశనివారం ఇక్కడ స్వామికి తైలాభిషేకం నిర్వహించటం జరుగుతుంది. ఈ నేపథ్యంలో శనివారం విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శనివారం సమీపంలోని అభయ వెంకటేశ్వరస్వామికి ప్రత్యేకాలంకారాలు జరిపారు. సాధారణంగా ఇక్కడ వెలసిన వెంకటేశ్వరస్వామి అభయమిచ్చినట్లు ఉంటుంది. ఈ నేపథ్యంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు.వచ్చిన భక్తులు అతిధులకు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్, ఆలయ ఇఓ వెంకటేశు, ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామిలు పర్యవేక్షించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం శని త్రయోదశి సందర్బంగా కిట కిట లాడింది. శుక్రవారం రాత్రి నుంచే భక్తులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు. దాంతో పట్టణంలోని నాలుగుమాడావీధుల్లోని లాడ్జిలు,అతిధి గృహాల్లో గదుల రేట్లు పెరిగాయి. కాగా శనివారం ఉదయం నుంచి 3,4 గేట్లు వద్ద రద్దీ అధికమైంది.



కాగా సన్నిధివీధి, దిగువ సన్నిధివీధుల్లో పార్కింగ్‌తో సామాన్య ప్రజలకు ఇక్కట్లు తప్పలేదు.శనివారం ఉదయం నుంచి భక్తుల తాకిడి అధికంగా ఉన్నా ఆర్‌టిసి నిర్వాహాకులు లెక్క చేయక బిక్షాల గాలిగోపురం నుంచి సన్నిధివీధిలోకి రావటంతో ట్రాఫిక్ తిప్పలు తప్పలేదు.ఓ వైపు మాడు పగుల గొట్టె ఎండలతో తల్లడిల్లుతున్న భక్తులకు ఆర్‌టిసి

**నిర్లక్ష్యం శాపంగా మారింది.సమన్వయం లోపం : గందరగోళం: దళారుల ఇష్టారాజ్యం!**

శనివారం త్రయోదశి సందర్బంగా తెలుగు రాష్ట్రాలు, తమిళనాడు,కర్నాటకల నుంచి భక్తులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు.అయితే ఆలయంలోపలకు వెళ్ళాలంటే ఆన్‌లైన్ టిక్కెట్లు కష్టాలతో ఇబ్బందులు ఎదుర్కొని క్యూలైన్‌లోకి వెళ్ళితే లైన్లో ఉన్న వారు లైన్లోనే దళారులు రాజమార్గంలో తమ పార్టీలను తీసుకెళుతుంటే భక్తుల సహనం కోల్పోయారు. తోసులాట తొక్కసలాటకు పాల్పడ్డారు. కేకలు వేయటం తో గందరగోళ:గా మారింది.

## సీఆర్డీయే రైతు పరిరక్షణ కమిటీపై అమరావతి రైతుల దాడి

### వాహనాలు ధ్వంసం, పలువురు పోలీసులకు గాయాలు

**విజయవాడ, జూన్ 27 ప్రభాతవార్త:** రాజధాని అమరావతి ప్రాంతంలో శనివారం ఉదయం వైసీపీ సీఆర్‌డీఏ పరిరక్షణ బృందం పర్యటన ఉద్రిక్తతకు దారితీసింది. తాడేపల్లి మండలం ఉండవల్లి సెంటర్ వద్ద వైసీపీ నేతలు పేర్ని నాని, అంబటి రాంబాబు, లేళ్ల అప్పిరెడ్డి తదితరులు రాజధాని భూములను పరిశీలించేందుకు వెళుతుండగా కూటమి సానుభూతిపరులు, రాజధాని రైతులు వారిని అడ్డుకున్నారు.గో బ్యాక్ వైసీపీ అంటూ నినాదాలు చేస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట చోటు చేసుకుంది. పెనుమాక పర్యటనకు బయల్దేరి వెళ్లిన వైసీపీ సీఆర్డీఏ పరిరక్షణ కమిటీని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలను తాడేపల్లిలోని ఉండవల్లి వద్ద అమరావతి రైతులు, మహిళలు అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే వైసీపీ నేతలకు, అమరావతి రైతులకు మధ్యన వాగ్వాదం, తోపులాట జరిగింది. ఈ వాగ్వాదం, తోపులాట మరింత శ్రుతిమించి వైసీపీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి కారుపై రాళ్ళు, కర్రలతో దాడి చేసే వరకూ వెళ్లింది. ఈ ఘటనలో ఓ కానిస్టేబుల్ గాయపడ్డారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు భారీగా పోలీసులు మోహరించారు. రాజధాని పేరుతో రూ.కోట్ల అప్పులు చేస్తోందని వైసిపి వాదిస్తోంది. కానీ అక్కడ ప్రజల, రైతుల సమస్యలు పట్టించు కోవడం లేదని విమర్శిస్తోంది. ఇప్పటికే కొందరు రైతులు వైసీపీ అధినేత వైఎస్ జగన్‌తో సమావేశమై



వైసిపి నేతలను అడ్డుకుంటున్న అమరావతి రైతులు

వారి బాధలను చెప్పుకొన్నారు. దీంతో పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసి శనివారం అమరావతిలో పర్యటించారు. ఈ క్రమంలోనే కొందరు రైతులు తమ వెంట తెచ్చుకున్న కోడిగుడ్లతో వైసీపీ నేతల కార్లపై దాడి చేశారు. పరిస్థితి చేయి దాటిపోతుందని గ్రహించిన పోలీ సులు వైసీపీ నేతలను అక్కడి నుంచి పంపేశారు.వైసీపీ నేతలు, రాజధాని రైతుల మధ్య జరిగిన పెనుగులాటలో గుర్తు తెలియని వ్యక్తుల రాళ్ల దాడిలో పోలీసు గాయపడ్డాడు. ఆయన్ని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

**వైసీపీని అడ్డుకుంది రైతులు కాదు, టీడీపీ గూండాలు: అంబటి రాంబాబు:** గుంటూరు జిల్లా ఉండవల్లిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) నేతలపై దాడికి పాల్పడింది తెలుగుదేశం పార్టీ (టీడీపీ)శ్రేణులు అని మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ దాడి వెనుక నారా లోకేష్ హస్తం ఉందంటూ ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మీడి యాతో మాట్లాడిన ఆయన టీడీపీ అధినేత చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ లక్ష్యంగా తీవ్ర విమర్శలు గుప్పించారు. వైసీపీ నేతలు పేర్ని నాని, లేళ్ల అప్పిరెడ్డి కుడా మీడియాతో మాట్లాడారు.

## రేపు ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ

**ఇంద్రకీలాద్రి, జూన్ 27, ప్రభాతవార్త :** శ్రీ దుర్గమ్మవారు వేంచేసియున్న ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ ఈనెల 29న సోమవారం ఉదయం 5.55 గంటలకు ప్రారంభవుతుందని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. పౌర్ణమి పర్వదినాన ఘాట్‌రోడ్డు వద్ద వున్న శ్రీ కామధేను అమ్మవారి ఆలయం వద్దనుండి గిరి ప్రదక్షిణ ప్రారంభమై కుమ్మరిపాలెం, నాలుగు స్తంభాల సెంటర్, సితార,పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి, రథం సెంటర్‌ల మీదుగా శ్రీ మల్లిఖార్జున మహా మండపమునకు చేరుకుంటుందన్నారు.

**నిత్యాన్నదాన పథకానికి విరాళం:** విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన చిన్మయి సాయి రూ.1,00,116/ విరాళము చైర్మన్ బొర్రా రాధాకృష్ణకు శనివారం అందించారు. అమరావతి సాఫ్ట్‌వేర్ ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కుమార్ చింత ఒకరోజు నిత్యాన్నదానమునకు అయ్యే ఖర్చు రు.6,00,000ల విరాళం ఆలయ ఈవో వికె శీనా నాయక్‌కు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషశస్త్రం అందించారు. వేద పండితులు వేదాశీర్వచనాలు పలికారు.

## రాష్ట్రంలో డంపింగ్ యార్డు లేకుండా ప్రత్యేక ప్రణాళిక

### 1.75 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త సేకరణ

### రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

**కాణిపాకం, జూన్ 27 ప్రభాతవార్త:** రాష్ట్రంలో డంపింగ్ యార్డు లేకుండా చేయడానిని ప్రత్యేక ప్రణాళిక చేపడుతున్నామని రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. శనివారం ఆయన కుటుంబసమేతంగా కాణిపాకం స్వామివారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా దేవస్థానం అతిథి గృహంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పరిశుభ్రత వ్యర్థా నిర్వహణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుతున్నట్లు తెలిపారు. అలాగే సీఎం చంద్రబాబు సూచనలు మేరకు వ్యర్థాలను సమస్యగా కాకుండా వనరుగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సుమారు 1300 కోట్లుతో వ్యర్థాల నుండి విద్యుత్ ఉత్పత్తి చేసే 8 ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అలాగే వ్యర్థాల నుండి రైతులకు ఉపయోగ పడేలా కంపోస్టు తయారీ కేంద్రాలను రాబోయే రెండేళ్ళలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు పట్టాభిరామ్



పట్టాభిరామ్‌కు స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ ఛైర్మన్, ఈఓలు

తెలిపారు. గత ప్రభుత్వంలో 85 లక్షల టన్నుల చెత్తను తొలగించకపోగా ఆ చెత్తపై పన్ను విధించినట్లు తెలిపారు. చిత్తూరు పట్టణంలో మాత్రం 15 ఎకరాల్లో 1.50 లక్షల టన్నుల చెత్తను విడిచిపెట్టినట్లు పట్టాభిరామ్ తెలిపారు. చిత్తూరు డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. అలాగే రాష్ట్రంలో 8 కోట్ల వ్యయంతోఏర్పాటు చేస్తున్న ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ ద్వారా భవిష్యత్తులో డంపింగ్ యార్డు అవసరం లేకుండా వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 107 ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్‌లు, 8 వేస్టటు ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

**గణనాధుని సేవలో పట్టాభిరామ్**

రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ శనివారం కుటుంబసమేతంగా కాణి పాకం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఛైర్మన్ వి.మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. అలాగే శ్రీవీరాంజనేయస్వామి ఆలయం నవగ్రహ ఆలయంలలో కూడా వారు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం వేదమండపంలో ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, తీర్థ, ప్రసాదాలను, చిత్రపటాన్ని అందజేశారు.ఈకార్యక్రమంలో డీపీఓ సుధాకర్, ఆర్‌డబ్యుఎస్ ఎస్ఈ విజయ్‌కుమార్, చిత్తూరు మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్, హెల్త్ ఆఫీసర్ లోకేష్ తదితరులు పాల్గొనా న్నరు.

## అనూహ్యరద్దీ: విఐపి బ్రేక్, శ్రీవాణి దర్శన కరెంట్ బుకింగ్ కోటా రద్దు

**తిరుమల, జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం వరుససెలవులతో సాధారణ భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించేందుకు టిటిడి ప్రత్యేక చర్యలు తీసుకుంది. సోమవారం విఐపి బ్రేక్, శ్రీవాణి దర్శన కరెంట్ బుకింగ్ టికెట్ల కోటా రద్దు చేసినట్లు టిటిడి అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి ప్రకటించారు. తిరుమలలో శనివారం అనూహ్యంగా భారీ సంఖ్యలో భక్తులు చేరుకున్న నేపథ్యంలో సాధారణ భక్తులకు వీలైనంత త్వరగా శ్రీవారి దర్శనం కల్పించడంతో పాటు భద్రత, సౌకర్యాలకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ టిటిడి యంత్రాంగం నిరంతరం సేవలందిస్తోందని వెంకయ్య చౌదరి తెలిపారు. శనివారం రాత్రి ఆయన పాచికాల్వ గంగమ్మ గుడి సర్కిల్ వద్ద క్యూ లైన్లను పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తిరుమలలో సాధారణ రోజుల్లో సైతం రోజుకు సగటున 85 వేల నుంచి 87 వేల మంది భక్తులకు శ్రీవారి దర్శనం కల్పిస్తున్నామని, ఇందుకోసం టీటీడీ అధికారులు, ఉద్యోగులు, విజిలెన్స్, పోలీసులు, అన్నప్రసాద విభాగం, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు రాత్రింబవళ్ల కృషి చేస్తున్నారని తెలిపారు.అయితే శనివారం తిరుమల చరిత్రలోనే అరుదుగా కనిపించే స్థాయిలో లక్షన్నర మందికి పైగా భక్తులు దర్శనం కోసం వేచి ఉన్న పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఇంత భారీ సంఖ్యలో భక్తులు ఒకేసారి రావడంతో అన్నివిభాగాలు సమన్వయంతో పని చేస్తూ,భక్తులకుసమాచారం అందిస్తున్నామన్నారు.

## కోనలో వైభవంగా నృసింహుని కల్యాణోత్సవం

**రాపూరు (నెల్లూరు), జూన్ 27, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో పెద్ద ఎత్తున శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహా స్వామి వారి దరనానికి వచ్చిన భక్తులతో శనివారం ఆలయ ప్రాంగణం నిండిపోయింది. పెద్ద ఎత్తున భక్తులు కోనకు చేరుకొని తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకొని స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఇందులో బాగంగా తెల్లవారుజామున స్వామి వారి మూల మూర్తికి ప్రత్యేకంగా అభిషేకం,గోపూజ, పూలాంగి సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారికి ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లతో వైభవంగా స్వామి వారి కళ్యాణాన్ని ఆలయఅర్చక స్వాములు,వేదపండితులు వేదమంత్రోచ్ఛరణలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి తిరుచ్చి ఉత్సవం, స్వామి వారికి భక్తులు సమర్పించిన 100 గోదుగులతో, గిరిజన వాయిద్యాల నడుమ వేడుకగా నిర్వహించారు. అనంతరం స్వామి వారికి సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన, వసతి సౌకర్యాలతో పాటు,క్యూలైన్లలో భక్తులకు మంచినీరు,మజ్జిగ పంపిణీ వంటి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణ నిర్వహించారు. శనివారం స్వామి వారికి భక్తుల ద్వారా రూ. 6,62,829 రాబడి వచ్చినట్లు ఆలయ ఉప కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి తెలిపారు. స్వామి వారి నిత్య అన్నదానానికి విరాళల రూపేణా రూ. 1,59,000 లు, శ్రీవారి అభిషేకం టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.30,750లు,నిత్య కళ్యాణం ద్వారా రూ.19,664 లు ప్రత్యేక దర్శనం టిక్కెట్లద్వారా రూ.1,25,900లు,దేవస్థానం వసతి ద్వారా రూ.24,000 లు, తలనీలలు 1747 మంది సమర్పించగా తద్వారా రూ. 69,880లు, లడ్డు ప్రసాదాల విక్రయం ద్వారా రూ. 1,93,605లు, పులిహోరా విక్రయం ద్వారా రూ.29,420లు,వాహనాల పూజల ద్వారా రూ.1,925 లు చొప్పున మొత్తం రూ.6,62,829 రాబడి వచ్చినట్లు జనార్ధన్ రెడ్డి తెలిపారు. స్వామి వారి అన్న ప్రసాదాన్ని 2135 మంది స్వీకరించారని, రాత్రి 6 గంటల 30 నిమిషాల వరకు మొత్తం 6,355 మంది భక్తులు స్వామి,అమ్మవార్లను దర్శించుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిడెంట్ పాలవల్లి లక్ష్మీ నారాయణ, ప్రధానార్చకులు పాల్గొన్నారు.

## రొట్టెల పండుగకు భారీ బందోబస్తు

### ఏర్పాట్లు పరిశీలించిన గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠి

### సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు

**నెల్లూరు క్రైమ్, జూన్ 27, ప్రభాతవార్త:** బారా షహీద్ దర్గా రొట్టెల పండుగ -2026 సందర్భంగా ఎస్‌పీఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠి, జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా దర్గా ప్రాంగణం, పరిసర ప్రాంతాలు, భక్తుల రాకపోకలు, క్యూ లైన్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించి పోలీసు అధికారులు మరియు సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. రొట్టెల పండుగను ప్రశాంత వాతావరణంలో, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విజయవంతంగా నిర్వహించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఐజీ తెలిపారు. విధుల్లో ఉన్న ప్రతి



పోలీసు సిబ్బంది భక్తులతో మర్యాదపూర్వకంగా, మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. మెయిన్ దర్గా క్యూ లైన్లు, ఘాట్ ఏరియా, గేట్-1, గేట్-2 వైపు నుండి వచ్చే అప్రోచ్ రోడ్లను నిరంతరం పర్యవేక్షించాలని, రోడ్లపై ఎలాంటి అడ్డంకులు లేకుండా భక్తుల రాకపోకలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పుష్ కార్ట్స్ లేదా ఇతర రోడ్ అబ్స్ట్రక్షన్స్ వల్ల ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు.

ప్రధాన ఘట్టమైన గంధ మహోత్సవం సందర్భంగా రాత్రి వేళల్లో బందోబస్తు అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దర్గా పరిసర ప్రాంతాలు, పార్కింగ్ ప్రాంతాలను 96 సీసీ కెమెరాలు, 26 డ్రోన్ కెమెరాల ద్వారా 24 గంటల పాటు కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. భారీ జనసమ్మర్థాన్ని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సిహెచ్ సౌజన్య, ఏఆర్ అదనపు ఎస్పీ అప్పారావు, ఏఎస్‌పి దీక్ష, డిఎస్‌పి ఘట్టమనేని శ్రీనివాసరావు, చంద్రమోహన్, ఇతర పోలీస్ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న మంత్రి ఆనం

**శ్రీశైలంప్రాజెక్టు,జూన్27,ప్రభాతవార్త:** అష్టదశ శక్తిపీఠం,ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను శనివారం ఏపి దేవదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి శ్రీభ్రమరాంబ, మల్లికార్జునస్వామివార్లను దర్శిం చుకున్నారు.ముందుగా అతిథి గృహం వద్ద నుండి ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్నారు. అక్కడ శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు, అర్చక స్వాములు ఘనంగాస్వాగతం పలికారు.తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల ఆలయ ప్రవేశం చేసి ప్రత్యేక పూజలు చెసుకున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకారమండపంలో వేదపండితులు వేధాశీర్వచనం వల్లించగా, అర్చకస్వాములు తీర్ధ ప్రసాదాలను అందజేసారు. తదుపరి ఆలయ ఈఓ శేషవస్త్రములతో ఘనంగా సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను బహూకరించారు.తదుపరి భక్తుల సౌకర్యాలపై అధికారులకు కీలక ఆదేశాలు జారి చేసారు. ముఖ్యంగా మల్లన్న ధర్శనార్ధం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదే విదంగా దర్శన ఏర్పాట్లు,త్రాగునీరు. పారిశుధ్యం,క్యూలైన్ల



నిర్వహానపై అధికారులతో సమీక్షించారు.ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులను స్వయనా కలసి ముచ్చటించారు. శ్రీశైలదేవస్థానం ఉధ్యోగుల కోరకు నూతనంగా నిర్మించిన వసతి గృహాలను సందర్శించారు.అనంతరం విలేఖర్లతో మాట్లాడుతూ ఉద్యోగల కోరకు ఏర్పాటు చేసిన వసతి గృహ సముదాయంలోకి శ్రీశైలం నుండి సుండిపెంటకు తరలించే ప్రక్రియ త్వరలోనే చేయడం జరుగుతుందని అన్నారు.మాస్టర్ ప్లాన్ త్వరలోనే క్లియర్ అవుతుందని చెప్పారు.దేవస్థానంకు కావాలసిన భూమి కోరకు అటవీశాఖ నుండి గవర్నమెంటు అఫ్ ఇండియా నుండి కొంత భూమి అవసరము అవుతుందని దేశ ప్రధాని నరేంద్రమోదీ శ్రీశైలం వచ్చినప్పుడు లేఖను అందిస్తూ ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి వివరించడం జరిగిందని చెప్పారు.శ్రీశైలం అబివృద్ధికి సహకరించాలని తెలియపరచినట్లు అన్నారు.



### రాజ్యసభ ప్రాంగణాన్ని సందర్శించిన

# ఎంపీ చింతకాయల విజయ్ దంపతులు

విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త:

ఇటీవల రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఎంపీ చింతకాయల విజయ్ తన సతీమణి డాక్టర్ సువర్ణతో కలిసి పార్లమెంట్ ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా చారిత్రాత్మక పార్లమెంట్ భవనం వద్ద వారు ప్రత్యేకంగా ఫోటోలు దిగారు. రాజ్యసభ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం దేశ అత్యున్నత శాసనసభలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమర్థవంతంగా కృషి చేస్తానని చింతకాయల విజయ్ పేర్కొన్నట్లు సమాచారం.

పార్లమెంట్ ప్రాంగణ సందర్శన సందర్భంగా అక్కడి చారిత్రక విశిష్టతను ఆస్వాదించిన ఆయన, ప్రజా సేవే తన లక్ష్యమని వెల్లడించారు.

### ఓటర్ల జాబితా సవరణకు వేగం..

### ఫారం ఇవ్వకపోతే ఓటు హక్కు

# కోల్పోయే ప్రమాదం

- జూలై 14 వరకు ఇంటింటి సర్వే.. సెప్టెంబర్ 22న తుది ఓటర్ల జాబితా
- పారదర్శకంగా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ: కలెక్టర్ అభిషిక్త్ కిశోర్



విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త :

జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జూన్ 14న ప్రారంభమైన ఇంటింటి సర్వే జూలై 14 వరకు కొనసాగుతుందని చెప్పారు. జిల్లాలో మొత్తం 20,23,009 మంది ఓటర్లు ఉండగా, ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తున్నామని, ఇప్పటికే 80 శాతం పంపిణీ పూర్తయిందన్నారు.

ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫారాన్ని తప్పనిసరిగా నింపి సంతకం చేసి బీఎల్‌వోకు తిరిగి అందజేయాలని, లేకపోతే ప్రాథమిక ఓటర్ల జాబితాలో పేరు ఉండకపోవడంతో ఓటు హక్కు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ప్రత్యేక సవరణ ద్వారా డూప్లికేట్ ఓట్లు, మరణించిన వారి పేర్లు, ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లు, అనర్హులైన ఓటర్లను తొలగించి, కొత్త అర్హులైన ఓటర్లను నమోదు చేయడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారం సమర్పించే సమయంలో ఎలాంటి గుర్తింపు పత్రాలు అవసరం లేదని, అవసరమైతే తరువాత మాత్రమే నోటీసులు జారీ చేసి ఆధారాలు కోరుతామని స్పష్టం చేశారు. జూలై 21న ప్రాథమిక ఓటర్ల జాబితా విడుదల చేస్తామని, ఆగస్టు 20 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌లను స్వీకరించి పరిశీలించిన అనంతరం సెప్టెంబర్ 22న తుది ఓటర్ల జాబితా ప్రచురిస్తామని వెల్లడించారు. ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు ఉంటే వాటిని తొలగిస్తామని, అది చట్టరీత్యా నేరమని (తరువాయి 8వ పేజీలో)

### భోగాపురం ప్రయాణికులకు

# ఊరట..!



- విశాఖలో ఐదు బిజినెస్ లాంజ్‌లు.. భోగాపురానికి 50 ఎలక్ట్రిక్ బస్సులు
- త్వరలో ఎయిర్‌పోర్ట్ కి కనెక్టివిటీగా ఉండే కారిడార్ పనులను సెప్టెంబరులో ప్రారంభం!

(ప్రభాతవార్త -విశాఖపట్నం)

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం జీఎంఆర్ సంస్థ కీలక చర్యలు చేపడుతోంది. భోగాపురం ఎయిర్‌పోర్ట్ విశాఖ నగరానికి సుమారు 60 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో, నగరంలో మొత్తం తొమ్మిది బిజినెస్ లాంజ్‌లను ఏర్పాటు చేయాలని సంస్థ ప్రణాళిక రూపొందించింది. తొలి దశలో ఐదు లాంజ్‌లను అందుబాటులోకి తీసుకురానున్నయని ఆంధ్రప్రదేశ్ ఎయిర్ ట్రావెలర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ ఓ. నరేష్ కుమార్ వివరించారు. ఈ లాంజ్ లు గాజువాక, ఎన్ ఎ డి కొత్తరోడ్డు, తదితర ఐదు ప్రాంతాల్లో బిజినెస్ లాంజ్‌లను ఏర్పాటు చెయ్యనున్నారు. వీటికి త్రాగునీరు, విద్యుత్ కనెక్షన్లను సంబంధిత శాఖలు అమర్చనున్నాయని వివరించారు. ఈ లాంజ్‌లలో ప్రయాణికులు విమాన సమయానికి ముందు విశ్రాంతి తీసుకోవడంతో పాటు చెక్-ఇన్‌కు సంబంధించిన కొన్ని సేవలను పొందే అవకాశం ఉండేలా ఆధునిక



సదుపాయాలు కల్పించనున్నారు. దీంతో నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి భోగాపురం విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులకు ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారనుంది. అలాగే నగరం నుంచి భోగాపురం విమానాశ్రయానికి ప్రయాణికులను తరలించేందుకు ప్రత్యేకంగా 50 ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని జీఎంఆర్ సంస్థ నిర్ణయించింది. ఇప్పటికే వీటిలో 20 బస్సులు విశాఖకు చేరినట్లు సమాచారం. మిగిలిన బస్సులు కూడా త్వరలో రానున్నాయి. ఈ బస్సులు నగరంలోని ప్రధాన ప్రాంతాల నుంచి నిర్దిష్ట సమయాలకు విమానాశ్రయానికి



రాకపోకలు సాగించనున్నాయి. ఇదే సమయంలో భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు అనుసంధానంగా నిర్మించనున్న ప్రత్యేక కారిడార్ పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయి. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పనులకు సెప్టెంబరు నెలలో శ్రీకారం చుట్టే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. కారిడార్ పూర్తయితే విశాఖ నగరం నుంచి భోగాపురం విమానాశ్రయానికి వేగవంతమైన, అంతరాయం లేని రాకపోకలు సాధ్యమవుతాయని అధికారులు భావిస్తున్నారు.

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి ముందే ప్రయాణికుల సౌకర్యాలపై దృష్టి సారిస్తున్న జీఎంఆర్ సంస్థ చేపడుతున్న ఈ చర్యలు విశాఖతో పాటు ఉత్తరాంధ్ర ప్రజలకు ప్రయోజనం చేకూర్చనున్నాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### రాష్ట్ర హోం మంత్రి అనితకు

# అభినందనల వెల్లువ.!



(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)

మండలంలోని అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత మత్స్యకారుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న నేపథ్యంలో మండలంలోని పెద్ద తీనార్ల శివారు దొండ వాక-రాజయ్యపేట శివారు బోయపాడు ప్రాంతాలలో జెట్టీల నిర్మాణానికి శ్రీకారం చుట్టేందుకు హోంమంత్రి వంగలపూడి అనిత కృషి పట్ల మత్స్యకారుల నుంచి అభినందనలు అందుకుంటున్నారు. గ్రామ మచ్చకర టీడీపీ సీనియర్ నాయకులు పేర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రాంతపు మత్స్యకారుల చిరకాల కోరికను హోంమంత్రి మంత్రి అనిత నెరవేర్చారని, ఆమె రుణం తీర్చుకోలేమని ఈ సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ అన్నారు. ఆయనతోపాటు ఆ ప్రాంతాలకు చెందిన టిడిపి మత్స్యకార నాయకులు గోసల చిన్న తాతారావు, పిక్కి శ్రీను, గంగరాజు, కోదండరావ్, శివాజీ, రాము, రాంబాబు, అప్పలరాజు, కోదండ, కొడ ఆదిరాజు తదితరులు మాట్లాడుతూ జెట్టీల నిర్మాణంతో మత్స్యకారులకు సురక్షితమైన రాకపోకలు, చేపల వేటకు మెరుగైన సౌకర్యాలు కలుగుతాయని అన్నారు. ఉపాధి అవకాశాలు పెరగడం తో మత్స్యకార కుటుంబాల వలసలు తగ్గి, వారి జీవనోపాధి మెరుగుపడుతుందని అన్నా రు. వలసలు నిర్మూలనతో ఈ ప్రాంతంలో నివాసం ఉండి మత్స్యకారుల పిల్లల విద్య, వైద్యం, సామాజిక, ఆర్థిక పరిస్థితులు మెరుగుపడటానికి జెట్టీలు కీలక పాత్ర పోషిస్తాయని, ఈ అభివృద్ధి పనుల ద్వారా మత్స్యకార గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాష్ట్రపతి విశాఖ పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

### పోలీసు కమిషనర్ తో కలిసి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త :

ఈ నెల 30న భారత రాష్ట్రపతి విశాఖపట్టణంలో పర్యటిస్తున్న నేపథ్యంలో భద్రతా, ప్రోటోకాల్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్, నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ శనివారం సంయుక్తంగా పరిశీలించారు. రాష్ట్రపతి రానున్న ఐఎన్ఎస్ డేగాతో పాటు పర్యటనలో భాగంగా సందర్శించనున్న ప్రాంతాలు, ప్రయాణ మార్గాలు, నోవాటెల్ లోని సభా వేదికల వద్ద అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నిర్వహణ, పారిశుద్ధ్యం, విద్యుత్, తాగునీరు, వైద్య సేవలు, అత్యవసర స్పందన బృందాల సిద్ధతపై సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ఎలాంటి (తరువాయి 8వ పేజీలో)



### ఆగ్నేయాసియాలో భారత నౌకాదళ

# శక్తి ప్రదర్శన

- -థాయ్‌లాండ్‌లోని సట్టాహిప్‌కు చేరుకున్న తూర్పు నౌకాదళ నౌకలు..
- -ద్వైపాక్షిక సముద్ర భద్రతా సహకారానికి మరింత బలం



విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త :

భారత నౌకాదళ తూర్పు నౌకాదళానికి చెందిన ఐఎన్ఎస్ ఉదయగిరి, ఐఎన్ఎస్ కవరత్తి, ఐఎన్ఎస్ శక్తి యుద్ధనౌకలు ఆగ్నేయాసియా ప్రాంతంలో కార్యాచరణలో భాగంగా థాయ్‌లాండ్‌లోని సట్టాహిప్ నౌకాశ్రయానికి చేరుకున్నాయి. తూర్పు నౌకాదళ కమాండింగ్ ఫ్లాగ్ ఆఫీసర్ రియర్ అడ్మిరల్ అలోక్ ఆనంద నేతృత్వంలోని ఈ నౌకలకు రాయల్ థాయ్ నేవీ ఘన స్వాగతం పలికింది. భారత్--థాయ్‌లాండ్ మధ్య సముద్ర భద్రతా సహకారాన్ని మరింత బలోపేతం చేయడం, ఆగ్నేయాసియా దేశాలతో నౌకాదళ (తరువాయి 8వ పేజీలో)

# సింహాద్రినాథుని దర్శించుకున్న అనువంశిక ధర్మకర్త

- పూసపాటి అశోక్ గజపతిరాజు
- ధర్మకర్తల మండలి సమావేశంలో 41 అభివృద్ధి అంశాలకు ఆమోదం

సింహాచలం, జూన్ 27, ప్రభాత వార్త:

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని గోవా రాష్ట్ర గవర్నర్, సింహాచలం దేవస్థానం అనువంశిక ధర్మకర్త మరియు ధర్మకర్తల మండలి అధ్యక్షులు పూసపాటి అశోక్ గజపతిరాజు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొ న్నారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో అర్చక స్వాములు గవర్నర్‌కు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ సంప్రదా యాల ప్రకారం కప్పస్తంభాన్ని ఆలింగనం చేసిన అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అంతరాలయం లో అర్చకులు ఆయన పేరున అష్టోత్తర శతనామార్చన నిర్వ హించగా, గోదాదేవి సన్నిధిలో మంగళహారతి స్వీకరించారు. బేడా మండపంలో వేదపండితుల వేదాశీర్వచనాలు, నాదస్వర విద్వాంసుల మంగళ వాయిద్యాల నడుమ గవర్నర్‌ను సత్కరించారు. జ్యేష్ఠ పౌర్ణమి కి శ్రీస్వామివారికి సమర్పించే గంధం అరగదీత కార్యక్రమాన్ని ఆయన స్వయంగా పరిశీలించి, గంధాన్ని స్వయంగా అరగదీసి (తరువాయి 8వ పేజీలో)

### విశాఖను ముంచెత్తిన

# భారీ వర్షం

- ప్రధాన రహదారులపై ట్రాఫిక్ జామ్
- జనజీవనం అస్తవ్యస్తం



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

నగరంలో శనివారం కురిసిన భారీ వర్షం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. రైల్వే స్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్, అసిల్మెట్ట, ద్వారకానగర్, బీచ్ రోడ్, సమితి కాలనీ, వెంకోజీపాలెం, మద్దిలపాలెం, అక్కయ్యపాలెం, ఎన్ఏడీ తదితర ప్రాంతాల్లో కుండపోత వర్షం కురవడంతో రహదారులపై భారీగా నీరు నిలిచిపోయింది. వర్షం కారణంగా నగరంలోని పలు ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ స్తంభించిపోయింది. వాహనాలు నెమ్మదిగా కదలడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కార్యాలయాలకు వెళ్లే ప్రైవేట్ ఉద్యోగులు, విద్యార్థులు ఆలస్యంగా గమ్యస్థానాలకు చేరుకోవాల్సి వచ్చింది. ఇంటి నిర్మాణ పనులు పూర్తిగా నిలిచిపోవడంతో మేస్త్రీలు, రోజువారీ కూలీలు ఉపాధి కోల్పోయారు. ఒక్కసారిగా కురిసిన వర్షంతో స్కూల్, కాన్వెంట్ విద్యార్థులు ఇబ్బందులు పడగా, పలుచోట్ల గొడుగులు లేక తడుస్తూ ఇళ్లకు చేరుకున్నారు. వర్షం కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని, వాహనదారులు అప్రమత్తంగా ప్రయాణించాలని అధికారులు సూచిస్తున్నారు. నగరంలోని లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితిని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

# బాక్సైటు పైనే బిగ్ ఫైట్

- గిరిజన చట్టాలు, హక్కుల రక్షణకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలి
- జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో విజ్ఞప్తి చేసిన జడ్పీ చైరపర్సన్ జె. సుభద్ర
- తవ్వకాలపై జీవోలు రాలేదని, సర్వేకు అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేసిన అల్లూరి జేసీ శ్రీపూజ
- బాక్సైట్ తవ్వకాలపై ప్రజలను తప్పుదోవ పట్టించొద్దు : మాడుగుల ఎమ్మెల్యే బండారు

8లో



### మెగా జాబ్ మేళా ఏర్పాట్లు

# పరిశీలించిన గంటా

మధురవాడ, జూన్ 27, ప్రభాతవార్త:

ఈ నెల 30న పీఎంపాలెం సాంకేతిక ఇంజనీరింగ్ కాలేజీలో జరగనున్న భీమిలి మెగా జాబ్ మేళా-2026 ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శనివారం పరిశీలించారు. ఏ కేటగిరీలో ఎన్ని కంపెనీలు హాజరవుతున్నాయి. ఎన్ని ఉద్యోగాలు ఏ హోదాల్లో భర్తీ చేయనున్నారనేది ఆరా తీశారు. అధికారులకు అప్పగించిన బాధ్యతల వివరాలు తెలుసుకున్నారు. గూగుల్ ఫారం, నైపుణ్యం పోర్టల్ ద్వారా ఇప్పటికే 1,500 మంది పేర్లు నమోదు చేసుకున్నారని 5 వేలకు పైగా ఉద్యోగార్థులు మేళాలో పాల్గొంటారని అంచనా వేస్తున్నామని గంటా ఈ సందర్భంగా తెలియజేశారు. భీమిలి నియోజక వర్గం పరిధిలో అనేక ఐటీ, టూరిజం ప్రాజెక్టులు, స్టార్ హోటళ్లు, రిసార్ట్స్ రానున్న నేపథ్యంలో యువత ఉద్యోగావకాశాలపై (తరువాయి 8వ పేజీలో)



### పరారీలో ఉన్న అత్యాచార కేసు నిందితుడు

# కోల్‌కతాలో అరెస్ట్

### ఎమ్మార్ పేట సీఐ దివాకర్ యాదవ్‌కు ప్రశంసలు



(విశాఖపట్నం - ప్రభాత వార్త)

అత్యాచారం కేసులో న్యాయస్థానం జారీ చేసిన నాన్‌బెయిలబుల్ వారెంట్ (ఎన్‌బీడబ్ల్యూ) నుంచి తప్పించుకుని చాలా కాలంగా పరారీలో ఉన్న నిందితుడిని మహారాణిపేట పోలీసులు పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో పట్టుకున్నారు. మహారాణిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నంబర్ 396/2021లో అత్యాచారం, వివాహం పేరుతో మోసం చేసిన కేసులో నిందితుడు అమిత్ కుమార్ భరద్వాజ్ (34), ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మధుర జిల్లాకు చెందినవాడు. (తరువాయి 8వ పేజీలో

### సిసిఎస్‌కు కంచరపాలెం సీఐ రవికుమార్

### కంచరపాలెం సిఐగా కోరాడ రామారావు

విశాఖపట్నం, జూన్ 27 ప్రభాతవార్త

సిసిఎస్ -2 కు కంచరపాలెం సిఐ రవికుమార్ ను పంపిస్తూ సిసిఎస్ లో ఉన్న కోరాడ రామారావు ను కంచరపాలెం సిఐగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జోయ్ జమీమా అనే యువతిని వంచించిన వారిపై కేసులు పెట్టాల్సిన పోలీసులు తిరిగి ఆమెపైనే కేసులు నమోదు జరగడంతో ఈ బదిలీలు జరిగినట్లు తెలుస్తోంది.

## సింహాద్రినాధుని దర్శించుకున్న అనువంశిక ధర్మకర్త

(7వ పేజీ తరువాయి)

తన భక్తిని చాటుకున్నారు. అనంతరం దేవస్థానం తరఫున స్వామివారి శేషవస్త్రాలు, చిత్రపటం,ప్రసాదాలను అందజేశారు. కృష్ణాపురం గోశాలలో తన తండ్రి, దివంగత డాక్టర్ పి.వి.జి. రాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం నిర్వహించిన ధర్మకర్తల మండలి సమావేశానికి పూసపాటి అశోక్ గజపతిరాజు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు దేవస్థానం అభివృద్ధికి సంబంధించిన 43 అంశాలతో కూడిన ఎజెండాను ప్రవేశపెట్టగా, 41 అంశాలకు ధర్మకర్తల మండలి ఆమోదం తెలిపింది. ఒక అంశాన్ని పెండింగ్‌లో ఉంచగా, మరో అంశాన్ని తిరస్కరించింది. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ధర్మకర్తల మండలి సభ్యులు ప్రధాన అర్చకులు గోడవర్తి శ్రీనివాసాచార్యులు ధర్మకర్తల మండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, దేవస్థానం అధికారులు, అర్చకులు, వేదపండితులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పరారీలో ఉన్న అత్యాచార కేసు నిందితుడు కోల్‌కతాలో అరెస్ట్

(7వ పేజీ తరువాయి)

ఈ కేసులో విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో విశాఖపట్నంలోని ఆరో అదనపు జిల్లా మహిళా కోర్టు (ఎస్‌సీ నెం.134/2022) నిందితుడిపై నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. అయినప్పటికీ అతడు కోర్టుకు హాజరు కాకుండా పరారీలో ఉన్నాడు. సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితుడు కోల్‌కతాలో ఉన్నట్లు మహారాణిపేట సీఐ దివాకర్ యాదవ్ నేతృత్వంలోని పోలీసు బృందం గుర్తించింది. అనంతరం అక్కడికి వెళ్లి నిఘా నిర్వహించి నిందితుడిని అదుపులోకి తీసుకొచ్చింది. అనంతరం అతడిని విశాఖపట్నానికి తీసుకొచ్చి సంబంధిత న్యాయస్థానంలో హాజరుపరచగా, రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.మహిళలపై నేరాలకు పాల్పడిన వారెవరైనా, ఎక్కడ దాక్కున్నా చట్టం నుంచి తప్పించుకోలేరని వైజాగ్ సిటీ పోలీసులు హెచ్చరించారు.

### సీఐ దివాకర్ యాదవ్‌కు ప్రశంసలు

అత్యాచార కేసులో చాలా కాలంగా పరారీలో ఉన్న నిందితుడి ఆచూకీని సాంకేతిక ఆధారాలతో గుర్తించి, పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాకు వెళ్లి పక్కా ప్రణాళికతో రెక్కీ నిర్వహించి నిందితుడిని పట్టుకోవడంలో మహారాణిపేట సీఐ దివాకర్ యాదవ్ చూపిన చొరవ, సమర్థ నాయకత్వం, వృత్తిపరమైన నైపుణ్యం ప్రశంసనీయమని పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. మహిళలపై నేరాలకు పాల్పడిన వారిని ఎక్కడ ఉన్నా చట్టం ముందు నిలబెట్టాలనే పోలీసుల నిబద్ధతకు ఈ అరెస్టు నిదర్శనంగా నిలిచిందని అభిప్రాయపడ్డారు.

## ఫారం ఇవ్వకపోతే ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం

(7వ పేజీ తరువాయి)

హెచ్చరించారు. జిల్లాలో ఇప్పటివరకు 16,63,884 మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేయగా, 14,02,693 మంది వివరాల మ్యాపింగ్ పూర్తయిందని తెలిపారు. ఓటర్ల సందేహాల నివృత్తికి ఈఆర్‌వో, ఏఈఆర్‌వో కార్యాలయాల్లో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేశామని, 1950 హెల్ప్‌లైన్‌తో పాటు "బుక్ ఎ కాల్ విత్ బీఎల్‌వో" సదుపాయం కూడా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు.

## మెగా జాబ్ మేళా ఏర్పాట్లు పరిశీలించిన గంటా

(7వ పేజీ తరువాయి)

భారీ అంచనాలతో ఉన్నారని తెలిపారు. 80 కి పైగా పేరొందిన కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటున్నాయని వెల్లడించారు. యువతకు ఉపాధి అవకాశాలు చూపిస్తామని ప్రకటించిన కూటమి ప్రభుత్వం దానికి కట్టుబడి ఉందని, అందులో భాగంగానే భారీ జాబ్ మేళా నిర్వహిస్తున్నామని యువ నాయకుడు గంటా రవితేజ చెప్పారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి గోవిందరావు, డేటా ప్రో జీఎం కిషోర్, యంగ్ ఇండియన్ ప్రతినిధి ఇక్ష్వాక్, సాంకేతిక ఇంజనీరింగ్ కాలేజీ ఈడీ ఎస్.రాహుల్, ఏఓ నాగేశ్వరరావు, అకడమిక్ డైరక్టర్ శివప్రసాద్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారులు కృష్ణకుమార్, సుందరం, టీడీపీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, గరే గుర్నాథ్, లొడగల జానకిరామ్, నాగోతి సత్యనారాయణ, కానూరు అచ్యుతరావు, యార్లగడ్డ జీవన్ కుమార్, గరే సదానంద తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో.. విశాఖలో తాత్కాలిక రెడ్‌జోన్ ప్రకటింపు

విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త :

భారత రాష్ట్రపతి విశాఖపట్నం పర్యటన సందర్భంగా భద్రతా చర్యల్లో భాగంగా నగరంలోని విమానాశ్రయం నుంచి బీచ్ రోడ్డులోని నోవోటెల్ హోటల్ వరకు డ్రోన్ల వినియోగంపై తాత్కాలిక నిషేధం విధించారు. ఈ మేరకు నగర పోలీస్ కమిషనర్, అదనపు జిల్లా మేజిస్ట్రేట్ డా. శంఖబ్రత బాగ్చి ఉత్తర్వులు జారీ చేశారు. డ్రోన్ రూల్స్--2021లోని రూల్--24, సబ్ రూల్ (2) ప్రకారం ఎయిర్‌పోర్ట్ నుంచి నోవోటెల్ హోటల్ వరకు మార్గాన్ని లి"తాత్కాలిక రెడ్‌జోన్"లిగా ప్రకటించారు. ఈ ఉత్తర్వులు జూన్ 29 మధ్యాహ్నం 2 గంటల నుంచి జూలై 1 మధ్యాహ్నం 2 గంటల వరకు, మొత్తం 48 గంటల పాటు అమల్లో ఉంటాయి. ఈ కాలంలో విమానాశ్రయం నుంచి నోవోటెల్ వరకు ఉన్న మార్గానికి ఇరువైపులా 2 కిలోమీటర్ల పరిధిలో ఎలాంటి డ్రోన్లను ఎగరేయడం లేదా నిర్వహించడం పూర్తిగా నిషేధించారు. ఆదేశాలను ఉల్లంఘించే డ్రోన్ ఆపరేటర్లు లేదా వ్యక్తులపై ఎయిర్‌క్రాఫ్ట్ చట్టం--1934 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## విశాఖ బీచ్ రోడ్డులోని విగ్రహాలకు లైటింగ్ ఏర్పాటు చేయాలి

### నగర ప్రజల విజ్ఞప్తి

విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త :

విశాఖ నగరంలోని బీచ్ రోడ్డుపై ఉన్న మహనీయుల విగ్రహాలకు రాత్రి వేళల్లో సరైన లైటింగ్ లేకపోవడంతో అవి చీకటిలోనే కనిపిస్తున్నాయని నగర ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పర్యాటకులు అధిక సంఖ్యలో సందర్శించే బీచ్ రోడ్డులో మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్తో పాటు ఇతర ప్రముఖుల విగ్రహాలు ఉన్నప్పటికీ, చాలా విగ్రహాలకు లైట్లు లేకపోవడం లేదా ఏర్పాటు చేసిన లైట్లు పనిచేయకపోవడం వల్ల వాటి అందం కనిపించడం లేదని అంటున్నారు. రాత్రి సమయంలో విగ్రహాలు స్పష్టంగా కనిపించేలా తగిన లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు, పనిచేయని లైట్లను వెంటనే మరమ్మతులు చేయాలని గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) కమిషనర్ చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు. దీంతో బీచ్ రోడ్డుకు మరింత శోభ చేకూరడంతో పాటు మహనీయుల విగ్రహాలకు తగిన గౌరవం దక్కుతుందని అభిప్రాయపడుతున్నారు.





# బాక్సైటు పైనే బిగ్ ఫైట్

విశాఖపట్టణం, జూన్ 27( ప్రభాత వార్త)

గిరిజన చట్టాలు, అక్కడి ప్రజల హక్కుల రక్షణలో ప్రభుత్వ పెద్దలు, అధికార యంత్రాంగం, ఇతర ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని, గిరిజన ప్రాంత వనరుల సంరక్షణకు సంపూర్ణ మద్దతు తెలపాలని జిల్లా పరిషత్ ఛైరపర్సన్ జె. సుభద్ర విజ్ఞప్తి చేశారు. జిల్లా పరిషత్ సమావేశం మందిరం వేదికగా శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో బాక్సైట్ తవ్వకాలు, హైడ్రో పవర్ ప్రాజెక్టులకు సంబంధించి ముందుస్తు కార్యకలాపాలు ప్రారంభమవుతున్నాయని, సర్వేలు జరుగుతున్నాయని అనంతగిరి జడ్పీటీసీ సభ్యుడు గంగరాజు చేసిన ఆరోపణల నేపథ్యంలో సభ్యులందరూ ఆయనకు మద్దతు తెలుపుతూ పోడియాన్ని చుట్టుముట్టారు. ఈ క్రమంలో ఆమె స్పందిస్తూ గిరిజనుల హక్కులను కాలరాసే పనులకు ఎవ్వరూ పాల్పడవద్దని, ముఖ్యంగా బాక్సైట్ తవ్వకాలు, హైడ్రో పవర్ ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియలకు సహకరించివద్దని కోరారు. సర్వేలకు అనుమతులు ఇవ్వరాదని జడ్పీ చైర్మన్ సుభద్ర విన్నవించారు.

### బాక్సైట్ తవ్వకాలపై ప్రజలను తప్పుదోవ పట్టించొద్దు: మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ

అనంతగిరి జడ్పీటీసీ సభ్యుడు గంగరాజు చేసిన ఆరోపణ నేపథ్యంలో పలువురు సభ్యులు పోడియాన్ని చుట్టిముట్టి బాక్సైట్ తవ్వకాలకు అనుమతులు ఇవ్వరాదని డిమాండ్ చేస్తూ పలువురు సభ్యులు పోడియం ముందు బైఠాయించి కాసేపు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా స్పందించిన మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి బాక్సైట్ తవ్వకాల అంశంపై ప్రజల్లో అనవసర అపోహలు సృష్టించడం సరికాదని అన్నారు. గతంలో బాక్సైట్ తవ్వకాలను వ్యతిరేకిస్తూ తాము పాదయాత్ర నిర్వహించామని గుర్తు చేశారు. అప్పటి ఉద్యమాల ఫలితంగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో బాక్సైట్ తవ్వకాలకు సంబంధించిన జీవోను రద్దు చేశామని తెలిపారు. ప్రస్తుతం బాక్సైట్ తవ్వకాలకు సంబంధించి ప్రభుత్వం ఎలాంటి కొత్త జీవోలు జారీ చేయలేదని స్పష్టం చేశారు. అలాంటి జీవోలు ఉన్నాయని ఎవరైనా ఆరోపిస్తే వాటిని ప్రజల ముందు ఉంచాలని కోరారు. నిజంగా అలాంటి జీవోలు ఉంటే వాటి రద్దు కోసం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. బాక్సైట్ తవ్వకాల కోసం ఎలాంటి సర్వేలు కూడా నిర్వహించలేదని తెలిపారు. అలాంటి సర్వేలు జరిగాయని చెప్పేవారు ఆధారాలు చూపించాలని కోరారు. అలాగే ట్రైబల్ అడ్వైజరీ కమిటీలో కూడా బాక్సైట్ తవ్వకాలపై ఎలాంటి చర్చ జరగలేదని, ఈ అంశానికి సంబంధించి ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ కదలికలు లేవని స్పష్టం చేశారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని, వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే బండారు పేర్కొన్నారు.

### తవ్వకాలకు సంబంధించి ఎలాంటి జీవోలు లేవు.. సర్వేలకు అనుమతులు ఇవ్వలేదు : జాయింట్ కలెక్టర్ శ్రీపూజ

అల్లూరి సీతారామరాజు జిల్లాలో బాక్సైట్ తవ్వకాలకు సంబంధించి ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ కార్యకలాపాలు జరగడం లేదని జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ స్పష్టం చేశారు. బాక్సైట్ తవ్వకాలకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఎలాంటి జీవోలు విడుదల కాలేదని, అలాగే సర్వేలు నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ పేరుతో గానీ, జాయింట్ కలెక్టర్ పేరుతో గానీ ఎలాంటి అనుమతులు జారీ చేయలేదని చెప్పారు. కొంతమంది తప్పుడు సమాచారంతో ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని పేర్కొన్న ఆమె, గత నాలుగు సంవత్సరాలుగా ఈ అంశానికి సంబంధించి జిల్లాలో ఎలాంటి ప్రభుత్వ కార్యకలాపాలు జరగలేదన్నారు. జిల్లా యంత్రాంగానికి తెలిసినంతవరకు బాక్సైట్‌కు సంబంధించిన ఎలాంటి సర్వేలు కూడా నిర్వహించలేదని చెప్పారు. ప్రజలు





అపోహలకు గురికాకుండా ఉండేలా ఇకపై ఎవరైనా ప్రైవేట్ వ్యక్తులు ఏ విధమైన సర్వేలు నిర్వహించాలనుకున్నా ముందస్తుగా జిల్లా అధికార యంత్రాంగానికి సమాచారం ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ మేరకు జి.ఎస్.ఐ. (జాలోజికల్ సర్వే ఇండియా ) అధికారులకు కూడా అధికారికంగా లేఖ పంపినట్లు వెల్లడించారు. జిల్లాలో ఎక్కడైనా అనధికారికంగా సర్వేలు నిర్వహించినట్లు గుర్తిస్తే, సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

ప్రజా సమస్యలపై సుదీర్ఘ చర్చ... చర్యలకు ఆదేశాలు

శనివారం జరిగిన సమావేశంలో పలు అంశాలు చర్చకు వచ్చాయి. అనకాపల్లి జిల్లాలోని రాంబిల్లి మండల పంచదార్ల సమీపంలో కూడా అక్రమ మైనింగ్ తవ్వకాలు జరుగుతున్నాయని సభ్యుడు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన గనుల శాఖ అధికారులు తనిఖీలు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే అనుమతులు పొందిన మేరకు తవ్వకాలు జరిగేలా చర్యలు కొనసాగించాలని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో భాగంగా మాట్లాడిన జడ్పీ ఛైరపర్సన్ జె. సుభద్ర, ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన సమస్యలపై అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని, నిర్ణీత గడువు లోగా పరిష్కరించాలని ఆదేశించారు.

గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, రైతుల సంక్షేమం, మహిళా సాధికారత, విద్య, వైద్యం వంటి రంగాలకు ప్రాధాన్యత ఇచ్చి అధికార యంత్రాంగం పని చేయాలని సూచించారు. ఒక్కో శాఖకు సంబంధించిన జరిగిన సమీక్షపై జడ్పీ ఛైరపర్సన్ స్పందిస్తూ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎరువులు, విత్తనాలు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. వైద్య రంగం ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అల్లూరి జిల్లా ప్రజలకు ప్రత్యేకంగా ఒక మహాప్రస్థానం వాహనం ఉంటే బాగుటుందని, దానికి సీఎస్సార్ నుంచి ఆర్థిక సహకారం అందించాలని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ విశాఖ, అల్లూరి జేసీలను కోరారు. అలాగే అల్లూరి జిల్లా డీఎం హెచ్వో పనితీరుపై సభ్యులంతా అభ్యంతరం వ్యక్తం చేసిన నేపథ్యంలో ఆయనపై చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ క్రమంలో స్పందించిన మాడుగుల ఎమ్మెల్యే బండారు ఆయన్ని సరెండర్ చేసేయాలని సూచించారు. పలు అంశాలపై మాట్లాడిన ఛైరపర్సన్ గిరిజన ప్రాంతాల్లో వైద్యులను,సరిపడా మందులను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల సేవల నాణ్యతను పెంచాలని, అసంపూర్తి భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే అరకు ఎమ్మెల్యే రేగ మత్స్యలింగం మాట్లాడుతూ అక్రమ మైనింగ్, హైడ్రో పవర్ ఏర్పాటుపై గిరిజన ప్రాంత ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని గుర్తు చేశారు. అనంతగిర మండల పరిధిలో ఐదు గ్రామాలను నాన్ షెడ్యూల్డ్ ఏరియా కింద పేర్కొన్నారని, దానివల్ల ఆయా గ్రామాల ప్రజలు నష్టపోతున్నారని పేర్కొన్నారు.

### ఉత్తమ విద్యార్థులకు ఆత్మీయ సత్కారం

విశాఖపట్టణం, అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదివి ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన 11 మంది విద్యార్థులను అతిథులంతా సత్కరించారు. జ్ఞాపికలను అందజేశారు. వారిలో విశాఖపట్టణం జిల్లాకు చెందిన సేనాపతి పునీత్ కుమార్(592), ఇమంది దేవిక (592), వంగపండు శివసాయి అతిథి(591), అంబాల శ్రవంతి(591), అనకాపల్లి జిల్లాకు చెందిన ఆడారి ప్రణతి(593), తనకాల ఉషా(592), కనిగిరి హరిణి(591), పక్కుర్తి తారకేశ్(591), అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన పరుంబుడి దేవి(593), పెరుశెట్టి ఊర్మిళ(515), కొర్రా కీర్తన(505) ఉన్నారు. సత్కారం అనంతరం అతిథులంతా విద్యార్థులతో బృంద చిత్రం దిగారు. సమావేశంలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యానారాయణమూర్తి, అరకు ఎమ్మెల్యే రేగ మత్స్యలింగం, కొప్పుల వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ విజయ్ కుమార్, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, విశాఖపట్టం జేసీ గొబ్బిళ్ల విద్యాధరి, అల్లూరి సీతారామరాజు జిల్లా జేసీ తిరుమణి శ్రీపూజ, జడ్పీ సీఈవో నారాయణమూర్తి, డిప్యూటీ సీఈవో రాజ్ కుమార్, అన్ని మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఆగ్నేయాసియాలో భారత నౌకాదళ శక్తి ప్రదర్శన



(7వ పేజీ తరువాయి)

సంబంధాలను విస్తరించడం ఈ పర్యటన ప్రధాన ఉద్దేశమని రక్షణ శాఖ తెలిపింది. ఈ పర్యటనలో భాగంగా రెండు దేశాల నౌకాదళాల మధ్య వృత్తిపరమైన చర్చలు, యుద్ధనౌకల పరస్పర సందర్శనలు, సంయుక్త కార్యాచరణలు, క్రీడా కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. వీటి ద్వారా నౌకాదళాల మధ్య సమన్వయం, పరస్పర అవగాహన, కార్యాచరణ సామర్థ్యం మరింత మెరుగుపడనుంది. అలాగే భారతదేశంలోనే రూపొందించిన ఆధునిక యుద్ధనౌకల స్వదేశీ సాంకేతికత, ఆధునిక నిర్మాణ సామర్థ్యం, రక్షణ రంగంలో భారత పురోగతిని ప్రపంచానికి చాటిచెప్పే అవకాశంగా ఈ పర్యటన నిలవనుందని అధికారులు పేర్కొన్నారు. ఈ పర్యటనతో భారత్--థాయ్‌లాండ్ మధ్య ద్వైపాక్షిక సముద్ర సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయని రక్షణ శాఖ వెల్లడించింది.



జెడ్పీ సర్వసభ్య సమావేశంలో భాగంగా జిల్లా పరిషత్ పాఠశాలల్లో పదో తరగతి చదివి 500 కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించి, జ్ఞాపికలు అందజేస్తున్న జెడ్పీ ఛైర్పర్సన్ సుభద్ర, అరకు ఎమ్మెల్యే మత్స్యలింగం, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, విశాఖపట్నం, అల్లూరి జిల్లాల జాయింట్ కలెక్టర్లు విద్యాధరి, శ్రీ పూజ.

# రాష్ట్రపతి విశాఖ పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు





(7వ పేజీ తరువాయి)

లోపాలకు తావులేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సందర్శించే ప్రతి ప్రదేశంలో ప్రోటోకాల్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. రాష్ట్రపతి భద్రతకు సంబంధించి అన్ని స్థాయిల్లో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని, ట్రాఫిక్ మళ్లింపులు, భద్రతా సిబ్బంది మోహరింపు, తనిఖీలు, కమ్యూనికేషన్ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి చెప్పారు. ఈ పరిశీలనలో డీసీపీలు మేరీ ప్రశాంతి, మణికంఠ, ఆర్డీవోలు దిలీప్ చక్రవర్తి, సంగీత్ మాధుర్, అదనపు ఎస్పీలు, జీవీఎంసీ, ఆర్ అండ్ బీ, విద్యుత్, వైద్య, అగ్నిమాపక, రెవెన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాధా గాయత్రి కేసులో పూర్తి సహకారం అందిస్తాం

### నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి

విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త :

డెహ్రాడూన్‌లోని ముస్సూరీలో జరిగిన రాధా గాయత్రి విషాద ఘటనపై దర్యాప్తునకు విశాఖపట్నం పోలీసులు పూర్తి సహకారం అందిస్తారని నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి హామీ ఇచ్చారు.

శనివారం రాధా గాయత్రి తల్లిదండ్రులు పి. సుధాకర్, సత్యవతి పోలీస్ కమిషనర్‌ను కలిసి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను వివరించారు. ప్రస్తుత పరిస్థితులతో పాటు గతంలో జరిగిన పరిణామాలను కూడా కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా నిందితుడు శ్రీచరణ్ విశాఖపట్నంలోని కొన్ని మీడియా వర్గాల ద్వారా రాధా గాయత్రి, ఆమె కుటుంబంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఈ విషయాన్ని ఇప్పటికే ఉత్తరాఖండ్ అధికారులకు తెలియజేసినట్లు సుధాకర్ తెలిపారు. అలాగే ఈ కేసు దర్యాప్తులో విశాఖపట్నం పోలీసులు ఉత్తరాఖండ్ పోలీసులతో సమన్వయం చేసి సహకరించాలని కోరారు.

దీనిపై స్పందించిన సీపీ డా. శంఖబ్రత బాగ్చి, ఉత్తరాఖండ్ పోలీసు అధికారులతో నేరుగా మాట్లాడి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. దర్యాప్తు అధికారిని కలిసే సమయంలో ప్రస్తావించాల్సిన అంశాలపై బాధిత కుటుంబానికి సూచనలు చేశారు.

నిందితుడు శ్రీచరణ్ డెహ్రాడూన్ వెలుపల



స్వేచ్ఛగా సంచరించకుండా వెంటనే అదుపులోకి తీసుకునేలా చర్యలు చేపట్టాలని కూడా కమిషనర్ అభిప్రాయపడ్డారు. అనంతరం రాధా గాయత్రి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన ఆయన, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా విశాఖపట్నం పోలీసులు అన్ని విధాలుగా సహకరిస్తారని భరోసా ఇచ్చారు.

vsp9:vsp9.qxd 27-06-2026 22:56 Page 1






## ఎస్ఐఆర్ ఓటర్ వెరిఫికేషన్ పకడ్బందీగా నిర్వహించాలి



దుంబ్రిగూడ, జూన్ 27, ప్రభాతవార్త:

ఎస్ఐఆర్ ఓటర్ వెరిఫికేషన్ పగడ్బందీగా నిర్వహించాలి స్థానిక తాసిల్దార్ కె. శంకరరావు చెప్పారు. ఇక్కడి మండలంలోని పోతంగి పంచాయతీ పరిధిలోను బిల్లాపుట్టు, పోతంగి గ్రామాల్లో జరుగుతున్న ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని తాసిల్దార్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఎస్ ఐ ఆర్ ఓటర్ వెరిఫికేషన్ తప్పక చేయించుకోవాలని ఆయన సూచించారు. తద్వారా రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోగలమని ఆయన సూచించారు. అదేవిధంగా ఓటర్ వెరిఫికేషన్ పత్రాల పంపిణీలో రెవెన్యూ సిబ్బంది ఎటువంటి తప్పులు తడాఖాలు దొరలకుండా బాధ్యత వహించాలని తాసిల్దార్ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ బిపి ఎమ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## హుకుంపేట సచివాలయ పరిధిలో ఓటర్ల నమోదు



హుకుంపేట, జూన్ 27, ప్రభాత వార్త:

హుకుంపేట మండలంలో సుడిగాలి పర్యటన చేసి, పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ నిషాంతి. టి, శనివారం ఉదయం హుకుంపేట మండలం హుకుంపేట సచివాలయ పరిధిలో జరుగుతున్న ఓటర్ల నమోదు, ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందితో ఆమె మాట్లాడి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఓటర్ల నమోదు డిజిటల్ మ్యాపింగ్ యాప్ పరిశీలన, క్షేత్రస్థాయిలో ఎస్.ఆర్.ఐ కింద ఎన్ని ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేశారని ప్రశ్నించారు. 2002 ఓటర్ నమోదు రికార్డుల ఆధారంగా ప్రస్తుత 2025 ఓటర్ మేపింగ్ , మ్యాపింగ్ ప్రక్రియను ఏ విధంగా నిర్వహిస్తున్నారు. అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బూత్ లెవెల్ ఆఫీసర్ తో మాట్లాడి ఓటర్ మ్యాపింగ్ డిజిటలైజేషన్ పురోగతిపై ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో వినియోగిస్తున్న 'డిజిటల్ మ్యాపింగ్ యాప్' పనితీరును స్వయంగా పరిశీలించారు. పోలీస్ బుతులు (స్టేషన్లో) వారీగా గతంలో తప్పుగా నమోదు చేసిన ఓటర్ల జాబితాను ప్రస్తుతం నమోదులో ?తప్పులను సరిచేయాలని ఆదేశించారు.పోలింగ్ బూత్ (స్టేషన్) నెంబర్ 146 పరిధిలో గల ఓటర్ల నమోదు ప్రక్రియను కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలన చేశారు. గతంలో జరిగిన మ్యాపింగ్‌లో దొర్లిన ఓటర్ల నమోదు తప్పులు, వాటి సవరణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులతో సమీక్షించారు. ఓటర్ల జాబితాలో ఎటువంటి తప్పులు లేకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటరు నమోదు ప్రక్రియలో చేర్చే విధంగా చూడాలన్నారు. 18 సంవత్సరాలు పూర్తి అయి ఉన్న వారిని ఓటర్ నమోదు ప్రక్రియలో అవకాశం కల్పించేలా చూడాలి, గతంలో నమోదు చేసుకున్న వారి వివరాలు తప్పుగా నమోదయి ఉంటే ఆ తప్పులను వెంటనే సరిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వారపు సంతలో కలియ తిరుగుతూ సంతలో అమ్మే వస్తువులను పరిశీలించారు. నకిలీ వస్తువులను వారపు సంతల్లో గిరిజనులకు విక్రయిస్తున్న వివిధ రకాల వస్తువులను నిత్యవసర నాణ్యతను వారు స్వయంగా పరిశీలించారు. ప్రజలకు విక్రయిస్తున్న నిత్యావసర సరుకులు సరైన ధరలకు అమ్ముతున్నారా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యత లోపంతో ఉన్న నిత్యవసర సరుకులు అమ్ముతు గిరిజనుల అనారోగ్యాలకు గురి చేస్తున్న వాటిపై దాడులు నిర్వహించి చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. గిరిజనులకు సబ్సిడీపై విత్తనాలు అందిస్తుండగా సంతల్లో ప్రైవేటు వ్యక్తులు విక్రయిస్తున్న విత్తనాలపై పూర్తిస్థాయిలో ఆరాతీసి అందులో నకిలీ లేదా అనధికారిక విత్తనాలు ఉన్నట్లయితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఎస్ కె ముజీర్, ఎంపీడీవో రమాదేవి, సచివాలయ సర్వేయర్ సాయికిరణ్, సూపర్వైజర్ మోహన్ రావు, సచివాలయ సిబ్బంది,ఇతర బి.ఎల్.ఓలు, రెవెన్యూ అధికారులు, తదితరులు ఉన్నారు.

## పకడ్బందీగా చుక్కల మందు కార్యక్రమం



దుంబ్రిగుడ, జూన్ 27, ప్రభాతవార్త:

దుంబ్రిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి గిరిజన గ్రామాల్లో ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమ విజయవంతానికి పగడ్బందీగా చర్యలు తీసుకోవడం జరిగిందని, వైద్యాధికారులు, రాంబాబు, కుమార్ రత్నంలు చెప్పారు. మండల కేంద్రం దుంబ్రిగుడ, కిల్లోగుడ పీహెచ్సీల్లో పల్స్ పోలియో కార్యక్రమంలో చిన్నారులను భాగస్వాములు చేయాలని కోరుతూ ర్యాలీని చేపట్టారు. ఐయిదేళ్లలోపు చిన్నారులను విధిగా పోలియో కేంద్రాల్లో తీసుకొచ్చి చుక్కల మందును వినియోగించేలా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. పల్స్ పోలియో విజయవంతంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, పెద్దలు సహకరించాలని వారు కోరారు. వీర్యాలో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జి.మాడుగుల సాక్షి రిపోర్టర్ ఇంట్లో తీవ్ర విషాదం

### కుమారుడు సాంబశివ పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే,



పాడేరు,జూన్ 27,ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా జి. మాడుగుల సాక్షి రిపోర్టర్ చుక్కల వెంకట రమణ కుమారుడు చుక్కల సాంబశివ (22) శుక్రవారం స్నేహితులతో కలిసి గొలుగొండ మండలం ధారమఠం జలపాతంలో ఈతకు దిగి ఊబిలో చిక్కుకొని ప్రాణాలు కోల్పోయారు. సాంబశివ పార్థివదేహాన్ని స్వగ్రామమైన జి.మాడుగుల తరలించారు. ఈ సమాచారం తెలుసుకున్న తెలుగుదేశం శాసన సభ్యులు జిల్లా పార్టీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ,ఎంపీ గుమ్మ తనూజ రాణి జి.మాడుగుల స్వగృహంలో హాజరై సాంబశివ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుమారుడు కోల్పోయి దుఃఖంలో ఉన్న రిపోర్టర్ రమణకి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ప్రగాఢ సంతాపం సానుభూతి తెలియజేశారు. మండల పార్టీ అధ్యక్షులు సూర్యని మత్స్యకొండం నాయుడు, వైస్ ఎంపీపీ కుడుముల సత్య నారాయణ, జి.మాడుగుల ఎంపీటీసీ మత్స్యరాస విజయ కుమారి,మాజీ ఎంపీపీ మత్స్యరాస వెంకట గంగ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి వంతాల సీతారాం నాయుడు,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ సిర్ర పండన్న,మాజీ సర్పంచులు కిముడు రాంబాబు, జసారం హనుమంత రావు,నియోజక వర్గ వాలంటీర్ విభాగం అధ్యక్షుడు మత్స్యరాస కుర్మన్ రాజు, సీనియర్ వడ్డుల దేముళ్ళ నాయుడు, నాయకులు బాలయ్య పడాల్ పాల్గొన్నారు,

## హుకుంపేట పి.హెచ్.సి.ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



హుకుంపేట, జూన్ 27, ప్రభాత వార్త:

ఆదివారం రోజునుండి నిర్వహించనున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ నిషాంతి.టి శనివారం మండల కేంద్రం హుకుంపేటలో నిర్వహించిన పోలియో అవగాహన ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. 0-5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ 28 వ తేదీ ఆదివారం నా జరగబోయే పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం కి మీ పిల్లలను తీసుకుని వెళ్లి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, జిల్లాను పోలియో రహితంగా జిల్లా గా మార్చాలని పిలుపునిచ్చారు. రెండు చుక్కలు – నిండు జీవితానికి", "పోలియో రహిత సమాజం – మన అందరి బాధ్యత" అంటూ సిబ్బంది నినాదాలు చేశారు. ప్రజల్లో గ్రామస్థాయిలో విస్తృతఅవగాహన కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ హుకుంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించిన ఆమె, అక్కడ చికిత్స పొందుతున్న వారిని అడిగి తెలుసుకున్నారు. గిరిజన విద్యార్థులను, చిన్న పిల్లలను, వారి తల్లిదండ్రులను వ్యక్తిగతంగా కలిసి మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవలు, ఆరోగ్య పరిస్థితి మరియు సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు.అనంతరం ఆసుపత్రిలోని మందుల నిల్వ గదులను (డ్రగ్ స్టోర్) క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోగులకు అవసరమైన అత్యవసర మందులు, పోలియో వ్యాక్సిన్ నిల్వల సరఫరా అందుబాటులో ఉండేట్లు చర్యలు చేపట్టాలన్నారు. గిరిజన ప్రాంత ప్రజలకు వైద్య సేవల్లో ఎలాంటి లోపాలు రాకుండా, నిరంతరం అందుబాటులో ఉంటూ అంకితభావంతో పనిచేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక పిహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ శైలజ , ఓపి పరిశీలిస్తున్న డాక్టర్, నర్సింగ్, ఏఎన్ఎం లు,రెవెన్యూ అధికారులు ఆరోగ్య శాఖ ముఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ సర్వే పారదర్శకంగా నిర్వహించాలి : తహసీల్దార్



గూడెంకొత్తవీధి, జూన్ 27, (ప్రభాతవార్త):

మండలంలో శనివారం తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు, ఎంపీడీవో బిహెచ్‌వీ రమణబాబు ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ సర్వే మరియు ఓటర్ల నమోదు ప్రక్రియపై ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓటర్ల నమోదుకు సంబంధించి అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని, అనర్హులైన వారి పేర్లను జాబితా నుంచి తొలగించాలని అధికారులు సూచించారు. ఎస్ఐఆర్ ఫారాలు సక్రమంగా నింపే విధానంపై బీఎల్ఓలు, అంగన్వాడీ సూపర్వైజర్లు, అంగన్వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బందికి పలు సూచనలు చేశారు. అందరి సమన్వయం, సహకారంతో ఎస్ఐఆర్ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని అధికారులు కోరారు. సర్వే ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడం అత్యంత ముఖ్యమని తహసీల్దార్ అన్నాజీరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో జీకేవీధి మెడికల్ ఆఫీసర్, డిప్యూటీ తహసీల్దార్ దుమంతి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పల్స్ పోలియో విజయవంతం చెయ్యండి



అరకు రూరల్, జూన్ 27, ప్రభాతవార్త:

అల్లూరి జిల్లా కలెక్టర్ నిశాంతి టి, ఆదేశాల మేరకు నేడు ఆదివారం నిర్వహించనున్న జాతీయ పల్స్ పోలియో టీకా కార్యక్రమం విజయవంతం చేయాలని స్థానిక ఎంపీడీవో వీసం ప్రసాద్ అన్నారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ పల్స్ పోలియోను విజయవంతంగా నిర్వహించేందుకు అరకు లోయ మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పోలియో రహిత భారతదేశ హోదాను కొనసాగించేందుకు 0 నుండి 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీల్లో ఏర్పాటు చేసిన పోలియో బూత్‌ల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యం కల్పించడం, దండోరా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగిందని. అలాగే గ్రామపంచాయతీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. మండలంలోని ప్రతి తల్లిదండ్రులు తమ 0-5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులను సమీపంలోని పోలియో బూత్‌కు తీసుకువచ్చి తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని అరకులోయ ఎంపీడీవో వీసం ప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మండల ప్రజా సమస్యలపై జిల్లా పరిషత్‌లో ఎంపీపీ వినతి



గూడెం కొత్త వీధి, జూన్ 27, (ప్రభాతవార్త):

విశాఖపట్నంలోని ఉమ్మడి జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో గూడెం కొత్త వీధి మండల ఎంపీపీ బోయిన కుమారి మండలంలోని పలు కీలక సమస్యలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మండలంలోని అనేక అంగన్వాడీ కేంద్రాలు సొంత భవనాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు మెరుగైన సేవలు అందించాలంటే అంగన్వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే మండల కేంద్రంలో ఉన్న ఐసిడిఎస్ కార్యాలయ భవన నిర్మాణం సగం వరకు పూర్తై నిలిచిపోయిందని పేర్కొన్నారు. ఆ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి కార్యాలయాన్ని పునరుద్ధరణలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. సపర్ల మరియు జర్రెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను సమయానికి ఆసుపత్రులకు తరలించేందుకు అంబులెన్స్‌లు ఎంతో అవసరమని ఆమె తెలిపారు. మండల అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపీపీ బోయిన కుమారి విజ్ఞప్తి చేశారు.

## పీహెచ్సీల్లో పల్స్ పోలియో ప్రచార ర్యాలీలు



కొయ్యూరు, జూన్ 27, ప్రభాతవార్త:

ఈనెల 28 ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంపై శనివారం రాజేంద్ర పాలెం, యు. చీడిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ఆయా పీహెచ్సీల పరిధిలో ప్రచార ర్యాలీలు నిర్వహించారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు విధిగా వేయించాలని కోరారు. రాజేంద్రపాలెంలో జరిగిన ర్యాలీలో డా. సందేశ్, సిహెచ్ఓ ప్రశాంత్ కుమార్, పిహెచ్ఎన్ భాగ్యవతి, హెచ్ వి భూలోక, పిహెచ్సి సిబ్బంది పాల్గొనగా, యు. చీడిపాలెంలో వైద్యాధికారి హేమంత్, ఎల్ టి ఆనంద్, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అరకులోయ ఆర్ఐటిఐ కళాశాలలో మెగా జాబ్‌మేళా



అరకు రూరల్, జూన్ 27, ప్రభాతవార్త :

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆర్ఐటిఐ కాలేజ్ అరకులోయ నందు ఈనెల 30 వ తేదీన ఉదయం 10 గంటలు నుండి సాయంత్రం 4 గంటలు వరకు 10 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జి. ప్రశాంత్ కుమార్ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, ఉమా శంకర్ ఆర్ ఐ టి ఐ కాలేజ్ ప్రిన్సిపాల్ అరకు లోయ, పత్రికా సమావేశంలో తెలిపారు. ఈ జాబ్ మేళా "అపోలో ఫార్మసీ, నవత రోడ్ ట్రాన్స్పోర్ట్, ముత్తూట్ ఫైనాన్స్ , ఫ్లిప్కార్ట్, వరుణ్ మోటార్స్ ఇతర ప్రముఖ కంపనీలు పాల్గొంటున్నాయని చెప్పారు.ఇంటర్మీడియట్,డిప్లొమా, డిగ్రీ, బి.టెక్ మరియు ఆపై చదువు పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ, యువకులు ఇంటర్వ్యూకు పాన్ కార్డు ,ఆధార్ కార్డు, మరియు సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు. ఇంటర్వ్యూలో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం 10 వేల రూపాయల నుండి 20 వేల రూపాయల వరకు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగ పరుచుకోవాలని జి. ప్రశాంత్ కుమార్ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తెలిపారు.మరిన్ని వివరములకు మధు 9491057 527, పవన్ 630263617 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## జనసేన సమాచార సేకరణ కమిటీ సభ్యులుగా నియామకం



కొయ్యూరు ,జూన్ 27, ప్రభాతవార్త :

పాడేరు నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ సమాచార సేకరణ కమిటీ సభ్యురాలిగా సెగ్గే భావన సాయి జయంతి,సభ్యుడుగా చిప్పల సతీష్ బాబు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ- తమపై పై పార్టీ అధిష్ఠానం ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఇటీవల జనసేన పార్టీ రాష్ట్రవ్యాప్తంగా సంస్థాగత బలోపేతంలో భాగంగా సమాచార సేకరణ కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా సెగ్గే భావన సాయి జయంతి, సతీష్ బాబు పాడేరు నియోజకవర్గం నుండి పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న జనసైనికులు, వీర మహిళలు, పార్టీ నాయకులలో నాయకత్వ లక్షణాలు కలిగిన వారిని గుర్తించి జనసేన పార్టీకి అందించడం ప్రధాన బాధ్యతని, పార్టీ బలోపేతానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామని జనసైనికులు, వీర మహిళలు, నాయకుల మధ్య ఎలాంటి విభేదాలకు తావులేకుండా అందరినీ సమన్వయం చేస్తూ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని. ఎంపికైన సభ్యులు తెలిపారు.అలాగే జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి నమస్కరిస్తూ, పార్టీ సిద్ధాంతాలు, క్రమశిక్షణ, ప్రజాసేవా లక్ష్యాలను నిబద్ధతతో పాటిస్తూ తనపై అప్పగించిన బాధ్యతలను విశ్వాసపాత్రులుగా నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## వేగవంతంగా పంచాయతీ భవన నిర్మాణ పనులు

### రత్నంపేట పంచాయితీ భవన శంకుస్థాపనలో తోట దొరబాబు



కొయ్యూరు, జూన్ 27 ప్రభాతవార్త

మండలంలోని రత్నం పేటలో పాడేరు నియోజకవర్గ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ లింగేటి శంకర్రావు చేతుల మీదుగా రూ.34 లక్షల తో పంచాయితీ భవన నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తోట దొరబాబు మాట్లాడుతూ – కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలో మండలంలోని చింతలపూడి, మూలపేట, రత్నంపేట, బాలారం, బట్ట పనుకుల,కినపర్తి, పంచాయతీలలో పంచాయతీ భవనాలు మంజూరయ్యాయని పనులు జరుగుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇంఛార్జి గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో మారుమూల ప్రాంతాల్లో రోడ్లు. స్కూల్ బిల్డింగ్‌లు, పంట కాలువపనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో కోఆపరేటివ్ డైరెక్టర్లు కూనిశెట్టి జోగారావు, రిమల చంద్రరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గర్రెంగి రాజేశ్వరి, బండారు సాంబమూర్తి. కినెబేరి వరలక్ష్మి. మండల ఉపాధ్యక్షురాలు గాం రమాదేవి, నక్క రాంబాబు, ఐటిడిపి జోగేంద్ర, కో క్లస్టర్ స్వాతికుమార్,బిజెపి గిరిజన మోర్చా నేత అరిమెల రాజు, లోతా సింహాచలం,పాంగి భీమరాజు, గ్రామస్తులు, మహిళలు, పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మర్రివాడలో రైతన్న మీకోసం, వరి విత్తనాల పంపిణీ



కొయ్యూరు, జూన్ 27, ప్రభాతవార్త :

మండలంలోని మర్రివాడ రైతు సేవ కేంద్రంలో రైతులకు శనివారంవరి విత్తనాల పంపిణీ చేయడంతో పాటు,రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎల్ నినో పరిస్థితులకు ముందస్తు సన్నద్ధత, ప్రభావ నివారణ చర్యలు,ఎరువుల ఆన్లైన్ పంపిణీ వ్యవస్థ, సమతుల్య ఎరువుల వినియోగం , పంట మార్పిడి, సేంద్రియ పద్ధతిలో పంటల సాగు, తృణ ధాన్యాల సాగు విస్తీర్ణం పెంపుపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.శివ రామప్రసాద్, సహాయ ఉద్యాన అధికారి కోటేశ్వర రావు, మాజీ ఎంపీపీ గొలిసింగి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ , పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్ ప్రక్రియ పూర్తిగా అశాస్త్రీయం

### డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ అభ్యంతరం



పాడేరు,జూన్27,ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్ ప్రక్రియ పూర్తిగా అశాస్త్రీయంగా, పాఠశాలల వాస్తవ అవసరాలకు విరుద్ధంగా కొనసాగుతోందని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్), అల్లూరి సీతారామరాజు జిల్లాఅధ్యక్షులు ,ఎస్ గురుదొర – ప్రధాన కార్యదర్శి బి దేముడు పేర్కొన్నారు.ప్రస్తుతం అమలవుతున్న విధానంలో పోస్టు ప్రిఫరెన్సుల ఆధారంగా అసలు లేని హిందీ స్కూల్ అసిస్టెంట్ పోస్టులను డెఫిసిట్‌గా చూపిస్తూ, ప్రస్తుతం విద్యాబోధనలో కీలకపాత్ర పోషిస్తున్న గణితం, సోషల్ స్టడీస్ వంటి స్కూల్ అసిస్టెంట్ పోస్టులను సర్ప్లస్‌గా ప్రకటించడం అత్యంత అసంబద్ధమైన చర్య అని వారు అన్నారు.ముఖ్యంగా అప్పర్ ప్రైమరీ పాఠశాలల్లో గణితం పోస్టు అనేది విద్యా వ్యవస్థకు గుండెకాయ వంటిది. గణిత బోధనకు ప్రత్యేక నైపుణ్యం అవసరం. గణిత ఉపాధ్యాయుడు లేని పరిస్థితిలో ఇతర సబ్జెక్టు ఉపాధ్యాయులు ఆ బోధనను సమర్థవంతంగా నిర్వహించడం సాధ్యం కాదు. ఇలాంటి పరిస్థితుల్లో గణితం, సోషల్ వంటి ప్రధాన సబ్జెక్టుల పోస్టులను సర్ప్లస్‌గా గుర్తించడం వల్ల విద్యార్థుల విద్యా ప్రమాణాలు తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు.అదేవిధంగా ప్రస్తుతం విద్యార్థుల ప్రవేశాలు ఇంకా పూర్తిగా ముగియలేదు. జూన్ 20 నాటికి ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల సర్దుబాటు చేపట్టడం వాస్తవ పరిస్థితులకు విరుద్ధం. ప్రతి సంవత్సరం జూలై నెలాఖరు వరకు విద్యార్థుల చేరికలు కొనసాగుతుంటాయి. కాబట్టి జూలై నెల వరకు నమోదయ్యే వాస్తవ విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని మాత్రమే ఉపాధ్యాయుల సర్దుబాటు చేపట్టడం సమంజసంగా ఉంటుందన్నారు. లేకపోతే ప్రస్తుతం అమలవుతున్న విధానం వల్ల రాష్ట్రవ్యాప్తంగా అనేక అప్పర్ ప్రైమరీ పాఠశాలల్లో గణితం, సోషల్ స్టడీస్ తదితర కీలక పోస్టులు సర్ప్లస్‌గా మారి, పాఠశాలల్లో తీవ్రమైన ఉపాధ్యాయ కొరత ఏర్పడే అవకాశం ఉంది. దీనివల్ల విద్యార్థుల అభ్యాసం దెబ్బతినడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో ఉన్న విశ్వాసం కూడా తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు..కాబట్టి ప్రభుత్వం వెంటనే ప్రస్తుత వర్క్ అడ్జస్ట్మెంట్ ప్రక్రియను పునఃసమీక్షించి, పాఠశాలల వాస్తవ అవసరాలు, విద్యార్థుల సంఖ్య, సబ్జెక్టుల ప్రాధాన్యత విద్యా ప్రమాణాలను దృష్టిలో ఉంచుకుని సర్ప్లస్–డెఫిసిట్ నిర్ణయాలను సవరించాలని డిటిఎఫ్ డిమాండ్ చేస్తోందన్నారు. అలాగే అడ్మిషన్లు పూర్తయ్యే వరకు ఈ ప్రక్రియను వాయిదా వేసి, కనీసం జూలై నెల విద్యార్థుల నమోదును పరిగణనలోకి తీసుకున్న తర్వాత మాత్రమే క్రమబద్ధీకరణ చేపట్టాలని ప్రభుత్వాన్ని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ అల్లూరి జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఎస్. గురుదొర, బి దేముడు కోరారు.

## పరిశుభ్రతపై రాజీ లేదు..

### జీవీఎంసీ దక్షిణ జోన్‌లో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు విస్తృత పర్యటన



విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త :

జీవీఎంసీ దక్షిణ జోన్ జోనల్ కమిషనర్ ఎం. మల్లయ్య నాయుడు 34, 41వ వార్డుల పరిధిలోని కొబ్బరి తోట, ఎస్వీపీ నగర్, బౌదర రోడ్, కాన్వెంట్ జంక్షన్, జ్ఞానపురం మార్కెట్ ప్రాంతాల్లో శనివారం పర్యటించి పారిశుధ్యం, డ్రైనేజీ, ఘన వ్యర్థాల నిర్వహణను పరిశీలించారు.ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఇచ్చి నగర పరిశుభ్రతకు సహకరించాలని సూచించారు. కాలువలపై అక్రమ నిర్మాణాలు చేపట్టవద్దని, డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జ్ఞానపురం మార్కెట్‌లో కూరగాయల వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వ్యాపారులకు సూచించారు. తరచూ డ్రైనేజీ పొంగిపొర్లే ప్రాంతాలను గుర్తించి శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## నేడు కూడా విద్యుత్ బిల్లుల వసూళ్లు

విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త :

విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం ఆదివారం ప్రభుత్వ సెలవు రోజున కూడా ఏపీఈపీడీసీఎల్ జోన్–2 పరిధిలోని పలు విద్యుత్ బిల్లుల వసూళ్ల కేంద్రాలు పనిచేయనున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె. నాయుడు తెలిపారు.గాజువాక ఈఆర్‌వో కార్యాలయంతో పాటు పెదగంట్యాడ, శ్రీహరిపురం, కంచరపాలెం, మాధవధార, మర్రిపాలెం సెక్షన్ కార్యాలయం, వుడా లేఅవుట్‌లోని ఆర్ఐవీ కలెక్షన్ సెంటర్లలో విద్యుత్ బిల్లులను స్వీకరిస్తామని వెల్లడించారు. కంచరపాలెం, మురళీనగర్, మర్రిపాలెం, మాధవధార, గాజువాక, మింది, మల్కాపురం, శ్రీహరిపురం, ఆటోనగర్, వడ్లపూడి, కూర్మన్నపాలెం తదితర ప్రాంతాల వినియోగ దారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రస్తుత నెల విద్యుత్ బిల్లులను చెల్లించాలని ఆయన కోరారు.

## పరారీలో ఉన్న అత్యాచార కేసు నిందితుడు కోల్‌కతాలో అరెస్ట్

### - ఎమ్మార్‌పేట సీఐ దివాకర్ యాదవ్‌కు ప్రశంసలు



(విశాఖపట్నం – ప్రభాత వార్త)

అత్యాచారం కేసులో న్యాయస్థానం జారీ చేసిన నాన్‌బెయిలబుల్ వారెంట్ (ఎన్‌బీడబ్ల్యూ) నుంచి తప్పించుకుని చాలా కాలంగా పరారీలో ఉన్న నిందితుడిని మహారాణిపేట పోలీసులు పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో పట్టుకున్నారు.మహారాణిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నంబర్ 396/2021లో అత్యాచారం, వివాహం పేరుతో మోసం చేసిన కేసులో నిందితుడు అమిత్ కుమార్ భరద్వాజ్ (34), ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మధుర జిల్లాకు చెందినవాడు. ఈ కేసులో విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో విశాఖపట్నంలోని ఆరో అదనపు జిల్లా మహిళా కోర్టు (ఎస్‌సీ నెం. 134/2022) నిందితుడిపై నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. అయినప్పటికీ అతడు కోర్టుకు హాజరు కాకుండా పరారీలో ఉన్నాడు.సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితుడు కోల్‌కతాలో ఉన్నట్లు మహారాణిపేట సీఐ దివాకర్ యాదవ్ నేతృత్వంలోని పోలీసు బృందం గుర్తించింది. అనంతరం అక్కడికి వెళ్లి నిఘా నిర్వహించి నిందితుడిని అదుపులోకి తీసుకొచ్చింది. అనంతరం అతడిని విశాఖపట్నానికి తీసుకొచ్చి సంబంధిత న్యాయస్థానంలో హాజరుపరచగా, రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.మహిళలపై నేరాలకు పాల్పడిన వారెవరైనా, ఎక్కడ దాక్కున్నా చట్టం నుంచి తప్పించుకోలేరని సిటీ పోలీసులు హెచ్చరించారు.

## కనకమహాలక్ష్మి ఆలయానికి రూ.1.01 లక్షల విరాళం

### -దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాలకు చెక్కు అందజేసిన కార్యనిర్వాహక ఇంజనీర్ కుటుంబం



విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త:

బురుజుపేటలోని ప్రసిద్ధ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాలకు దేవస్థానం కార్యనిర్వాహక ఇంజనీర్ చలమలశెట్టి వెంకటరమణ శనివారం తన కుటుంబ సభ్యులతో కలిసి రూ.1,01,116 విరాళాన్ని అందజేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారికి చెక్కు రూపంలో ఈ విరాళాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా చలమలశెట్టి వెంకటరమణ, ఆయన సతీమణి శ్రీలక్ష్మి, కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదాశీర్వచనం చేసి, దేవస్థానం తరపున శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేసి సత్కరించారు.దేవస్థానం అభివృద్ధికి భక్తులు అందిస్తున్న విరాళాలు ఆలయ సేవా కార్యక్రమాల విస్తరణకు దోహదపడతాయని దేవస్థానం అధికారులు తెలిపారు.

## 29న పలు ప్రాంతాలకు తాగునీటి సరఫరా నిలిపివేత

విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త :

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) తూర్పు జోన్ పరిధిలోని 11, 12 వార్డులలో ఈ నెల 29న తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. శిరిడి సాయిబాబా మందిరం నుంచి సూర్యతేజ నగర్ వరకు కొత్తగా నిర్మించిన డీఐ పైప్‌లైన్‌కు ఇంటర్ కనెక్షన్ పనులు చేపట్టనున్న నేపథ్యంలో ముడసర్లోవ రిజర్వాయర్‌లో పంపింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు జీవీఎంసీ మంచినీటి సరఫరా మెయింటెనెన్స్ విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్ సుధాకర్ తెలిపారు.దీంతో 11వ వార్డు పరిధిలోని పార్వతీనగర్, టీఐసీ పాయింట్, వికలాంగుల కాలనీ, భరత్‌నగర్ ప్రాంతాలతో పాటు 12వ వార్డు పరిధిలోని ఓల్డ్ పోలీస్ స్టేషన్ రోడ్డు, లీలాసుందర్ నగర్, దుర్గానగర్, లక్ష్మీనగర్, నెహ్రూనగర్ తదితర ప్రాంతాలకు మంచినీటి సరఫరా నిలిచిపోనుంది.ప్రజలు ఈ అసౌకర్యాన్ని సహకారంతో స్వీకరించాలని జీవీఎంసీ కోరింది. అత్యవసర అవసరాలు ఉన్న ప్రాంతాలకు అవసరాన్ని బట్టి నీటి ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయనున్నట్లు కార్యనిర్వాహక ఇంజనీర్ సుధాకర్ తెలిపారు.

## పార్లమెంట్ నిర్మాణ సారధుల సమాచార కమిటీ సభ్యులుగా తుమ్మల



నక్కపల్లి/అడ్డు రోడ్డు, ప్రభాతవార్త

మండలంలోని ఉద్దండపురం గ్రామానికి చెందిన మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్యామ్ కిషోర్‌ని అనకాపల్లి పార్లమెంటరీ నిర్మాణ సారదుల సమాచార సేకరణ కమిటీ సభ్యులుగా ఎంపికయ్యారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నియమించారు. ఈ సందర్భంగా గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు అమలకంటి హరికృష్ణ ఆధ్వర్యంలో కూటమి నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి నక్కపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు వెలగా సుధాకరరావు, మండల సహాయ కార్యదర్శి సఖిరెడ్డి గణపతి, గ్రామ మాజీ సర్పంచ్ పేకేటి రాజారావు, మాజీ ఉప సర్పంచులు పొడగట్ల సన్యాసిరావు, బొల్లం రమణ, జనసేన నాయకులు మేకల సాయి, పేకేటి లచ్చబాబు, పొడగట్ల రాజు, గొల్లపల్లి రాజు, బూత్ ఏజెంట్లు నాగసాయి, శివ, దుర్గాప్రసాద్, జనసైనుకులు శివయ్య, దివాణం, వెంకటేష్, అప్పలరాజు, రామదాసు, శ్రీను, సత్తిబాబు అభినందించారు.

## నేడు పాయకరావుపేట నియోజకవర్గంలో మంత్రులు పర్యటన..

### పలు కార్యక్రమాలకు శంకుస్థాపన

నక్కపల్లి, ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాల్లో వివిధ అభివృద్ధి పనులకు గాను శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టే నేపథ్యంలో ఆదివారం ఉదయం రాష్ట్ర హోం శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో నక్కపల్లి మండలం బోయపాడు, పెద్ద తీనార్ల శివారు దొండవాక, బోయపాడు వద్ద రాష్ట్ర రోడ్లు, భవనాల, మౌలిక సదుపాయాల శాఖ మంత్రిగా బి.సి. జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు పాయక్రోపేటి నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఉదయం 11 గంటలకు నక్కపల్లి మండలం ఉద్దండపురం గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు చేతుల మీదుగా ప్రారంభిస్తారని చెప్పారు. ఎస్.రాయవరం మండలం సోముదేపల్లి రిటర్నింగ్ వాల్‌కు మంత్రులు శంకుస్థాపన తోపాటు వరాహ నదిపై ఉన్న పెనుగొల్లు గ్రోయిన్ ను ప్రారంభిస్తారని ఇంత ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పార్టీ కార్యకర్తలకు కూటమి నాయకులకు పిలుపునిచ్చారు.

## పెదపాడులో పెద్దకర్మకు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ హాజరు

### దివంగతురాలికి నివాళి.. కుటుంబ సభ్యులకు పరామర్శ



అచ్యుతాపురం జూన్ 27 ప్రభాతవార్త

అచ్యుతాపురం మండలంలోని పెదపాడు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన మాజీ జడ్పీటీసీ సభ్యులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు జనపరెడ్డి శ్రీనివాసరావు పిన్ని, అలాగే డాక్టర్ విజయ్ భాస్కర్ తల్లి పెద్దకర్మ కార్యక్రమం శనివారం వారి స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ హాజరై దివంగతురాలి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాదాన్ని ధైర్యంగా ఎదుర్కొనేందుకు మనోధైర్యంతో ముందుకు సాగాలని వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి జూలై 10న చలో కలెక్టర్ కార్యాలయం

అచ్యుతాపురం, జూన్ 27 ప్రభాతవార్త



అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం జూలై 10న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టనున్న 'చలో కలెక్టర్ ఆఫీస్' ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు అచ్యుతాపురం, హరిపాలెం, మడుతూరు ప్రాంతాల్లో నిర్వహించిన అంగన్వాడీ సెక్టార్ సమావేశాల్లో సీఐటీయూ అచ్యుతాపురం మండల కన్వీనర్ కె.సోమునాయుడు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల కార్యదర్శి పి.నారాయణమ్మ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐసీడీఎస్ లక్ష్యాలకు విరుద్ధంగా అనేక యాప్‌లను ప్రవేశపెడుతున్నాయని వారు విమర్శించారు. ఇప్పటికే పోషణ ట్రాకర్, బాల సంజీవని యాప్‌ల ద్వారా సెంటర్ల నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. తాజాగా తీసుకొచ్చిన 'నవచేతన' యాప్‌తో ప్రీ-స్కూల్ విద్య పూర్తిగా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. నవచేతన యాప్‌ను వెంటనే రద్దు చేయాలని, అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు, వేతనంతో కూడిన మెడికల్ లీవులు కల్పించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న టీఏ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పెన్షన్, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సామాజిక భద్రతా సౌకర్యాలు అమలు చేయాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం చేపట్టనున్న ఆందోళన కార్యక్రమానికి అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని నాయకులు పిలుపునిచ్చారు. సమావేశాల్లో వరలక్ష్మి, పద్మ, అంబికా, హేమలత, సత్యవతి, రేవతి, కృప తదితరులు పాల్గొన్నారు.

## గొర్ల బాబురావుకి ఘన నివాళులు



నక్కపల్లి, ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అనుబంధాల సమన్వయ సంఘాల నాయకుడు స్వర్గీయ గొర్ల బాబురావు కి పార్టీ శ్రేణులు అభిమానులు పలు కార్మిక సంఘాలకు చెందిన ప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు. ముందుగా రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు మండలం లోని బుచ్చిరాజుపేటలో ఉన్న బాబురావు కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం స్వర్గీయ గొర్ల బాబురావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాబురావు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ ఒక ధైర్యవంతం కలిగిన నాయకుడిని పార్టీలో కోల్పోయామని ఇది చాలా బాధాకరమైన విషయం అని అన్నారు. నివాళులు అర్పించిన వారిలో చిక్కాల రామారావు, ఎంపీ బాబురావు కుమారుడు గొల్ల సాయి కార్తీక్, శ్రీపతి రాజు, రాజసాని దత్తుడు రాజు, సేనం నరసింహమూర్తి, గొర్ల నరసింహమూర్తి, లోడగల చంద్రరావు, ఎలమంచిలి తాతబాబు, మాత గురునాథరావు, బొల్లం బాబ్జి, జనపరెడ్డి శేషారత్నం, మామిడి చంటి, కోటవురట్ల రమేష్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

## వడ్డాదిలో 'వనం-మనం': పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ

బుచ్చయ్యపేట జూన్ 27 ప్రభాతవార్త



వడ్దాది గ్రామంలోని కస్తూరిబా బాలికల ఉన్నత పాఠశాలలో "వనం-మనం" కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో పలు రకాల మొక్కలను నాటి పచ్చదనం పెంపొందించేందుకు కృషి చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే విస్తృతంగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, వడ్దాది గ్రామ కూటమి నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

## అనకాపల్లి అప్సర ఐకాన్ అవార్డులను ఆవిష్కరించిన సీఐ వెంకటనారాయణ



అనకాపల్లి జూన్ 27, ప్రభాతవార్త

పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఈనెల 27, 28 తేదీలలో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న అనకాపల్లి అప్సర అనకాపల్లి ఐకాన్ అనే మెగా ఈవెంట్ అవార్డులను అనకాపల్లి ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ ఆవిష్కరించారు. శనివారం ఉదయం ఉత్సాహభరితంగా ఈవెంట్ ప్రారంభమైంది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా 80 మంది అభ్యర్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈవెంట్ నిర్వాహకులు ఈవెంట్ పాల్గొన్న అభ్యర్థులను సీఐ వెంకటనారాయణకు పరిచయం చేశారు. అభ్యర్థులకు కబడ్డీ పోటీలు, టగ్ ఆఫ్ వార్, ఫన్ గేమ్స్‌ను నిర్వాహకులు నిర్వహించారు. మహిళా విభాగంలో 60 మంది, పురుషుల విభాగంలో 40 మంది హాజరయ్యారని నిర్వాహకులు తెలిపారు. అనకాపల్లి అప్సర అనకాపల్లి ఐకాన్ మెగా ఈవెంట్ ఆదివారం ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు సాగుతున్నాయని కంటెంట్ క్రియేటర్స్ 2026 ప్రోగ్రాం నిర్వాహకులు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



అనకాపల్లి, జూన్ 27, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, భూగర్భ జలాలను పర్యావరణాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా హరిత హారం కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం అనకాపల్లి వై- జంక్షన్ వద్ద సింహాద్రి సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ పరిధిలో సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ విభాగం ఆధ్వర్యంలో సిఐఎస్ఎఫ్ అధికారులు, జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్‌లతో కలసి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ప్రతి మొక్క - మన భవిష్యత్తు అనే నినాదంతో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతాలలో కాలుష్య నివారణకు, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి పచ్చదనం ఎంతో అవసరమని, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా, భవిష్యత్తు తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. దేశ సంపద పరిశ్రమల భద్రతతో పాటు ప్రకృతిని కాపాడుకోవడం కూడా ఒక సామాజిక బాధ్యత అన్నారు. ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో మొక్కల పాత్ర ఎంతో కీలకమని, పర్యావరణాన్ని రక్షించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా మొక్కలు నాటాలని, భావితరాలకు స్వచ్ఛమైన గాలిని, పచ్చని పరిసరాలను అందించడం మన అందరి కర్తవ్యమని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలను నాటి పర్యావరణాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, మున్సిపల్ జోనల్ కమిషనర్, జిల్లా అధికారులు, సిఐఎస్ఎఫ్ అధికారులు, జవాన్లు ఎన్‌టిపిసి ప్రతినిధులు, సిబ్బంది అందరూ కలిసి స్వయంగా గుంతలు తవ్వి, వివిధ రకాల మేలుజాతి మొక్కలను నాటారు.

## దొంగతనాలకు పాల్పడుతున్న మహిళా నిందితురాలి అరెస్ట్

### రెండున్నర తులాల బంగారు సూత్రాలతో కూడిన పుస్తెలత్రాడు, రూ.14,000 నగదు రికవరీ

అనకాపల్లి, జూన్ 27, ప్రభాతవార్త



అనకాపల్లి పట్టణంలో ఆటోల్లో ప్రయాణించే మహిళలను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న ఒక అంతర్జిల్లా మహిళా దొంగను అనకాపల్లి టౌన్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. నిందితురాలి నుండి దొంగిలించిన బంగారు ఆభరణాలు, నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను అనకాపల్లి సీఐ టౌన్ ప్రేమ్ కుమార్ వెల్లడించారు. అనకాపల్లి పట్టణం, శంకరం రైల్వే బ్రిడ్జి సమీపంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో సబ్బవరం నుండి అనకాపల్లికి ఆటోలో వస్తున్న ఓ మహిళ పోలీసులను చూసి కంగారుపడి, ఆటో దిగి నడుచుకుంటూ వెళ్లేందుకు ప్రయత్నించింది. అనుమానం వచ్చిన పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని విచారించగా, పలు దొంగతనాల ఉదంతాలు వెలుగులోకి వచ్చాయి. నిందితురాలు విజయనగరం జిల్లా కొత్తవలస గ్రామం గంట మీనా(32) పోలీసుల విచారణలో నిందితురాలు అనకాపల్లి పట్టణంలో జరిగిన రెండు ప్రధాన దొంగతనాలలో తన ప్రమేయం ఉన్నట్లు తెలిపిందని అన్నారు. ఈనెల 11న భీమునిగుమ్మం ప్రాంతంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళల్లో ఒకరి సంచిని బ్లేడ్‌తో కోసి, అందులో ఉన్న రూ.20,000 నగదును దొంగిలించింది. ఈనెల 17న రైల్వే స్టేషన్ అండర్ బ్రిడ్జి వద్ద ఆటో ఎక్కిన వృద్ధురాలిని అనుసరిస్తూ, గాంధీనగర్ మోర్ షాపు సమీపంలో ఆమె మెడలో ఉన్న సుమారు రెండున్నర తులాల బంగారు సూత్రాల తాడును అపహరించింది. నిందితురాలినుంచి సుమారు రెండున్నర తులాల బంగారు సూత్రాలతో కూడిన పుస్తెల తాడు. రూ.14,000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనకాపల్లి టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో, ఈ అరెస్టు సొత్తు రికవరీని సమర్థవంతంగా పూర్తి చేసిన టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ అల్లు వెంకటేశ్వరరావు, పోలీస్ సిబ్బంది సంతోష్ కుమార్, మహిళా పోలీస్ సిబ్బంది ఉమ, గిరిజలను ఉన్నతాధికారులు అభినందించారు.

## గొర్ల బాబురావుకి ఘన నివాళులు



నక్కపల్లి, ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అనుబంధాల సమన్వయ సంఘాల నాయకుడు స్వర్గీయ గొర్ల బాబురావుకి పార్టీ శ్రేణులు, అభిమానులు, పలు కార్మిక సంఘాలకు చెందిన ప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు. ముందుగా పాయకరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి, దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జ్ వీసం రామకృష్ణలు కలిసి మండలంలోని బుచ్చిరాజుపేటలో ఉన్న బాబురావు కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం స్వర్గీయ గొర్ల బాబురావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి మీకు అండగా ఉంటామని చెప్పారు. నివాళులు అర్పించిన వారిలో మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలాగా ఈశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు గొర్ల గోవిందు, పార్టీ రాష్ట్ర రైతు కార్యదర్శి సూరకాసుల గోవిందు, పార్టీ జిల్లా నాయకులు పొడగట్ల పాపారావు, మామిడి బాబ్జి, ఎలమంచిలి మధు, గోవిందు, విజయవాడ దుర్గ, కోటవురట్ల పైలా రమేష్, వెంకటేశ్వరరావు, భార్గవ్ తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## గురుకులంలో మొక్కలు నాటే కార్యక్రమం

గొలుగొండ జూన్ 27, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని అనకాపల్లి పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు అన్నారు. పచ్చదనం పెంపొందించే కార్యక్రమంలో భాగంగా స్థానిక గురుకుల పాఠశాల బీసీ హాస్టల్‌లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. గురుకుల పాఠశాలలో ఎంజిఎన్ఆర్జిఎస్ కింద మంజూరైన 4675 మొక్కలను హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలన్నారు. మొదట విడుదగా కళాశాలలో 950 మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. వీటిలో పరివేక్షణ పూర్తిగా కళాశాల హార్టిఫుల్ నెస్ వస్తే చూస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు, పిఎసిఎస్ అధ్యక్షులు చిటికెల సాంబమూర్తి, ఏపిఓ సూర్య మని, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్, ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు, విద్యా కమిటీ చైర్మన్ చిట్ల చలపతి సంస్థ ప్రతినిధులు, సచివాలయం, ఎనర్జీ సిబ్బంది పాల్గొన్నారు.

## చురుగ్గా ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ

### పేట పట్టణంలో టీడీపీ నేతల సుడిగాలి పర్యటన

### ఇంటింటికీ ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ

పాయకరావుపేట జూన్ 27, ప్రభాతవార్త



ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం పేట పట్టణంలో టిడిపి నాయ కులు పలువురు శనివారం విస్తృత పర్యటన చేశారు. రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు పట్టణ టీడీపీ అధ్యక్షులు యాల్ల వరహాలు బాబు ఆధ్వర్యంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, మండల టీడీపీ అధ్యక్షులు చెంచలపు ప్రదీప్(పద్దు) సహా ఆ పార్టీ నాయకులు పలువురు పట్టణంలోని పలు బూత్‌లలో ఇంటింటికి తరలి వెళ్లి కొత్త ఓట్లు నమోదు శ్రీకారం చుట్టారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ బిఎల్వోలు సహా టిడిపి శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను అందజేసి వాటి వినియోగంపై అవగాహన కల్పించారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ఓటర్లశీతా తమ వివరాలను సకాలంలో నమోదు చేసుకోవాలని టీడీపీ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు గొల్లపల్లి నాగు, పట్టణ ఉపాధ్యక్షులు చెరుకూరి పేర్రాజు, శ్రీరాంపురం పిఎసిఎస్ చైర్పర్ పర్సన్ చిక్కాల శ్రీను, ఐటీడీపీ నాయకుడు బోలిశెట్టి నాగేశ్వరరావు, చవితిన పండు, కర్రి జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షిద్దాం, ఎంపీడీవో మీనా కుమారి

ఎస్ రాయవరం, జూన్ 27, ప్రభాతవార్త

మండలంలో తిమ్మాపురం గ్రామంలో కస్తూర్బా బాలికల వసతి గృహం ఆవరణలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఇన్స్టిట్యూషనల్ ప్లాంటేషన్ కార్యక్రమంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని శనివారం ఎంపీడీవో మీనా కుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షణ చేయడంలో తమవంతు బాధ్యత నిర్వర్తించాలన్నారు. ఈ హాస్టల్ ఆవరణలో సుమారు 100 మొక్కలు నాటడం జరిగిందని, 8 రకాలైన పండ్ల తోటల మొక్కలు నాటడం జరిగిందన్నారు. అనంతరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమలుకంటి అబద్ధం మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించేందుకు విస్తృతంగా మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో.. డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ, ఏపీవో ఎరకయ్య పీఏసీఎస్ అధ్యక్షులు, గుర్రం రామకృష్ణ మాజీ సర్పంచ్ గోవిందు, కస్తూర్బా హాస్టల్ ప్రిన్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## కోనవానిపాలెం ఎలిమెంటరీ పాఠశాల భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం.బాలాజీ



ఎస్.రాయవరం, జూన్ 27, ప్రభాతవార్త

మండలంలో తిమ్మాపురం శివారు కోనవానిపాలెం గ్రామంలోని ఎలిమెంటరీ పాఠశాల భవన నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం.బాలాజీ ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల భవనం అందుబాటులో లేకపోవడంతో గ్రామంలో వున్నా రామాలయం గుడిలో తరగతులు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. చిన్నారులకు సరైన విద్యా వాతావరణం కల్పించాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. రాష్ట్ర హోంమంత్రి సొంత నియోజకవర్గంలోనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడకుండా, నిలిచిపోయిన పాఠశాల భవన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యా వాతావరణం, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించే వరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగిస్తామని ఎం.బాలాజీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ నాయకుడు నానాజీ విద్యార్థులు, విద్యార్థులతల్లిదండ్రులు, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## కశింకోట మండలంలో ఆటోలపై ప్రత్యేక తనిఖీలు

### నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలకు జరిమానాలు

కసింకోట, జూన్ 27, ప్రభాతవార్త;



కశింకోట మండల పరిధిలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాల అమలులో భాగంగా ఈరోజు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ హసీనా సుల్తానా, కశింకోట పోలీసుల సహకారంతో ఆటోరిక్షాలపై ప్రత్యేక తనిఖీ (స్పెషల్ డ్రైవ్) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటోలకు సంబంధించిన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్, పర్మిట్ తదితర పత్రాలను పరిశీలించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన అవసరమైన పత్రాలు లేని ఆటో వాహనాలను గుర్తించి మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఏఎంవిఐ హసీనా మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా అన్ని చెల్లుబాటు అయ్యే పత్రాలను వెంట ఉంచుకోవాలని, ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని హెచ్చరించారు. కశింకోట పోలీసులు కూడా వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## జులై 2న రావు గోపాలరావు కళాక్షేత్రం ప్రారంభం



అనకాపల్లి, జూన్ 27, ప్రభాత వార్త

అనకాపల్లి పట్టణంలో మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కృషితో సుమారు రూ.3.5 కోట్ల వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలు, నూతన హంగులతో ఆధునికీకరించిన విఎంఆర్‌డిఏ శ్రీ రావు గోపాల రావు కళా కేంద్రం ప్రారంభోత్సవం జూలై 2వ తేదీ సాయంత్రం 4.00 గంటలకు ఘనంగా ప్రారంభం కానుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి కళా కేంద్రం ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొని ఆధ్యాత్మిక ప్రవచనాలతో కళాక్షేత్రాన్ని ప్రారంభిస్తారు. అనకాపల్లి ప్రజలకు సాంస్కృతిక, సాహిత్య, కళారంగ కార్యక్రమాలకు చిరస్మరణీయ వేదికగా నిలిచేలా అత్యాధునిక సాంకేతిక సదుపాయాలు, విశాలమైన సమావేశ మందిరం, మెరుగైన వసతులతో కళా కేంద్రాన్ని అభివృద్ధి చేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి పట్టణ ప్రజలు, కళాకారులు, సాహితీవేత్తలు, విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు, పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని కూటమి నాయకులు విజ్ఞప్తి చేశారు.

## తాళ్లపాలెం గురుకుల పాఠశాలలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్

కసింకోట, జూన్ 27, ప్రభాతవార్త



కసింకోట మండలంలో డాక్టర్ అంబేద్కర్ గురుకులం పాఠశాల తాళ్లపాలెంలో అనంత అరణ్య కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం కార్యక్రమం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. స్కూల్ నందు 1650 మొక్కలు అనంత అరణ్య కార్యక్రమంలో స్కూలు విద్యార్థులు, స్కూలు సిబ్బంది అందరూ పిల్లలు అంబేద్కర్ గురుకులం పాఠశాల తాళ్లపాలెంలో అనంత అరణ్య పథకంలో భాగంగా మొక్కలు నాటడం మొక్కలు నాటి జీవవైవిధ్యం పార్క్ తయారు చేసి కార్యక్రమం నిర్వహించారు. అన్ని రెసిడెన్సి లాస్ట్ లో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది హార్ట్ ఫుల్ లెస్ ఫౌండేషన ఫౌండేషన్, సిఎన్ఎఫ్ సభ్యులు స్కూల్స్ ప్రిన్సిపల్స్, సి.ఎన్ ఎఫ్ సౌజన్యంతో ఈ కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ డ్వామా పిడి నిర్మల దేవి, అడిషనల్ పీ డీ మణికుమార్, తాళ్లపాలెం ప్రిన్సిపల్, ఎంపీడీవో సిహెచ్ చంద్రశేఖర్ రావు, ఏపీవో శ్రీనివాసరావు, హాట్ ఫుల్ నెస్ ఫౌండేషన్ సభ్యురాలు చిన్మయి, ఏపీ సీఎం ఎఫ్ పిడి లచ్చన్న, తాళ్లపాలెంలో కూటమి ప్రభుత్వ నాయకులు పాల్గొన్నారు.

## పుత్తడిగైరంపేటలో వరి విత్తనాలు పంపిణీ



గొలుగొండ జూన్ 27, ప్రభాతవార్త

రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేయడంతో నారుమడులు అనుకూల వాతావరణంలో వేసుకునేందుకు అవకాశం ఉంటుందని మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి రూపలనాయుడు అన్నారు. పుత్తడి గైరంపేట పంచాయతీలో శనివారం స్వర్ణ వార్డు సచివాలయంలో రైతులకు వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రైతులంతా వరి విత్తనాలు తీసుకొని సకాలంలో వరి నారుమడులు వేసుకోవాలన్నారు. రైతుకు మేలు చేసేందుకే ప్రభుత్వం ముందస్తుగా అన్ని గ్రామ సచివాలయాల్లో విత్తనాలు సిద్ధం చేసిందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చల్ అసిస్టెంట్ ఈశ్వరి, పుత్తడి నారాయణరావు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఎంపీ విజయ్‌కు ఘనస్వాగతం... కెడర్ సన్నద్ధం

గొలుగొండ జూన్ 27, ప్రభాతవార్త



రాజ్యసభ ఎంపీ చింతకాయల విజయ్ కు గ్రాండ్ వెల్కమ్ చెప్పేందుకు మండల టిడిపి ఆధ్వర్యంలో శనివారం ముఖ్య నాయకులతో సమీక్ష నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు చిటికెల తారక వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రమాణ స్వీకారం చేసిన రాజ్యసభ ఎంపీ చింతకాయల విజయ్‌కు ఘన స్వాగతం పలికేందుకు క్యాడర్ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. విశాఖ ఎయిర్ పోర్ట్ నుంచి స్వాగతం పలుకుతూ భారీ కాన్వాయ్ గా నర్సీపట్నం స్వాగతించాలని అన్నారు. ముఖ్య నాయకులు ప్రతి పంచాయతీ నుంచి తరలివెళ్లి స్వాగతం పలుకుదామని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా టిడిపి పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, పిఏసిఎస్ అధ్యక్షులు చిటికెల సాంబమూర్తి, భీమిరెడ్డి సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లు రాంబాబు కొల్లి సత్యనారాయణ, సుర్ల బాబ్జి, 27 గ్రామపంచాయతీల గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.




## రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో డ్రోన్ల నిషేధం

విశాఖపట్నం, జూన్ 27 ప్రభాతవార్త

నగరంలో రాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టమైన చర్యలు పోలీసులు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఈనెల 29, మధ్యాహ్నం 2 గంటల నుంచి జూలై 1, 2026 మధ్యాహ్నం 2 గంటల వరకు (48 గంటలు) విశాఖ నగరంలోని నిర్దిష్ట ప్రాంతాన్ని తాత్కాలిక రెడ్ జోన్‌గా ప్రకటించారు.విమానాశ్రయం నుంచి బీచ్ రోడ్డులోని నోవోటెల్ హోటల్ వరకు 2 కిలోమీటర్ల పరిధిలో డ్రోన్ కెమెరాల వినియోగాన్ని పూర్తిగా నిషేధించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రోన్లను ఎగురవేయరాదని సీపీ శంఖబ్రతబాగ్చి స్పష్టం చేశారు.ఆదేశాలను ఉల్లంఘించే డ్రోన్ ఆపరేటర్లు లేదా వ్యక్తులపై ఎయిర్‌క్రాఫ్ట్ చట్టం-1934 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రపతి పర్యటన విజయవంతంగా, భద్రంగా సాగేందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే రాష్ట్రపతి వచ్చే సమయంలో, వెళ్లే సమయంలో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని కోరారు.

## ఎమర్జెన్సీ ప్రజాస్వామ్య హత్యకు నిదర్శనం: సోము వీర్రాజు

### ఆనందపురంలో 'సంవిధాన్ హత్య దివాస్' కార్యక్రమం నిర్వహణ -ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాట యోధులకు ఘన సన్మానం

ఆనందపురం, జూన్ 27, ప్రభాతవార్త:



దేశ ప్రజాస్వామ్య చరిత్రలో 1975 జూన్ 25న విధించిన ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయమని, ఆ కాలంలో రాజ్యాంగ విలువలు, పౌర హక్కులు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఏపీ బీజేపీ శాసనమండలి ఫ్లోర్ లీడర్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన 'సంవిధాన్ హత్య దివాస్' (ప్రజాస్వామ్య హత్య దినం) కార్యక్రమంలో భాగంగా శనివారం ఆనందపురంలోని కింగ్స్ ఫంక్షన్ హాల్‌లో –ది డార్క్ ఎస్ట్రేడ్ ఇన్ ది హిస్టరీ ఆఫ్ ఇండియా' పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎం.ఎం.ఎన్. పరశురామరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జి చక్రవర్తి నిర్వహించగా, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుల ఆధ్వర్యంలో కార్యక్రమం సాగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సోము వీర్రాజు, ఎమర్జెన్సీ కాలంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడి అరెస్టై జైళ్లలో నిర్బంధానికి గురైన ఉత్తరాంధ్ర జిల్లాల దేశభక్తులను ఘనంగా సన్మానించారు. వారి త్యాగాలను గుర్తు చేస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణలో వారు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన మాట్లాడుతూ, అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ కారణంగా దేశవ్యాప్తంగా పౌర హక్కులు హరించబడ్డాయని పేర్కొన్నారు. అప్పటి జనతా పార్టీ నాయకులు జయప్రకాశ్ నారాయణ్, అటల్ బిహారీ వాజ్‌పేయి, లాల్ కృష్ణ అద్వానీ, అలాగే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎం. వెంకయ్య నాయుడు వంటి నాయకులను అక్రమంగా నిర్బంధించారని గుర్తుచేశారు. ప్రజలకు వాస్తవాలు తెలియకుండా ఉండేందుకు పత్రికా స్వేచ్ఛను అణచివేసి, కొన్ని మీడియా సంస్థలపై ఆంక్షలు విధించడంతో పాటు పత్రికా కార్యాలయాలకు విద్యుత్ సరఫరాను కూడా నిలిపివేసిన ఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఎమర్జెన్సీ కాలం నుంచి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, భావితరాలకు ఆ చరిత్రను తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైడి వేణుగోపాలరావు, రాష్ట్ర కార్యదర్శి కే. సురేంద్రమోహన్, రాష్ట్ర కోశాధికారి ఎం. నాగేంద్ర, బీజేపీ విజయనగరం జిల్లా అధ్యక్షుడు రాజేష్ వర్మ, విశాఖ జిల్లా ఇన్‌చార్జి బి.శ్రీనివాస్, ఆనందపురం మండల అధ్యక్షురాలు విజయ, నాయకులు ఉప్పాడ అప్పారావు, ప్రసాదరావు పట్నాయక్ పాల్గొన్నారు.

## మే నెల పోలీసుల రికవరీ మేళా..

### రూ.1.06 కోట్ల చోరీ సొత్తు స్వాధీనం

విశాఖపట్నం, జూన్ 27 ప్రభాతవార్త



మే నెలలో నమోదైన ఆస్తి నేరాలపై పోలీసులు చేపట్టిన ప్రత్యేక చర్యలలో రూ.1.06 కోట్ల చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. శనివారం పోలీస్ కమిష నర్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పోలీస్ కమిషన శంఖ బ్రత బాగ్చి మాట్లాడుతూ సమగ్ర దర్యాప్తు నిర్వహించి 68 నేరాల కేసుల్లో 48 కేసులలో పురోగతి సాధించారని తెలిపారు. ఈ కేసుల్లో 59 మంది నిందితులను అరెస్టు చేసి రూ.31.14 లక్షల విలువైన ఆస్తిని స్వాధీనం చేసుకున్నామన్నారు. అదనంగా, సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 503 మిస్సింగ్ మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు అందించేందుకు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.74.45 లక్షలు. మొత్తంగా మే నెలలో రూ.1,06,59,121 విలువైన ఆస్తులను పోలీసులు రికవరీ చేశారు.ఈ కేసుల్లో ఒక హత్య--దోపిడీ కేసు, రెండు దోపిడీ కేసులు, ఏడు చైన్ స్నాచింగ్ కేసులు, పది మోటార్‌సైకిల్ చోరీలు, ఒక వ్యాన్ చోరీతో పాటు 25 సాధారణ చోరీ కేసులు ఉన్నాయి. స్వాధీనం చేసుకున్న ఆస్తుల్లో 1.02 కిలోల బంగారం,1.01 కిలోల వెండి,రూ.1.72 లక్షల నగదు, 10 మోటార్‌సైకిళ్లు, ఒక వ్యాన్,506 మొబైల్ ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్, 90 కిలోల రాగి కేబుల్ ఉన్నాయి.నేరాల నివారణలో భాగంగా మే నెలలో నగరవ్యాప్తంగా 367 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా, 367 అవగాహన సమావేశాలు నిర్వహించారు. నేరాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక పహారా నిర్వహించడంతో పాటు డ్రోన్ బీట్స్ ద్వారా నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఇప్పటి వరకు మొత్తం 10,875 మొబైల్ ఫోన్లను, రూ.16.31 కోట్ల విలువైన ఆస్తిని రికవరీ చేసినట్లు అధికారులు వెల్లడించారు. మొబైల్ ఫోన్లు పోయిన వారు తప్పనిసరిగా సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలన్నారు.

## ప్రాణ రక్షణకే హెల్మెట్ నిబంధన

### రైడర్, పిలియన్ రైడర్లకు అవగాహన కల్పించిన ఏసీపీ భవ్యారెడ్డి -పాత గాజువాక జంక్షన్లో తనిఖీలు

గాజువాక,జూన్ 27,ప్రభాతవార్త



ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే రైడర్‌తో పాటు వెనుక కూర్చునే (పిలియన్) ప్రయాణికుడు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఏసీపీ (జోన్-2) భవ్యారెడ్డి స్పష్టం చేశారు. పాత గాజువాక జంక్షన్లో శనివారం సాయంత్రం హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను ఆపి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకపోవడం వల్లే ద్విచక్ర వాహనదారులు ఎక్కువగా మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బైక్ నడిపేవారితో పాటు వెనుక కూర్చునే వారు కూడా నాణ్యమైన ఐఎస్ఐ మార్కు గల హెల్మెట్లను ధరించినప్పుడే ప్రాణాలకు రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గాజువాక ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ షేక్ హుస్సేన్, సబ్ ఇన్‌స్పెక్టర్ శాంతారామ్, సిబ్బంది పాల్గొన్నారు.

## పానిహాటి చిడా-దహి మహోత్సవం ఘనంగా నిర్వహణ

### శ్రీ శ్రీ నితాయి గౌరంగా విగ్రహాలకు మహాభిషేకం

ఆనందపురం, జూన్ 27, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలోని గంభీరం ఐఐఎం రోడ్డు పక్కన ఉన్న హరే కృష్ణ వైకుంఠంలో, విశాఖపట్నం హరే కృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో పానిహాటి చిడా-దహి మహోత్సవం, మహాభిషేక కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రాధా మధన మోహన్ మందిరంలో కొలువై ఉన్న శ్రీ శ్రీ నితాయి గౌరంగా (శ్రీ కృష్ణ బలరాం) విగ్రహాలకు శనివారం ఉదయం ప్రాతఃకాలంలో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. వివిధ రకాల ఫలాలు, ఫలరసాలు, సుగంధ పుష్పాలు, సప్తనదుల జలాలు, పంచగవ్యాలతో వేదమంత్రోచ్చారణల నడుమ హరినామ సంకీర్తనలతో అభిషేకం జరిపారు. ఈ ఆధ్యాత్మిక వేడుకను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై దివ్యానుభూతిని పొందారు. ఈ సందర్భంగా హరే కృష్ణ మూవ్‌మెంట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ యదురాజా దాస భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, శ్రీ నిత్యానంద ప్రభువు కృపాకటాక్షంతో శ్రీ రఘునాథ దాస్ గోస్వామికి ప్రసాదమైన పానిహాటి చిడా-దహి మహోత్సవం వైష్ణవ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన ఉత్సవమని తెలిపారు. ఈ మహోత్సవం భక్తి, వినయం, సేవాభావాలకు ప్రతీకగా నిలుస్తుందని వివరించారు. కార్యక్రమంలో మహాభిషేకం, ఆధ్యాత్మిక ప్రవచనం, మంగళహారతి, పవిత్ర పానిహాటి చిడా-దహి మహాప్రసాదం పంపిణీ, భక్తులందరికీ మహాప్రసాద సేవ నిర్వహించారు. – హరినామ సంకీర్తనమే కలియుగ ధర్మం, భగవత్ కృపను పొందే సులభమైన మార్గం' అని ఆధ్యాత్మిక వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబరీష దాస భక్తులు పాల్గొన్నారు..

## అణగారిన వర్గాలకు వైకాపా అండ

### -జిల్లా పార్టీ కార్యాలయంలో ఎస్సీ నేతల సమావేశం

గాజువాక, ప్రభాతవార్త



బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు అన్నారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోనేల శివ రామకృష్ణ ఆధ్వర్యంలో ఎస్సీ నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ.. ప్రతి నియోజక వర్గం, మండలంలో ఉన్న దళిత సోదరులను కలుపుకుంటూ ముందుకు సాగుతామన్నారు. జిల్లా అధ్యక్షుడిగా తాను ఎల్లప్పుడూ అందరికీ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి, జిల్లా పరిశీలకురాలు భాగ్యశ్రీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్డుపూడి పరదేశి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో అణగారిన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేశారని గుర్తుచేశారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ నాయకులు విక్టర్, టేకేటి శ్రీను, ములకలపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో జాతీయ స్థాయి వాటర్ స్పోర్ట్స్ సందడి

### జూలై 4, 5న అస్మిత సౌత్ జోన్ ఛాంపియన్‌షిప్..

### 11 రాష్ట్రాల నుంచి 400 మంది మహిళా క్రీడాకారిణుల పోటీ

విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త



నగరంలోని గాంబీరం గెడ్డ రిజర్వాయర్ వేదికగా జూలై 4, 5 తేదీలలో అస్మిత సౌత్ జోన్ వాటర్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్-2026 ఘనంగా నిర్వహించనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక పోటీల్లో దేశంలోని 11 రాష్ట్రాలకు చెందిన సుమారు 400 మంది మహిళా క్రీడాకారిణు లు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఈ పోటీలకు ప్రవేశం పూర్తిగా ఉచితమని, విశాఖ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై క్రీడాకారిణులను ప్రోత్సహించాలని కెనోయింగ్ అండ్ కయాకింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు బలరాం నాయుడు కోరారు. భారతదేశంలో తొలిసారిగా నిర్వహిస్తున్న సౌత్ జోన్ వాటర్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌కు విశాఖపట్నం ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర కార్యదర్శి శివరెడ్డి మాట్లాడుతూ, కెనోయింగ్, కయాకింగ్ వంటి జలక్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. విద్యార్థులకు అన్ని భద్రతా ప్రమాణాలు పాటిస్తూ, లైఫ్ జాకెట్లు, రెస్క్యూ బోట్లు, శిక్షణ పొందిన కోచ్‌ల పర్యవేక్షణలో శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ క్రీడాకారులు వి.దాసారావు, గిరీష్ బాబు పోటీలకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యా ర్థులు, యువత, తల్లిదండ్రులు ఈ పోటీలను ప్రత్యక్షంగా వీక్షించి జలక్రీడలపై అవగాహన పెంపొందిం చుకోవడంతో పాటు తమ పిల్లలను ఈ క్రీడల వైపు ప్రోత్సహించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## ఎమర్జెన్సీ వీరుడు సుంకర నారాయణరావుకు సత్కారం

గాజువాక, జూన్ 27,ప్రభాతవార్త



1975లో దేశంలో ఎమర్జెన్సీ విధించి భారత ప్రజాస్వామ్యాన్ని అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఖూనీ చేశారని భాజపా ఎమ్మెల్సీ సోము వీర్రాజు విమర్శించారు. ఎమర్జెన్సీ సమయంలో రాజమండ్రి జైలులో తొమ్మిది నెలల పాటు నిర్బంధాన్ని అనుభవించిన గాజువాక నియోజకవర్గం కూర్మన్నపాలెం నివాసి సుంకర నారాయణరావును ఆయన శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ.. నాడు ఎమర్జెన్సీకి ఎదురుతిరిగిన జన్ సంఘ్ నాయకులను 18 నెలల పాటు జైళ్లలో పెట్టారని, పత్రికా స్వేచ్ఛను సైతం హరించారని ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడిన నారాయణరావు సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు (కేవీఎన్ఆర్), సోషల్ మీడియా కన్వీనర్ బొత్స దిలీప్ కుమార్, 77వ వార్డు అధ్యక్షుడు శ్రీను, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అప్పికొండ తీరంలో 'స్వచ్ఛ' శ్రమదానం

గాజువాక,జున్ 27,ప్రభాతవార్త




పర్యావరణ, సముద్ర జీవుల పరిరక్షణకు తీరాలను పరిశుభ్రంగా ఉంచడం అత్యంత అవసరమని గాజువాక అసిస్టెంట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక అప్పికొండ సముద్ర తీరంలో శనివారం నిర్వహించిన బీచ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. స్వచ్ఛ సర్వేక్షణ్, స్వచ్ఛభారత్‌లో భాగంగా తీరాల పారిశుధ్యంపై ప్రజల్లో అవగాహన పెంచాలని కోరారు. అనంతరం సంప్రభావ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, సెయింట్ ఆన్స్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కలిసి బీచ్‌లో శ్రమదానం చేశారు. తీరంలో పేరుకుపోయిన ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను ఏరివేసి దాదాపు ఒక ట్రక్కు చెత్తను పారిశుద్ధ్య కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు ఇ పి ఎస్ భాగ్యలక్ష్మి, వై.అనసూయ దేవి, ఏ. సంధ్యారాణి, సానిటరీ ఇన్స్పెక్టర్ కే. అప్పలరాజు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఆదర్శ్, చరిత్ర తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ జనరల్ ఫోర్‌మెన్ శ్రీదేవికి ఘన సన్మానం

గాజువాక,జూన్ 27,ప్రభాతవార్త



విశాఖ స్టీల్ ప్లాంట్‌లో సుదీర్ఘ కాలం పాటు జనరల్ ఫోర్‌మెన్‌గా సేవలు అందించి, ఈ నెల 30న ఉద్యోగ విరమణ చేయనున్న శ్రీదేవి ని స్టీల్ వైఎస్ఆర్టీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. యూనియన్ ఉపాధ్యక్షులు గొందేశీ అప్పలరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. శ్రీదేవి గత 39 ఏళ్లుగా ప్లాంట్ పురోభివృద్ధికి ఎంతో కృషి చేశారని, కార్మిక హక్కుల పోరాటా ల్లోనూ చురుగ్గా పాల్గొన్నారని కొనియాడారు. విధి నిర్వహణతో పాటు 'జి.ఎస్.ఆర్ ట్రస్ట్' ద్వారా పేదలకు సేవా కార్యక్రమాలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మంత్రి రాజశేఖర్, మార్డుపూడి పరదేశీ, నక్క వెంకటరమణ, పిట్టా రెడ్డి, సంపంగి ఈశ్వరరావు, పూతి పోలారెడ్డి, బోరా శశిభూషన్ రావు, వాసా అప్పల రెడ్డి, సేకునాల చంద్ర శేఖర్, శ్రీనివాసు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కవలల ఫ్యాషన్ షో...

విశాఖపట్నం, జూన్ 27 ప్రభాతవార్త



పోటా పోటీగా కవలుల ఫ్యాషన్ షో రిలయెన్స్ సెంట్రో వేదికగా కవలలో ఉన్న టాలెంట్ ప్రోత్సహించాలని ఉద్దేశంతో "ది ట్విన్స్ ఎడిట్" పేరుతో ఏర్పాటు చేసిన కార్యక్రమం కు విశేష స్పందన వచ్చిందని సెంట్రో ఎస్‌జీఎం వెంకట్ నారాయణ అన్నారు. సెంట్రో లో "ది ట్విన్స్ ఎడిట్" పేరుతో శనివారం సాయంత్రం ఫ్యాషన్ షో జరిగింది. ఇందులో పిల్లలు, యువతి యువకులు పదిహేను కవలలు పాల్గొన్నారు. ఈ కాంపిటీషన్ లో పాల్గొన్న ఔత్సాహిక కవలలు వారికి కు నచ్చిన ఒకే రకమైన వస్త్రాలు ధరించి పాల్గొనేందుకు సెంట్రో వారు అవకాశం కల్పించడం చెప్ప దగ్గ విషయం. ఈ కార్యక్రమంలో కవలలు చేసిన ర్యాంప్ వాక్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. క్విజ్, ఫ్యాషన్ షోతో పాటు ఇతర ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వెంకట్ నారాయణ మాట్లాడుతూ కవలల మధ్య ఉన్న ప్రత్యేక బంధం, స్టైల్ , వ్యక్తిత్వ వికాసం, ఈ ప్రదర్శన లో ప్రతి ఒక్కరికీ మరింత అర్థం అయింది అన్నారు. వారిలో మధ్య మంచి అనుబంధం వీక్షకులకి ఎంతో ఆకట్టుకుంది అన్నారు. అనంతరం విజేతలను ప్రకటించారు. ఈ పోటీలో ప్రథమ స్థానంలో శాన్వి, శైవి, ద్వితీయ స్థానంలో శ్రీ రమ్య, శ్రీ లిఖిత నిలిచారు. అనంతరం పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతులు, గిఫ్ట్ హ్యాంపర్లు అందచేసారు. ఈ కార్యక్రమంలో వాక్యతగా అదితి వ్యవహరించగా సంస్థ అడ్మిన్ మేనేజర్ ఎ.నర్సింగ్ రావు, డీఎం లావణ్య , వీఎం శివ , ఇతర ప్రతినిధులు సంతోష్, దినేశ్ తదితరులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయులు డాక్టర్ సూరజ్ ప్రకాష్

విశాఖపట్నం జూన్ 27 ప్రభాత వార్త



దాబాగార్డెన్స్ పరిధిలో గల భారత్ వికాస్ పరిషత్ విశాఖపట్నం శాఖ కార్యాలయ ప్రాంగణంలో భారత్ వికాస్ పరిషత్ వ్యవస్థాపకులు దివంగత డాక్టర్ సూరత్ ప్రకాష్ జి 105వ జయంతిని ఘనంగా నిర్వహించాము ఈ కార్యక్రమాన్ని భారత్ వికాస్ పరిషత్ జాతీయ స్థాయి ప్రతినిధి రమేష్ చంద్ జైన్ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు . అనంతరం ఆయన ప్రసంగిస్తూ భారత దేశ విద్యార్థులను దేశభక్తి కలిగిన పౌరులుగా తీర్చిదిద్దేందుకు భారత్ వికాస్ పరిషత్ అనే జాతీయ సామాజిక సాంస్కృతిక సేవా సంస్థను స్థాపించి తద్వారా డాక్టర్ సూరజ్ ప్రకాష్ చిరస్మరణీయులని పేర్కొన్నారు . సూరజ్ ప్రకాష్ స్థాపించిన భారత్ వికాస్ పరిషత్ నేడు భారతదేశమంతటా విస్తరించి 1200 శాఖలతో 1,50,000 మంది సభ్యులతో విరాజిల్లుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, సంస్థ అధ్యక్షులు సిహెచ్వి సత్యనారాయణ, కార్యదర్శి వి జవహర్, కోశాధికారి డి వెంకట్రావు సీనియర్ సభ్యులు జివిస్వి మాణిక్యాలరావు, వి ఆర్ సత్యనారాయణ, ఏ వెంకట్రావు, కెరఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ సర్వే వేగవంతం..

### ఓటరు ఫారాల పంపిణీలో పురోగతి -గంటా శ్రీనివాసరావు ఆదేశాలతో భీమిలి నియోజకవర్గంలో ముమ్మరంగా సర్వే

పిఎం పాలెం, జూన్ 27, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గ మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఓటరు సర్వే వేగంగా కొనసాగుతోంది. 54వ యూనిట్ ఇన్‌చార్జి రెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో బూత్‌ల వారీగా ఓటరు నమోదు ఫారాల పంపిణీ, సేకరణ కార్యక్రమం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. 263వ బూత్‌లో బీఎల్ఓ మధు, బీఎల్ఏ మామిడి రమణ ఆధ్వర్యంలో మొత్తం 850 ఎన్యూమరేషన్ ఫారాలు అందగా, వాటిలో 600 నుంచి 650 ఫారాలు పంపిణీ పూర్తయింది. మిగిలిన 200 నుంచి 250 ఫారాలను త్వరితగతిన పంపిణీ చేసి సర్వే పూర్తి చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 267వ బూత్‌లో బీఎల్ఓ శ్రీనివాసరావు, బీఎల్ఏ రియాజ్ ఆధ్వర్యంలో మొత్తం 824 ఫారాలు అందగా, ఇప్పటివరకు 731 ఫారాలు పంపిణీ చేశారు. ఇంకా 93 ఫారాలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కూడా త్వరలో పూర్తి చేసి ఎస్ఐఆర్ సర్వేను విజయవంతంగా ముగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## నేడు పల్స్ పోలియో మహాకార్యక్రమం

### జిల్లాలో 1.89 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు.. 1,062 కేంద్రాల్లో విస్తృత ఏర్పాట్లు

పిఎం పాలెం, జూన్ 27, ప్రభాతవార్త



ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లావ్యాప్తంగా జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలతో పాటు రైల్వే స్టేషన్లు, బస్ కాంప్లెక్స్‌లు తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 1,062 పోలియో బూత్‌లు, 62 ట్రాన్సిట్ బూత్‌లు, 94 మొబైల్ బూత్‌ల ద్వారా ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు వెల్లడించారు. ఏదైనా కారణంతో ఆదివారం చుక్కలు వేయించుకోలేని చిన్నారులకు జూన్ 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తామని తెలిపారు. జిల్లాలో మొత్తం 1,89,712 మంది చిన్నారులను లక్ష్యంగా నిర్దేశించగా, 85 హైరిస్క్ ప్రాంతాలు, 54 మురికివాడలు, 6,497 హైరిస్క్ చిన్నారుల కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో 4,518 మంది వ్యాక్సినేటర్లు, 120 మంది సూపర్వైజర్లు, 49 కోల్డ్ చైన్ యూనిట్లు సేవలందించనున్నాయని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతానికి వైద్య శాఖతో పాటు ఐసీడీఎస్, పంచాయతీరాజ్, విద్యాశాఖ, జీవీఎంసీ, రైల్వే, పోర్టు, స్టీల్ ప్లాంట్, నేవీ, స్వచ్ఛంద సంస్థలు, రోటరీ, లయన్స్ క్లబ్‌లు సమన్వయంతో పనిచేస్తున్నాయని చెప్పారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. పి. జగదీశ్వరరావు కోరారు.

## పేద విద్యార్థులకు చేయూత..

### -వివేకానంద ఉచిత ట్యూషన్ కేంద్రంలో నోట్స్ పుస్తకాల పంపిణీ

విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త



వన్‌టౌన్‌లోని వివేకానంద ఉచిత ట్యూషన్ కేంద్రంలో చదువుతున్న పేద విద్యార్థులకు ఈశ్వరరావు, సి.హెచ్. మసేను దంపతులు శనివారం నోట్స్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో విద్యార్థులకు పుస్తకాలు అందజేసి వారి విద్యాభ్యాసానికి ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా వివేకానంద సంస్థ అధ్యక్షులు ఎస్.అప్పారావు మాట్లాడుతూ, విశాఖపట్నం రామకృష్ణ మఠం సహకారంతో గత 12 సంవత్సరాలుగా వన్‌టౌన్ వివేకానంద సంస్థ ఆధ్వర్యంలో ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు చదువుతున్న పేద విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వన్‌టౌన్ పరిసర ప్రాంతాల్లోని ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి 7.30 గంటల వరకు ఉచిత ట్యూషన్ తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొంటూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి సమాజంలోని దాతలు ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమని అన్నారు.

## వ్యక్తి అదృశ్యంపై పోలీసులకు ఫిర్యాదు

ఆరిలోవ, జూన్ 27, ప్రభాతవార్త

కొడుకు అదృశ్యంపై తల్లి ఎస్ కే బేబీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆరిలోవ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఆరిలోవ పోలీస్ స్టేషన్ రైటర్ గవిరెడ్డి సత్యనారాయణ తెలిపిన వివరాలు ప్రకారం... ఆరిలోవ కాలనీలో నివాసముంటున్న ఎస్కే దర్గా (35) అనే వ్యక్తి హెచ్బి కాలనీలో మటన్ షాపులో పనిచేసేవాడు. గత ఏడాది జులై నెల 26వ తేదీన షాపుకి మటన్ షాప్ కి వెళ్లి వస్తానని చెప్పి రోజులు గడుస్తున్న ఇంటికి రాలేదు. అయితే ఈ వ్యక్తి ఎక్కువగా మద్యం సేవించడం వల్ల ఎప్పుడు పడితే అప్పుడు బయటకు వెళ్లిపోయి మరలా వచ్చేవాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. తప్పిపోయిన దర్గా కోసం కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఇళ్లలకు వెళ్లి వెతికిన ఆచూకీ లభించకపోవడంతో పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేశారు. ఎవరికైనా ఈ వ్యక్తి ఆచూకీ తెలిసినట్లయితే ఆరిలోవ పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలని సిఐ ఉమామహేశ్వరరావు తెలిపారు. ఫోన్ నెంబర్లు 0891-2528223, 9052501549, 9490617918 సంప్రదించాలని కోరారు.



IN THE COURT OF THE HON'BLE
II ADDL. DISTRICT JUDGE - CUM
I ADDL METROPOLITAN SESSIONS
JUDEGE, M.M DISTRICT;
AT :: MALKAJGIRI
O.S.No. 169 of 2019

Between:-
M/s Black Gold Logistics ....Plaintiff
AND
Matees Laboratories Pvt Ltd & others
.....Defendants

NOTICE

To,
1. Matees Laboratories Pvt Ltd, Rep. by its Managing Director Sri Srinivasa Rao Eadhara, S/o Sathyanarayana, aged about 48years
2. Sri Srinivasa Rao Eadhara, S/o Sathyanarayana, aged about 48 years, Occ: Managing Director of M/s Matees Laboratories Pvt Ltd
3. Sri Eadhara Giriprasad, S/o Sathyanarayana, aged about 46years, Occ: Director of M/s Matees Laboratories Pvt Ltd
4. Sri Lakshmi Narayana Anaparthi, S/o Not known to the plaintiff, aged about 48 years, Occ: Director of M/s Matees Laboratories Pvt Ltd
DEFENDANT NOS. 1 TO 4 ALL ARE RESIDING AT: O/o Plot No. 59-C, Jawaharlal Nehru Pharma City Thanam Village, Parawada Mandal, Vishakhapatnam District, Andhra Pradesh-531021. Mob: 9676863377, 9676864477
....Defendants

Please take notice that the above named Plaintiff filed a suit for Recovery of Money of Rs.15,98,951/- and subsequent interest thereon against you. The above said Suit proceedings are posted on 07-07-2026 at 10:30 AM for your appearance and answers, if any.
Therefore, I, hereby requested you to appear in O.S.No. 169 of 2019 proceedings pending on the file of Hon'ble II Addl. District Judge - Cum - I Addl. Metropolitan Sessions Judge, Medchal-Malkajgiri District at Malkajgiri either in person or through an Advocate on 07-07-2026 at 10:30 AM, before the above Hon'ble Court otherwise the matter will be decided in your absence as per law.
// BY ORDER OF HON'BLE COURT //
Sd/- P. SUBBA RAO B.Sc. B.L.
ADVOCATE
H.No.5-270/2, Chandra Nagar Chinthal, Hyderabad-500 054
Cell: 94403 46561

## అల్లూరి జయంతి ఏర్పాట్లపై అధికారిక సమీక్ష



గొలుగొండ జూన్ 27, ప్రభాతవార్త

జూలై 4వ తేదీ అల్లూరి జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిం చేందుకు మండల పరిషత్ లో కూటమి నాయకులతో కలిసి అధికారులు సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అధికారికం గా నిర్వహించే జయంతి వేడుకల్లో స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, ఎంపీ సీఎం రమేష్, రాజ్యసభ ఎంపీ చింతకాయల విజయ్, హోం మంత్రి వంగలపూడి అనిత, పాల్గొనే అవకాశం ఉందని అన్నారు. ఘనంగా నిర్వహించాలని, పలు సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థులకు వ్యాచరచన పోటీలు, తోపాటు పార్కు సుందరీ కరణ అతిథుల రాకపై ఈ సమావేశంలో చర్చించారు. అన్ని శాఖల అధికారులు జయంతి వేడుకల కు సంబంధించి జరిగే ఏర్పాటుపై పరిశీలించాలని కార్యక్రమం అక్కడ ఏర్పాటు చేయాలో ఈ సమీక్ష లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చిటికెల తారక వేణుగోపాల్, అనకాపల్లి జిల్లా టిడిపి పార్లమెంటు పార్టీ ఉపాధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు చిటికెల సాంబమూర్తి భీమిరెడ్డి సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జి కొల్లు రాంబాబు, కొల్లి సత్యనారాయణ, సుర్ల బాబ్జి, నాని బాబు, ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు, తహసిల్దార్ వి శ్రీనివాసరావు, ఏపిఎం కరుణానిధి, ఏపీవో సూర్యమని, ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీ గౌరీ, విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, కృష్ణ ప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి, హౌసింగ్ ఇన్చార్జి ఏఈ, తో పాటు వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఇంచార్జ్ ఎంపీడీవో కొరుప్రోలు శ్రీనివాస్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అల్లూరి జయంతి సందర్భంగా నిర్వహించే ఏర్పాట్లపై గొలుగొండ ఎంపీడీవో ఆఫీస్ లో మండల స్థాయి అధికారులతో కన్వర్జెన్సీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు శాఖల మండల స్థాయి అధికారులు, అధికార పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కోమల్లపూడి సాయిబాబా ఆలయానికి రూ.1 లక్ష విలువైన వెండి కిరీటం విరాళం

బుచ్చయ్యపేట, జూన్ 27 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం కోమలపూడి గ్రామంలోని ఇటీవల నిర్మించిన షిరిడి సాయిబాబా ఆలయంలో శనివారం భక్తి శ్రద్ధల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. బొబ్బిలికి చెందిన సాయి బాబా భక్తులు వేంపడపు సతీష్-పూర్ణకళ దంపతులు తమ మొక్కు తీర్చుకునే సందర్భంగా సుమారు రూ.1 లక్ష విలువైన వెండి కిరీటాన్ని సాయిబాబా విగ్రహానికి విరాళంగా అందజేశారు. వేదమంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి, అనంతరం సాయిబాబా విగ్రహానికి వెండి కిరీటాన్ని ఘనంగా అలంకరించారు. దాతల కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొని బాబా ఆశీస్సులు పొందారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆలయ ధర్మకర్త గేదెల సత్యనారాయణ దాతలను అభినందించి, వారి సేవాభావాన్ని ప్రశంసించారు. గొన్న సాయిబాబు, గ్రామ పెద్దలు, సాయిబాబా భక్తులు, గ్రామస్తులు పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తిపారవశ్య వాతావరణంలో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## జానకిలమ్మ తల్లి నూతన ఆలయం ప్రారంభోత్సవం

గొలుగొండ జూన్ 27, ప్రభాతవార్త



లింగం దొరపాలెం పంచాయతీ గింజర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన జానకిలమ్మ తల్లి ఆలయ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం గుడి ప్రారంభోత్సవంకు గత మూడు రోజులుగా ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించారు. మూడు రోజులు పాటు ప్రారంభోత్సవ నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం. తప్పెడ గుళ్ళు. బుర్రకథ, ఆదివారం, సోమవారం, హరి భజన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని కార్యక్రమాలు నిర్వహించారు. ప్రారంభం అనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. అమ్మవారి గుడి ప్రారంభోత్సవం సందర్భంగా గ్రామస్తులే కాకుండా బంధువులు ఇంటి ఆడపడుచులు వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయం మొత్తం కిటకిటలాడింది. తల్లి ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని కోరుకొని భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గెడ్డం సత్యనారాయణ. చిటికెల ఎర్రన్నాయుడు, గొర్లి రాజు, గెడ్డం నాయుడు, గడ్డం స్వామి నాయుడు గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## జనసేన పార్లమెంటరీ నిర్మాణ సారధుల కమిటీ సభ్యులు రాజాకు ఘనసత్కారం

పాయకరావుపేట, జూన్ 27 ప్రభాతవార్త



మండలంలోని గుంటపల్లిలో జనసేన పార్లమెంటరీ నిర్మాణ సారదుల సమాచార సేకరణ కమిటీ సభ్యులుగా ఎన్నికైన దేవవరపు రాజాను ఆ పార్టీ శ్రేణులు శాలువాతో ఘనంగా సత్కరించారు. జనసేన పార్టీ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జి, అన్నవరం శ్రీ వీర వెంకట సత్య నారాయణ స్వామివారి దేవస్థానం పాలక మండలి డైరెక్టర్ గెడ్డం బుజ్జి ఆదేశాల మేరకు ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షులు యగదాసు నానాజీ సారథ్యంలో ఆ గ్రామంలో శనివారం జరిగిన అభినందన కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటరీ జనసేన నిర్మాణ సారుధ్యుల సమాచార సేకరణ కమిటీ సభ్యులుగా ఎన్నికైన దేవవరపు రాజాను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పలువురు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల స్థాయి శ్రేణులు సహా సహా గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు కొల్లూరు పాల్గొన్నారు.

## సమాజంలో పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత కొప్పిశెట్టి

### అట్టహాసంగా మాస్ ప్లాంటేషన్ కార్యక్రమం..



నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త

సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, భూగర్భ జలాలను పర్యావరణాన్ని కాపాడుకునే విషయంలో కృషి చేయాలని నియోజకవర్గ కొప్పిశెట్టి వెంకటేష్ పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా "హరిత హారం" కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం మండలంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాల, కేజీబీవీ స్కూల్, బీసీ బాయ్స్ హాస్టల్ నందు మాస్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా సుమారు పదివేలు మొక్కలను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు ఎంపీడీవో చలపతిరావు, ఎన్ ఆర్ జి ఎస్ ఏపీవో భాగ్యలక్ష్మిలా సారధ్యంలో నాటారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూటమి నాయకులతో పాటు విద్యార్థులు, గ్రామస్తులు కదిలి వచ్చి మొక్కలు నాటారు. "ప్రతి మొక్క - మన భవిష్యత్తు" అనే నినాదంతో మొక్కలను అట్టహాసంగా నాటారు. ఈ సందర్భంగా కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవడానికి పచ్చదనం ఎంతో అవసరమని, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా, భవిష్యత్తు తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని ప్రకృతిని కాపాడుకోవడం కూడా ఒక సామాజిక బాధ్యత అన్నారు. ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో మొక్కల పాత్ర ఎంతో కీలకమని, పర్యావరణాన్ని రక్షించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా మొక్కలు నాటాలని, భావితరాలకు స్వచ్ఛమైన గాలిని, పచ్చని పరిసరాలను అందించడం మన అందరి కర్తవ్యమని ఆ విధంగా ముందడుగు వేయాలని అప్పుడే సంపూర్ణమైన ఆరోగ్యం పొందగలుగుతానని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలను నాటి పర్యావరణాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు నెరవేర్చి కార్యక్రమం లో భాగంగా సంపూర్ణమైన ఆరోగ్యం పొందేందుకు ఉన్నతమైన మొక్కలను నాటే టట్లు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు గింజల లక్ష్మణ రావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురుం దాసు నూకరాజు, జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగ సుధాకర్, బిజెపి మండల శాఖ అధ్యక్షులు పోలినాటి నానాజీ, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కోసూరు శ్రీనివాసరావు, ఉత్తరాంధ్ర మెగా ఫ్యాన్స్ ప్రతినిధి మీగడ సత్యనారాయణమూర్తి, రాష్ట్ర బిజెపి అనుబంధ సంఘం నాయకులు ఈగల వెంకటేశ్వరరావు యాదవ్, ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఉషారాణి, కేజీబీవీ ప్రిన్సిపాల్ సలీమా తోపాటు ఆస్టల్ వార్డెన్, పంచాయతీ కార్యదర్శులు పివిపి రాజశేఖర్, కాకరసత్యం, జయప్రకాష్, కిరణ్, పలువురు ప్రతినిధులు, సిబ్బంది, ఐకెపి ఏపిఎం శ్రీనివాసరావు, రాజు తదితరులు అందరూ కలిసి స్వయంగా గుంతలు తవ్వి, వివిధ రకాల మేలుజాతి మొక్కలను నాటారు.





## ధర్మవరం అగ్రహారం గ్రామంలో కలిగట్ల నాగ సత్యప్రసాద్ ఇంట్లో చోరీ



ఎస్.రాయవరం జూన్, 27, ప్రభాతవార్త

మండలంలో ధర్మవరం అగ్రహారం గ్రామంలో శుక్రవారం రాత్రి కలిగట్ల నాగసత్య ప్రసాదుకి చెందిన ఇంట్లో తులం బంగారం పది తులాల వెండి వస్తువులు పోయి నట్లుఎస్సై రమేష్ తెలియజేశారు. వివరాల్లోకి వెళితే నాగ సత్య ప్రసాద్ శుక్రవారం సాయంత్రం గోకులపాడు బంధువుల పెళ్లికి వెళ్లారని, ఇంటి దగ్గర ఎవరూ లేని సమయం చూసి దొంగలు చొరబడి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న తులం బరువు గల చెవి దిద్దులు, 10 తులాల వెండి వస్తువులు పట్టుకుపోయారన్నారు. విషయం తెలుసుకున్న అడ్డరోడ్డు సిఐ రామకృష్ణ ఎస్సై రమేష్ సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు.

## ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట

### ప్రత్యేక పూజలు పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా



అగనంపూడి ప్రభాత వార్త

అగనంపూడి పెద్దమడక గ్రామంలో ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజ నిర్వహించారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, తిప్పల దేవన్ రెడ్డి, స్థానిక నాయకులు మాజీ కార్పొరేటర్ ఇల్లాప లక్ష్మి ప్రసాద్, బలిరెడ్డి నాగేశ్వరరావు, పూర్ణానంద శర్మ, కర్రీ దసంద్ర, సత్యనారాయణ, ఆలయ కమిటీ ప్రతినిధులు, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు స్వామివారి దర్శనం. చేసుకున్నారు.

## రాష్ట్ర హోం మంత్రి అనితకు అభినందనల వెల్లువ

(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)



మండలంలోని అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత మత్స్యకారుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న నేపథ్యంలో మండలంలోని పెద్ద తీనార్ల శివారు దొండవాక--రాజయ్యపేట శివారు బోయపాడు ప్రాంతాల లో జెట్టీల నిర్మాణానికి శ్రీకారం చుట్టేందుకు హోంమంత్రి వంగలపూడి అనిత కృషి పట్ల మత్స్యకారుల నుంచి అభినందనలు అందుకుంటున్నారు. గ్రామ మచ్చకర టీడీపీ సీనియర్ నాయకులు పేర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రాంతపు మత్స్యకారుల చిరకాల కోరికను హోం మంత్రి అనిత నెరవేర్చారని, ఆమె రుణం తీర్చుకోలేమని ఈ సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ అన్నారు. ఆయనతోపాటు ఆ ప్రాంతాలకు చెందిన టిడిపి మత్స్యకార నాయకులు గోసల చిన్న తాతారావు, పిక్కి శ్రీను, గంగరాజు ,కోదండరావ్ ,శివాజీ ,రాము ,రాంబాబు, అప్పలరాజు, కోదండ, కొడ ఆదిరాజు తదితరులు మాట్లాడుతూ జెట్టీల నిర్మాణంతో మత్స్యకారులకు సురక్షితమైన రాకపోకలు, చేపల వేటకు మెరుగైన సౌకర్యాలు కలుగుతాయని అన్నారు. ఉపాధి అవకాశాలు పెరగడంతో మత్స్యకార కుటుంబాల వలసలు తగ్గి, వారి జీవనోపాధి మెరుగుపడుతుందని అన్నారు. వలసలు నిర్మూలనతో ఈ ప్రాంతంలో నివాసం ఉండి మత్స్యకారుల పిల్లల విద్య, వైద్యం, సామాజిక, ఆర్థిక పరిస్థితులు మెరుగుపడటానికి జెట్టీలు కీలక పాత్ర పోషిస్తాయని, ఈ అభివృద్ధి పనుల ద్వారా మత్స్యకార గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వీధి వ్యాపారులకు పీఎం స్వనిధితో ఆర్థిక అండ

### జీవీఎంసీ ఆధ్వర్యంలో స్వనిధి మహోత్సవం.. రుణాలు, సంక్షేమ పథకాలపై అవగాహన

విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త




వీధి వ్యాపారుల ఆర్థిక స్వావలంబనకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం స్వనిధి పథకం ఎంతో ఉపయోగపడుతోందని జీవీఎంసీ ప్రాజెక్ట్ డైరెక్టర్ (యూసీడీ) బి.వి. రమణ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న పీఎం స్వనిధి మహోత్సవం - లోక్ కళ్యాణ్ మేళా కార్యక్రమంలో భాగంగా శనివారం అనకాపల్లి జోనల్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన వీధి వ్యాపారులకు పీఎం స్వనిధి రుణాలు పంపిణీ చేయడంతో పాటు, వారి వ్యాపార ఉత్పత్తుల ప్రదర్శన, విజయవంతమైన వ్యాపారుల అనుభవాల పంచుకోలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి పలువురు వ్యాపారులను సన్మానించారు. పీఎం స్వనిధి పథకం కింద మొదటి విడతలో రూ.15 వేల, రెండో విడతలో రూ.25 వేల, మూడో విడతలో రూ.50 వేల వరకు తక్కువ వడ్డీతో రుణాలు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మూడో విడత రుణంతో పాటు రూ.30 వేల వరకు క్రెడిట్ సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. డిజిటల్ లావాదేవీలు నిర్వహించే లబ్ధిదారులకు ప్రతి త్రైమాసికం రూ.100 వరకు ప్రోత్సాహక నగదు (క్యాష్‌బ్యాక్) అందజేస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా ప్రధానమంత్రి జనధన్ యోజన, సురక్ష బీమా యోజన, శ్రమయోగి యోజన, ఒకే దేశం-ఒకే రేషన్ కార్డు, మాతృ వందన యోజన వంటి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ లక్ష్మీ తులసి, బ్యాంకు ప్రతినిధులు, మెప్మా అధికారులు, జీవీఎంసీ యూసీడీ అధికారులు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

## కేజీబీవీ మెరిట్ విద్యార్థినులకు సత్కారం

ఆనందపురం, జూన్ 27, ప్రభాతవార్త:



ఆనందపురంలోని ఆర్యవైశ్యులు స్థాపించిన వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) హాస్టల్‌లో చదువుతున్న పదో తరగతి మెరిట్ విద్యార్థినులను సాలువాలతో సత్కరించి అభినందించారు. విద్యార్థినులు విద్యలో మరింత ప్రతిభ కనబర్చి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. వాసవి వనిత క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, విద్యార్థినుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు. కృషి, పట్టుదలతో చదువుకుంటే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని విద్యార్థినులకు సూచించారు. కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు కొట్యాడ రమాదేవి, కార్యదర్శి బత్తుల అనురాధ, కోశాధికారి బత్తుల భారతి తదితర క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సింహాద్రి అప్పన్న శాశ్వత నిత్య అన్నప్రసాద పథకానికి లక్ష దాత విరాళం

సింహాచలం, 27 జూన్ ప్రభాతవార్త



సింహాచలంలోని శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి శాశ్వత నిత్య అన్నప్రసాద పథకానికి భక్తులు విశేషంగా స్పందిస్తున్నారు. తాజాగా, పీతాన అప్పారావు ఈ పథకానికి రూ.1,00,000 (రూపాయలు లక్ష మాత్రమే) విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా, దేవస్థానం ప్రోటోకాల్ పర్యవేక్షణ అధికారి రామజోగా రావు జూనియర్ సహాయకులు ముసలి నాయుడు దాతకు శాశ్వత అన్నప్రసాద పథకం బాండ్‌ను అందజేశారు. అనంతరం, దాతకు స్వామివారి ఆలయంలో ప్రత్యేక దర్శనం కల్పించారు. ఆలయ వేద పండితులు దాతకు వేద ఆశీర్వచనం పలికారు. ఆలయ మర్యాదలతో స్వామివారి శేష వస్త్రంతో దాతను సత్కరించి, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## పిల్లల కంటి సమస్యలపై పాఠశాలల్లో నేత్ర పరీక్షలు

ఆరిలోవ, జూన్ 25, ప్రభాతవార్త

చిన్నపిల్లలలో కంటి సమస్యలను ముందుగానే గుర్తించడం, సకాలంలో చికిత్స అందించడం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులలో పిల్లల కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా హనుమంతు వాక వద్ద ఉన్న ఎల్.వి. ప్రసాద్ నేత్ర వైద్యశాల పట్టణాలు/గ్రామాలలో ఉంటున్నటువంటి పాఠశాలల్లో దృష్టి పరీక్షల కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆప్టోమెట్రిస్ట్, మయోపియా స్పెషలిస్ట్ అభిషేక్ మాట్లాడుతూ, "చాల మంది పిల్లలకు తమకు దృష్టి సమస్య ఉందని తెలియదని, సరిగ్గా చూడలేకపోవడం వల్ల, దృష్టి లోపం ఉన్న పిల్లలు తరచుగా బ్లాక్‌బోర్డు మీద అక్షరాలు చదవటానికి ఇబ్బంది పడతారని, తరచుగా తలనొప్పికి గురవుతారని, ఇలాంటి పిల్లలను ముందుగానే గుర్తించి, సకాలంలో చికిత్స అందించి, దృష్టి కోల్పోవటం నివారించటంలో పాఠశాల దృష్టి పరీక్షలు కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఎల్.వి. ప్రసాద్ వైద్యశాల పాఠశాల దృష్టి పరీక్షలను శిక్షణ పొందిన కంటి సంరక్షణ నిపుణులు పాఠశాల పిల్లలకు వక్రీభవన లోపాలు, మయోపియా (దగ్గరి చూపు), అంబ్లియోపియా (మందకొడి కన్ను), మెల్లకన్ను, ఇతర కంటి సంబంధిత సమస్యల వంటి సాధారణ కంటి రుగ్మతల కోసం పరీక్షలు నిర్వహిస్తారని, దృష్టి సమస్యలు ఉన్నట్లు గుర్తించిన పిల్లలకు సమగ్ర కంటి పరీక్షల కోసం సిఫార్సు చేసి కళ్లద్దాలు అవసరమైన వారికి తగిన ప్రిస్క్రిప్షన్‌లు అందజేస్తారని తెలిపారు.

## అప్పల నరసింహరాజుకి నివాళ్లు అర్పించిన గోవా గవర్నర్ అశోకగజపతిరాజు



పద్మనాభం,జూన్27,ప్రభాతవార్త

మండలంలో పాండ్రంగి గ్రామంలో ఇటీవల మృతి చెందిన భీమిలి మాజీ ఎమ్మెల్యే ఆర్ఎస్‌డిపి అప్పలనర్సింహరాజుకి గోవా రాష్ట్ర గవర్నర్ పూసపాటి అశోక గజపతిరాజు ఘనంగా నివాళ్లు అర్పించారు. శనివారం సాయంత్రం అశోకగజపతిరాజు పాండ్రంగి గ్రామంలో ఉన్న అప్పలనర్సిం హరసజు నావాసంను సందర్శించి అప్పల నర్సింహారాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన అప్పల నర్సింహరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. భీమిలి నియోజకవర్గంలో అప్పలనర్సిం హరాజు చేసిన అభివృద్ధిని నాయకులకు గుర్తిచేసారు. మాజీ జెడ్పీటీసీలు దాము, రాదా కుమారి, పార్టీ అధ్యక్షులు రమణ,అప్పారావు, డైరెక్టర్లు లీలావతి,సత్యారావు,భీమిలి జెడ్పీటీసీ వెంకట ప్పడు, ఎంపిటీసీ కె లక్ష్మీ, నాయకులు పి రమణ, కృష్ణంరాజు,గంగరాజు, అప్పలనాయుడు, పైల శ్రీను పాల్గొన్నారు.

## నేడు పల్స్ పోలియో కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

### ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ -ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలి

విశాఖపట్నం, జూన్ 28, ప్రభాతవార్త



జిల్లాలో ఆదివారం నిర్వహిస్తున్న జాతీయ పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని ఎలాంటి లోపాలకు తావులేకుండా విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో గుర్తించిన 1,89,712 మంది ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయడమే లక్ష్యంగా పనిచేయాలని పేర్కొన్నారు. ఇందుకోసం ఏర్పాటు చేసిన 1,062 పోలియో బూత్‌లు, 62 ట్రాన్సిట్ బూత్‌లు, 94 మొబైల్ బూత్‌లు పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడాలని ఆదేశించారు. బూత్‌ల వద్ద అవసరమైన వ్యాక్సిన్, సిబ్బంది, మౌలిక వసతులు అందుబాటులో ఉండాలని సూచించారు. నేడు బూత్‌లకు రాని చిన్నారులను జూన్ 29, 30 తేదీల్లో ఇంటింటి సర్వే ద్వారా గుర్తించి పోలియో చుక్కలు వేయాలని అధికారులకు ఆదేశించారు. ఇందుకోసం నియమించిన ప్రత్యేక బృందాలు, వ్యాక్సినేటర్లు, సూపర్‌వైజర్లు తమకు కేటాయించిన ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో పనిచేయాలని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఉపాధ్యాయులు, రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, ఇతర రద్దీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ట్రాన్సిట్ బూత్‌ల ద్వారా ప్రయాణంలో ఉన్న చిన్నారులకు కూడా పోలియో చుక్కలు వేయాలని సూచించారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఐదేళ్లలోపు పిల్లలను సమీపంలోని పోలియో బూత్‌కు తీసుకువచ్చి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## కచ్చితమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు పార్టీల సహకారం అవసరం

### సర్ ప్రక్రియపై రాజకీయ పార్టీలతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్

విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త :



స్వచ్ఛమైన, కచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందిం చేందుకు అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ కోరారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో ఇప్పటికే ఓటర్ల జాబితాలో పేరు ఉన్న ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం నింపి సమర్పించాలని సూచించారు. ఫారం సమర్పించని వారి పేర్లు జూలై 21, 2026న ప్రచురించే డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో ఉండకపోవచ్చని తెలిపారు. ఇప్పటికే ఓటర్ల జాబితాలో పేరు ఉన్నవారు సాధారణంగా అదనపు ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని, ఫారంపై సంతకం చేసి తాజా ఫోటో జతచేస్తే సరిపోతుందని చెప్పారు. 2002 ఓటర్ల జాబితాలో తమ పేరు లేదా తల్లిదండ్రులు, తాతలు, అమ్మమ్మలు లేదా నానమ్మల వివరాలు ఉంటే వాటిని ఎన్యూమరేషన్ ఫారంలో నమోదు చేయాలని సూచించారు. కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునే వారు జనన తేదీ ఆధారంగా జనన ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్ట్, విద్యా ధ్రువీకరణ పత్రం, శాశ్వత నివాస ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం తదితర నిర్దేశిత పత్రాలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఆధార్ కార్డు కేవలం గుర్తింపు పత్రం మాత్రమేనని, అది పౌరసత్వం లేదా జన్మస్థలానికి రుజువు కాదని స్పష్టం చేశారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా ప్రచురణ అనంతరం జూలై 21 నుంచి ఆగస్టు 20 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ జరుగుతుందన్నారు. ఇదే సమయంలో కొత్త ఓటర్ల నమోదు, వివరాల సవరణ, పేర్ల తొలగింపు తదితర దరఖాస్తులను కూడా స్వీకరిస్తామని కలెక్టర్ చెప్పారు. బీఎల్వోలు, బీఎల్వోలు సమన్వయంతో పనిచేస్తూ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, ఓటర్ల వివరాల ధ్రువీకరణ, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన ఓటర్ల గుర్తింపులో సహకరించాలని కోరారు. రాజకీయ పార్టీల సహకారంతో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణబాబు, భాజపా, కాంగ్రెస్, తెదేపా, వైకాపా, జనసేన, ఇతర పార్టీల ప్రతినిధులు, భీమిలి, విశాఖపట్నం ఆర్డీవోలు దిలీప్ చక్రవర్తి, సంగీత్ మాథుర్, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు పాల్గొన్నారు.

## విశాఖలో నార్కోటిక్ డాగ్ సహాయంతో 2 కిలోల గంజాయి పట్టివేత

విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త



విశాఖ నగరంలో పోలీ సులు నార్కోటిక్ డాగ్ సహాయంతో 2 కిలోల గంజా యిని స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అదుపు లోకి తీసుకున్నారు. పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐపీఎస్, అదనపు జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు ఆర్ఐ (సెక్యూరిటీ వింగ్) ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్ బృందాలు నగరంలోని పలు ప్రాంతాల్లో నిత్య తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో గోపా లపట్నం రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల్లో నార్కోటిక్ డాగ్ "షాండీ" అనుమా నాస్పదంగా గుర్తించిన సంచిని పరిశీలించగా అందులో 2 కిలోల గంజాయి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని తదుపరి విచారణ, చట్టపరమైన చర్యల కోసం గోపాలపట్నం పోలీసులకు అప్పగించారు. గంజాయిని గుర్తించడంలో కీలక పాత్ర పోషించిన నార్కోటిక్ డాగ్ "షాండీ", డాగ్ హ్యాండ్లర్‌తో పాటు తనిఖీల్లో పాల్గొన్న పోలీసు సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి: భీమ్ సేన వార్

విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త



రాజ్యాంగంలోని ఆర్టికల్-25 ప్రకారం మత స్వేచ్ఛ ప్రతి భారతీయుడి ప్రాథమిక హక్కు అని, అందువల్ల దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని భీమ్ సేన వార్ డిమాండ్ చేసింది. భీమ్ సేన వార్ పిలుపు మేరకు శుక్రవారం దాబాగార్డెన్స్‌లోని ఎల్ఐసీ కూడలిలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ దళిత సంఘాల నాయకులు, ప్రతినిధులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన భీమ్ సేన వార్ గౌరవాధ్యక్షుడు ఎస్.ఆర్. వేమన మాట్లాడుతూ, మతం మారినంత మాత్రాన కుల వివక్ష అంతరించిపోదని అన్నారు. డాక్టర్ మాటూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను పరిగణనలోకి తీసుకుని దళిత క్రైస్తవులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏఎంఎస్ జనరల్ సెక్రటరీ ప్రభాకర్ మాట్లాడుతూ, జస్టిస్ బాలకృష్ణ కమిషన్ వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని త్వరగా నివేదిక సమర్పించాలని కోరారు. సుర్ల వెంకటరమణ మాట్లాడుతూ, దళితులు ఎదుర్కొన్న వివక్ష కారణంగానే అనేక మంది క్రైస్తవ మతాన్ని స్వీకరించారని, అయినప్పటికీ వివక్ష కొనసాగుతోందని పేర్కొన్నారు. కొత్తపల్లి వెంకటరమణ మాట్లాడుతూ, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించడం వారి హక్కు అని ప్రభుత్వాలు గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీమ్ సేన వార్ ఉపాధ్యక్షుడు గుడివాడ అప్పారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవికుమార్, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు యెద్దు బాలకృష్ణ కుటుంబ సభ్యులు, మర్రా చంద్రశేఖర్, లోవాచంద్, మూఢనమ్మకాల నిర్మూలన సంఘం సభ్యులు రమణ, యెద్దు నరసింహంతో పాటు వివిధ దళిత, బహుజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

**జలుమూరు, జూన్ 27, ప్రభాతవార్త:**



జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆదివారం జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జలుమూరు వైద్యాధికారి గొలివి సుజాత పేర్కొన్నారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేసి వ్యాధి రహిత సమాజ నిర్మాణానికి అందరం కృషి చేయాలని తెలిపారు. తల్లిదండ్రులు కూడా బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియోపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఐదేళ్ల లోపు ఉన్న ప్రతి చిన్నారికి ఈ పల్స్ పోలియో చుక్కలను వేయించుకునేటట్లు తల్లిదండ్రులు సహకరించాలని అన్నారు. మండలంలోని 2723 చిన్నారులు ఉన్నట్లు పేర్కొన్నరు. 39 టీమ్స్‌గా ఏర్పడి పోలియో చుక్కలు వేస్తున్నట్లు ఉన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వైద్యాధికారి అహల్య, మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు, సిహెచఓ పద్మావతి, పీహెచఎన్ పద్మావతి, హెచఎస్ చిన్న రాజులు, హెచ్ ఏ చిన్నారావు, శ్రీనివాసరావు, ఏఎనఎంఎస్, ఎం ఎల్ హెచ్ పి ఎస్, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబలను పరామర్శించిన మాజీ స్పీకర్ తమ్మినేని



**ఆముదాలవలస, జూన్ 27, (ప్రభాతవార్త):**

ఆమదాలవలస నియోజకవర్గనికి సంబంధించి సరుబుజ్జిలి, ఆమదాలవలస, పొందూరు మరియు జి.సిగడాం మండలాలలో శనివారం పలు ఆత్మీయ పరామర్శలలో పాల్గొన్నా మాజీ స్పీకర్ శ్రీకాకుళం వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ సమన్వయకర్త తమ్మినేని సీతారాం సరుబుజ్జిలి మండలం పెద్ద వెంకటాపురం గ్రామంలో వైయస్సార్ పార్టీ నాయకులు జల్లు చిన్నయ్య, ఆమదాలవలస మండలం కొర్లకోట గ్రామానికి చెందిన పేడాడ పెంటయ్య, పొందూరు మండలం తోలాపి గ్రామంలో పప్పల లక్ష్మణరావు, కోటిపల్లి గ్రామంలో వైయస్సార్ పార్టీ కార్యకర్త లోట్టి కేశవరావు భార్య పైడితల్లి అదేవిధంగా జి సిగడాం మండలం సంత కురిటీ గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంటలెక్చువల్ కార్యదర్శి పిల్లల రామకృష్ణ సోదరుడు పిల్లల అప్పన్న ఇటీవల మృతి చెందారు. ఆయా కుటుంబాలను శనివారం తమ్మినేని సీతారాం పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబాలను మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని తన ప్రగాఢ సానుభూతిని తమ్మినేని తెలియపరిచారు. కార్యక్రమంలో రాష్ట్ర పార్లమెంట్ కార్యదర్శి దుంపల లక్ష్మణరావు, రణస్థలం ఎంపీపీ మరియు శ్రీకాకుళం నియోజకవర్గ పరిశీలకులు పిన్నింటి సాయికుమార్, రణస్థలం జడ్పిటిసి సీతారాం, పలాస నియోజకవర్గ పరిశీలకులు ఎన్ని ధనుంజయ్, మరియు వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఓటును నమోదు చేయాలి : వీఆర్వో

**ఆమదాలవలస, జూన్ 27, (ప్రభాతవార్త) :**



నియోజకవర్గంలో బి ఎల్ ఓ లు ప్రతి ఓటరు యొక్క ఓటును నమోదు చేయాలని ఎన్నికల నమోదు అధికారి ఎం.లావణ్య అన్నారు. శనివారం తహసిల్దార్ కార్యాలయంలో ఆమదాలవలస నియోజకవర్గంకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీ నేతల ప్రతినిధులతో వారంతా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూడాలని అన్నారు. క్షేత్రస్థాయిలో బిఎలఓలు సమన్వయంతో పనిచేసి ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించేలా కృషి చేయాలని అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన సర్ పై అవగాహన కల్పించి, రేషనైజేషన్ ప్రపోజల్ గూర్చి, పలు అంశాలపై సమగ్రంగా చర్చించారు. నియోజకవర్గంలో 29% ఓటర్లు డిజిటలైజేషన్ అయ్యిందని, మిగతా కార్యక్రమాలను బిఎల్వోలు అందుబాటులో ఉంటూ వారికి సహకరించాలని కోరారు. త్వరితగతిన ఓటర్ జాబితాను పూర్తి చేయాలని కోరారు. ఓటర్లకు ఏన్యుమరేషన్ ఫారాలు అందించేటప్పుడు ఎలాంటి ఫోటోలు తీయకూడదని, అంతేకాకుండా రాజకీయ నాయకులు, గ్రామ ప్రతినిధులు పాల్గొనే ఎన్నికలకు సంబంధించిన ఏ కార్యక్రమంలోనూ బిఎలఓ లు పాల్గొనకూడదని ఎన్నికల నమోదు అధికారి లావణ్య అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎన్నికల డి టి దువ్వాడ అమర్నాథ్, నియోజకవర్గం బిఎల్వోలు, పొందూరు, సరుబుజ్జిలి, బూర్జ మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు.



## నేడు జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో

### కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి

**వీరఘట్టం, జూన్ 27 ప్రభాతవార్త:**

జిల్లా వ్యాప్తంగా ఈ నెల 28 వతేదీన జరగనున్న జాతీయ పల్స్ పోలియో నూతన ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి శత శాతం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ చైర్మన్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆయన వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, పల్స్ పోలియో ఏర్పాట్లపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 5 ఏళ్ల లోపు వయస్సు గల పిల్లలు ఎవరూ వదలకుండా పోలియో చుక్కలు వేయించడమే మన లక్ష్యం కావాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా జూన్ 28న బూత్‌లలో పోలియో చుక్కలు వేయాలని, మిగిలిపోయిన వారికి జూన్ 29, 30 తేదీలలో ఇంటింటికి వెళ్లి చుక్కలు వేయాలని దిశానిర్దేశం చేశారు. విద్యాశాఖ సిబ్బంది సహకారంతో 0-5 ఏళ్ల పిల్లలను గుర్తించి బూత్‌లకు వచ్చేలా సన్నద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, బూత్ మరియు గృహ సందర్శన కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొనాలని ఐసీడీఎస్ పీడీకి సూచించారు. పాఠశాలలను పోలియో బూత్‌ల ఏర్పాటుకు సిద్ధం చేయాలని, టీచర్లు విధుల్లో భాగస్వామ్యం కావాలన్నారు. పంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామాలలోని చాటింపుల ద్వారా ప్రచారం నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీ, రైల్వే స్టేషన్లలో సంచార (ట్రాన్సిట్) బూత్‌లను ఏర్పాటు చేసి ప్రయాణంలో ఉన్న పిల్లలకు చుక్కలు వేయాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థలు (రోటరీ, లయన్స్ క్లబ్) కూడా ఈ బూత్ సిబ్బందికి తమ వంతు సహకారం అందించాలన్నారు.

## పంట కాలువలో పారేసిన మందులు

**కోటబొమ్మాళి, జూన్ 27, ప్రభాతవార్త :**



కోటబొమ్మాళి - సంతబొమ్మాళి ఆరఅండ్‌బి రహదారిలో మంగళగెడ్డలో ప్రజల ఆరోగ్యం కోసం పంపిణీ చేయవలసిన మందులను పారబోశారు. మందులపై పర్యవేక్షణ చేయవలసిన అధికారులు లోపం వల్ల ఇలా మందులను పారవేయడం జరుగుతుందని, అసలు మందులు షాపుల నుంచి కాలం చెల్లిన మందులు పారవేశారా, ప్రభుత్వ అస పత్రుల సిబ్బంది పారవేశారా అన్న అనుమానం వ్యక్తమవుతుంది. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ముమ్మర తనిఖీలు, పర్యవేక్షణ చేపడితే ఇలాంటి పరిస్థితి ఉండదని తేటతెల్లమవుతుంది. దీనిపై ప్రభుత్వం పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మందులను కాలవలో పారవేయటం వల్ల పంట పొలాలకు వెళ్లే నీరు మందులతో కలుషితమై పంటపొలాలకు కూడా ముప్పు వాటిల్లే పరిస్థితి ఉందని, అలాగే పశువులు కాలువలో నీరు తాగేటప్పుడు ఔషధకలుషిత నీరు తాగడంవల్ల పశువులకు కూడా ప్రమాదం చేకూరే పరిస్థితి ఉన్నాయి.

## గణిత సమస్యల సాధనలో వేగం, ఖచ్చితత్వం ముఖ్యం

**కంచిలి, జూన్ 27, ప్రభాతవార్త:**



గణిత సమస్యల సాధనలో వేగం మరియు ఖచ్చితత్వం ఎంతో ముఖ్యమైనవని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.శివప్రసాద్ అన్నారు. కంచిలి మండలం, మఠం సరియా పల్లిలోని మోడల్ స్కూల్ ఆవరణలో శనివారం ప్రిన్సిపాల్ ఎన్.శివప్రసాద్ అధ్యక్షతన గణిత అవధాని మడ్డు తిరుపతిరావు సమన్వయకర్తగా, వారి శిష్యురాలు ఉలాల నందు(6వ తరగతి)చే నిర్వహించిన గణితవధానము మరియు మేధా సంపత్తి ప్రదర్శన కార్యక్రమము ఆద్యంతం అందరిని అబ్బురపరిచింది. ఈ గణిత అవధానంలో వార గణన, సమస్యా పురాణం, మనో సంకలనం, మనో గుణకారం దత్తాంకం, దత్త భిన్నాంకం, వరుస 10 సంఖ్యల మొత్తం, అంకెలతో ఆటలు, మెమోరి గేమ్, సరసప్రసంగం మొదలు అంశాలపై పృచ్ఛకులు అడిగిన ప్రశ్నలకు బాల మేథావి ఉలాల నందు క్షణాలలో సమాధానాలు చెప్పి అందరిని అబ్బుర పరిచింది. అలాగే మేథా సంపత్తి ప్రదర్శన ప్రదర్శనలో ఆంధ్రప్రదేశ లోని జిల్లాల పేర్లు,రాష్ట్రాలు రాజధానులు,దేశాలు, రాజధానులు, పరమాణు మూలకాలు, జాతీయ జెండాలోని అశోక చక్రములోని పూసల ప్రత్యేకతలు,తెలుగు సంవత్సరాలు మరియు రాష్ట్ర మంత్రి వర్గం జీకే అంశాలపై కూడా అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పి అందరిని ఆశ్చర్య పరచింది. ఈ సందర్భంగా గణిత అవధాని మడ్డు తిరుపతిరావు మాస్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి,విద్యార్థిని కూడ ఎంతో ప్రజ్ఞా పాటవాలు కలిగి ఉన్నప్పటికీ, ప్రస్తుతం కాలంలో చరవాణిలు వచ్చిన తర్వాత వాటి మోజులో పడి తమ మేధాశక్తిని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అవధాని మడ్డు తిరుపతిరావు మాస్టర్ ను, బాలమేథావి ఉలాల నందును ఘనంగా సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, వైస్ ప్రిన్సిపాల్ కవిత సాహు, దాసరి దివాకర్, రమేష్, అనిల్, అలీమా మేడమ్ మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 29న జగన్నాథునికి చందనోత్సవ వేడుకలు

**ఇచ్ఛాపురం, జూన్ 27, ప్రభాతవార్త:**



విశ్వవ్యాప్తంగా భక్తులు విశ్వసించే ఉత్కళాంధ్రుల ఆరాధ్యదైవం జగన్నాథస్వామికి ఏటా జరిగే ఉత్సవాలలో ప్రథమ వేడుక జ్యేష్టాభిషేకాలు, చందనోత్సవం. ఈ ఉత్సవాల కోసం ఇచ్ఛాపురంలోని జగన్నాథస్వామి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. జ్యేష్ట పౌర్ణమిని పురస్కరించుకుని ఈ వేడుకలు సోమవారం ఉదయం నిర్వహిస్తున్నారు. సాధారణంగా ఏ దేవాలయంలో అయినా మూలవిరాట్ గర్భగుడికే పరిమితం. పూజలు, అలంకరణలు, అభిషేకాలన్నీ గర్భగుడిలోనే నిర్వహిస్తారు. కానీ జగన్నాథుడు మాత్రం గర్భగుడిని వదలి బయటకు వచ్చి, జనం మధ్య అభిషేకాలను అందుకుంటారు. పూరీ శ్రీక్షేత్రంను అనుసరించి అన్ని జగన్నాథస్వామి దేవాలయాల్లోనూ దేవస్నానాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. జ్యేష్టాభిషేకాల కోసం పెద్దజగన్నాథస్వామి, చిన్న జగన్నాథస్వామి దేవాలయాలలో దేవాదాయశాఖాధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేకువ జామున ఆలయం నుంచి జ్యేష్ట మండపానికి తీసుకువచ్చి కొలువు తీరుస్తారు. ఉదయం 10గంటలకు అభిషేకాలు ప్రారంభమౌతాయి. విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, నవకళశారాధన జరిపి, వివిధ నదీ జలాలు, సముద్రజలాలతో స్వామివారికి అభిషేకిస్తారు. నూతన వస్త్రాలను అలంకరించి, మంత్రోచ్చరణల నడుమ శ్రీచందనాన్ని సుగంధ ద్రవ్యాలతో మిళితం చేసి, ఆ పదార్థంతో మూడు మూర్తుల ముఖాలను పూర్తిగా కప్పివేస్తారు. ఈ 15 రోజులు స్వామివారికి అన్ననైవేద్యం ఉండదు. వడపప్పు, పానకం, పండ్లను మాత్రమే నివేదిస్తారు. స్వామివారి అభిషేకాలు, చందనోత్సవం కోసం అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ అధికారులు తెలిపారు.

### వేణుగోపాలునికి కల్యాణ వేడుకలు

ఏకాదశి పర్వదినం నుంచి మంగళవారం వరకూ రుక్మిణిసత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామికి పాంచాహ్నిక దివ్యతిరుకల్యాణ మహోత్సవాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం పూర్ణాహుతి, ధ్వజావరోహణ వేడుకలు జరుగుతాయని అర్చకులు తెలిపారు. మంగళవారం రాత్రి శ్రీపుష్పయాగం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## ఎస్ఐఆర్ సర్వే పకడ్బందీగా పూర్తిచేయాలి

**ఇచ్ఛాపురం, జూన్ 27, ప్రభాతవార్త:**



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా బూత్ లెవెల్ అధికారులు ప్రతీ ఇంటికి సర్ మ్యాపింగ్ సర్వే జూలై 14లోపు పక్కాగా పూర్తి చేయాలని లేదంటే చర్యలు తప్పవని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి బెహరా పద్మావతి అన్నారు. శనివారం తాహశీల్దార్ కార్యాలయం ఆవరణలో తాహశీల్దార్ ఎన్.వెంకటరావు అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి బీఎలఓలు, సూపర్వైజర్లు, ఏఈఆర్ ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ ప్రతీ ఓటరుకు బీఎలఎలు కలిసి ఎన్యుమరేషన్ ఫారం అందజేసి అందులో వివరాలు నమోదు పూర్తి చేయాలన్నారు. 2004 వరకు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ఒక సాధారణ ప్రక్రియగా ఉండేది. జాబితాలో గణనీయమైన మార్పులు వేగవంతమైన పట్టణీకరణ, ఉపాధి, ఉద్యోగావకాశాలు కోసం నగరాలకు వలసలు, ఓటరు జాబితాలపై రాజకీయ పార్టీలు నిత్యం సందేహాలు లేవనెత్తడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని కేంద్ర ఎన్నికల సంఘం సర్ చేపట్టాలని నిర్ణయించిందని అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన(సర్) సర్వేను ఈనెల 14లోపు పక్కా నిర్వహించి సర్వే పూర్తి చేయాలని బీఎలఓలకు ఆదేశించారు. సర్ సర్వేలో రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. సర్ సర్వేలో నిరక్ష్యం వహించినా పూర్తి చేయ యకపోయినా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేయడానికి కూడా వెనకాడని అన్నారు. ఓటరు జాబితాపై ఎటువంటి ఆరోపణలు వచ్చినా ఓఎఏలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బీఎలఎలు, బీఎల్వో లు సమన్వయంతో ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. అంతకు ముందు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

## నౌపడ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన



**సంతబొమ్మాళి, జూన్ 27, ప్రభాతవార్త :**

ప్రతిరోజు నౌపడ సబ్ స్టేషన్ పరిధిలోగల గ్రామాలలో కరెంట్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కరెంటు రాత్రి తీసేసినప్పుడు వివరాలు తెలుసుకోవడం కోసం లైన్ మాన్, సబ్ స్టేషన్ సిబ్బందికి ఫోన్‌లో సంప్రదించగా స్పందించలేదంటూ, కొన్నిసార్లు దురుసుగా సమాధానం ఇస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో కరెంట్ లేకపోవడంతో ప్రజలు ఆగ్రహించారు. ఫోన్ చేసిన విద్యుత్ లైన్ మెన్ స్పందించకపోవడంతో కరెంటు ఎందుకు తీస్తున్నారో అడగడానికి జనాలందరూ నౌపడ విద్యుత్ సబ్ స్టేషన్‌కు చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. రొయ్యల చెరువులకు విద్యుత్ సరఫరా ఎలా ఉంది మాకెందుకు కట్ చేశారని జనాలు ప్రశ్నించగా సమాధానం చెప్పకుండా సబ్ స్టేషన్ లోపలికి సిబ్బంది వెళ్లిపోయారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఇద్దరు కానిస్టేబుళ్లు సంఘటన స్థలానికి వచ్చారు. ప్రతిరోజు రాత్రిపూట కరెంటును తీసివేస్తున్నారని అందుకే రాత్రిపూట అడగడానికి వచ్చామని జనాలు సమాధానం ఇచ్చారు. అలాగైతే సోలార్, ఇన్వర్టర్ ఏర్పాటు చేసుకోవాలని ఉచిత సలహా ఇవ్వడంతో పాటు, విద్యుత్ కోసం ఎలా గొడవ చేస్తారంటూ పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. మేము కరెంటు బిల్లులు చెల్లిస్తున్నామని, రాత్రిపూట కరెంటు ఎందుకు కట్ చేస్తున్నారో అడగడానికి వచ్చామని, వాళ్ల తరపున మీరే సమాధానం చెబుతున్నారని మా బాధలు మీకు పట్టవా అంటూ పోలీసులను ప్రశ్నించారు. విద్యుత్ కోసం సంబంధించి ప్రశ్నిస్తే విద్యుత్ శాఖ అధికారులు సమాధానం చెప్పకుండా పోలీసులే దురుచుగా సమాధానం చెబుతున్నారని పలువురు ఆరోపించారు. గంటకు పైగా ఇరువురి మధ్య వాగ్వావాదం జరగడం, ఆ తర్వాత కరెంటు రావడంతో అందరూ వెనుతిరిగారు. ఏదేమైనా నౌపడ సబ్ స్టేషన్ పరిధిలో కరెంటు కోతలు విపరీతంగా ఉంటున్నాయని, సిబ్బంది స్థానికంగా ఉండకపోవడంతో కూడా కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఇకనైనా విద్యుత్ కోతలు లేకుండా వినియోగదారులను ఉక్కపోత నుండి కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## భోళాశంకర ఆలయంలో ప్రత్యేక పూజలు

**కంచిలి, జూన్ 27, ప్రభాతవార్త:**



కంచిలి మండలం బూరగాం గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ భోళాశంకర స్వయంభూ ఈశ్వర ఆలయం నందు శనివారం ప్రత్యేక పూజ, అన్నప్రసాదం కార్యక్రమం బద్రి కామేశ్వరరావు దంపతులు ఆర్థిక సహాయంతో జరిగాయి. కార్యక్రమంలో ఎంటిఎస్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడ్డెపు కామేష్ రెడ్డి, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

## పాత బస్టాండ్ ఆవరణలో పారిశుధ్య పనులు

### - వార్త ప్రభావం



**రాజాం, జూన్ 27 ప్రభాతవార్త**

రాజాం మున్సిపాలిటీ పరిధిలో పాత బస్టాండ్ ఆవరణ దగ్గరలో ఉన్న శ్రీ నవదుర్గ ఆలయంలో అపారిశుద్ధ్యం విలయతాండవం చేస్తుంది అనే శీర్షికను వార్త దినపత్రికలో ప్రచురింప చేయగా తక్షణమే మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు స్పందించి హుటాహుటిన బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేసి పారిశుద్ధ్యం పనులు చేపట్టారు. ఈ విధంగా చేసినందుకు గాను స్థానికులు కమిషనర్ తీరుపై హర్షం వ్యక్తం చేశారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలి : ఎంపీపీ

**కవిటి, జూన్ 27, ప్రభాతవార్త**



ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొందాలంటూ కవిటి మండల వైసీపీ మండల అధ్యక్షులు ఎంపీపీ ప్రతినిధి కడియాల పద్మ ప్రకాష్ అన్నారు. మండలం మాణిక్యపురంలో శనివారం సర్ సమగ్ర ఓటర్ల జాబితా సవరణ మరియు పార్టీ కమిటీ నిర్మాణం కొరకు పార్టీ పెద్దలు మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు దేవరాజ్ సాహు అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కడియాల ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొందాలని బిఎలఎలు బాధ్యతగా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కర్రీ గోపయ్య మాజీ ఎంపీపీ పిఎం తిలక్, మాజీ సర్పంచ్ లలితా సాహూ ఎంపీటీసీ వై.రామయ్య బృందావన్ దొలై ఢిల్లీ మజ్జి, జై సేన్ లతోపాటు పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతీ రైతు సేవా కేంద్రంలో 10 టన్నుల యూరియా

**కోటబొమ్మాళి, జూన్ 27 ప్రభాతవార్త:**


ఈ ఏడాది రైతులు ఎరువుల సమస్య ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ఖరీఫ్ సాగుకు ముందే మండలంలో గల 20 రైతు సేవా కేంద్రాల్లో ఒక్కో కేంద్రానికి 10 టన్నులు చొప్పున 20 కేంద్రాల్లో 200 టన్నుల యూరియా నిల్వ ఉంచటం జరిగిందని ఏవో ఎస్.గోవిందరావు శనివారం తెలిపారు. ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా యూరియాను రైతులకు అందజేస్తామన్నారు. ఈ ఖరీఫ్‌కు సం బంధించిన ఎరువులు మీ రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# శ్రీకాకుళం వార్త



## అర్ధరాత్రి కోటబొమ్మాళి షాపుల్లో చోరీ

**కోటబొమ్మాళి, జూన్ 27 ప్రభాతవార్త:**



కోటబొమ్మాళి మండలపరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న షాపుల్లో శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియన వ్యక్తి చోరికి పలుపడ్డారని ఆయా షాపుల యజమానులు కోనారి ప్రసాద్, సురేష్ లు స్థానిక పోలీస్ స్టేషను శనివారం పిర్యాదు చేశారని ఎసఐ వంగపండు సత్యన్నారాయణ తెలిపారు. మెయిన్ రోడ్డులో స్టేట్ బ్యాంకు దగ్గరలో గల చికెన్ సెంటర్‌లో తాళాలు బద్దలు కొట్టి రూ.70వేలు గుర్తు తెలియని వ్యక్తి దోచుకుపోయారు. అలాగే మండలపరిషత్ కార్యాలయం షాపుల్లో ఉన్న ప్రసాద్ మీసేవా సెంటలో షాపుకు ఉన్న షటర్ తాళాలు బద్దలుకొట్టి అందులో ఉన్న సుమారు రూ. 25 వేలు నగదు, అలాగే సురేష్ బుక్స్టార్ అండ్ జిరాక్స్ సెంటర్ షాపు తాళాలు బద్దలు కొట్టి షాపులో ఉన్న సుమారు రూ.10వేలు, అలాగె పురుగు మందుల షాపు తాళాలు బద్దలు కొట్టి షాపులో ఉన్న సుమారు రూ. 7వేలు నగదును అపహరించుకుపోయారని, బుక్ స్టోర్‌లో ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించగా దొంగ క్యాష్ కౌంటర్ తాళాలు ఇనుప చువ్వతో బద్దలు కొడుతున్నట్టు కనిపించాడని దుఖాణదారులు పిర్యాదు చేశారని ఎసఐ తెలిపారు. అయితే దుండగులు షాపుల్లో ఉన్న నగదును తీసుకుపోయారు తప్ప షాపుల్లో ఉన్న వస్తువులు ఏవీ పట్టుకుపోలేదని సీసీ ఫుటేజ్ పరిశీలించామని ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎసఐ తెలిపారు. కాగా నిత్యం రద్దీగా ఉన్న కోటబొమ్మాళి నుంచి సంతబొమ్మాళి వెళ్ళే ప్రధాన రహదారిలో ఉన్న షాపుల్లో చోరి జరగడంతో గ్రామస్థులు భయభ్రాంతులకు గురవతున్నారు.

## సంఘటిత పోరాటమే.. సమస్యల పరిష్కారానికి సరైన మార్గం



**శ్రీకాకుళం, జూన్ 27, ప్రభాతవార్త:**

ఏపీ జేఏసీ అమరావతి ఉద్యమ కార్యాచరణలో భాగంగా జులై నెల 12వ తేదీన జరుగు మొదటి ఉద్యమ సన్నద్ధం సభ విజయవంతం చేయడానికి గాను జిల్లా చైర్మన్ బి.వి.వి.యెన్ రాజు నేతృత్వంలోని బృందం జిల్లాలోని అన్ని శాఖల ఉద్యోగులు మద్దతు కూడగట్టుకోవడంలో భాగంగా శనివారం శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో యున్న ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, డిఫరెంట్లీ అబుల్డ్ అండ్ డిసేబుల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ అండఖ ఎంపర్మెంట్, డిఆర్‌డిఏ, డిడబ్ల్యుఎంఎ, ఏపీఈడబ్ల్యుఐడిసి శాఖల ఉద్యోగులను కలసి మొదటి ఉద్యమ సన్నద్ధం సభకు హాజరు కావాలని కోరుతూ ఏపీ జేఏసీ అమరావతి ఆధ్వర్యంలో చేపట్టబోయే, రాబోయే ఉద్యమ కార్యక్రమాల్లో ప్రతి శాఖలలోని అందరు ఉద్యోగులు పూర్తి స్థాయిలో పాల్గొని, ఉద్యమ విజయానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం, అన్ని శాఖల ఉద్యోగులు సంఘటితంగా పోరాడవలసిన అవసరం ఉందని వివరించారు. ఈ ఉద్యమ సమాచారాన్ని, ప్రతి ఉద్యోగికి విస్తృతంగా చేరవేసి, అందరూ సోషల్ మీడియా వేదికలను అనుసరించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నాయకులను కోరారు. కార్యక్రమంలో ఏపీ జేఏసీ అమరావతి శ్రీకాకుళం జిల్లా చైర్మన్ బి.వి.వి.ఎన్.రాజు, మహిళా విభాగం ఛైర్పర్సన్ కె.ప్రవల్లిక ప్రియ, ఏపీఆరఎసఏ జిల్లా కార్యదర్శి డి.సోని కిరణ్, జాయింట్ సెక్రటరీలు కె.రాధిక, ఎం.గౌరీశంకర్, కలెక్టరేట్ యూనిట్ ఆర్.శ్రీనివాసరావు, కనకమహాలక్ష్మి, వీఆర్వోల జిల్లా ట్రెజరర్ జి.దిల్లేశ్వరరావు, కిరణ్ సింగ్, మనోజ్, క్లాస్ 4 ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు శంకర్ , తదితరులు పాల్గొన్నారు.

## పశువుల శాలగా మారిన ప్రభుత్వ పాఠశాల

### నాడు ఘనం... నేడు దయనీయం

### ఫిర్యాదు చేసిన కూడా స్పందించని అధికార యంత్రాంగం

**రాజాం, జూన్ 27, ప్రభాతవార్త:**



రాజాం మున్సిపాలిటీ పరిధిలోని పొనుగుటి వలస గ్రామంలో ప్రభుత్వ పాఠశాల భవనం, నేడు పశువుల శాలగా మారింది. గతంలో ఎంతో ఘనసీయంగా ఉండే పాఠశాలలో ఎంతో మంది విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నతులుగా ఎదిగారు. ప్రస్తుతం ఈ పాఠశాల భవనం శిధిలం కావడం, పక్కనే నూతన భవనం రావడంతో, దీనిని గాలికి వదిలేసారు. దీంతో గ్రామానికి చెందిన ఓ కుటుంబం ఆక్రమణ చేసి, పశువులు శాలగా మార్చేశారు. దీంతో ఆ ప్రాంతం అత్యంత అపారిశుధ్యంతో నిండిపోయి, దుర్వాసన వెదజల్లుతూ స్థానికులకు పలు రోగాలను తెప్పిస్తుంది. దీనిపై గ్రామస్తులు రాజాం మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని వాపోతున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి, ఆక్రమణలు తొలగించి, ప్రభుత్వ అవసరాలకు ఆ స్థలాన్ని వినియోగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## 2వ వార్డులో తాగునీటి సమస్య

**కోటబొమ్మాళి, జూన్ 27 ప్రభాతవార్త:**



మేజర్ పంచాయతీ కోటబొమ్మాళిలోని 2వ వార్డు పెద్ద పొందరవీధిలో త్రాగునీటి సమస్య నెలకొంది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో 14 వార్డులలో ఒక్క 2వవార్డు ప్రజలు మాత్రమే టిడిపి మద్దతుదారుకు గెలిపించటంతో గత ప్రభుత్వ పాలకులు, అధికారులు ఆ వార్డుపై కన్నెత్తి చూడలేదని ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో కుళాయిలు ద్వారా త్రాగునీరు అందించి సమస్య పరిష్కరించాలని అక్కడి ప్రజలు కోరుకుంటున్నారు. తమ వీధిగుండా వెళ్ళే త్రాగునీటి పైపులకు చిన్నచిన్న కలెక్షన్లు పెట్టుకొని పాత్రల్లో గంటల కొలిది నీరు పట్టుకోవాల్సి వస్తుందని, ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి వీధిలోని ఇంటింటికి కుళాయిలు ద్వారా త్రాగునీరు అందించాలని ఆ వార్డు ప్రజలు కోరుతున్నారు.



## ఎరువుల షాపుల్లో ఆకస్మిక తనిఖీలు

**వీరఘట్టం, జూన్ 27 ప్రభాతవార్త :**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం పార్వతీపురం డివిజన్ నీటిపారుదల శాఖ ఈఈ డీ.ఎస్. ప్రదీప్ ఆధ్వర్యంలో ప్రైవేటు షాపులను ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కు సౌజన్య విలేకరులకు తెలిపారు. మండల కేంద్రంలోని భోగి శ్రీధర్, శ్రీసత్యనారాయణ స్వామి ఎరువుల దుకాణాలను అలాగే చిదిమి, బిటివాడ ఆరఎస్‌కెలను తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా స్టాక్ గ్రౌండ్ బ్యాలెన్స్ ఈపాస్ బ్యాలెన్స్‌లను తనిఖీలతో పాటు యాప్‌లోని విక్రయాలను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందన్నారు. దస్త్రాలు సరిగా ఉన్నాయని వారు సంతృప్తి వ్యక్తం చేశారు. వివిఏ లు నవీన్ ఉన్నారు.

## స్టాక్ వివరాలు బోర్డులో నమోదు చేయాల్సిందే

**వీరఘట్టం జూన్ 27 ప్రభాతవార్త :**

ప్రవేటు ఎరువుల షాపుల వద్ద స్టాక్ వివరాలను కచ్చితంగా బోర్డులో నమోదు చేయాల్సిందేనని వ్యవసాయ శాఖ ఏడి కె.రత్నకుమారి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రైవేటు ఎరువుల దుకాణాల యజమానులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు.యూరియా వివరాలు స్టాక్ బోర్డ్ లో అందరూ ప్రతి రోజు అప్డేట్ చేయాలని అలాగే యూరియా మరియు డిఏపిలను ఏపీ ఏ ఎం ఎస్ యాప్ ద్వారా మాత్రమే విక్రయించాలన్నారు. అలాగే రైతులకు బిల్స్ తప్పనిసరిగా ఇవ్వాలని, నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు . మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కు సౌజన్య, వి ఏ ఏ లు మహేంద్ర ,నవీన్ ,షాపు యజమానులు, తదితరులు ఉన్నారు.

## ధోనీ డ్రైవ్ బ్రాండ్ అంబాసిడర్‌గా నియామకం

**టెక్కలి, జూన్ 27, ప్రభాతవార్త :**

భారతీయ ఆటోమోటివ్ ఆఫ్టర్ మార్కెట్ పరిశ్రమకు చారిత్రాత్మకమైన క్షణంగా, డ్రైవ్ భారతదేశపు అత్యంత ప్రసిద్ధ క్రికెట్ ఐకాన్ మహేంద్ర సింగ్ ధోనీని తమ నేషనల్ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించినట్లు ప్రకటించింది. డ్రైవ్ అనేది టెన్నెకోకు చెందిన ప్రత్యేక ఆఫ్టర్‌మార్కెట్ బిజినెస్ గ్రూప్. పరిశ్రమలో విశ్వసనీయత పొందిన పలు ప్రముఖ బ్రాండ్‌లను ఒకే బలమైన ఆఫ్టర్ మార్కెట్ ఐడెంటిటీ కింద డ్రైవ్ ఏకతాటిపైకి తీసుకు వచ్చింది. ఇది డ్రైవ్‌కు ఒక సెలబ్రిటీ బ్రాండ్ అంబాసిడర్‌తో ఏర్పడిన తొలి అధికా రిక భాగస్వామ్యం. ఈ నిర్ణయం భారతదేశం కంపెనీకి కలిగిన వ్యూహాత్మక ప్రాధాన్యాన్ని ప్రతిబింబించడమే కాకుండా, దేశంలోని వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆటోమెటివ్ ఆఫ్టర్‌మార్కెట్ భవిష్యత్తును అత్యంత విస్తృతమైన, విశ్వసనీయమైన హౌస్ ఆఫ్ బ్రాండ్‌గా తీర్చిదిద్దాలనే డ్రైవ్ దీర్ఘకాలిక నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుంది.

# కరకరలాడే సూపర్ చిప్స్



## అరటి చిప్స్

**కావలసినవి :** కూర అరటి కాయలు పెద్దవి-2, ఉప్పు-తగినంత, పసుపు-అర చెంచా, నూనె-వేయించడానికి సరిపడా.

**తయారీ :** ముందుగా కూర అరటి కాయలను తొక్క తీసి, గుండ్రంగా ముక్కలు కోయాలి. చేతులకు నూనె రాసుకుంటే మంచిది. లేదంటే నల్లగా అవుతాయి. ముక్కల్లో 4 కప్పుల నీళ్లు, ఉప్పు, పసుపు వేసి, రెండు మూడు నిమిషాలు అలా ఉంచాలి. ముక్కలకు పసుపు, ఉప్పు పట్టిన తర్వాత నీళ్లను పడకట్టేయాలి. వీటినఇ కాగుతుననన నూనెలో వేయించి.. టిష్యూ పేపర్ మీద వేస్తే అదనంగా ఉన్న నూనెను పీల్చేసుకుంటాయి. ఈ టేస్టీ బనానా చిప్స్ గాలి చొరబడని డబ్బాలో భద్రంచేస్తే నెల రోజులు నిలవుంటాయి.



## చిలకడదుంప..

. **కావలసినవి :** చిలకడదుంపలు-4, ఉప్పు- తగినంత, కారం- చెంచా, నూనె-వేయించడానికి సరిపడా

**తయారీ :** చిలకడ దుపంలు కడిగి, పీల్చేసి.. స్లైసర్‌తో సన్నగా తరగాలి. వీటిని కాగుతున్న నూనెలో వేయించి, బంగారు రంగులోకి మారగానే తీయాలి. కొద్దిగా చల్లారనిచ్చి కారం, ఉప్పు వేసి కలిపితే సరి. సూపర్ రుచితో చిలకడదుంప చిప్స్ తయారైపోతాయి.

## లోటస్ రూట్ చిప్స్ ...

**కావలసినవి :** తామర వేరు (లోటస్ రూట్)-2 కారం-చెంచా, ఉప్పు-తగినంత, నూనె- వేయించడానికి సరిపడా



**తయారీ :** పీల్ చేసిన తామరవేరును వీలైనంత సన్నగా స్లైసులుగా కట్ చేసి, పేపర్ టవల్ మీద వేయాలి. చెమ్మ ఇంకిపోయాక కాగుతున్న నూనెలో మూడు నిమిషాలు వేయించాలి. బంగారు రంగు లోకి మారగానే తీసి కారం, ఉప్పు చల్లితే నోరూరించే లోటస్ రూట్ చిప్స్ సిద్ధం.

## యాపిల్..

**కావలసినవి :** గ్రీన్ యాపిల్ -రెండు, పంచదార-2 టేబుల్ స్పూన్లు, దాల్చినచెక్క పొడి- చెంచా, డార్క్ చాక్లెట్, ఫ్రెష్ క్రీమ్- అర కప్పు చొప్పున.



**తయారీ :** తీసేయాలి యాపిల్ కోరర్ సాయంతో వాటి మధ్యలో గింజలతో పెళుసుగా ఉండే భాగాన్ని తీసేయాలి. తర్వాత గుండ్రంగా స్లైసులుగా కట్ చేయాలి. అవి మరీ మందంగా, మరీ సన్నగా లేకుండా మధ్యస్తంగా ఉంటే బాగా వేగుతాయి. ఒక పాత్రలో పంచదార, దాల్చినచెక్క పొడి వేసి కలపాలి. బేకింగ్ ట్రేలో సిలికాన్ మ్యాట్ లేదా బటర్ పేపర్ పరిచి, కాస్త పంచదార చల్లి, యాపిల్ ముక్కలను పేర్చాలి. మిగిలిన పంచదారను ముక్కల మీద చల్లాలి. అవెన్‌ను 130 డిగ్రీల వరకూ ప్రీహీట్ చేసి పది నుంచి పన్నెండు నిమిషాలు బేక్ చేస్తే చిప్స్ తయారవుతాయి. ఈలోగా ప్యాన్‌లో ఫ్రెష్ క్రీమ్‌ను వేడిచేసి, డార్క్ చాక్లెట్ ఉన్న బౌల్‌లో వేసి కలపాలి. ఆ వేడికి చాక్లెట్ కరిగిపోతుంది. ఈ సిరప్‌తోయాపిల్ చిప్స్ తింటే యమ్మీగా ఉంటాయి.

## పనస ..



**కావలసినవి :** కాస్త పచ్చిగా ఉన్న పనసపండు తొనలు-20, ఉప్పు- తగినంత, పసుపు-పావు చెంచా, మిరియాల పొడి- అరచెంచా, నూనె- వేయించడానికి సరిపడా.

**తయారీ :** పనస తొనల్లో గింజలు తీసేసి సన్నగా పొడుగ్గా ముక్కలు కోసుకోవాలి. కడాయిలో నూనె కాగనిచ్చి. పనస ముక్కలను కొన్ని కొన్ని చొప్పున హై ఫ్లేమ్‌లో రెండు నిమిషాలుంచాలి. సెగ తగ్గించి బంగారు రంగులోకి మారేదాకా వేయించి తీయాలి. చల్లారిన తర్వాత ఉప్పు, పసుపు మిరియాల పొడి వేసి అన్నిటికీ పట్టేలా ఎగరేస్తూ కలపాలి. అంతే రుచికరమైన పనస చిప్స్ రెడీ.

## కాకర..



**కావలసినవి :** కాకరకాయలు-4, శనగపిండి, మొక్క జొన్న పిండి, బియ్యపిండి-2 టేబుల్ స్పూన్ల చొప్పున, ఆమ్‌చూర్ పౌడర్, పసుపు-చెంచా చొప్పున, కారం-ఒకటిన్నర చెంచా, ఉప్పు-తగినంత, నూనె- వేయించడానికి సరిపడా.

**తయారీ :** ముందుగా కాకరకాయలను కడిగి, తడి లేకుండా ఆరబెట్టాలి. వాటిని గుండ్రంగా లేదా నిలువుగా అన్నీ సమానంగా ఉండేలా కట్ చేసుకోవాలి. శనగపిండి, మొక్కజొన్న పిండి, బియ్యప్పిండి, కారం, ఆమ్‌చూర్ పౌడర్, పసుపు, ఉప్పు.. అన్నీ వేసి బాగా కలపాలి. ముక్కలను పిండితే మెత్తగా అయిపోతాయి. కనుక మెల్లగా, జాగ్రత్తగా కలపాలి. కడాయిలో నూనె కాగిన తర్వాత మీడియం ఫ్లేమ్ మీద ఈ ముక్కలను దోరగా వేయిస్తే సరిపోతుంది. చేదు విరిగిపోయి కరకరలాడే కాకర చిప్స్ రెడీ. తిని ఆనందించడమే తరువాయి.

## లాలి పాడితేనే..

పిల్లలు గలగలా మాట్లాడే స్తుంటే వచ్చే ఆనందమే వేరు కదూ! మరి పిల్లల్లో భాషా నైపుణ్యాలు మెరుగుపడాలంటే ఏం చేయాలో తెలుసా! సాధారణంగా పసి వాళ్లకు మాటలు నేర్పించే క్రమంలో అమ్మ, నాన్న , తాత.. అంటూ పదాలు చెబు తుంటాం కానీ నిజానికి ఏడు నెలలు వచ్చే వరకూ పసి పిల్లలు ఆ పదాలను అర్థం చేసు కోలేరట. పదకొండు నెలల వరకూ అస్పష్టంగానే అర్థమవుతాయని పరిశోధనలు చెబుతున్నాయి.



# నేర్చుకుంటేనే గెలవగలం !



తమ కలల్ని నెరవేర్చు కుంటూ కోరుకున్న ఉద్యోగంలో కుదురుకున్నా.. పదోన్నతులు అందుకోవడంలో కొందరు వెనకబడుతుంటారు. ఇలాంటప్పుడు పనితీరుని సమీక్షించుకోవడం చాలా అవసరం అదెలాగంటే..

**లక్ష్యాలకు తగ్గ ప్రణాళిక:** ప్రతి ఒక్కరికీ కొన్నిన లక్ష్యాలు ఉండాలన్నది నిజమే అయినా.. వాటిని సాధించడానికి మీ దగ్గర సరైన ప్రణాళిక ఉందో లేదో చూసుకోండి. ఎందుకంటే విజయ తీరాలకు చేరిన వారందరికీ స్పష్టమైన ఆలోచన, ప్లాన్ తప్పనిసరిగా ఉంటాయి మరి. అదీ డాక్యుమెంటేషన్ అయి ఉండాలి. లేదంటే మీ ఆలోచనలన్నీ నీటి మీద రాతలే అవుతాయి. కాలంతో పోటీపడాలి:. ప్రణాళిక వేసుకోగానే విజయం మీ చెంతకి వచ్చేయదు. కాలంపై పట్టు, పనిపై అవగహన కూడా ఉండాలి. ఎంత కష్టమైనా సరే, అనుకున్న గడువు కంటే ముందు చేయగలగాలి. ఇది ఒక్క సారిగా అలవడకపోవచ్చు. కానీ, ప్రయత్నిస్తే సాధ్యమే. ఎందుకంటే ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ కాలం కంటే వేగంగా పరుగెడితేనే గమ్యాన్ని చేరుకునేది.

**నేర్చుకోండి:** ఉద్యోగంలో చేరాం హమ్మయ్య అనకుని సరిపెట్టేసుకోకండి. ఎప్పటికప్పుడు మార్కెట్ పోకడల్ని తెలుసుకుంటూ నైపుణ్యాలను ఒంట పట్టించుకోవాలి. ప్రముఖ సంస్థలు అప్పుడప్పుడూ శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుంటాయి. అలాంటి వాటిని వినియోగించుకుని నైపుణ్యాలతో పాటు జీవన నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి.

**విశ్లేషించుకోండి..** చిన్న విజయానికే పొంగిపోవడం, వెనకబడినప్పుడు కుంగిపోవడం సరికాదు. ఎట్టి పరిస్థితుల్లోనూ మానసిక స్థైర్యాన్ని కోల్పోకూడదు. పొరపాటు జరిగితే కారణాలను నిశితంగా పరిశీలించుకోవాలి. విశ్లేషించుకుని.. మరోసారి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే పనిలో నైపుణ్యం సాధించడంతో పాటు పదోన్నతులూ అందుకోగలుగుతారు.

అంతర్వాణి

# దేవుడి వాక్యం మనల్ని బతికిస్తుంది..



ఎబినేజర్ అనే ఒక యవ్వనుడు ఉన్నాడు. అందరూ అతడిని ఎబ్బి అని పిలుస్తుంటారు. ఎబ్బి దేవుడి పరిచర్య (సేవ) నిమిత్తం ఆస్ట్రేలియాకు పయనమ య్యాడు. ఆయన ఎప్పుడూ విమానం ఎక్క లేదు. అదే మొదటిసారి ప్రయాణం చేయడం. ఎంతో ఉత్సాహంతో అందరికీ బై..బై చెప్పి, వచ్చి తన సీట్లో కూర్చున్నాడు. కొద్దిసేపు తర్వాత ఎయిర్ హోస్టెస్ ఎబ్బి వద్దకు వచ్చి 'సార్ కాఫీతాగుతారా? లేక కూల్డ్రింక్ తాగుతారా?' అని అడిగింది. అందుకు ఆ యువకుడు 'నాకేమీ వద్దన్నాడు'. ఆయన పక్క సీట్లోకూర్చున్న వ్యక్తి కూల్‌డ్రింక్ కావాలని చెప్పి, దాన్ని తెప్పించుకుని తాగాడు. ఈ కుర్రాడు మాత్రం తాగు.. బాగా తాగు.. బిల్‌బోల్డెంత వస్తుంది అని మనసులో అను కున్నాడు. కొద్దిసేపు తర్వాత ఆమె మళ్లీ వచ్చి, 'భోజనం కావాలా సార్?' అని అడిగింది. అందుకు ఎబ్బి, భోజనం అంటే చాలా డబ్బు అవుతుంది, ఆకలి అవుతున్నా.. వద్దన్నాడు. పక్కన ఉన్న వ్యక్తి మాత్రం భోజనం తెప్పించుకుని, శుభ్రంగా తిన్నాడు. ఇలా హెయిర్ హోస్టెస్ ఏమి అడుగుతున్నా ఆ యువకుడు వద్దంటూనే ఉన్నాడు. పక్కను వ్యక్తి మాత్రం తనకు కావాల్సి నవన్నీ తెప్పించుకుని, తింటున్నాడు. చివరికి ఇద్దరూ విమానం దిగారు. అప్పుడు ఎబ్బి తన పక్కనున్న వ్యక్తితో నడుస్తూ, సార్! మీరు అన్ని ఐటమ్స్ తిన్నారు కదా?, బిల్ ఎంత వచ్చింది? అని అడిగాడు. అందుకు ఆయన బిల్లా?, అవన్నీ ఫ్రీగానే ఇస్తారు కదా? టికెట్పై రాశారు కదా? అని ప్రశ్నించారు. అప్పుడు ఆ యువకుడు సిగ్గుతో బాధపడ్డాడు. తన చేతిలో టికెట్ ఉన్నా.. దాన్ని సరిగ్గా చదవ లేకపోయినందుకు చింతించాడు. మన చేతిలో దేవుడు బైబిల్ పెట్టాడు. కానీ దేవుడి వాక్యాన్ని చదివేందుకు టైమ్ లేదంటారు, అర్థం కావడం లేదంటారు, చదివేందుకు ఇష్టం కలగడం లేదంటుంటారు. కానీ అందులో ఎన్నో అమూల్యమైనవి ఉన్నాయి. మనం ఎలా జీవించాలి.. ఏవి చేయాలి, ఏవి చేయకూడదు అన్ని దేవుడు అందులో రాసి ఉంచాడు. చేతిలో టికెట్ ఉన్నా ఏమీ తినలేక, ఆకలితో అలమటించిన ఎబ్బిలాటమనం కూడా అనేకమైన కొరతలతో అలమటిస్తున్నాం. నీ వాక్యం నా పాదములకు దీపమును, నా త్రోవకు వెలుగునై యున్నదిఖి (కీర్తనలు 119:105), నీ వాక్యము నన్ను బ్రదికించియున్నది. నా బాధలో ఇదే నాకు నెమ్మది కలిగించుచున్నది (కీర్తన 119:50). అవును దేవుడి వాక్యం మనల్ని బతికించడం మాత్రమే కాదు, నిత్యం మనల్ని నడిపిస్తుంది. కాబట్టి బైబిలు చదవడం అశ్రద్ధ చేయవద్దు..

**- పి.వాణిపుష్ప**

# తెర

## ప్రొడక్షన్ నెం.1 ప్రారంభం



మీరా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై మోర్య సిద్ధవరం, తన్వి ఆకాంక్ష హీరో హీరోయిన్లుగా రూపొందుతోన్న చిత్రం శనివారం లాంఛనంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. హైద రాబాద్ రామానాయుడు స్టూడియోస్‌లో జరిగిన ఈ కార్య క్రమానికి సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి ఏస్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ క్లాప్ కొట్టగా..అల్లు స్నేహ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. యంగ్ ప్రొడ్యూసర్ బన్నీ వాస్ స్క్రిప్ట్‌ను అందించారు. ఈ సందర్భంగా... నిర్మాత సందీప్ రామినేని (శాండి) మాట్లాడుతూ మా బ్యానర్‌లో ప్రొడక్షన్ నెం.1 మూవీగా రాబోతోన్న ఈ సినిమా ఔట్ అండ్ ఔట్ ఎంటర్‌టైనర్. డైరెక్టర్ గీత సి.శేఖర్ ఫన్ ఎంటర్‌టైనింగ్ కంటెంట్‌తో సినిమాను రూపొందిస్తూనే ఓ ఎమోషనల్ టచ్‌తో ఉండేలా స్క్రిప్ట్‌ను రెడీ చేశారు. మోర్య, తన్వి జోడీ క్యూట్‌గా మెప్పించనున్నారు. ఆగస్ట్ నుంచి షూటింగ్‌ను ప్రారంభించబోతున్నాం. త్వరలోనే సినిమాలోని ఇతర నటీనటులు, టెక్నీషియన్స్‌కు సంబంధించిన వివరాలను తెలియజేస్తాం అన్నారు.

## 'హే చికీతా' టీజర్ లాంచ్



అమరావతి మూవీ మేకర్స్, సుందరకాండ మోషన్ పిక్చర్స్ ఎల్ఎల్‌పి బ్యానర్ల మీద ఎన్. అశోక ఆర్ఎన్ఎస్, గరుడవేగ అంజి సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'హే చికీతా'. ఈ మూవీకి ధన్ రాజ్ లెక్కల దర్శకత్వం వహిం చారు. ఈ సినిమాలో అభినవ్ మణికంఠ, దివిజ, తన్మయి కుషి ముఖ్య పాత్రలను పోషించారు. ఈ మూవీని జూలై 24న విడుదల చేయ బోతోన్నారు.సి. కళ్యాణ్ మాట్లా డుతూ.. .. అంజి నా శిష్యుడు. అతనికి మంచి టాలెంట్ ఉంది. మా ప్రభాకర్ కూతురు దివిజకు మంచి విజయాలు దక్కాలి. నిర్మాతగా అశోక్‌ని తెలుగులోకి తీసుకు వస్తుండటం ఆనందంగా ఉంది. ప్రభాకర్ మాట్లా డుతూ..'హే చికీతా'కోసం వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఇంత మంచి గెస్టులు రావడం చూస్తుంటే ఇక్కడే సక్సెస్ అయినట్టుగా అనిపిస్తోంది. దర్శకుడు ధన్‌రాజ్ లెక్కల మాట్లాడుతూ.. .. అంజి వల్లే నాకు డైరెక్షన్ ఛాన్స్ వచ్చింది. నన్ను నమ్మి అవకాశం ఇచ్చిన అశోక్‌కి థాంక్స్. హీరో అభినవ్ మణికంఠ మాట్లాడుతూ.. 'హే చికీతా'ను అంజి గారి వల్లే చేశాం. చరణ్ అర్జున్ వల్లే నాకు ఈ అవకాశం వచ్చింది. నిర్మాతగా, డీఓపీగా అంజి కష్టాన్ని మేం చూశాం. అశోక్ గారు మా వెన్నంటే నిల్చున్నారు. ధన్ రాజ్ లెక్కలకు మంచి టాలెంట్ ఉంది. .దివిజ ప్రభాకర్ మాట్లాడుతూ.. 'హే చికీతా' కోసం వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. అంజి, అశోక్ మాకు అండగా నిలిచారు. సింగిల్ షెడ్యూల్‌లో కేవలం 21 రోజుల్లోనే షూటింగ్ ఫినిష్ చేశాం. నిర్మాత గరుడవేగ అంజి మాట్లాడుతూ.. కొత్త కథల్ని అందించాలనే ఉద్దేశంతోనే ఈ బ్యానర్లను ప్రారంభించాం. మా ఆధ్వర్యంలో మరిన్ని మంచి చిత్రాలు వస్తాయి. 'హే చికీతా' అద్భుతంగా వచ్చింది.

## పుత్రన్ కొత్త సినిమా 'విజయం'



హీరో నివీన్ పాలీ, డైరెక్టర్ ఆల్ఫోన్స్ పుత్రన్ కాంబోకు పాన్ ఇండియా స్థాయిలో క్రేజ్ ఉంది. వీరు కలిసి చేసిన నేరం, ప్రేమమ్ చిత్రాలు ఘన విజయాలు సాధించాయి. ఇలాంటి క్రేజీ కాంబో 12 ఏళ్ల తర్వాత కలిసి సినిమా చేస్తున్నారంటే అంచనాలు ఏ స్థాయిలో ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. ఈ అంచనాల మధ్య నివీన్ పాలీ, ఆల్ఫోన్స్ పుత్రన్ కొత్త సినిమాకు 'విజయం' అనే టైటిల్ అనౌన్స్ చేశారు. ఈ సినిమాను సినీ హోలిక్స్, పాలీ జూనియర్ పిక్చర్స్ బ్యానర్స్ పై టాన్సన్ టోనీ, సునీల్ రమది నిర్మిస్తున్నారు. కేరళ ఎర్నాకుళంలోని పద్మ థియేటర్‌లో అభిమానుల సందడి మధ్య 'విజయం' సినిమా టైటిల్ అనౌన్స్ మెంట్ వీడియోను రిలీజ్ చేశారు. ఎంటర్ టైనింగ్ గా రూపొందించిన ఈ వీడియో ఇప్పటికే సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటోంది.

# వైవిధ్య చిత్రాల భాగ్యరాజా



దర్శక దిగ్గజం కె. భాగ్యరాజ్ కన్నుమూత ప్రముఖ సినీ దిగ్గజం కె. భాగ్యరాజ్ 73 ఏళ్ల వయసులో శనివారం చెన్నైలో గుండెపోటుతో కన్నుమూశారు. తమిళ సినీ పరిశ్రమలో కథా రచయితగా, దర్శకుడిగా, నటుడిగా చెరగని ముద్ర వేసిన ప్రముఖ సినీ దిగ్గజం కె. భాగ్యరాజ్ 73 ఏళ్ల వయసులో శనివారం చెన్నైలో గుండెపోటుతో కన్నుమూశారు. దశాబ్దాల పాటు తన ప్రత్యేకమైన కథలతో, కుటుంబ విలువలను ప్రతిబింబించే సినిమాలతో ప్రేక్షకులను అలరించిన భాగ్యరాజ్ మరణం తమిళ సినీ పరిశ్రమకు తీరని లోటుగా భావిస్తున్నారు. ఆయన అంత్యక్రియలకు సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులు ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. కె.భాగ్యరాజ్‌కు భార్య, ప్రముఖ నటి పూర్ణిమ భాగ్యరాజ్, కుమారుడు నటుడు శాంతను భాగ్యరాజ్, కుమార్తె శరణ్య భాగ్యరాజ్ ఉన్నారు. ఇటీవల వరకు ఆయన ప్రజా జీవితంలో యాక్టివ్ గా కొనసాగారు. రీసెంట్‌గా నటి, రాజకీయ నాయకురాలు ఖుష్బూ సుందర్ కూతురి పెళ్లి వేడుకల్లో పాల్గొని అందరితో ఆప్యాయంగా మమేకమయ్యారు. ఇంతలోనే ఆయన మరణ వార్త సినీ అభిమానులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. తమిళనాడులోని ఈరోడ్ జిల్లాలో కృష్ణస్వామి భాగ్యరాజ్‌గా జన్మించిన ఆయన, తన సినీ కెరీర్ ను ప్రముఖ డైరెక్టర్ భారతీరాజా వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా స్టార్ట్ చేశారు. అక్కడి నుంచి తన టాలెంట్‌తో డైరెక్టర్‌గా, రైటర్‌గా ఎదిగి తమిళ చిత్రసీమలో ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాల ఎమోషన్స్, సామాజిక అంశాలు, సహజమైన పాత్రలతో కూడిన కథలను తెరపై ఆవిష్కరించడంలో ఆయనకు ప్రత్యేకమైన శైలి ఉండేది 1980, 1990 దశకాల్లో తమిళ సినిమాకు ఆయన అందిం చిన కథలు, స్క్రీన్‌ప్లేలు కొత్త ఒరవడిని తీసుకొచ్చాయి. డైరెక్టర్‌గా 25కి పైగా సినిమాలకి దర్శకత్వం వహించిన భాగ్యరాజ్, నటుడిగా 75కు పైగా సినిమాల్లో నటించి బహుముఖ ప్రజ్ఞను చాటుకున్నారు. ఆయన రచనల్లో కనిపించే భావోద్వేగం, హాస్యం, కుటుంబ బంధాల చిత్రణ ప్రేక్షకులను ఇప్పటికీ ఆకట్టుకుం టూనే ఉన్నాయి. ఆయన దర్శకత్వంలో వచ్చిన ముందానై ముడిచ్చు, అంధా 7 నాట్కల్, డార్లింగ్.. డార్లింగ్.. డార్లింగ్ వంటి సినిమాలు కోలీవుడ్‌లో క్లాసిక్ సినిమాలుగా నిలిచాయి. కథనాన్ని ఆసక్తికరంగా మలచడంలో భాగ్యరాజ్‌కు ఉన్న నైపుణ్యం కారణంగా ఆయనను తమిళ సినీ పరిశ్రమలో అత్యుత్తమ స్క్రీన్‌రైటర్లలో ఒకరిగా భావిస్తారు. భాగ్యరాజ్ టాలెంట్ ను అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి, సినీ దిగ్గజం ఎంజీఆర్ కూడా బహిరంగంగా ప్రశంసించారు. సినీ రంగంలో తన వారసుడిగా అభివర్ణిం చడం ఆయనకు లభించిన అత్యున్నత గౌరవాల్లో ఒకటిగా చెప్పుకోవచ్చు. అంతేకాదు తమిళంతో పాటు హిందీ చిత్రసీమలో కూడా భాగ్యరాజ్ తనదైన ముద్ర వేశారు. అమితాబ్ బచ్చన్ ద్విపాత్రాభినయం చేసిన ఆఖ్రీ రాస్తా సినిమాకి ఆయన దర్శకత్వం వహించగా, ఆ సినిమా కమర్షియల్ గానే కాక విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. దీంతో ఆయన టాలెంట్ దక్షిణాదికే పరిమితం కాకుండా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. భాగ్యరాజ్ మరణంతో భారతీయ సినీ పరిశ్రమ ఓ గొప్ప కథకుడిని కోల్పోయింది. ఆయన రూపొందించిన సినిమాలు, రచనలు, తెరపై ఆవిష్కరించిన పాత్రలు తరతరాల ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి. సినీ ప్రముఖులు, అభిమానులు ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు.




## 'నాగబంధం' నుంచి 'వీరనాగ' సాంగ్ రిలీజ్



'నాగబంధం - ది సీక్రెట్ ట్రెజర్' చిత్రం అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్ తో భారీ అంచనాలను పెంచింది. దర్శకుడు అభిషేక్ నామా అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన ఈ ఎపిక్ అడ్వెంచర్ థ్రిల్లర్‌లో విరాట్ కర్ణ హీరోగా నటించారు. నిక్ స్టూడియోస్, అభిషేక్ పిక్చర్స్ బ్యానర్లపై కిషోర్ అన్నపురెడ్డి, నిశిత నాగిరెడ్డి నిర్మించిన ఈ చిత్రంలో నభా నటేష్, ఐశ్వర్య మీనన్, జగపతిబాబు, మహేష్ మంజ్రేకర్, మురళీ శర్మ, దక్ష నాగార్కర్ కీలక పాత్రల్లో నటించారు. 'వీరనాగ' పాట నాగ సాధువుల ఆధ్యాత్మిక తాండవాన్ని అద్భుతంగా ఆవిష్కరించింది. శ్రీహర్ష ఈమని సాహిత్యం ఆధ్యాత్మిక భావాన్ని బలంగా ప్రతిబింబించగా, దీపక్ బ్లూ తన పవర్ ఫుల్ వోకల్స్ తో పాటకు ప్రాణం పోశారు. జునైద్ కుమార్ - అభే అందించిన సంగీతం ప్రతి ఫ్రేమ్‌లో భక్తి భావాన్ని మరింత ఎలివేట్ చేసింది. కైలాస పర్వతాన్ని తలపించే అద్భుతమైన నేపథ్యంతో తెరకెక్కించిన ఈ పాటలో నాగ సాధు తాండవం విజువల్స్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. నాగ సాధుగాగా విరాట్ కర్ణ తాండవం కట్టిపడేసింది. ఆయన లుక్, బాడీ లాంగ్వేజ్, స్క్రీన్ ప్రెజెన్స్ అద్భుతంగా వున్నాయి. ఈ ట్రాన్స్‌ఫర్మేషన్ పాటలోని హైలైట్స్‌లో ఒకటిగా నిలిచింది.వీర నాగ పాటతో 'నాగబంధం'పై అంచనాలు మరింత పెరిగాయి. పురాణ గాథలు, ఆధ్యాత్మికత, విజువల్ గ్రాండియర్‌ను మేళవించిన ఈ చిత్రం ప్రేక్షకులకు ఓ అద్భుతమైన సినీ అనుభూతిని అందించబోతోందనే నమ్మకాన్ని ఈ పాట మరింత పెంచింది. నాగబంధం జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్ గా విడుదల కానుంది.

## 'సోల్జర్ - 24x7 ఆన్ డ్యూటీ' ఫస్ట్ లుక్ విడుదల



కొనంకి ఎంటర్‌టైన్‌మెంట్స్ తమ ప్రతిష్ఠాత్మక యాక్షన్ థ్రిల్లర్ 'సోల్జర్ - 24x7 ఆన్ డ్యూటీ' చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను అధికారికంగా విడుదల చేసింది. దేశభక్తి, ధైర్యం, త్యాగం, కర్తవ్య నిబద్ధతకు ప్రతీకగా రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.ఫస్ట్ లుక్ పోస్టర్‌లో కొనంకి కార్తీక్ శక్తివంతమైన సైనికుడి పాత్రలో కనిపిస్తూ ఆకట్టుకుంటున్నారు. యుద్ధ వాతావరణం, పోరాట ఛాయలు, గర్వంగా రెపరెపలాడు తున్న భారత త్రివర్ణ పతాకం మధ్య ఆయన లుక్ సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది. '24 x7 ఆన్ డ్యూటీ' అనే ట్యాగ్‌లైన్‌తో దేశ సరిహద్దుల్లో నిరంతరం విధులు నిర్వహిస్తూ దేశ భద్రత కోసం అహర్నిశలు కృషి చేసే భారత సైనికులకు ఈ చిత్రం ఘన నివాళిగా నిలవనుంది.ఈ చిత్రంలో కొనంకి కార్తీక్ మరియు ప్రియాంక వర్మ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రద్ధ ఖత్రి దర్శకత్వం వహిస్తున్నారు. కె. వి. నాయుడు కొనంకి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. యాక్షన్, భావోద్వేగాలు, దేశభక్తి, మానవీయ విలువల సమ్మేళనంగా ఈ చిత్రం ప్రేక్షకులను అలరించనుంది.

28vzm15:28vzm15.qxd 27-06-2026 23:00 Page 1



## భక్తులకు సౌకర్యాల కల్పనే ధ్యేయం

### శ్రీ కృషి విజయ వినాయక టెంపుల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ సరళా దేవి



<u>గరుగుబిల్లి , జూన్ 27, ప్రభాతవార్త :</u>

తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి సుదూర ప్రాంతాల నుంచి వేల మంది భక్తులు వస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈమధ్య అధికారులు తీసుకున్న కొన్ని నిర్ణయాలు భక్తుల పాలిట శాపంగా మారాయి. గత దశాబ్దకాలంగా భక్తులకు ఏనాడు పిడికెడు అన్నప్రసాదాన్ని పెట్టి ఎరుగని దేవాలయ అధికారులు, కనీసం దేవాలయ అభివృద్ధి గాని, పారిశుధ్యం గురించి కానీ దృష్టిపెట్టని అధికార యంత్రాంగం ఇప్పుడు భక్తుల సౌకర్యార్థం ప్రజల భాగస్వామ్యంతో కల్పిస్తున్న వివిధ సౌకర్యాలు, అభివృద్ధిని అడ్డుకోవడానికి ప్రయత్నించడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇదెలా ఉందంటే అమ్మ పెట్టదు అడుక్కుతినా నివ్వదు అనే చందంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. భక్తులు రద్దీ పెరిగి తోటపల్లి గ్రామానికి పెరుగుతున్న ఆదరణను ఓర్వలేని కొందరు వ్యక్తులు పన్నిన కుతంత్రాలకు భక్తులు ఇబ్బందులపాలు కారాదని తలచి తోటపల్లి గ్రామంలో గల ప్రజలు మా గ్రామానికి వచ్చే భక్తులు మాకు అతిథులుగా భావిస్తూ వారికి అవసరమైన ఉచిత భోజన సదుపాయం అందించాలని తలపించామని చెప్తున్నారు. శ్రీ కృషి విజయ వినాయక టెంపుల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు గ్రామంలో సమావేశం నిర్వహించి గ్రామస్తుల విరాళాలతో దైవ దర్శనం చేసుకోవాలని వచ్చే భక్తులకు అన్నప్రసాదం అందించాలని సంకల్పించామని, ఎంతమంది భక్తులు వచ్చినా వారికి ఉచిత అన్న ప్రసాదం ఏర్పాటు చేస్తామని సరళాదేవి చెప్పారు. ఆరేళ్ల కిందట నిర్మించిన కృషి విజయ వినాయక టెంపుల్ ఉత్తరాంధ్ర జిల్లాల్లోనే అతిపెద్ద విగ్రహమని ఎంతో మంది దాతల సహకారంతో వినాయక దేవాలయాన్ని నిర్వహిస్తున్నామని ఇది మాకు ఎంతో గర్వకారణమని తెలిపారు. కొంత మంది భక్తులు ఈమధ్య జరిగిన అలజడిని చూసి మనస్తాపానికి గురయ్యామని అయితే తోటపల్లి ప్రజలందరూ ఎంతో సేవానిరతితో భక్తుల మేలుకోరి ఇలాంటి ఏర్పాట్లు చేయడం విశేషమని భక్తులు ఆనందంగా వారి అభిప్రాయాలను పంచుకున్నారు.

## పల్స్ పోలియోను విజయవంతం చేయాలి



<u>నెల్లిమర్ల, జూన్ 27, ప్రభాతవార్త</u>

నగర పంచాయతీ పరిధిలోని జరజాపు పేట యు పి హెచ్ సి పరిధిలో ఈనెల 28న పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించనున్నట్లు యు పి హెచ్ సి వైద్యురాలు డాక్టర్ల మోనిక వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని శత శాతం విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. యు పి హెచ్ సి పరిధిలో 8 సచివాలయం లు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణకు 9 మెయిన్ బూత్ లు, అలాగే 3 సబ్ బూత్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అందులో 0 నుంచి 5 ఏళ్ల పిల్లలు 1675 మంది ఉన్నారని వీరందరికి పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతోందన్నారు.

## సీనియర్ ఐపీఎస్ అధికారి సునీల్ సస్పెన్షన్ ఎత్తివేయాలి



<u>నెల్లిమర్ల, జూన్ 27, ప్రభాతవార్త :</u>

సీనియర్ ఐపీఎస్ అధికారి పీ.వీ సునీల్ కుమార్ సస్పెన్షన్‌ను తక్షణమే ఎత్తివేసి విధుల్లోకి తీసుకోవాలని వైసిపి ఎస్సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాస రావు డిమాండ్ చేశారు. ఆయన నెల్లిమర్లలో శనివారం విలేకరులతో మాట్లాడారు. మరో రెండు రోజుల్లో సునీల్ కుమార్ ఉద్యోగ విరమణ చేస్తున్న దృష్ట్యా ఆయనను విధుల్లోనికి తీసుకోవాలని, ప్రశాంత వాతావరణంలో ఉద్యోగ విరమణ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దళితుల సంక్షేమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని శ్రీనివాసరావు కోరారు. ఉద్యోగ విరమణ ముందు సీనియర్ ఐఏఎస్ అధికారిని శ్రీలక్ష్మిని విధుల్లోనికి తీసుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. దళితుల పట్ల చిన్నచూపు చూడకుండా మిగిలిన వర్గాల వారితోనే సమన్యాయం పాటించాలని చంద్రబాబుకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## కార్యకర్తలకు టీడీపీ అండగా ఉంటుంది

### ఐదు లక్షల బీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కోళ్ల



<u>శృంగవరపుకోట, జూన్27, ప్రభాతవార్త:</u>

పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలిపారు. పోతనాపల్లికి చెందిన పార్టీ సీనియర్ మహిళా కార్యకర్త పొట్నూరు వెంకటలక్ష్మీ ఇటీవల మరణించిన సంగతి తెలిసిందే.శనివారం ఎమ్మెల్యే కోళ్ల స్వయంగా పోతనాపల్లి గ్రామంలోని వెంకటలక్ష్మీ నివాసానికి వెళ్ళారు.మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చిన పార్టీ తరఫున మంజూరైన ఐదు లక్షల ఆర్థిక సహాయం నిమిత్తం కుటుంబ సభ్యులకు భీమా చెక్కును అందజేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పార్టీ జెండాను మోస్తూ పార్టీ ఎదుగుదలకు తోడ్పడిన వెంకటలక్ష్మీ మరణం తీరని లోటని తెలిపారు.అనంతరం వంద మంది నిరుపేద మహిళలకు ఎమ్మెల్యే చీరలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్.కోటలో కార్డెన్ సెర్చ్..



<u>శృంగవరపుకోట,జూన్27,ప్రభాతవార్త :</u>

పట్టణంలోని శ్రీనివాస కాలనీలో సీఐ విన్.మూర్తి ఆధ్వర్యంలో సుమారు 20 మంది పోలీస్ సిబ్బంది ఆరు బృందాలుగా ఏర్పడి ఈగల్ పోలీస్ లతో కార్డన్ సెర్చ్ గంజాయి,నాటు తుపాకులు, పొగాకు ఉత్పత్తులు కోసం అలాగే వాటిని అమ్మే వ్యక్తులు,అనుమానితుల కోసం విచారణ చేపట్టారు.సుమారు 80 నివాస గృహాల్లో సుమారు 200 మందిని విచారించి వారికి కౌన్సెలింగ్ చేశారు. అలాగే శ్రీనివాస కాలనీలో ఉన్న బాలుర వసతి గృహంలో,చుట్టుపక్కల అవేర్నెస్ కార్యక్రమం పెట్టి వారికి గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల వచ్చే పర్యవసనాలను వివరించారు. అలాగే ఏమైనా నాటు తుపాకులు వంటి వాటి కోసం ఏమైనా సమాచారము తెలిస్తే పోలీస్ వారికి తెలియచేయమని సూచించారు.పోలీస్ వారి మాటలకు స్పందించి ఇద్దరు వ్యక్తులు తమంతట తాముగా వారి వద్ద ఉన్న రెండు నాటు తుపాకులు అప్పగించారని సీఐ మూర్తి తెలిపారు.

## అపాయమ్స్‌యాప్ ద్వారా రైతులకు ఎరువులు సరఫరా



<u>సాలూరు, జూన్ 27, ప్రభాతవార్త :</u>

సాలూరు మండలం పట్టు చెన్నూరు రైతు సేవకేంద్రంలో సోలిపిగూడ గ్రామ రైతులు అపాయమ్స్ యాప్ ద్వారా ఎరువులు యూరియా అందజేయడం జరుగుతుందని ఏఓ శిరీషా తెలియజేసారు. శనివారం అందులోభాగంగా సుమారు 39 మంది రైతులకు 52 బస్తాలు ఎరువును గ్రామ వ్యవసాయ సహాయకులు కె ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది.అలాగే అపాయమ్స్ యాప్‌లో రైతులు సమస్యలు పరిస్కారం చేసుకోవచ్చని క్లారిటీ ఇచ్చారు. అంతేకాకుండా మామిడిపల్లిలోని శ్రీ పోలమాంబ ఎరువుల షాప్ నుండి రైతులకు యూరియా సరఫరా కూడా చేయడం జరిగింది. కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తోటపల్లి వెంకన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్



<u>గరుగుబిల్లి, జూన్ 27, ప్రభాతవార్త :</u>

పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలంలో చిన్న తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం నాడు శని త్రయోదశి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే శ్రీమతి తోయక జగదీశ్వరి గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల నడుమ ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం పలికి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం అందించారు. అనంతరం ఎమ్మెల్యే గారు స్వామివారిని దర్శించుకుని నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని, రాష్ట్రంలో శాంతి, సుభిక్షాలు నెలకొనాలని ప్రార్థించారు. అలాగే ప్రజల జీవితాల్లో ఉన్న కష్టాలు, శని దోషాలు తొలగిపోయి ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, ఆనందం వెల్లివిరియాలని స్వామివారిని ప్రత్యేకంగా వేడుకున్నారు. దర్శనానంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే గారు, తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## నేడు పల్స్ పోలియో : కలెక్టర్

<u>విజయనగరం, జూన్ 27, ప్రభాతవార్త :</u>

28వ తేది ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు పిల్లలను సమీప పోలియో కేంద్రానికి తీసుకువచ్చి రెండు చుక్కల పోలియో మందు వేయించాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో 1,180 పల్స్ పోలియో బూత్‌లు, 21 ట్రాన్సిట్ బృందాలు, 66 మొబైల్ బృందాలు, 2,360 ఇంటింటి సర్వే బృందాలు పనిచేస్తాయని తెలిపారు. మొత్తం 5,068 మంది వ్యాక్సినేటర్లు, 129 మంది సూపర్‌వైజర్లు కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

## పారదర్శకంగానే ఉపాధి హామీ పనులు : ఏపీడీ



<u>మెరకముడిదాం, జులై 27, ప్రభాతవార్త :</u>

గరుగుబిల్లి పంచాయతీలో ఎటువంటి లంచాలకు తావు లేకుండా పారదర్శకంగానే పనులు జరుగుతున్నట్లు తమ ఎంక్వయిరీలో తేటతెల్లమైందని బొబ్బిలి ఎపిడి కె.రమామణి తెలిపారు. కొన్ని పత్రికల్లో ఉపాధి హామీ పనుల్లో డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రచురితమైన వార్తల ప్రాప్తికి ఆమె గరు గుబిల్లి గ్రామంలో క్షేత్రస్థాయిలో మేట్లతోనూ ఉపాధి హామీ వేతనదారులతోనూ నేరుగా మాట్లాడి ఆరా తీశారు. దీనికి స్పందించిన వేతనదారులు మా నుంచి ఎవరూ డబ్బులు వసూలు చేయడం లేదని, మేట్లకు గాని, ఫీల్డ్ అసిస్టెంట్లుకు గానీ, టెక్నికల్ అసిస్టెంట్లకు గాని అధికారులకు గానీ మేము ఎవరికీ డబ్బులు ఇవ్వడం లేదని ఏపీ డి కి తెలిపారు. దీంతో పత్రికల్లో వచ్చిన వార్తలు వాస్తవం కాదని ఆమె తెలిపారు. ఆమెతోపాటు మాజీ సర్పంచ్ ఆవాల అప్పలనాయుడు, ఎంపిటిసి చిరంజీవి నాయుడు, మాజీ సర్పంచ్ కళ్ళు త్రినాథరావు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరూ నూతన మార్గదర్శకాలు పాటించాలి

<u>రామభద్రపురం, జూన్ 27, ప్రభాత వార్త :</u>

ప్రభుత్వ నూతన ఎరువుల పంపిణీ మార్గదర్శకాల ప్రకారం"ఝూ×మీ 2.0"ఝూ ద్వారా రైతు యొక్క ఆధార్ ఝూ ధ్రువీకరణ మరియు బయోమెట్రిక్ ద్వారా ఎరువులు పంపిణీ జరుగుతుంది.నూతన విధానం ద్వారా ఇంతవరకు 905 మంది రైతులు 1801 బస్తాలు యూరియా మరియు 351 బస్తాలు ఞూ పంపిణీ చేయడం జరిగినది. ఎరువులు సుమారు 230 టన్నుల యూరియా అందుబాటులో కలదు మరియు ప్రత్తి మరియు మొక్కజొన్న పంటలకు మొదటి దపా ఎరువులు వచ్చే వారంలో రైతు సేవా కేంద్రాల్లో పంపిణీ కి ఏర్పాట్లు చేసి వున్నాము. రైతు సోదరులు తమ ఆధార్, ఎరువులు కార్డు మరియు ఆధార్ లింక్ వున్న ఫోన్ ద్వారా డీలరు వద్ద లేదా రైతు సేవా కేంద్రం లో ఎరువులు పొందగలరు.మన గ్రోమోర్ సెంటర్ సందర్శించిన ఎం మధుసూదానరావు -సహాయ వ్యవసాయ సంచాలకులు బొబ్బిలి , ఏవో అమరా శివ పాల్గొన్నారు.

## వ్యవసాయ పంటల సాగు విధానంపై అవగాహన



<u>తెర్లాం ,జూన్ 27, (ప్రభాత వార్త ):</u>

ప్రస్తుత ఖరీఫ్ పంట కాలంలో ఆధునిక వ్యవసాయ పంటల పైన సాగు విధానం పైన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శనివారం కుసుమూరు రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ పరిశోధన విజయనగరం ఆత్మ సౌజన్యంతో రైతులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా బొబ్బిలి సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు మధుసూదన్ రావు మాట్లాడుతూ ముఖ్యంగా ప్రస్తుత సీజన్ నుంచి ఎరువులు పంపిణీ విధానంలో చేసిన మార్పులను రైతులు గమనించాలని పోషక యాజమాన్య పద్ధతులు పాటించాలి అని అన్నారు. ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగించే జీవామృతలను మనం వాడడం వలన ఎరువులు ఖర్చు తగ్గి మేలైన దిగుబడి సాధించవచ్చునన్నారు. అలాగే మండల వ్యవసాయ అధికారి బొత్స శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి విధానాలను అవలంబించాలని పామాయిల్ సాగుపై దృష్టి సారించాలని ఆయన వెల్లడించారు. ఆరుతడి పంటల పైన తక్కువ నీటియాజమాన్యం పద్ధతులు పైన రైతులు దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో వారితోపాటు శాస్త్రవేత్త తేజేశ్వరరావు వ్యవసాయ విస్తరణాధికారి వెంకటేష్, కుసుమూరు గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు

## మెట్టపల్లి విద్యార్థులకు క్విజ్ పోటీలు



<u>చీపురుపల్లి , జూన్ 27, ప్రభాత వార్త :</u>

చీపురుపల్లి మండలం మెట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నాడు విద్యార్థులకు క్విజ్ పోటీలను ఉపాధ్యాయులు నిర్వహించారు. ఆరవ తరగతి విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో గల సృజనాత్మక శక్తిని మరింత పెంపుదల చేసుకోవచ్చని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో భాగంగా 6వ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమలో ఉన్న సృజనాత్మకతకు, ఆలోచనాశక్తికి పదును పెట్టారని పాఠశాల ఇంచార్జ్ లైన రవిశంకర్ , నరసింగం సుశీల మేడమ్ విద్యార్థులను ప్రశంసించారు. తెలుగు మాస్టర్ శ్రీరామ్ మూర్తి, తదితర ఉపాధ్యాయ బృందం పర్యవేక్షణలో జరిపారు. క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

## రెండు లక్షల ఫారములు పంపిణీ పూర్తి



<u>చీపురుపల్లి, జూన్ 27, ప్రభాతవార్త :</u>

చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గములో స్పెషల్ ఇంటెన్సీ రివిజన్‌లో భాగంగా 27 వేల 283 ఫారములు పంపిణీ చేయడం పూర్తయిందని చీపురుపల్లి తాసిల్దార్ సంతోష్ కుమార్ శనివారం నాడు విలేకరులకు తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారముల సేకరణ వాటి డిజిటలైజేషన్ ప్రక్రియ నియోజక వర్గములోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో సరవేగముగా కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈనెల 28న సెలవు దినం అయినప్పటికీ ఏన్యుమరేషన్ ప్రక్రియ కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. నియోజకవర్గ పరిధిలో మొత్తం ఓటర్ల సంఖ్య : 2,07,471 ఉండగా నేటికీ 2,07,283 మంది ఓటర్లకు ఫారాలను అందజేశామన్నారు. ఇప్పటివరకు ఎన్యుమరేషన్ ఫారములు32,165 మందికి డిజిటలైజేషన్ చేయబడిందన్నారు. ఆదివారం సెలవు దినం అయినప్పటికీ ఎన్నికల కమిషన్ వారు ప్రత్యేక కాంపెయిన్ డే గా ప్రకటించినందున అందరూ బి ఎల్ వో లు వారీ పోలింగ్ స్టేషన్ పరిధిలో ఎన్యుమరేషన్ ఫార్ములా సేకరణ ఆన్లైన్ చేసే ప్రక్రియను కొనసాగించాలని అధికారులకు సూచించినట్లు ఆయన వివరించారు. సెలవు దినం అయినప్పటికీ ఓటర్లు కూడా తమ బాధ్యతగా యెన్యూరేషన్ జరిపించుకోవాలని సూచించారు..


## ప్రజా సమస్యల పరిష్కార వేధికలో 21 వినతులు : ఆర్డీవో



<u>రామభద్రపురం, జూన్ 27, ప్రభాత వార్త :</u>

రామభద్రపురం మండలశీ పరిధిలోని బూసాయవలస గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేధికలో 21 వినతిపత్రాలు వచ్చాయి. రావ భద్రపురం, బొబ్బిలి, బాడంగి, తెర్లాం మండలాలకు చెందిన వివిధ సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి హాజరవ్వాల్సి ఉండగా అతను హాజరుకాకపోవడంతో ఆయన స్థానంలో బొబ్బిలి ఆర్డీవో రామ్మోహనరావు వినతులు స్వీకరించారు. ముఖ్యంగా మండల పరిధిలోని కొత్తరేగ గ్రామంలో తాగునీటికి ఇబ్బందిగా ఉందని రక్షిత నీటి పథకం మెట్లు ఇరిగిపోవడంతో క్లోరినేషన్కు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, దీంతో సాగునీరు సరఫరా జరగకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎద ఎర్కొంటున్నారని అదే గ్రామానికి చెందిన కోట అప్పలనాయుడు తెలిపారు.

## వైభవంగా మరిడిమాంబ ఆలయ 11వ వార్షికోత్సవ వేడుకలు



<u>లక్కవరపు కోట, జూన్ 27 (ప్రభాత వార్త ):</u>

రంగారాయ పురం గ్రామంలో గల గ్రామ దేవత శ్రీ మరిడి మాంబ అమ్మ వారి ఆలయ11 వ వర్షకోత్సవ వేడుక శనివారం మాజీ జడ్పీటీసీ టీడీపీ పార్టీ మండల ప్రెసిడెంట్ కరెడ్ల ఈశ్వరరావు దంపతుల ఆధ్వర్యంలో గ్రామస్థులు వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వేద పండితులు తమ్మా జయ రామ శాస్త్రి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ పూజలో ఈశ్వర రావు దంపతులతో పాటు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## చోరీ చేసిన ముగ్గురు వ్యక్తులు అరెస్టు



<u>వేపాడ ,జూన్ 27,ప్రభాతవార్త:</u>

నీలకంఠరాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్యానల్ బోర్డును చోరీ చేసిన ముగ్గురు వ్యక్తులను శనివారం అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్టు రూరల్ సిఐ ఎల్ అప్పల నాయుడు తెలిపారు.ఈనెల 23వ తేదీ రాత్రి సమ యంలో గుర్తుతెలియని వ్యక్తులు నీలకంఠరాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి గది యొక్క తాళం విరగొట్టి లోపలికి దూరి గదిలో ఉన్న సామ్సంగ్ కంపెనీకి చెందిన ఐ ఎఫ్ పి ప్యానెల్ బోర్డును, కుట్టు మిషన్ యొక్క హెడ్ ను దొంగలించినారని హెచ్‌ఎం జీవి ఉదయకుమార్ ఈనెల 24వ తేదీన ఫిర్యాదు చేశారని తెలిపారు. ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపి శనివారం ఉదయం కొమ్మపల్లి జంక్షన్ వద్ద ముగ్గురు వ్యక్తులను తమ సిబ్బందితో అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. కే కోటపాడు మండలం గవరపాలెం గ్రామానికి చెందిన కొలుసు కృష్ణ అలియాస్ శివ, వేపాడ మండలం పెదగుడిపాల గ్రామానికి చెందిన సబ్బవరపు రాకేష్, బల్లంకి గ్రామానికి చెందిన వనము దుర్గాప్రసాద్‌ను పట్టుకొని వారి వద్ద నుండి పానెల్ బోర్డును రికవరీ చేసి రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్సై జె రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## దశాబ్దాల సమస్యకు తెర

### మట్టి తొలగించి రాకపోకలకు మార్గం సుగుమం చేసిన అధికారులు



<u>గరివిడి, జూన్ 27,ప్రభాత వార్త:</u>

కొండపాలెం(గరివిడి)మేజర్ పంచాయతీ పరిధిలో దశాబ్దాలుగా నెలకొన్న సమస్యకు అధికారులు తెరదించారు. వంతెన దిగువ, ఫేకర్ కి వెళ్లే మార్గంగా లో గత ఇరవై ఏళ్లుగా మట్టి దిబ్బ పేరుకుపోయింది. రాకపోకలకు ఇబ్బంది కరంగా మారింది. ప్రజలకు అసౌకర్యం గా నిలిచింది. అధికారులు జోక్యం చేసుకొని ఆ మట్టి దిబ్బను శనివారం తొలగించి ప్రజల రాకపోకలకు సౌకర్య వంతంగా తీర్చిదిద్దారు. దీంతో అదికారులని ప్రజలను మెచ్చుకున్నారు. వారికి కృతజ్ఞతలు తెలిపారు. కొండపాలెం(గరివిడి)మేజర్ పంచాయతీ ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ ఎంవిబి సుబ్రహ్మణ్యం, కొండ పాలెం పంచాయతీ అభివృద్ధి అధికారి వేణుగోపాలరావు పర్యవేక్షణలో సమస్య కు పరిష్కారం లభించడం పట్ల వారిని ప్రజలుఅభినందించారు.

## మంత్రి లోకేష్‌తో సమావేశానికి హెచ్‌ఎం త్రినాథ్



<u>నెల్లిమర్ల, జూన్ 27, ప్రభాతవార్త :</u>

రాష్ట్ర రాజధాని అమరావతి పరిధిలోని ఉండవల్లిలో ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో ఏర్పాటైన సమావేశానికి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, సింగపూర్ అధ్యయన యాత్రకు వెళ్లిన మండలంలోని పారసాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎంఈఓ 2 అయిన సిద్ధాంతం త్రినాధ రావు వెళ్లారు.ఇటీవల సింగపూర్ అధ్యయన యాత్రకు వెళ్లిన 37మంది ఉత్తమ ఉపాధ్యాయులతో మంత్రి లోకేష్ ఉండవల్లి నివాసంలో సమావేశమయ్యారు. సింగపూర్ అధ్యయన యాత్రలో తాము తెలుసుకున్న అంశాలు, రాష్ట్రంలో వాటిని అమలు చేయడానికి గల అవకాశాలను మంత్రికి వీరంతా వివరించారు. విదేశాల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులంతా ఛేంజ్ మేకర్స్ గా తయారు కావాలని మంత్రి లోకేష్ సూచించారని అన్నారు . సింగపూర్ అధ్యయన యాత్రలో తాము నేర్చుకున్న అంశాలను స్కూలు, క్లస్టర్, మండలాల్లో అమలు చేసేందుకు నాయకత్వం వహించాలని లోకేష్ ఆదేశించారని అన్నారు. విద్యాశాఖ కమిషనర్ తమీమ్ అన్సారియా, ఎస్ సి ఈ ఆర్ టి డైరెక్టర్ ఎం.వి కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు. కాగా మంత్రు లోకేష్ తో సమావేశం ముగించుకుని తిరిగి నెల్లిమర్ల చేరుకున్న త్రినాధరావు మాస్టారును స్థానిక ఎంఆర్సి భవనంలో ఎంఈఓ 1 ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి, సి ఆర్ టి లు, కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు.

## సహకార సంఘాల సిబ్బంది కంప్యూటరీకరణ వెంటనే పూర్తిచేయాలి

### కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి



<u>విజయనగరం, జూన్ 27 ప్రభాతవార్త:</u>

జిల్లాలోని 65 సహకార సంఘాలలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు కంప్యూటరీకరణ వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి సహకారశాఖ అధికారులను అదేశించారు. శనివారం ఉదయం కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక జిల్లా కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కమిటీ (ఐజఐజ) సమీక్షా సమావేశం కలెక్టరేట్ నుండి వర్చువల్‌గా జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 65 సహకార సంఘాల్లో పనిచేస్తున్న 118 మంది సిబ్బందికి గాను 112 సిబ్బంది వివరాలు కంప్యూటరీకరణ పూర్తిచేయడం జరిగిం దని, మిగిలిన వారి వివరాలు కంప్యూటరీకరణ సోమవారం నాటికి పూర్తి చేయాలన్నారు. 65 సహకార సంఘాలకు గాను ఇంకా 22 సంఘాలలో రోజువారీ క్లోజింగ్ కార్యకలాపాలు ప్రారంభం కాలేదని, అది పూర్తి కాకుండా సిబ్బందికి నూతన విధానం ద్వారా వేతనాలు చెల్లింపు, పేస్లిప్ జారీ సాధ్యం కాదని కావున టెక్నికల్ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని ఆదేశించారు. సిబ్బంది వేతనాలు చెల్లింపులు చేయుటకు 30శాతం కనీస మూలరాబడి లేని 39 పి ఎ సి ఎస్ లలో బిజినెస్ డెవలప్మెంట్ ప్లాన్ అమలు చేయడం జరుగుతుందని దీని ద్వారా ఆప్కాబ్ , డి సి సి బి ల నుం డి నిధులు సేకరించి సిబ్బందికి వేతనాలు అందజేయడం జరుగు తుందన్నారు. జిల్లా సహకార అధికారి, కన్వీనర్ పి. రమేష్ జిల్లా లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బలోపేతం, కం ప్యూటరైజేషన్, హెచ్‌ఆర్ ఎంఎస్ పోర్టల్ అప్‌డేట్స్ వంటి అంశా లపై చేపట్టిన, చేపట్టబోతున్న చర్యలను వివరించారు. డీసీసీబీ సిఇఒ శ్రీనివాసనాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి వి. టి. రామారావు, జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం. విజయ కృష్ణ పాల్గొన్నారు.


**సర్టిఫికేట్స్ పోయినవి**

నా యొక్క ఇంటర్మీడియేట్ సర్టిఫికేట్స్ బొబ్బిలిలో పోయినవి. దయచేసి ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.
కేశవ శంకర మనికాంత్ కుమార్ పెంకె
సి-62, కోరాడ వీధి, బొబ్బిలి, విజయనగరం.
సెల్ : 8099936781



**కెనరా బ్యాంక్ Canara Bank** భారత ప్రభుత్వ రంగ సంస్థ A Government of India Undertaking

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్ (13591), విశాఖపట్నం
మెలోడి సినిమా థియేటర్ ఎదురుగా, సూర్యాబాగ్, విశాఖపట్నం-530020,
ఫోన్: 8332956773, 7095199455, ఇ-మెయిల్: cb13591@canarabank.com

**హైపోథికేషన్ అగ్రిమెంట్ ప్రకారం బ్యాంకుకి సెక్యూరిటీగా హైపోథికేట్ చేసిన మెషినరీస్ అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న, బ్యాంకుకి హైపోథికేటెడ్/ఛార్జ్ చేసిన దిగువ వివరించిన మెషినరీను హైపోథికేషన్ అగ్రిమెంట్ ప్రకారం తేది 14.07.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది.

**ఇ-వేలం తేది & సమయం: 14.07.2026, మ॥ 1.00 గం.ల నుండి మ॥ 2.00 గం.ల వరకు** (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 13.07.2026, సా॥ 6.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

ఋణగ్రహీత : M/s. పర్ఫెక్ట్ బైండ్స్, ప్రొప్రయిటర్ : శ్రీమతి మిడతాన పావని మరియు శ్రీమతి మిడతాన పావని & హామీదారు : శ్రీ చిటిమిరెడ్డి మహేష్.
బకాయి మొత్తం: తేది.31.01.2026 నాటికి రూ. 100.30 లక్షలు + తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఛార్జీలు.

| SL No | Description of Plant & Machinery | Description of Plant & Machinery | unit | Amount at the time Sanction/ Last Stock Statement (in Rs.) |
|---|---|---|---|---|
| 1. | Machinery located in the firm M/s Perfect Binds situated near Sri Vasavi Tile Works & Police Station, Kothavalasa, Vizianagaram district | Double Colour Printer | 01 | Rs. 18,98,388/- |
| 2. | | Mega bond Pinter | 02 | Rs. 6,46,758/- |
| 3. | | Stitching machine | 01 | Rs. 58,516/- |
| 4. | | Heat Sealing Machine | 01 | Rs. 70,835/- |
| 5. | | Mega Bound | 01 | Rs. 9,33,179/- |
| 6. | | L Sealer with shrink tunnel machine | 01 | Rs. 1,83,556/- |
| 7. | | Hydraulic Press | 01 | Rs. 4,04,069/- |
| | | TOTAL | | Rs. 41,95,302/- |

**రిజర్వు ధర : రూ. 39.90 లక్షలు** **ధరావత్తు సొమ్ము : రూ. 4.00 లక్షలు**

ఆస్తి తనిఖీ తేది & సమయం: 07.07.2026, ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥4.00 గం॥ల వరకు.
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విశాఖపట్నం అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8332956773, 7095199455.
రిజర్వు ధరలో 10% సొమ్మును ధరావత్తుగా ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా https://baanknet.com లోని E-వాలెట్‌కు బిడ్డర్ లాగిన్ అయి తేది: 13.07.2026, సా॥ 6:00 గం.ల లోపుగా చెల్లించవలెను.
* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది.
బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ. 50,000/- గుణింపులో హెచ్చించవలెను.
'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్(baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com, హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 25.06.2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

28-06pg10.qxd:28-06pg10.qxd 1/1/02 7:43 AM Page 1



ఆట



## దాయాది పాకిస్థాన్‌ను 7-1 గోల్స్‌తో

# చిత్తు చేసిన భారత్

**లండన్, జూన్ 27:** భారత హాకీ వీరులు... నాలుగు రోజుల వ్యవధిలో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను మరోసారి చిత్తుచేసింది. లండన్‌లో జరుగుతున్న ఎఫ్ఐహెచ్ పురుషుల ప్రొ హాకీ లీగ్ టోర్నీలో శనివారం జరిగిన లీగ్ మ్యాచ్‌లోభారత్... 7-1 గోల్స్ తేడాతో పాక్‌పై ఘనవిజయం సాధించింది. ఈ వారం మొదట్లో 4-3తో నెగ్గిన భారత్... ఈసారి కూడా మరీ చిత్తుగా ఓడించింది.

మ్యాచ్ ఆరంభం నుంచి భారత్ హాకీ ప్లేయర్లు దూకుడుగా ఆడితే తొలి క్వార్టర్‌లో పాక్ ఆధిక్యం ప్రదర్శించింది. తొమ్మిదో నిమిషంలోనే భారత్‌కు పెనాల్టీ కార్నర్ లభించగా, దాన్ని హార్మన్‌ప్రీత్ సింగ్ గోల్‌గా మలచడంలో విఫలమయ్యాడు. మరో నాలుగు నిమిషాలకే పాక్ షాకిచ్చింది. 13వ నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను అబూ అహ్మద్ గోల్‌గా మలిచి పాక్‌కు 1-0 ఆధిక్యం అందించాడు. మ్యాచ్ మొత్తంలో పాక్ సాధించిన ఏకైక గోల్ ఇదే.

తొలి క్వార్టర్ పాక్ ఆధిక్యం చాటగా.. ఆ తర్వాత లీడ్ అంతా భారత్‌దే. 20వ నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను సుఖ్‌జీత్ సింగ్ గోల్‌గా మలచగా, మరో ఆరు నిమిషాలకు లభించిన పెనాల్టీ కార్నర్‌ను హార్మన్‌ప్రీత్ సింగ్ గోల్ చేశాడు. మొత్తంమీద తొలి 30 నిమిషాల్లోనే భారత్‌కు ఆరు పెనాల్టీ కార్నర్లు లభించగా, రెండింటిని మాత్రమే గోల్‌గా మలిచింది.

ఇక మూడో క్వార్టర్ నాలుగో నిమిషంలో లభించిన మరో పీసీని వైస్ కెప్టెన్ హార్దిక్ సింగ్ గోల్‌గా మలిచాడు. మరో నిమిషం తర్వాత సుఖ్‌జీత్ అందించిన పాస్‌ను రివర్స్ ఫ్లిక్‌తో అభిషేక్ అద్భుతంగా గోల్ సాధించాడు. ఇక 44, 54 నిమిషాల్ల లభించిన బ్యాక్ టు బ్యాక్ పెనాల్టీ కార్నర్లను రాజ్‌కుమార్ పాల్, దిల్‌ప్రీత్ సింగ్ గోల్ చేశారు. దీంతో భారత్ తిరుగులేని 7-1 గోల్స్‌తో దాయాది పాక్‌పై విజయం అందుకుంది. ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్‌లో భారత్, పాకిస్తాన్ జట్లు 15 మ్యాచ్‌లు పూర్తి చేసుకున్నాయి. 17 పాయింట్లతో భారత్ 7వ స్థానంలో ఉండగా... ఆడిన 15 మ్యాచ్‌ల్లోనూ ఓడిన పాక్ అట్టడుగుస్థానంలో కొనసాగుతోంది. భారత్ తమ చివరి మ్యాచ్‌ను నేడు ఇంగ్లండ్‌తో ఆడనుంది.



## యుఎస్ ఓపెన్‌లో భారత్ షట్లర్ల జోరు

**కాలిఫోర్నియా, జూన్ 27:** యూఎస్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లు జోరు చూపుతున్నారు. యువ షట్లర్ రౌనక్ చౌహాన్ సంచలనం సృష్టించాడు. కిడాంబి శ్రీకాంత్ తో కలిసి పురుషుల సింగిల్స్ విభాగంలో సెమీస్‌కు దూసుకెళ్లాడు. మహిళల సింగిల్స్‌లోనూ దేవికా సిహాగ్ జైత్రయాత్ర కొనసాగుతోంది. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన 18 ఏళ్ల యువ షట్లర్ రౌనక్ చౌహాన్ సంచలనాల మోత మోగిస్తున్నాడు. ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో టాప్ సీడ్, 6వ ర్యాంకర్ టియెన్ చెన్‌ను వరుస గేమ్‌ల్లో ఓడించిన రౌనక్.. క్వార్టర్స్‌లోనూ అదే దూకుడు చూపాడు. కేవలం 38 నిమిషాల్లోనే ఇజ్రాయెల్ టాప్ ప్లేయర్ మిషా జిల్బెర్‌మన్‌ను చిత్తు చేశాడు. వరుస గేమ్‌ల్లో 23-21, 21-11 తేడాతో విజయం సాధించి తొలిసారి మెగా టోర్నీ సెమీస్‌లో అడుగు పెట్టాడు.

ఇక ఏస్ ప్లేయర్ కిడాంబి శ్రీకాంత్ మూడు సెట్ల హోరాహోరీ పోరులో చైనీస్ తైపీ ఆటగాడు లియావో జైఫుపై గెలుపొందాడు. తొలి గేమ్‌ను నెగ్గిన శ్రీకాంత్... రెండో గేమ్‌లో తలపడబడ్డాడు. ఇదే అదనుగా లియావో 21-12తో నెగ్గి సమవుజ్జీగా నిలిచాడు. ఇక ఫలితం తేల్చే మూడో గేమ్‌ను 21-18తో ముగించి... నాలుగో సీడ్ ఒకిమోటో(జపాన్)తో సెమీస్ పోరుకు సిద్ధమయ్యాడు. మహిళల సింగిల్స్‌లో దేవిక మరోసారి నిలకడైన ప్రదర్శనతో జపాన్ క్రీడాకారిణి రికో గుంజిని 22-20, 21-19 తేడాతో ఓడించింది. సెమీఫైనల్లో డెన్మార్క్ క్రీడాకారిణి లైన్ క్రిస్టోఫర్సన్‌తో తలపడనుంది.

## ఆసియా క్రీడలకు సిద్ధమవుతున్న నీరజ్ చోప్రా

**న్యూఢిల్లీ, జూన్ 27:** భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా... జపాన్‌లో జరిగే ఆసియా క్రీడల్లో బరిలోకి దిగనున్నాడు. ఈ మేరకు భారత అథ్లెటిక్స్ సమాఖ్య సెలెక్షన్ కమిటీ ఛైర్మన్ అదిల్లే సుమరివాలా ధృవీకరించారు. ఈ ఆసియా క్రీడలు సెప్టెంబర్‌లో జపాన్‌లో జరగనున్నాయి. గత ఏడాది టోక్యో ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కు ముందు నీరజ్ చోప్రా గాయపడ్డాడు. అప్పటినుంచి పోటీలకు దూరంగా ఉన్నాడు. గాయం నుంచి కోలుకుని ఇటీవలే దోహా డైమండ్ లీగ్ బరిలోకి దిగిన నీరజ్ చోప్రా మెడల్ సాధించడంలో విఫలమయ్యాడు. అతను 85.69 మీటర్లు త్రో విసిరి నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నాడు. నీరజ్ చోప్రా గాయం నుంచి పూర్తి స్థాయిలో కోలుకున్నాడని, ఆసియా క్రీడల్లో మరోసారి పతకంతో మెరుస్తాడని సుమరివాలా ఆశాభావం వ్యక్తం చేశాడు.

## శ్రీలంకపై భారత్-ఏ జట్టుకు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం

**గాలే, జూన్ 27:** గాలేలో జరుగుతున్న మొదటి అనధికారిక టెస్ట్‌లో భారత బౌలర్లు జోరు చూపారు. శ్రీలంక-ఏ తొలి ఇన్నింగ్స్‌ను 330పరుగులకే కుప్పకూల్చారు. యువ బౌలర్ అకీబ్ నబీ 4 వికెట్లు తీసి శ్రీలంక పతనాన్ని శాసించాడు. దీంతో భారత్-ఏకు 160 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్-ఏ మూడో రోజు ఆటముగిసేసరికి వికెట్ నష్టపోకుండా 48 పరుగులు చేసింది. ఓపెనర్ సాయి సుదర్శన్(7) రిటైర్డ్‌హర్ట్ కాగా.... ఆయుష్ పాండే(20 నాటౌట్), దేవ్‌దత్ పడిక్కల్(20 నాటౌట్) క్రీజ్‌లో నిలిచారు.

ఓవర్ నైట్ స్కోర్ రెండు వికెట్లకు 113 పరుగులతో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన శ్రీలంక-ఏను యశ్ ఠాకూర్(2/51) దెబ్బకొట్టాడు. అర్ధశతకంతో విసిగించిన నువనిందు ఫెర్నాండో(84)ను ఔట్ చేసిన ఠాకూర్ వికెట్ల వేటకు తెరతీశాడు. మరో ఎండ్‌లో అంజల బండార(70)ను వెనక్కి పంపిన అకీబ్ నబీ.. లోయర్ ఆర్డర్ పనిపట్టాడు. నబీ ధాటికి శ్రీలంక-ఏ తొలి ఇన్నింగ్స్‌లో330 పరుగులకే ఆలౌటైంది. శ్రీలంక ఇన్నింగ్స్‌లో ఫెర్నాండో 84 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. బండారా, అరాచిగే అర్ధసెంచరీతో రాణించడంతో శ్రీలంక-ఏ ఫాలోఆన్ తప్పించుకుంది. భారత బౌలర్లలో నబీ 58 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. యష్ ఠాకూర్, హర్ష్ దూబె చెరో రెండు వికెట్లు తీశారు.

## జర్మనీకి ఈక్వెడార్ షాక్

న్యూయార్క్, జూన్ 27: ఫిఫా ప్రపంచకప్ 2026లో సంచలనం నమోదైంది. నాలుగు సార్లు ప్రపంచ ఛాంపియన్ జర్మనీకి ఈక్వెడార్ షాకిచ్చింది. గ్రూప్-ఈలో భాగంగా జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఈక్వెడార్ జట్టు 2-1 గోల్స్ తేడాతో జర్మనీపై విజయం సాధించింది. ఈ గెలుపుతో ఈక్వెడార్ నాకౌట్‌కు దూసుకెళ్లింది. జర్మనీ ఇప్పటికే నాకౌట్‌కు అర్హత సాధించింది.

మ్యాచ్ ప్రారంభమైన తర్వాత జర్మనీ మెరుపు దాడికి దిగింది. రెండో నిమిషంలోనే జర్మనీ ఆటగాడు ఫ్లోరియన్ విర్ట్జ్ అందించిన అద్భుతమైన పాస్‌ను లెరాయ్ సనే గోల్‌గా మలిచాడు. జర్మనీ ప్రపంచకప్ చరిత్రలోనే ఇది రెండో అత్యంత వేగవంతమైన గోల్. అయితే, ఈక్వెడార్ ఏమాత్రం వెనకడుగు వేయలేదు. 9వ నిమిషంలో మిడ్‌ఫీల్డ్‌లో బంతిని అందుకున్న ఈక్వెడార్ యువ ఆటగాడు నిల్సన్ అంగులో సుదూరం నుంచి ఒక అద్భుతమైన లాంగ్‌రేంజ్ షాట్ కొట్టాడు. అది నేరుగా నెట్‌లోకి దూసుకెళ్లింది. దీంతో ఫస్టాఫ్ ముగిసే సరికి ఇరు జట్లు 1-1తో సమానంగా నిలిచాయి.

రెండో అర్ధభాగంలో జర్మనీ వేగానికి ఈక్వెడార్ బ్రేకులు వేసింది. 77వ నిమిషంలో లభించిన కార్నర్ కిక్‌ను ఈక్వెడార్ చక్కగా వినియోగించుకుంది. కెవిన్ గాల్లోకి లేచి బంతిని ఫ్లిక్ చేయగా అక్కడ సిద్ధంగా ఉన్న గొంజాల్లో ప్లాటా మెరుపు వేగంతో స్పందించి బంతిని గోల్ పోస్ట్‌లోకి నెట్టాడు. దీంతో ఈక్వెడార్ 2-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. చివరి నిమిషాల్లో గోల్స్ సమం చేయడం కోసం జర్మనీ సర్వశక్తులూ ఒడ్డింది. కానీ, ఈక్వెడార్ డిఫెండర్లు చక్కగా ఆడుకున్నారు. జర్మనీ ప్రయత్నాలన్నింటినీ తిప్పికొట్టి 2-1తో చారిత్రాత్మక విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఈక్వెడార్ ప్రపంచకప్ గ్రూప్ స్టేజ్ దాటి నాకౌట్ చేరడం ఇది కేవలం రెండో సారి. 2006 మొదటిసారి నాకౌట్ కు అర్హత సాధించింది.





## చరిత్ర సృష్టించిన కాబో వెర్డే

**హ్యూస్టన్, జూన్ 27:** చిన్న దేశం పెద్ద ఆటతో అదరగొడుతున్న కాబో వెర్డే.. ఫిఫా ప్రపంచకప్ 2026లో సరికొత్త చరిత్ర సృష్టించింది. ఒక్క మ్యాచ్‌కూడా గెలవకుండానే.. ఆడుతున్న తొలి సాకర్ వరల్డ్ కప్‌లోనే నాకౌట్‌లో ప్రవేశించింది. స్పెయిన్, ఉరుగ్వేలతో మ్యాచ్‌లను డ్రా చేసిన కాబో వెర్డే... సౌదీ అరేబియాతో జరిగిన మూడో మ్యాచ్‌ను కూడా డ్రాగా ముగించింది. మూడు పాయింట్లతో స్పెయిన్ తర్వాత రెండో స్థానంతో గ్రూప్-హెచ్ నుంచి నాకౌట్ చేరింది. ఈ క్రమంలో ఫిఫా ప్రపంచ కప్‌లో నాకౌట్ దశకు అర్హత సాధించిన అత్యంత చిన్న దేశంగా కాబో వెర్డే రికార్డు కొట్టింది.

**తొలి ఫిఫాలోనే సంచలనం!**

సాకర్ వరల్డ్‌కప్‌లో ఆడుతున్నతొలిసారే కాబో వెర్డే అద్భుత ప్రదర్శన కనబరిచింది. స్పెయిన్, ఉరుగ్వే, సౌదీ అరేబియా వంటి జట్లున్న గ్రూప్-హెచ్‌లో అజేయంగా నిలిచింది. ఇప్పటికే స్పెయిన్, ఉరుగ్వే లాంటి బలమైన జట్లను నిలువరించిన కాబో వెర్డే తాజాగా సౌది అరేబియాతో మ్యాచ్‌ను కూడా డ్రా చేసుకుంది. ఈ మ్యాచ్ గోల్ లెస్ డ్రాగా ముగిసింది. ఒక్క మ్యాచ్‌లో కూడా విజయం సాధించకుండానే నాకౌట్‌కు చేరిన జట్టుగానూ కాబో వెర్డే అరుదైన ఘనత సాధించింది. ఇలాంటి సందర్భాలు ఫిఫా చరిత్రలో చాలా అరుదుగా నమోదు అయ్యాయి. 1958లో వేల్స్, 1990లో ఐర్లాండ్, నెదర్లాండ్స్ అలాగే 1998లో చిలీ జట్లు 3 పాయింట్లతో నాకౌట్ దశకు చేరుకున్నాయి.


**గ్రూప్-హెచ్ నుంచి రెండే**

ఈ గ్రూప్‌లో స్పెయిన్ టాప్‌లో నిలిచింది. మూడు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు, ఒక డ్రాతో ఏడు పాయింట్లు సాధించింది. దీంతో నాకౌట్‌కు దూసుకెళ్లింది. ఆ తర్వాత స్థానంలో ఉన్న కాబో వెర్డే కూడా రౌండ్ 32కు క్వాలిఫై అయ్యింది. దీంతో ఈగ్రూప్ నుంచి స్పెయిన్, వెర్డే జట్లు నాకౌట్‌కు వెళ్లగా, రెండు సార్లు ఛాంపియన్ ఉరుగ్వే, సౌది అరేబియా ఇంటిబాట పట్టాయి.

## ఎఫ్టీయేల జోష్‌తో టెక్స్‌టైల్ రంగం

**న్యూఢిల్లీ,జూన్ 27:** భారత్ వివిధ దేశాలతో చేసుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు ఎఫ్‌టీఏలు, పోటీ దేశమైన బంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ, సామాజిక అస్థిరతతో దేశీయ టెక్స్‌టైల్ పరిశ్రమకు కొత్త ఊపు లభించింది. విస్తరణ, ఉత్పత్తి సామర్థ్యాల పెంపు, ఆధునికీకరణ కోసం టెక్స్‌టైల్ కంపెనీలు భారీగా మూలధనం సమీకరించేందుకు స్టాక్ మార్కెట్‌కు వస్తున్నాయి. మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి ఇప్పటికే ఐదు టెక్స్‌టైల్ కంపెనీలు ఐపీఓల ద్వారా రూ.500 కోట్లకు పైగా సమీకరించేందుకు దరఖాస్తులు సమర్పించాయి. వీటిలో 3 కంపెనీలు ప్రధాన స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో, మరో రెండు కంపెనీలు ఎస్ఎంఈ ప్లాట్‌ఫామ్‌లో లిస్టింగ్‌కు సిద్ధమవుతున్నాయి. ఆల్పైన్ టెక్స్‌వర్ల్డ్, ఆస్థా స్పిన్‌టెక్స్, టీసీ టెర్రీ టెక్స్‌టైల్ కంపెనీలు ఐపీఓలు తీసుకురానుండగా శ్రీధర్ స్పిన్నర్స్, శ్రీరామ్ ట్విస్టెక్స్ ఎస్ఎంఈ ప్లాట్‌ఫామ్‌లో లిస్టింగ్ కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా టెక్స్‌టైల్ రంగానికి ప్రోత్సాహకాలు అందిస్తున్నాయి. సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటు, మూలధన సబ్సిడీలు, ఉపాధి కల్పనకు ప్రత్యేక ప్రోత్సాహక పథకాలు అమలు చేస్తున్నాయి. భారత్ టెక్స్‌టైల్ మార్కెట్ పరిమాణాన్ని 2030 నాటికి 350 బిలియన్ డాలర్లకు పెంచాలని కేంద్రలక్ష్యంగా ఉంది.

ఇందుకు ఎగుమతులు వార్షికంగా 22 శాతం, దేశీయ డిమాండ్ 10 శాతం చొప్పున పెరుగుతాయని




## ఐపిఓలతో 500కోట్ల సమీకరణకు రెడీ

అంచనా వేస్తోంది. ప్రపంచ వస్త్రఎగుమతుల్లో భారత్ వాటా కేవలం 4 నుంచి 5శాతం మాత్రమే ఉండటంతో, చైనాపై ఆధారాన్ని తగ్గించాలనుకుంటున్న అంతర్జాతీయ బ్రాండ్ల నుంచి భారత్‌కు మరింత వ్యాపార అవకాశాలు లభించే అవకాశం ఉందని అంచనా. ఎఫ్‌టీఏలతో కొత్త ఆశలుయూకే, యూరోపియన్ యూనియన్, అమెరికాతో ప్రతిపాదిత ఎఫ్‌టీఏలుఅమల్లోకి వస్తే భారత టెక్స్‌టైల్ రంగానికి దీర్ఘకాలిక ఆదాయ అవకాశాలు మెరుగుపడతాయని నిపుణులు భావిస్తున్నారు.

గత ఐదేళ్లుగా యూరప్, యూకే మార్కెట్లలో 9 నుంచి 12 శాతం దిగుమతి సుంకాల కారణంగా భారత టెక్స్‌టైల్ రంగం ఇబ్బందులు ఎదుర్కొంది. తాజా ఎఫ్‌టీఏలతో పరిస్థితి పూర్తిగా మారింది. స్వతంత్ర మార్కెట్ విశ్లేషకుడు అరుణ్ కేజ్రీవాల్ మాట్లాడుతూ.. గుజరాత్‌కు చెందిన టెక్స్‌టైల్ కంపెనీలు సోలార్ ప్రాజెక్టులు,మూలధన పెట్టుబడులపై పన్ను రాయితీల వంటి ప్రభుత్వ ప్రోత్సాహకాలతో లాభపడుతున్నాయని తెలిపారు. బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న సామాజిక అశాంతి, ఆర్థిక మందగమనం భారత టెక్స్‌టైల్ కంపెనీలకు ప్రపంచ మార్కెట్లో తమ వాటాను పెంచుకునే అవకాశంగా మారిందన్నారు. చైనాలో తయారీ వ్యయాలు పెరగడం, ఎగుమతులపై ఆంక్షలు ఉండటంతో భారత ఎగుమతిదారులకు అదనపు ప్రయోజనం కలుగుతోందని, దీంతో అనేక కంపెనీలు మరింత వ్యవస్థీకృతంగా ఎదిగి స్టాక్ మార్కెట్ లోకి అడుగుపెడుతున్నాయని పేర్కొన్నారు.

## ఎంఎస్ఎంఇ రంగానికి 25 లక్షల కోట్ల రుణపరపతి లోటు

### డెల్లాయిట్ అధ్యయన నివేదిక



**న్యూఢిల్లీ,జూన్ 27:** భారత ఎంఎస్ఎంఈ రంగంలో రుణాల లోటు సుమారు రూ.25 లక్షల కోట్లుగా అంచనా వేసినట్లు డెల్లాయిట్ అధ్యయన నివేదిక తెలిపింది. ఈ రంగం దేశ జీడీపీలో చేస్తున్న వాటా, అవసరమైన క్రెడిట్‌టుజీడీపీ నిష్పత్తిని పరిగణనలోకి తీసుకుంటే ఈ లోటు రూ.50 లక్షల కోట్లకు మించి ఉండే అవకాశం ఉందని పేర్కొంది భారత్ ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా కొనసాగుతున్న నేపథ్యంలో, దీర్ఘకాలిక వృద్ధిని సాధించాలంటే ఆర్థిక సేవల విస్తరణతో పాటు చిన్న వ్యాపారాలకు రుణాల కేటాయింపును పెంచడం అత్యంత అవసరమని డెలాయిట్ అభిప్రాయపడింది.

డిజిటల్ చెల్లింపుల్లో భారీ పురోగతిదేశంలో ఆర్థిక సేవల విస్తరణలో గణనీయమైన పురోగతి నమోదైందని నివేదిక వెల్లడించింది. ప్రస్తుతం దేశంలోని 89 శాతం మంది పెద్దలకు బ్యాంకు ఖాతాలు ఉండగా, యూపీఐ ద్వారా ప్రతి నెల 20 బిలియన్లకు పైగా లావాదేవీలు జరుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా జరిగే రియల్‌టైమ్ డిజిటల్ చెల్లింపుల్లో దాదాపు సగం యూపీఐ ద్వారానే జరుగుతున్నాయని పేర్కొంది. దేశంలో 16 శాతం బ్యాంకు ఖాతాలు క్రియాశీలంగా లేవని, కేవలం 15 శాతం మంది మాత్రమే అధికారిక రుణాలను వినియోగిస్తున్నారని తెలిపింది. ప్రపంచ సగటు 24 శాతం కాగా, భారతదేశంలో ఈ సంఖ్య చాలా తక్కువగా ఉందని పేర్కొంది. బీమా విస్తరణ జీడీపీలో 3.7 శాతంగా ఉండగా, ఇది ప్రపంచ సగటులో సగానికి సమానమని వెల్లడించింది. ఎంఎస్ఎంఈలకు నగదు ప్రవాహం ఆధారిత రుణాలపై దృష్టిఆర్థిక సమ్మిళితతను మరింత బలోపేతం చేయాలంటే విధానపరమైన సంస్కరణలు అవసరమని నివేదిక సూచించింది. అకౌంట్ అగ్రిగేటర్ వ్యవస్థ ద్వారా నగదు ప్రవాహం ఆధారిత ఎంఎస్ఎంఈ రుణాలను విస్తృత స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొంది.

చిన్న వ్యాపారులు, దుకాణదారులు, కాంట్రాక్టర్లు, కళాకారులు తదితరులకు రుణాలు సులభంగా, తక్కువ ఖర్చుతో లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. రుణాల ప్రాప్యతను పెంచడం, బీమా సేవలను విస్తరించడం, ఆర్థిక అవగాహనను పెంపొందించడం, డిజిటల్ సేవల ఉన్న అంతరాలను తగ్గించడం వంటి చర్యలు తీసుకుంటేనే ఆర్థిక సమ్మిళితత నిజమైన ఆర్థిక భాగస్వామ్యం, స్థిరమైన వృద్ధి, ఆర్థిక భద్రతకు దోహదపడుతుందని డెలాయిట్ నివేదిక స్పష్టం చేసింది. గ్రామీణ, అర్ధపట్టణ, వెనుకబడిన ప్రాంతాల్లో ఆర్థిక సేవలను విస్తరించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త వృద్ధి అవకాశాలు లభిస్తాయని పేర్కొంది.

## ఇండియా కమర్షియల్ ప్రాజెక్టులపైనే ఇన్వెస్టర్ల ఫోకస్

### నైట్‌ఫ్రాంక్ ఇండియా సర్వే నివేదిక

**ముంబయి,జూన్ 27:** దేశీయ రియల్ ఎస్టేట్ రంగంలో ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులు ఈ ఏడాది తొలి ఆరు నెలల్లో తగ్గినప్పటికీ రియాల్టీలో బలహీనతకు సంకేతం కాదని, ప్రపంచ ఆర్థిక పరిస్థితుల ప్రభావమేనని నిపుణులు చెబుతున్నారు. ఈ ఏడాది తొలి అర్ధభాగంలో రియల్ ఎస్టేట్ రంగంలో మొత్తం 1.13 బిలియన్ డాలర్ల ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులు నమోదయ్యాయి. గత ఏడాది ఇదే కాలంలో నమోదైన 1.47 బిలియన్ డాలర్లతో పోలిస్తే 23 శాతం తగ్గుదల కనిపించింది. ఈ తగ్గుదలకు ప్రపంచవ్యాప్తంగా అధిక వడ్డీ రేట్లు, ద్రవ్య లభ్యత తగ్గడం, అభివృద్ధి చెందుతున్న దేశాలు అభివృద్ధి చెందిన దేశాల మధ్య రాబడుల వ్యత్యాసం తగ్గడం వంటి అంశాలు కారణమని నైట్ ఫ్రాంక్ ఇండియా చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శిశిర్ బైజాల్ వెల్లడించారు. పెట్టుబడిదారుల దృష్టి ప్రధానంగా ఆఫీస్ విభాగంపైనే కేంద్రీకృతమైంది. మొత్తం పెట్టుబడుల్లో 89 శాతం వాటా కార్యాలయ భవనాలకే దక్కింది. ఈ విభాగంలో పెట్టుబడులు గత ఏడాదితో పోలిస్తే 33 శాతం పెరిగి దాదాపు 998 మిలియన్ డాలర్లకు చేరాయి.

గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు, బహుళజాతి సంస్థలు, దేశీయ కంపెనీల నుంచి కార్యాలయ స్థలాలకు పెరుగుతున్న డిమాండ్ ఇందుకు ప్రధాన కారణంగా నిలిచింది. ఇప్పటికే నిర్మాణం పూర్తయి అద్దె ఆదాయం అందిస్తున్న కార్యాలయ భవనాలపైనే పెట్టుబడిదారులు ఎక్కువ ఆసక్తి చూపారు. మొత్తం కార్యాలయ పెట్టుబడుల్లో 75 శాతం పూర్తయిన ఆస్తులకే వెళ్లగా, గత ఏడాది ఇదే వాటా 53 శాతంగా ఉంది. స్థిరమైన ఆదాయం, తక్కువ రిస్క్



కలిగిన ఆస్తులపై పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారని నైట్‌ఫ్రాంక్ తెలిపింది. నివాస గృహాల విభాగంలో మాత్రం పెట్టుబడులు గణనీయంగా తగ్గాయి. 2025 తొలి అర్ధభాగంలో 297 మిలియన్ డాలర్లు పెట్టుబడులు నమోదవగా, ఈ ఏడాది అదే కాలంలో అవి 128 మిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. గృహాల డిమాండ్ బలంగానే ఉన్నప్పటికీ, నిర్మాణ దశలో ఉన్న ప్రాజెక్టులపై పెట్టుబడిదారులు మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నట్లు నివేదిక వెల్లడించింది.

నగరాల వారీగా చూస్తే ఢిల్లీఎన్‌సీఆర్ ప్రాంతం 411 మిలియన్ డాలర్ల పెట్టుబడులతో తొలి స్థానంలో నిలిచింది. తర్వాత పుణె, చెన్నై నగరాలు నిలిచాయి. మొత్తంగా చూస్తే, రియల్ ఎస్టేట్ రంగంలో ఇన్వెస్టర్ల వ్యూహం స్థిరమైన ఆదాయం, నాణ్యమైన ఆస్తులు, తక్కువ రిస్క్ ఉన్న ప్రాజెక్టుల వైపు మళ్లినట్లు నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక స్పష్టం చేసింది.

## రికార్డు స్థాయికి ఐటిసి వ్యాపారం

**ముంబయి,జూన్ 27:** నాన్‌సిగరెట్ ఎఫ్ఎంసీజీ వ్యాపారంలో ఐటిసి మరో రికార్డు సాధించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈకేటగిరీ కంపెనీ ఉత్పత్తులపై కస్టమర్లు చేసిన మొత్తం ఖర్చు 37వేల కోట్లను దాటింది. గత ఏడాదితో పోలిస్తే ఇది 9 శాతం పెరుగుదలగా సంస్థ వెల్లడించింది. ఐటిసి నివేదిక ప్రకారం సంస్థకు చెందిన 30కి పైగా స్వదేశీబ్రాండ్లు దేశవ్యాప్తంగా దాదాపు 28 కోట్ల కుటుంబాలకు చేరుతున్నాయి. ఈ బ్రాండ్లపై వినియోగదారుల వార్షిక వ్యయం 37వేల కోట్లకు పైగా నమోదైందని తెలిపింది. ఆశీర్వాద్, బింగో, సన్‌ఫీస్ట్, యిప్పీ, మంగళదీప్ వంటి ప్రముఖ బ్రాండ్లతో కూడిన నాన్‌సిగరెట్ ఎఫ్ఎంసీజీ విభాగం గత ఆర్థిక సంవత్సరంలోనే దాదాపు 100 కొత్త ఉత్పత్తులను మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రత, వ్యక్తిగత సంరక్షణ, సౌకర్యవంతమైన వినియోగం, ప్రీమియం ఉత్పత్తుల విభాగాల్లో ఈ కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టినట్లు ఐటీసీ తెలిపింది. సంస్థ లైఫ్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ సెంటర్ పరిశోధనలు, ఉత్పత్తుల అభివృద్ధి బృందాల సహకారంతో ఈ ఆవిష్కరణలు జరిగాయని వెల్లడించింది.

## అనిల్ అంబాని సెటిల్‌మెంట్ దరఖాస్తు తిరస్కరించిన సెబీ

**ముంబయి,జూన్ 27:** పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ, రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు మరో షాక్ తగిలింది. రూ.6,526కోట్ల నిధుల మళ్లింపువ్యవహారంలో సెటిల్‌మెంట్ కోరుతూ దాఖలు చేసిన దరఖాస్తులను సెబీ తిరస్కరించింది. ఇంజినీరింగ్ కాంట్రాక్టర్ సీఎల్ఈ ప్రైవేట్ లిమిటెడ్‌కు సంబంధించిన రూ.6,526కోట్ల ఆర్థిక ఎక్స్‌పోజర్ కేసులో ఈనిర్ణయం తీసుకుంది. ఇతర దర్యాప్తు సంస్థలు కూడా ఇదే అంశంపై విచారణ జరుపుతున్నందున ప్రస్తుతం సెటిల్‌మెంట్‌కు అవకాశం లేదని సెబీ స్పష్టం చేసినట్లు సమాచారం.

ఈ వ్యవహారంలో రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిస్టింగ్ నిబంధనలు, మోసపూరిత మరియు అన్యాయ వాణిజ్య పద్ధతుల నిబంధనలు,



సంబంధిత పార్టీ లావాదేవీలకు సంబంధించిన నిబంధనలను ఉల్లంఘించిందని సెబీ ఆరోపిస్తోంది. కంపెనీ నిధులను దుర్వినియోగం చేశారనే అభియోగాలు కూడా ఉన్నాయి. 2025 సెప్టెంబరులో సెబీ రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు షోకాజ్ నోటీసు జారీ చేసింది. 2018 నుంచి వసూలు కాకుండా ఉన్న రూ.6,526కోట్లను వడ్డీతో సహా కంపెనీకి తిరిగి చెల్లించాలని ఆనోటీసులో పేర్కొంది. వడ్డీతో కలిపితే మొత్తం రికవరీ మొత్తం దాదాపు రెట్టింపయ్యే అవకాశముందని తెలుస్తోంది. దాదాపు పదేళ్ల కాలంలో సీఎల్ఈకు సుమారు 17,670కోట్లు మళ్లించారని,అందులో కనీసం రూ.11,200 కోట్లు రిలయన్స్ ఏడీఏ గ్రూప్‌కు చెందిన సంస్థల్లో పెట్టుబడులుగా పెట్టినట్లు సెబీ ఆరోపించింది. సీఎల్ఈ పూర్తిగా స్వతంత్ర సంస్థేనని రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గతంలో స్పష్టం చేసింది. ఈ ఏడాది ప్రారంభంలో బాంబే హైకోర్టు మధ్యవర్తిత్వ కేంద్రంలో సీఎల్ఈతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు తెలిపింది.

## కోటక్ బ్యాంకు సిఇఒగా తప్పకుంటున్న వాస్వానీ

**ముంబయి,జూన్ 27:** కోటక్ మహీంద్రా బ్యాంక్ ప్రస్తుత ఎండీ, సీఈఓ అశోక్ వాస్వానీ తన ప్రస్తుత పదవీకాలం ముగిసిన తర్వాత మరోసారి బాధ్యతలు చేపట్టబోనని బోర్డుకు తెలియజేశారు. ఆయన ప్రస్తుత పదవీ కాలం 2026 డిసెంబర్ 31తో ముగియనుంది. వ్యక్తిగత కారణాల వల్ల తిరిగి నియామకం కోరుకోవడం లేదని వాస్వానీ వెల్లడించినట్లు బ్యాంక్ శనివారం స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు ఇచ్చిన నివేదికలో తెలిపింది. ఆయన నిర్ణయాన్ని గౌరవించిన బోర్డు, కొత్త మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎంపిక కోసం వారసత్వ ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించినట్లు వెల్లడించింది. నియంత్రణ సంస్థల నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత గడువులోగా కొత్త సీఈఓ నియామక ప్రక్రియను పూర్తి చేస్తామని బ్యాంక్ స్పష్టం చేసింది. వాస్వానీ పదవీకాలం ముగియడానికి ఇంకా ఆరు నెలలకుపైగా సమయం ఉండటంతో, వారసుడి ఎంపికకు బ్యాంక్‌కు తగినంత సమయం లభించనుంది. ఈ ప్రకటన నేపథ్యంలో సోమవారం కొటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు మార్కెట్లో పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించే అవకాశం ఉంది. గత 52 వారాల్లో ఈ షేరు రూ.345.50 నుంచి రూ.453.20 మధ్య ట్రేడైంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.